
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
13-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 254, పేజీలు : 10+6 వెల : 6.50





625L వరకు బూట్ స్పేస్


20.32 cm టచ్ స్క్రీన్ mediaNAV ఇవాల్యుయేషన్


ఫ్రంట్ మరియు సైడ్ ఎయిర్‌బ్యాగ్స్- డ్రైవర్ మరియు పాసెంజర్


హిల్ స్టార్ట్ అసిస్ట్ (HSA)

for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com
for further details, connect on renault.co.in

terms and conditions apply. *₹7 999 EMI based on a loan amount of ₹4.74 lakh for a tenure of 84 months. EMI may vary based on actual loan amount and tenure. not valid for any added loan amount and tenure. finance at the sole discretion of Renault Finance. #advantages up to ₹50 000/- for Triber includes cash benefits up to ₹20 000/- on select variants, exchange benefits up to ₹20 000/- on select variants & loyalty cash benefits up to ₹10 000/- on select versions. *Triber has scored 4-star safety rating for adult occupant safety and 3-star child occupant safety in crash test conducted by Global NCAP. the same has been published by NCAP on their website. the evaluation of the tests by Global NCAP has resulted in Triber being the safest in the 7-seater mass segment in India.corporate/PSU/defense personnel/government employee/professionals benefits applicable on each model is basis eligibility of the customer and based on submission of required proof by the customer. price valid on the date of purchase. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to terminate this scheme or vary, delete or add to any of these terms and conditions from time to time without notice including without limitation. offers may vary across variants and cities. model/accessories shown may not be a part of the standard fitment. the color in the image may vary slightly from the actual color of the product. the above mentioned offers & benefits are valid till 31st October 2023 and are through Renault dealership. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

**SHOWROOMS: ANDHRA PRADESH: SRIKAKULAM:** RENAULT Srikakulam Mob: +91 8448481380. **VISAKHAPATNAM:** RENAULT Visakhapatnam Mob: +91 8527240397.



గురువారం సామర్లకోటలో ఇళ్ల గృహప్రవేశాలను ప్రారంభిస్తున్న సిఎం జగన్

# ఇళ్లు కాదు.. ఊళ్లు

≫ సిఎం జగన్ పేర్కొన్నారు. మనందరి ప్రభుత్వం వచ్చాక ఇళ్లు లేని 31 లక్షల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించామన్నారు. రెండేళ్లలోనే పేదల సొంతింటి కలను నెరవేర్చామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 17వేల జగనన్న కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 7.43 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 14.33 లక్షల ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. ప్రతీ పేదవాడి ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందని సగర్వంగా చెప్పారు. లక్షల విలువైన ఆస్తిని అక్క చెల్లెమ్మల చేతిలో పెడుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు.

**మన ప్రభుత్వంలో 35కు పైగా పథకాలు అమలవుతున్నాయి..**

నవరత్నాల్లోని ఏ పథకం తీసుకున్నాకూడా డిబిటి, నాన్‌డిబిటి తీసుకున్నా కూడా ఇదే బాధ్యతతో అడుగులు వేశామని, రాష్ట్ర వ్యాప్తంగా 25 పథకాలు పైగా మీ బిడ్డ ప్రభుత్వంలో అమలు అవుతున్నాయని సిఎం జగన్ పేర్కొన్నారు. పేదవాడి మీద ఉన్న ప్రేమతో వారి జీవితాలను మార్చాలని తపనతో ఈ 52 నెల పాలనలో అడుగులు వేశామని అన్నారు. కానీ గత ప్రభుత్వం ఏనాడు పేదలపై ప్రేమ, బాధ్యత చూపలేదని, మనం అధికారంలోకి వచ్చే నాటికి అక్షరాల కోటి మందికి పైగా సొంతిల్లులేని నిరుపేదలు కనిపించారని, ఇప్పుడు అదే ప్రభుత్వం, అదే రాష్ట్రం కేవలం ముఖ్యమంత్రి మాత్రమే మారాడని, ఈ రోజు 31 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని సిఎం జగన్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల తేడాను గమనించాలని కోరారు. రుషులు, మునులు, దేవతలు మంచి కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసులు కుట్రలు చేస్తారని విన్నాం. నిజంగా ఇలాగే మనందరి ప్రభుత్వం పేదలకు ఇళ్లపట్టాలు ఇస్తుంటే ఇదే పెద్దమనిషి చంద్రబాబు ఏకంగా పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకూడదని కోర్టుల దాకా వెళ్లి కేసులు వేసి ఆపాలనే ప్రయత్నాలు ఎన్నో చేశారు. పేదలకు ఇళ్లు కట్టించే ఉద్దేశానికి మీ బిడ్డ తపన, తాపత్రయంతో అడుగులు వేస్తుంటే ఎన్నో అవరోధాలు కల్పించారు. మీ బిడ్డ ప్రభుత్వంలో రాగానే కోవిడ్ వచ్చింది. రెండేళ్ల పాటు రాష్ట్రానికి రావాల్సిన వనరులు తగ్గిపోయాయి. కోవిడ్ నియంత్రణకు ఖర్చులు పెరిగాయి. కానీ ఎక్కడా కూడా కారణాలు చెప్పలేదు. మీ బిడ్డ ఏదో ఒకటి చేసి మీ ముఖాల్లో చిరునవ్వులు చూడాలని అడుగులు వేశాడు. అని సిఎం జగన్ చెప్పారు. కానీ అక్క చెల్లెమ్మ ముఖంలో చిరునవ్వు చూడాలని తపన, తాపత్రయంతో కనివినీ ఎరుగని విధంగా 77వేల ఎకరాలు సేకరించి 30.70 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని సిఎం తెలిపారు. వాస్తవానికి ఆ 31 లక్షల ఇళ్ల పట్టాల మార్కెట్ విలువ ప్రాంతాన్ని బట్టి ఒక్కో ఇంటి స్థలం విలువ రూ. 2లక్షల నుంచి 12 లక్షల వరకు విలువ ఉందని, 31 లక్షల ఇళ్ల విలువ కేవలం రూ.2లక్షలు అనుకున్నా అక్షరాల రూ.75వేల కోట్లు ఉంటుందని సిఎం చెప్పారు. అక్కచెల్లెమ్మలకు ఇళ్లు కట్టించే బృహత్తర కార్యక్రమంలో 22 లక్షల ఇళ్లు ఈ రోజు వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రతీ పేదవాడికి రూ.2.70 లక్షల వ్యయం అవుతుందని, ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఇస్తున్నామని, మరో 30వేలు పావలా వడ్డీకే రుణాలు ఇచ్చామని, ప్రతీ ఒక్కరికి మంచి జరిగిస్తూ ఉచితంగా ఇసుకను ఇస్తున్నామని దీని విలువ రూ.15వేలు, సిమెంట్, స్టీల్, మెటల్, ఇతరత్ర నిర్మాణ సామాగ్రి ధర తగ్గించి ఇస్తున్నామని, దీని విలువ మరో రూ.40వేలు ఉంటుందని, ఒక్కో ఇంటికి రూ.2.70 లక్షలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. కాలనీల మధ్య డ్రైనేజీ, నీటి సరఫరా, కరెంటు సరఫరాకు మరో రూ.32వేలకోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు చేస్తోందని పేర్కొన్నారు. ఇన్నివేల కోట్లు ఖర్చుచేస్తూ పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్నామని, ఇన్ని జరుగుతుంటే కేవలం ముఖ్యమంత్రి మారాడని, ఆనాడు ముఖ్యమంత్రికి ఈ ముఖ్యమంత్రికి తేడాను గమనించాలని కోరారు. మీ బిడ్డకు మనసుందని, మీ పై ప్రేమ, బాధ్యత ఉన్నాయని తెలిపారు.

**చంద్రబాబు, కొడుకు, బామ్మరిది, ఎల్లో మీడియాకు రాష్ట్రంలో ఇల్లు ఎక్కడ ఉంది**

చంద్రబాబుకు వేల కోట్ల సంపద ఉందని కానీ, తాను ఎమ్మెల్యేగా ఉన్న కుప్పంలోకూడా పేదలకు ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వలేకపోయాడని విమర్శించారు. అదే కుప్పంలో నేడు 20వేల ఇళ్ల పట్టాలు, 8వేల ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నది అది కూడా మీ బిడ్డ ప్రభుత్వంలోనే అని తెలిపారు. చంద్రబాబు 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేశారు, 35 ఏళ్లుగా కుప్పానికి ఎమ్మెల్యేగా ఉన్నాడని అయినా కూడా అక్కడ పేదవాడి ముఖంలో చిరునవ్వు కనిపించ లంటే, ప్రతీ గడప మంచి జరిగింది ఎప్పుడూ అంటే మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాతే జరిగిందని అన్నారు. గత వరల్డ్‌లలో మీరే చూసి ఉంటారు. మీ బిడ్డ ప్రభుత్వం 52 నెలలుగా ఉంది. చంద్రబాబు అనే వ్యక్తి కంటిన్యూస్‌గా ఒక నెల అయినా రాష్ట్రంలో కనిపించాడా? కేవలం ఇప్పుడు రాజమండ్రిలో కనిపిస్తున్నాడు. ఇంతకు ముందు ఎప్పుడూ కనిపించలేదు. రాష్ట్ర ప్రజలందరూ కూడా ఆలోచన చేయమని అడుగుతున్నాను. అందరినీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రం ఆయనకు గాని, ఆయనను సమర్థించే వారికి గాని మన రాష్ట్రంపై ప్రేమ ఉందా అని అడుగుతున్నా వీరెవ్వరూ కూడా మన రాష్ట్రంలో ఉండరు. ఆయన పార్ట్‌నర్ దత్తపుత్రుడు రాష్ట్రంలో ఉండడు. ఆయన కొడుకు, ఆయన బామ్మరిది ఉండడు. ఆయన గజదొంగల ముఠాలో పార్ట్‌నర్స్ ఈనాడు రామోజీ, రాధాకృష్ణ, టీవి5 నాయుడు మన రాష్ట్రంలో ఉండరు. వీరికి మన రాష్ట్ర ప్రజలు ఎందుకు కావాలంటే ఏపీని దోచుకోవడానికి, దోచుకున్నది హైదరాబాద్‌లో పంచుకునేందుకు మన రాష్ట్రం కావాలి. ఇది వీరికి మన రాష్ట్రంపై ఉన్న ప్రేమ, ఇన్ని నిజాలు అవునా కాదా అని ఆలోచన చేయండి అని సిఎం తెలిపారు.

**సొంత పార్టీని, సొంత వర్గాన్ని, అభిమానులను హోల్‌సేల్‌గా అమ్ముకునే వ్యాపారి పవన్ పర్యటనలు**

దత్తపుత్రుడికి ఇల్లు హైదరాబాద్‌లోనే శాశ్వతంగా ఉన్నాయని, కానీ ఆయన ఇంట్లో వ్యవస్థ కూ కానీ పవన్‌కు గౌరవం లేదని ఇలాంటి వ్యక్తి నాయకుడిగా ఎలా నమ్ముతారని సిఎం విమర్శించారు. ఈ ప్యాకేజీ స్టార్ పోటీ చేసే ఓడిపోయిన భీమవరం, గాజువాకలో కూడా సొంతంగా లేదని కేవలం ఈ నియోజకవర్గాలను పనిముట్లుగా చూసి యూజ్ అండ్‌త్రోగానే భావిస్తారని ఆరోపించారు. అంతేకాకుండా తన అభిమానులు ఓట్లు హోల్‌సేల్‌గా అమ్ముకునేందుకు అప్పుడప్పుడు వస్తుంటారని దుయ్యబట్టారు. సొంతపార్టీని, సొంతవర్గాన్ని దేనికోసం అమ్ముకునే వ్యాపారి పవన్ అని ఆరోపించారు. మన రాష్ట్రమైనా, మన ప్రజలైనా, మన కాపులైనా ఇలాంటి వ్యక్తికి ఏమి ప్రేమ ఉంటుందని ఒకసారి ఆలోచన చేయాలని సిఎం కోరారు. వీరందరికి కూడా ఒక్కటే మనస్తత్వమని, వీరికి అధికారం కావాల్సింది, వీరు దోచుకున్నది హైదరాబాద్‌లో పంచుకోవడానికేనని, ఇదే మన రాష్ట్రంపై వీరికి ఉన్న ప్రేమ అని ప్రజలు ఆలోచించాలని తెలిపారు. మన రాష్ట్రం పట్ల ప్రేమ లేని వారు.. మన రాష్ట్ర ప్రజలపై ప్రేమ లేని వారు, మన రాష్ట్రంలో కనిపించని వారు అనుక్షణం మన రాష్ట్రం గురించి మాట్లాడుతుంటారని, కోపంతో ఊగిపోతుంటారని, అధికారం చంద్రబాబుకు పోయే సరికి వీరందరికీ ఫ్యూజులు పోతాయని సీఎం విమర్శించారు. రాజకీయాలు అంటే అర్థం చనిపోయిన తర్వాత కూడా బతకాలనే తపన, తాపత్రయంతో అడుగులు వేయటమని దీన్నే రాజకీయం అంటారని విలువలు విశ్వసనీయత అంటారని సీఎం చెప్పారు.

## ఏసిబి కోర్టు అనుమతి

≫ సిఐడి వాదన. మొత్తం రూ.రెండు వేల కోట్లు ప్రాజెక్ట్ కింద మొదటి దశలో రూ.333 కోట్లు విలువైన పనులు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన మంత్రివర్గంలో ఐటి శాఖను నిర్వహిస్తున్న నారా లోకేష్‌కు అత్యంత సన్నిహితుడై వేమూరి హరికృష్ణ ప్రసాద్‌కుఉ చెందిన టెరాస్టార్ కంపెనీకి టెండర్లు అనుమతించినట్లు ఆరోపణ. వీటిని సీఐడీ న్యాయవాది ఎసిబి కోర్టులో వివరించారు. స్కిల్ స్కామ్‌లో నిందితునిగా ఉన్న చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. ఈ నెల 19వరకు ఆయన జ్యూడిషియల్ రిమాండ్ కొనసాగింపు ఉంది. ఈ పరిణామాల నడుమ పిటి వారెంటుపై ఆయనను వచ్చే సోమవారం వ్యక్తిగతంగా చంద్రబాబును హాజరు పర్చాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ నెల13న చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్‌పిటిషన్‌పై సుప్రీంకోర్టులో వాదనలు జరుగనున్నాయి. సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి తాము వ్యవహరిస్తామని ఎసిబి కోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే చంద్రబాబు తరపు న్యాయవాదాలు కాల్‌డేటాపై దాఖలు చేసిన పిటిషన్‌ను ఏసీబీ కోర్టు విచారణకు స్వీకరించింది. ఈ కేసు విచారణ సమయంలో చంద్రబాబు తరపు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్, సిఐడి న్యాయవాది వివేకానంద మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో దమ్మాలపాటి శ్రీనివాస్‌కు మద్దతుగా అడ్వోకేట్ అన్ రికార్డుల్లో లేని ఇద్దరు న్యాయవాదుల వ్యవహారసరళిపట్ల న్యాయమూర్తి అభ్యంతరం తెలిపారు. వారిని బయటకు పంపించాలంటూ తీవ్ర అసహనంతో బెంచ్ దిగివెళ్లిపోయారు.

## నేడు హైకోర్టు తీర్పు

≫ లపై కురబలకోట మండలం ముదివేడు పోలీసులు కేసులు నమోదుచేసారు. ఇందులో చంద్రబాబును ఏ-1 నిందితునిగా చేర్చారు. హత్యాయత్నంతోపాటు వివిధ సెక్షన్లు కింద కేసులు నమోదు చేసారు. చంద్రబాబు ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం గత నెల 26న హైకోర్టులో పిటిషన్ వేసారు. ఇందుకు సంబంధించి గురువారం జరిపిన విచారణలోను చంద్రబాబు తరపు న్యాయవాది వాదిస్తూ చంద్రబాబుపై అధికారపార్టీ నేతలే దాడి జేసి, వాళ్లే కేసు పెట్టారని కోర్టుకు తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే చాలా మందికి ముందస్తు బెయిల్ కుడామంజూరు చేసారన్నారు. అందువల్ల చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. చంద్రబాబు అంగుళ్ళలో ఉద్రేకపూరిత ప్రసంగం చేసి, కార్యకర్తలను రెచ్చగొట్టారని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టులో వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న తరువాత హైకోర్టు తీర్పు రిజర్వు చేసింది. శుక్రవారం తీర్పు వెల్లడించనున్నది.



గురువారం మాతా వైష్ణోదేవి ఆలయాన్ని రాష్ట్రపతి ముర్ము సందర్శించిన దృశ్యం

# 'స్కిల్ స్కాం'లో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ 17కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు12:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. గురువారం స్కిల్‌స్కామ్‌లో చంద్రబాబు బెయిల్ వ్యవహారంలో విచారణ చేపట్టిన హైకోర్టుఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని సిఐడిని హైకోర్టుట ఆదేశించింది. స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు నిధుల దుర్వినియోగాని పాల్పడ్డారని సిఐడి ఆరోపించింది. గత నెల 9 అరెస్టయిన ఆయనను విజయవాడ ఎసిబి కోర్టు రాజమండ్రి సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు పంపింది. ఈ కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ఎసిబి కోర్టు డిస్మిస్ చేసింది. ఎసిబి కోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టులో నిన్న బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు. ఈ కేసులో తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఎపి హైకోర్టును చంద్రబాబు హైకోర్టును కోరారు. తాను ఈ కేసులో సిఐడికి అన్ని విధాలుగా సహకరిస్తానని స్పష్టం చేసారు.

ఈ కేసులో తాము నేరం చేయలేద నడానికి పలు ఆధారాలు ఎసిబి కోర్టుకు బెయిల్ కోరుతూ చూపించామన్నారు, తమ వాదనలు విన్పించుకోకుండా బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు కొట్టివేసిందన్నారు. తాను ప్రజా జీవితంలో ఉన్నానని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిని అన్నారు. దర్యాప్తుకు సహకరిస్తానని తెలిపారు. చంద్రబాబు అభ్యర్ధనలను ఆయన న్యాయవాది కోర్టుకు తెలిపారు.

ఈ కేసులో సీఐడీని కౌంటర్ కోరామని, ఈ నెల17న బెయిల్‌పై తమ నిర్ణయం ప్రకటిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.

## ఓ మైలురాయి

≫ గత సెప్టెంబర్‌లోనే అంగీకరించిందని అమర్నాథ్ చెప్పారు. మొదటి విడతగా వెయ్యి మంది ఉద్యోగులతో తమ కార్యకలాపాలను ప్రారంభిస్తామని ఇన్ఫోసిస్ యాజమాన్యం ప్రకటించడం విశాఖ ఐటీ రంగానికి శుభ పరిణామమం ఆయన అన్నారు. విశాఖ నగరాన్ని బీచ్ ఐటి డెస్టినీగా తీర్చిదిదేందుకు ఇప్పటికే ప్రభుత్వం చొరవ తీసుకుందని పలు కంపెనీలు విశాఖలో అడుగుపెట్టాయని ఆయన చెప్పారు. అయితే ప్రముఖ ఐటీ కంపెనీ విశాఖపట్నం వస్తే మిగిలిన పెద్ద పెద్ద ఐటీ సంస్థలు విశాఖపట్నం వైపు దృష్టి కేంద్రీకరిస్తాయని, అప్పుడే విశాఖ ఐటి రంగంలో ఎదగడానికి అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అందులో భాగంగానే ఇన్ఫోసిస్ కంపెనీని విశాఖకు తీసుకు వచ్చామని ఆయన తెలిపారు. ఇన్ఫోసిస్ సంస్థ 3000 మందికి ఉద్యోగాలు ఇచ్చే దిశగా పయనించాలని మంత్రి అమర్నాథ్ ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రభుత్వం తరపున కావాల్సిన సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న ఇన్ఫోసిస్ కంపెనీలలో విశాఖకు చెందిన నాలుగు నుంచి ఐదు వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని, వారిని విశాఖ కార్యాలయానికి బదిలీ చేస్తే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని ఇన్ఫోసిస్ యాజమాన్యం భావిస్తోందని అమర్నాథ్ తెలిపారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:12/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 257496
2nd Prize Rs.7000/- 65015
3rd Prize Rs.3500/-
07231 08957 16595 20625 23275
43038 54091 86625 91339 95538
4th Prize Rs.200/-
0467 0484 2095 3053 3411 6362 7204
8039 8373 8854
5th Prize Rs.100/-
1247 1281 1786 3334 3450 5905 7986
8193 8524 8727
6th Prize Rs.50/-
0329 1724 3041 4660 6153 7190 8809
0447 1785 3259 4711 6525 7248 8870
0452 1877 3277 4722 6643 7405 9089
0458 1923 3407 4841 6682 7544 9446
0622 1990 3485 5342 6708 7944 9557
0761 2007 3495 5345 6725 7978 9602
0879 2064 3508 5484 6759 7996 9607
0914 2420 3812 5568 6942 8106 9716
1136 2427 3870 5589 6960 8311 9802
1243 2495 3936 5645 6999 8343 9844
1338 2583 4012 5651 7085 8525
1343 2807 4037 5673 7137 8542
1462 2865 4254 5717 7176 8698
1494 2934 4349 5810 7180 8733
1519 2938 4578 6118 7185 8764

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 557930
2nd Prize Rs.7000/- 93403
3rd Prize Rs.3500/-
10665 11615 22133 24290 26110
34270 42422 48876 66587 94203
4th Prize Rs.200/-
0864 1840 4743 5089 5180 6521 8637
9415 9591 9790
5th Prize Rs.100/-
0503 0954 1467 1866 4629 6187 6392
6834 7455 8173
6th Prize Rs.50/-
0293 1060 2862 5123 6507 8085 9138
0373 1238 2917 5125 6592 8209 9176
0384 1246 2923 5460 6783 8329 9255
0525 1309 2956 5613 6810 8377 9294
0601 1331 3030 5679 6867 8408 9381
0651 1778 3294 5742 6959 8627 9449
0671 1794 3373 5944 7049 8632 9462
0736 1815 3700 5973 7116 8686 9579
0751 1826 3781 6032 7194 8758 9597
0793 1869 3797 6142 7442 8838 9994
0834 1913 3901 6292 7510 8929
0839 1957 4391 6303 7607 8936
0858 1964 4494 6349 7722 8947
0904 2457 4753 6364 7742 8971
0946 2553 5052 6393 7917 9106

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:12/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 974248
2nd Prize Rs.7000/- 71810
3rd Prize Rs.3500/-
11351 40209 43425 44557 56891
70775 85979 91546 93765 95594
4th Prize Rs.200/-
0612 0903 1013 1389 2235 2646 2684
5204 5328 9181
5th Prize Rs.100/-
0093 1918 3669 4386 5740 6444 6843
8327 8769 9671
6th Prize Rs.50/-
0190 1492 3537 4774 5936 7384 8717
0242 1531 3650 4802 6003 7409 8781
0507 1765 3700 4872 6161 7692 8819
0555 2227 3735 4881 6445 7708 8861
0564 2416 3815 4968 6482 7808 9115
0643 2563 4071 5005 6520 7868 9583
0713 2811 4093 5007 6560 7871 9702
0724 2820 4201 5093 6657 7926 9745
0776 2839 4254 5131 6682 7961 9849
0960 2880 4369 5184 6797 8143 9889
1053 2887 4378 5314 6833 8198
1056 2945 4424 5338 6837 8288
1058 3120 4613 5583 7116 8588
1097 3343 4623 5652 7290 8638
1168 3443 4668 5837 7317 8677

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 663614
2nd Prize Rs.7000/- 20785
3rd Prize Rs.3500/-
10589 35961 36052 42448 44071
70571 72752 77240 81890 86345
4th Prize Rs.200/-
0023 0337 1189 3383 3960 4199 4962
5235 6102 8928
5th Prize Rs.100/-
2410 5676 6000 6294 6396 7646 7657
8031 8597 8656
6th Prize Rs.50/-
0040 1126 2700 4528 5559 7192 8873
0093 1182 2713 4622 5681 7546 8927
0199 1204 2736 4647 5886 7625 9049
0365 1208 2830 4662 5980 7794 9060
0536 1306 2997 4806 6077 7981 9120
0542 1381 3120 4808 6095 8162 9352
0547 1465 3177 4918 6112 8279 9453
0608 1521 3190 4943 6251 8369 9639
0680 1601 3300 5028 6410 8430 9768
0683 2007 3343 5041 6447 8443 9904
0713 2034 3832 5056 6522 8579
0754 2048 4067 5117 6598 8632
0919 2370 4081 5149 6851 8736
1007 2406 4138 5299 6921 8753
1041 2557 4515 5307 7073 8772

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:12/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 426100
2nd Prize Rs.7000/- 71373
3rd Prize Rs.3500/-
12712 26620 47617 49219 72245
73611 88360 91693 91952 92033
4th Prize Rs.200/-
0285 2662 3251 5432 6561 6622 7048
7248 7679 9862
5th Prize Rs.100/-
0020 0092 0840 2021 2359 3308 6518
8437 8646 9520
6th Prize Rs.50/-
0242 1971 3219 4033 6171 7753 9036
0422 2015 3565 4162 6391 7988 9067
0590 2019 3583 4219 6503 8209 9111
0633 2223 3660 4281 6596 8308 9282
0764 2272 3670 4348 6657 8363 9297
0857 2355 3678 4397 6683 8463 9314
1084 2477 3681 4726 6734 8506 9342
1347 2488 3724 5025 6892 8511 9522
1364 2536 3725 5045 6918 8610 9619
1383 2598 3742 5114 7256 8660 9910
1421 2623 3764 5125 7261 8726
1584 2937 3793 5465 7438 8748
1623 3055 3833 5661 7477 8763
1682 3100 3906 5712 7683 8908
1769 3143 3954 5730 7713 8970

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 795327
2nd Prize Rs.7000/- 95333
3rd Prize Rs.3500/-
00022 04416 08413 22640 27251
52031 52890 61554 74195 94758
4th Prize Rs.200/-
0505 0932 1210 1616 1656 2608 4994
5627 8777 9288
5th Prize Rs.100/-
3387 3433 4746 4948 5617 5859 8164
9075 9403 9734
6th Prize Rs.50/-
0028 1601 2943 5138 6173 7764 9280
0307 1664 3205 5198 6308 7765 9332
0329 1704 3366 5274 6365 7769 9333
0438 2125 3375 5277 6381 7806 9349
0521 2232 3471 5302 6479 7851 9461
0523 2392 3583 5486 6576 8064 9508
0528 2571 3584 5543 6642 8281 9545
0597 2572 3653 5769 6693 8658 9989
0698 2574 3797 5855 6866 8782 9991
0799 2634 4093 5866 6875 8852 9997
0853 2704 4270 5890 7029 8871
1200 2752 4605 5902 7552 9047
1280 2823 4691 5918 7693 9111
1316 2897 4863 5967 7702 9140
1436 2915 5132 6170 7713 9279

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:12/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 914111
2nd Prize Rs.7000/- 08154
3rd Prize Rs.3500/-
09394 23539 33124 59238 60496
67125 69118 69369 71410 99134
4th Prize Rs.200/-
0320 1780 2710 2857 3184 4523 6452
6831 6872 9097
5th Prize Rs.100/-
0114 2059 3084 4511 5547 6833 7078
7519 7966 9019
6th Prize Rs.50/-
0036 1188 2358 4632 5770 6951 8990
0097 1190 2454 4724 5783 7160 9017
0102 1226 2662 4747 5814 7247 9092
0259 1240 2690 4812 5918 7257 9415
0280 1247 2705 4845 5933 7469 9526
0451 1485 2841 4926 5941 7556 9648
0529 1539 3017 4946 6060 7595 9669
0655 1758 3180 5071 6113 7712 9782
0670 1841 3814 5077 6200 7839 9837
0753 1869 3877 5554 6356 7893 9968
0794 1899 3894 5575 6512 8195
0840 2005 3963 5639 6632 8428
0905 2014 4351 5642 6660 8742
0939 2071 4534 5655 6667 8946
1164 2337 4574 5759 6825 8976

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 173932
2nd Prize Rs.7000/- 87090
3rd Prize Rs.3500/-
07831 12172 30740 42472 55005
57546 62644 66788 71671 83078
4th Prize Rs.200/-
0452 2331 4086 4596 5147 6255 6273
6426 9016 9834
5th Prize Rs.100/-
0353 1118 1650 2227 2371 4677 5287
5677 8234 8792
6th Prize Rs.50/-
0009 2028 3979 4839 6003 7309 8706
0229 2107 3998 4870 6066 7491 8921
0298 2266 4062 4881 6153 7541 8941
0303 2305 4110 4907 6274 7593 8949
0361 2361 4114 4912 6316 7791 9312
0504 2589 4220 4981 6374 7796 9393
0627 2659 4235 5050 6479 7860 9419
0648 2795 4353 5233 6642 7921 9512
0992 2853 4398 5373 6872 7923 9775
1114 3250 4459 5447 6912 8093 9982
1249 3264 4627 5463 6979 8213
1365 3428 4649 5571 6991 8272
1399 3614 4676 5764 7044 8559
1621 3798 4722 5960 7064 8605
1890 3890 4774 5978 7066 8613

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:12/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 133923
2nd Prize Rs.7000/- 23744
3rd Prize Rs.3500/-
32786 38709 40682 48169 48606
58895 61676 82484 83926 84194
4th Prize Rs.200/-
1331 1954 2614 3286 3427 5854 6479
7783 8881 9340
5th Prize Rs.100/-
0011 0782 2683 3373 3524 3694 3701
4938 7303 7503
6th Prize Rs.50/-
0210 1431 2768 4054 5575 7585 9449
0238 1608 2833 4206 5615 7760 9625
0398 1714 2873 4301 5803 7862 9675
0592 1800 3031 4479 5990 7895 9691
0615 1835 3109 4512 6144 7901 9735
1017 1888 3160 4538 6414 8015 9782
1044 1926 3260 4598 6489 8111 9801
1068 2039 3323 5024 6492 8285 9866
1121 2089 3447 5043 6495 8377 9913
1127 2139 3466 5231 6503 8633 9990
1342 2174 3578 5237 6635 8641
1345 2241 3679 5254 6864 8863
1358 2263 3747 5421 6899 9120
1397 2363 3773 5477 7069 9212
1430 2409 3975 5547 7224 9424

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 862517
2nd Prize Rs.7000/- 54216
3rd Prize Rs.3500/-
00804 08300 26544 27648 38789
43249 46646 57287 67880 71810
4th Prize Rs.200/-
0731 1478 2021 2356 3815 5119 6697
6926 9107 9356
5th Prize Rs.100/-
1071 3653 3804 4727 6102 6819 7153
7193 7435 9511
6th Prize Rs.50/-
0135 1679 3535 5219 6985 7706 9104
0206 1770 3613 5245 7043 7787 9141
0295 2035 3631 5415 7148 7804 9436
0372 2206 3658 5463 7282 7943 9550
0636 2277 3794 5468 7300 8087 9588
0703 2473 3803 5744 7340 8137 9641
0791 2493 3877 5914 7399 8519 9734
0885 2497 4202 5930 7413 8635 9739
0907 2685 4353 5943 7451 8694 9775
0989 2688 4439 6246 7547 8715 9938
1176 2731 4485 6363 7603 8915
1471 2774 4662 6753 7606 8925
1591 3078 4701 6807 7612 8952
1667 3092 4863 6835 7621 9033
1668 3106 5072 6950 7659 9042

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:12/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 241125
2nd Prize Rs.7000/- 85511
3rd Prize Rs.3500/-
17727 28287 28581 39255 41529
52221 52352 52794 63322 74433
4th Prize Rs.200/-
0014 1661 2990 4133 4205 4272 5254
6780 7585 8847
5th Prize Rs.100/-
0387 4794 4921 5647 6467 7682 7915
7972 8126 9661
6th Prize Rs.50/-
0159 2070 3130 4580 5806 6988 8559
0339 2143 3396 4635 5850 7087 8694
0560 2179 3450 4666 5856 7432 8708
0577 2199 3675 4785 6201 7577 8758
0578 2240 3678 4802 6215 7805 9005
0856 2258 3738 4822 6258 7942 9288
0924 2325 3809 5046 6323 7960 9514
1017 2418 4002 5064 6441 7992 9539
1250 2532 4099 5109 6594 8062 9730
1399 2542 4110 5388 6704 8142 9994
1437 2717 4122 5412 6776 8163
1530 2750 4168 5462 6781 8290
1920 2856 4179 5482 6820 8418
2044 2944 4186 5512 6899 8500
2059 3034 4338 5524 6907 8520

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 449310
2nd Prize Rs.7000/- 62409
3rd Prize Rs.3500/-
16519 27646 38287 49807 51730
62801 73405 73860 84528 95153
4th Prize Rs.200/-
1722 1904 3045 4510 5028 5205 8417
8550 9275 9999
5th Prize Rs.100/-
1342 1389 3661 4598 5174 5176 5354
7143 7191 7309
6th Prize Rs.50/-
0345 2080 2982 4012 5736 7756 8707
0358 2096 3079 4072 5801 7823 9013
0470 2099 3085 4285 5848 7944 9133
0537 2217 3087 4344 5911 8036 9179
0999 2283 3118 4502 5913 8052 9466
1174 2290 3338 4512 6295 8141 9482
1400 2296 3356 4570 6360 8235 9522
1476 2414 3443 4970 6431 8281 9586
1545 2456 3451 5131 6625 8336 9708
1628 2496 3732 5135 6721 8381 9922
1691 2503 3821 5191 7193 8387
1791 2815 3851 5193 7359 8445
1800 2824 3937 5283 7364 8464
1806 2839 3960 5500 7377 8561
1993 2875 3962 5697 7464 8692

# కైలాస శిఖరం వద్ద ప్రధాని

**డెహ్రాడూన్, అక్టోబరు 12:** సరిహద్దు రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన బిజిబిజీగా సాగుతోంది. గురువారం ఉదయం పిథోరాగఢ్‌కు చేరుకున్న ఆయన ఆది కైలాస పర్వత శిఖరాన్ని దర్శించారు. అక్కడి మహాశివుడి ఆలయంతోపాటు పార్వతీకుండ్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ స్థానిక సంప్రదాయ వస్త్రధారణలో కనిపించారు. ఉత్తరాఖండ్ పర్యటనలో భాగంగా మోడీ పలు ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించారు. ఇందులో భాగంగా పార్వతీకుండ్ ఒడ్డున ఉన్న శివపార్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి శంఖాన్ని పూరించారు. తలపాగా, రంగాతో కూడిన సంప్రదాయ గిరిజన వస్త్రధారణతో హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆది కైలాస పర్వత శిఖరానికి అభిముఖంగాకూర్చొని కొద్దిసేపు ధ్యానంచేశారు. ఈ క్రమంలో మోడీకి స్థానిక పూజారులు వీరేంద్ర కుటియాల్, గోపాల్ సింగ్‌లు తోడుగా ఉన్నారు. అనంతరం అక్కడి నుంచి సరిహద్దుల్లోని గుంజీ గ్రామాన్ని మోడీ సందర్శించారు. స్థానికులతో పాటు భద్రతా సిబ్బందితో కూడా ఆయన ముచ్చటించారు. స్థానిక వస్తుప్రదర్శనను తిలకించారు. సమీపంలోని జగేశ్వర్ ధామ్‌లోని శివాలయ సందర్శనకు వెళ్లారు.

# ఇజ్రాయెల్‌పై హమాస్ ముప్పేట దాడి

≫ గురువారం ప్రత్యేక విమానంలో ఇజ్రాయెల్‌నుంచి తిరిగి తీసుకురావాలని భావిస్తున్నారు. ఫస్ట్ బ్యాచ్‌లో స్వదేశానికి తిరిగి రావాలనుకునే భారతీయ పౌరులకు ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం ఈమెయిల్ చేసింది. ఇజ్రాయెల్, పాలస్తీనాలోని యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న భారతీయ పౌరులకు సమాచారం, సాయం అందించడానికి ఢిల్లీలోని కంట్రోల్ రూమ్ ప్రత్యేక అత్యవసర హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసింది.

**గాజాకు ఇజ్రాయెల్ భారీ హెచ్చరిక.. అప్పటివరకూ నీళ్లుచ విద్యుత్ రావు**

హమాస్ (పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్) అనవసరంగా ఇజ్రాయెల్‌తో కయ్యానికి కాలు దువ్విందా? ఆ దేశంపై దాడులు చేసి తన గోతి తానే తవ్వుకుందా? ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే, ఆ ప్రశ్నలకు అవుననే సమాధానమే వినిపిస్తోంది. మెరుపుదాడులు చేసి ఇజ్రాయెల్‌కి షాక్ ఇవ్వాలని అనుకున్న హమాస్ ఇప్పుడు తన పూర్తిగా ఇరకాటంలో పడిపోయింది. ఇజ్రాయెల్‌ని రెచ్చగొట్టి తన చావును తానే కొనితెచ్చుకుంది. ఎలాంటి హెచ్చరికలు జారీ చేయకుండానే తమపై దాడి చేయడంతో తీవ్రంగా మండిపడిన ఇజ్రాయెల్.. హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టాలన్న దిశగా దూసుకుపోతోంది. ఇప్పటికే ఇజ్రాయెల్ వైమానిక దళాలు హమాస్ రహస్య స్థావరాలపై బాంబుల వర్షం కురిపిస్తున్నారు. భవనాలు, యూనివర్సిటీలు, మసీదులు.. ఇలా హమాస్ ఉగ్రవాదులు ఎక్కడున్నా సరే, ఆ ప్రాంతాల్లో దాడులు చేస్తున్నారు. దీంతో. గాజా మొత్తం చెత్త దిబ్బలాలా మారిపోయింది. యుద్ధానికి ముందు వరకూ అందమైన నగరంగా విరాజిల్లిన గాజా.. ఇప్పుడు శవాల దిబ్బ, చెప్పకుప్పగా మారింది. ఎట్టి పరిస్థితుల్లోనూ హమాస్‌ని విడిచిపెట్టకూడదన్న ఉద్దేశంతోనే ఇజ్రాయెల్ ఈ తరహా దాడులకు దిగింది. దీనికి తోడు గాజాపై ఎన్నోఆంక్షలు విధించింది. విద్యుత్, ఆహారం, ఇంధన సరఫరాలను నిషేధించింది. ఇప్పుడు తాజాగా గాజాకు ఇజ్రాయెల్ మరో బిగ్ వార్నింగ్ ఇచ్చింది. కిడ్నాప్ చేసిన తమ ఇజ్రాయెల్ పౌరుల్ని విడిచిపెట్టేంత వరకూ గాజాలోకి ప్రాథమిక వనరులు లేదా మానవతా సహాయాన్ని తమ దేశం అనుమతించబోదని ఇజ్రాయెలీ ఇంధన మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ గురువారం తేల్చి చెప్పారు. “గాజాకు మానవతా సహాయం అందించడమా? ఛాన్సే లేదు. ఇజ్రాయెల్ నుంచి అపహరించిన ఇజ్రాయెలీ పౌరుల్ని తిరిగి స్వదేశానికి పంపేవరకు గాజాలో విద్యుత్ ఉండదు. నీళ్లు కూడా అందించబడవు. ఇంధన ట్రక్కు కూడా గాజాలోకి ప్రవేశించదు” అంటూ ఓ ప్రకటనలో తెలిపారు. హమాస్ తమతో యుద్ధానికి దిగి చాలా పెద్ద తప్పు చేసిందన్న ఆయన .. ఈ గ్రూపునకు ఇదే ఆఖరి యుద్ధం కాబోతుందని కూడా హెచ్చరించారు. కాగా.. గాజా ఇప్పటికే అంధకారంలో ఉంది. బుధవారం గాజాలో ఏకైక విద్యుత్ కేంద్రం పనిచేయడం ఆగిపోవడంతో.. అక్కడి ప్రజలందరూ విలవిల్లాడుతున్నారు. యుద్ధ వాతావరణం నేపథ్యంలో తమ ప్రాణాలు అరచేతిలో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఎప్పుడు, ఎక్కడి నుంచి తమ మీదకు రాకెట్ వచ్చిపడుతోందనినని భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్ ఎన్నో ఆంక్షలు విధించినా, బాంబులు వర్షం కురిపిస్తున్నా హమాస్ వెనక్కు తగ్గడంలేదు. ఆ సంస్థ సైతం ఇజ్రాయెల్‌పై ముప్పేట దాడి చేస్తూనే ఉంది. దీంతో.. ఈ యుద్ధంలో రెండువైపులా మూడువేల మందికి పైగా ప్రజలు మృతి చెందారు.

# హామీలు 99 శాతం పూర్తి

≫ ఆర్థిక పరిస్థితి ఎలావున్నా ప్రతి పేదవాడికి గూడు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పక్కా గృహాలను నిర్మించారన్నారు. ప్రజల యొక్క ఆరోగ్యం విద్య ఆహారం విషయంలో ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా అభినందనలు అందుకుంటున్నాయన్నారు. ఈ సందర్భంగా సభలో లబ్ధిదారులు ఆకుల దుర్గ, క్రొవ్విడి వెంకటలక్ష్మి, అవిడి జయ కుమారి మాట్లాడుతూ పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేసారు. వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఇటీవల తన మామగారు మరణించారని అద్దె ఇంటివారితో సమస్యలేకుండా తన స్వగృహంలో ఆయన కర్మకాండలను జరిపించామని సొంత ఇల్లు యొక్క అవసరం సంతృప్తి అప్పుడు తెలిసిందన్నారు. కొంతమంది ప్రభుత్వం ఇచ్చే నగదును తీసుకుంటూ తిరిగి ప్రభుత్వాన్నే విమర్శించడం ఎందోబాధగావుందని జయకుమారి వాపోయారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో 28 వేల వరకు గృహనిర్మాణాలు పూర్తిచేసామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 13-10-2023, శుక్రవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
చతుర్దశి రా.9.51, ఉత్తర మ.2.10,
వ.రా.11.21-1.06,
దు.ఉ.8.21-9.08
2) మ.12.17-1.04
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వారఫలం

**మేషం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఉద్యోగులకు హోదాలు పొందుతారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మిథునం :** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది. వస్తు లాభం.

**సింహం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణ వత్తిడులు తొలగి ఊరట చెందుతారు.

**కన్య :** పనుల నిదానంగా పూర్తి చేస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**తుల :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకొంటారు. ధనలాభం.

**ధనుస్సు :** విలువైన వస్తు కొనుగోలు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం :** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. వాహన సౌఖ్యం

**మీనం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

వనిత
నవ వారంభవాల్లో వనితాస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

13-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 254, పేజీలు : 10+6 వెల : 6.50

బాట్లా హౌస్ కేసు.. ఉగ్రవాది మరణశిక్ష తగ్గింపు 5లో

బీహార్ రైలు ప్రమాదం: రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా



గురువారం ఉత్తరాఖండ్‌లోని కైలాస శిఖరంవద్ద ధ్యానముద్రలో ప్రధాని మోడీ 2లో

## కైలాస శిఖరం వద్ద ప్రధాని

ఉత్తరాఖండ్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మోడీ

# పేదలకోసం ఇళ్లు కాదు.. ఊళ్లు



గురువారం సామర్లకోటలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, హాజరైన జనసందోహం

31 లక్షల కుటుంబాలకు ఇంటి స్థలాలిచ్చాం

17 వేల జగనన్న కాలనీలు ఏర్పాటు

7.43 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి

చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ అందరూ పక్కరాష్ట్రంవారే

'దత్తపుత్రుడి' శాశ్వత చిరునామా హైదరాబాదే.. అతడి ఇల్లాలు మాత్రం మారుతుంటుంది

సామర్లకోట బహిరంగ సభలో సిఎం జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్మించిన 7.43 లక్షల గృహ ప్రవేశాల్లో భాగంగా కాకినాడ జిల్లా సామర్లకోట జగనన్న కాలనీలో ఇళ్ల గృహ ప్రవేశాలను ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్మోహనరెడ్డి మాట్లాడారు. చంద్రబాబు కంటిన్యూగా నెల రోజుల పాటు మన రాష్ట్రంలో ఉన్నారా.. చంద్రబాబు ఇప్పుడు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. చంద్రబాబు, లోకేష్, దత్తపుత్రుడు, బాలకృష్ణ ఎవరూ మన రాష్ట్రంలో ఉండరు. చంద్రబాబు సొంతిళ్లు పక్క రాష్ట్రంలో ఉంది. దత్తపుత్రుడి శాశ్వత చిరునామా హైదరాబాద్. దత్తపుత్రుడి ఇల్లాలు మాత్రం మూడు నాలుగేళ్లకు మారుతుందని ఎద్దేవా చేశారు. ప్యాకేజీ స్టార్‌కు భీమవరంతో, గాజువాకతో సంబంధం లేదు. ఎల్లోబ్యాచ్‌కు ప్రజల మీద ప్రేమలేదు. వీళ్లకి కావాల్సింది కేవలం అధికారం. వీళ్ల కేవలం ఆంధ్ర రాష్ట్రాన్ని దోచుకోవడం, హైదరాబాద్‌లో దోచుకున్నది పంచుకుంటారు. వీళ్లంతా మనతో చేసేది కేవలం వ్యాపారమే. తన అభిమానుల ఓట్లను హోల్‌సేల్‌గా అమ్ముకునేందుకు అప్పుడప్పుడు వస్తుంటాడు ప్యాకేజీ స్టార్. సొంత పార్టీని, సొంత వర్గాన్ని అమ్ముకునే వ్యాపారి పవన్ అని సిఎం జగన్ బహిరంగ సభలో విమర్శించారు.

గురువారం సామర్లకోటలో ఏర్పాటు చేసిన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో సిఎం జగన్ పాల్గొన్నారు. అనంతరం జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం జగన్ ప్రసంగించారు. మీ బిడ్డ కడుతున్నవి ఇళ్లు కాదని, ఊళ్లని ≫2


## హామీలు 99 శాతం పూర్తి

### - మంత్రి కారుమూరి

**తణుకు (నరసాపురం) అక్టోబర్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్పించిందని ప్రధానంగా గత ప్రభుత్వంలో ఒకఇల్లుగానీ ఒక సెంటుస్తలం గానీ ఇవ్వని పరిస్థితిలో ఈ నాలుగేళ్లలోనూ ఐదు లక్షల ళ్లను పూర్తిచేసిన ఘనత పేదల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని దువ్వగ్రామంలో జగనన్న లేఅవుట్‌లలో గృహోత్సవాలను ఆయన ప్రారంభించారు. వైఎస్సార్ జగనన్న కాలనీ లేఅవుట్ ముఖద్వారం వద్ద ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆయన ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ఆర్థిక అవసరాలను గుర్తించి రాష్ట్ర ≫2

## చంద్రబాబుపై పిటి వారంట్‌కు

# ఎసిబి కోర్టు అనుమతి



### 16న ఆయనను వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుపరచాలని ఆదేశం

### చంద్రబాబు న్యాయవాదులు ఇద్దరి తీరుపట్ల న్యాయమూర్తి అసహనం

**విజయవాడ,అక్టోబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** ఫైబర్‌నెట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజయవాడ ఎసిబి కోర్టు ఊహించని రీతిలో షాకిచ్చింది. ఆయనపై ఫైబర్‌నెట్ కేసులో పీటీ వారెంట్‌ను విజయవాడ ఎసిబి కోర్టు అనుమతించింది. విచారణ నిమిత్తం ఆయనను నేరుగా కోర్టు హాజరు పర్చాలని ఆదేశించింది. వచ్చే సోమవారం అంటే ఈ నెల16న ఉదయం 10.30గంటలనుంచి సాయంత్రం 5గంటలలోపు చంద్రబాబు తమ ఎదుట హాజరు పర్చాలని న్యాయమూర్తి సిఐడికి స్పష్టమైన ఆదేశాలను ఇచ్చారు. ఫైబర్‌నెట్ కేసులో పిటి వారెంట్‌పై ఎసిబి కోర్టులో గురువారం సిఐడి న్యాయవాది వివేకానంద సుదీర్ఘ వాదనలను విన్పించారు. టిడిపి ప్రభుత్వ హయంలో కేంద్ర, ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఫైబర్‌నెట్ ప్రాజెక్టుల్లో మాజీ సిఎం చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారన్నదీ ≫2

### చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ 17కు వాయిదా 2లో

## అంగళ్లు కేసులో నేడు హైకోర్టు తీర్పు

**విజయవాడ,అక్టోబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** అంగుళ్ల అల్లర్ల కేసులో విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ హైకోర్టులో విచారణ పూర్తయింది. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. తీర్పును శుక్రవారం వెల్లడిస్తామని తెలిపింది. "సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి" ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్దానం తీర్పును రిజర్వు చేసింది, తీర్పును శుక్రవారం వెల్లడిస్తామని తెలిపింది. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్దబేరి పేరిట ఆగస్టు4న అన్నమయ్య జిల్లాలో చంద్రబాబు పర్యటించారు. అంగుళ్ల మీదుగా ఆయన వెళ్తున్నప్పుడు టిడిపి,వైకాంగ్రెస్ శ్రేణుల నడుమ పరస్పర కవ్వింపు చర్యలు చోటు చేసుకున్నాయి. ఇవి తీవ్ర ఘర్షణలకు దారితీసాయి. ఈ ఘటనలో ఉభయపక్షాల కార్యకర్తలతో పాటు, పోలీసులు గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి పరస్పర ఫిర్యాదులను అనుసరించి కేసులు నమోదయ్యాయి. చంద్రబాబుతో సహా టిడిపికిచెందిన 179 మంది నేత ≫2



## లోకేష్ ముందస్తు బెయిలు పిటిషన్ డిస్పోజ్

### స్కిల్ స్కాం కేసు

**విజయవాడ,అక్టోబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో మాజీ ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ రాష్ట్ర హైకోర్టు డిస్పోజ్ చేసింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో నారా లోకేష్‌పై అభియోగాలను విచారిస్తున్నామని బెయిల్‌పై వాదనల సందర్భంగా సిఐడి తరపు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు. ఆయనను ఈ కేసులో నిందితునిగా సిఐడి చూపలేదని సిఐడి న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు. విచారణలో లోకేష్ నిందితునిగాచేర్చితే 14-ఏ సీఆర్సీ నిబంధనలను అనుసరిస్తామని వివరించారు. నిందితునిగా పేర్కొని కేసులో ముందస్తు బెయిల్ ఏమిటనీ హైకోర్టు లోకేష్ న్యాయవాదిని ప్రశ్నించింది. సిఐడి దాఖలుచేసిన రిమాండ్‌రిపోర్టులో చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులు స్కిల్‌స్కామ్‌లో ఉన్నట్లు తెలిపిందని కోర్టుకు వివరించారు, లోకేష్ చంద్రబాబుకు కుమారుడైనందున ఆయనను అరెస్ట్‌చేసే అవకాశం ఉందని భావించామన్నారు. ఆయనను సిఐడి అరెస్ట్ చేసి, ఇబ్బంది పెట్టే అవకాశమున్నందున ఈ బెయిల్ పిటిషన్ దాఖలు చేసామని లోకేష్ న్యాయవాదులు తెలిపారు. దీంతో లోకేష్ పిటిషన్‌ను న్యాయస్దానం డిస్పోజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. స్కిల్ కేసులో లోకేశ్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఈ నెల 4న హైకోర్టులో ఆయన తరపు న్యాయవాదులు దాఖలు చేసారు. ఈ విచారణను ఈ రోజుకు వాయిదావేసింది. అప్పటివరకు ఆయనను అరెస్ట్‌చేయవద్దని హైకోర్టు కోరింది. స్కిల్ స్కామ్‌లో లోకేష్‌ను నిందితుని చేర్చలేదని సిఐడి హైకోర్టు తెలపడంతో ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్పోజ్ చేసింది.



ఇన్ఫోసిస్ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మంత్రి అమర్నాథ్

## ఐటిలో ఇన్ఫోసిస్

# ఓ మైలురాయి

### ●16న ప్రారంభం ● ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, అక్టోబరు12, ప్రభాతవార్త ప్రతినిధి :** ఐటీ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ ఐటి రంగంలో ఆ ంధ్రప్రదేశ్‌కు మైలురాయి కానున్నదని పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. విశాఖ ఐటీ సెజ్ హిల్ నెం.2లో ఏర్పాటు చేసిన ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నెల 16న ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి అమర్నాత్ గురువారం పరిశీలించారు. ఇన్ఫోసిస్ కార్యాలయం ప్రాంగణాన్ని ముందుగా ఆయన పరిశీలించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సందర్శించవలసిన విభాగాలను ఈ సందర్భంగా నిర్ణయించారు. అలాగే ఇన్ఫోసిస్ ఉద్యోగులతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముచ్చటించే అవకాశం ఉన్నందున ఇందుకు తగిన ఏర్పాట్ల చేయాలని ఇన్ఫోసిస్ అధికారులను మంత్రి కోరారు. అనంతరం ఇన్ఫోసిస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సాధించిందని దానికి ధీటుగా విశాఖ నగరాన్ని కూడా ఈ రంగంలో ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావించారని చెప్పారు.

ప్రముఖ ఐటీ పరిశ్రమలు విశాఖకు వస్తేనే ఇది సాధ్యమవుతుందని ఆయన భావించి ఈ దిశగా చర్యలు తీసుకున్నారని అమర్నాథ్ వివరించారు. ఈనేపథ్యంలోని ఇన్ఫోసిస్‌సంస్థ విశాఖలో తన కార్యకలాపాలను ప్రారంభించేందుకు ≫2

## ఇజ్రాయెల్‌పై హమాస్ ముప్పేట దాడి

### దీటుగా తిప్పికొడుతున్న ఇజ్రాయెల్

### ప్రవాసభారతీయులను వెనక్కి రప్పించేందుకు 'ఆపరేషన్ అజయ్'

### శవాల దిబ్బగా మారిన గాజా



ఇజ్రాయెల్ దాడిలో గాజాలోని పలుప్రాంతాలు ధ్వంసమైన దృశ్యం

**టెల్అవీవ్, అక్టోబరు 12:** ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదుల దాడితో భగ్గుమన్న పశ్చిమాసియాలో ఉద్రిక్తత రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇప్పటికే గాజాను అష్టదిగ్బంధనం చేసిన ఇజ్రాయెల్.. వైమానికదాడులతో ఆ నగరంపై విరుచుకుపడుతోంది. ఇటు హమాస్ కూడా ఇజ్రాయెల్ సైన్యంపై రాకెట్లతో ఎదురుదాడికి దిగుతోంది. హమాస్‌కు మద్దతుగా లెబనాన్, సిరియా చేతులు కలపడంతో ఇజ్రాయెల్ మూడు వైపుల నుంచి దాడులను ఎదుర్కొంటోంది. ఈ ప్రతీకార పోరులో ఇరువైపులా 2,200 మంది మృత్యువాత పడ్డారు. ఇజ్రాయెల్‌లో 1,200, గాజాలో 1,055 మంది ఈ యుద్ధంలో బలయ్యారు.

**20 మందికిపైగా అమెరికన్ల మృతి**

ఇజ్రాయెల్, పాలస్తీనా యుద్ధంలో ఇరు దేశాలకు చెందిన పౌరులతోపాటు విదేశీయులు కూడా ప్రాణాలు విడుస్తున్నారు. ఇప్పటి వరకు అమెరికాకు చెందిన 20 మందికిపైగా ఈ దాడుల్లో మరణించారు. తమ దేశ పౌరులు ఇజ్రాయెల్‌లో ప్రాణాలు కోల్పోవడంపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తీవ్రంగా స్పందించారు. హమాస్ ఉగ్రవాదులు చిన్నారులను పొట్టబెట్టుకుంటున్న ఫొటోలు చూస్తానని ఎప్పుడు అనుకోలేదని అన్నారు. ఇజ్రాయెల్‌లో హమాస్ ఉగ్రవాద దాడిని ఘోరమైన క్రూరత్వంగా అభివర్ణించారు.

**ఇజ్రాయెల్‌లోని పౌరుల కోసం భారత్ చర్యలు**

ఇజ్రాయెల్ దేశంలో భారతీయులుకూడా పెద్దసంఖ్యలో ఇజ్రాయెల్‌లో నివసిస్తున్నారు. దాదాపు 18,000 మంది ఇజ్రాయెల్‌లో ఉన్నట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. యుద్ధ ప్రాంతంలో చిక్కుకున్న భారతీయులను క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ అజయ్' పేరుతో దేశ పౌరుల తరలింపు ప్రక్రియను గురువారం ప్రారంభించింది.

**ఆపరేషన్ అజయ్**

విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ 'ఇజ్రాయెల్ నుంచి తిరిగి రావాలనుకునే భారత పౌరుల కోసం 'ఆపరేషన్ అజయ్'ను ప్రారంభిస్తున్నట్లు' బుధవారం ట్విట్టర్‌లో ప్రకటించారు. భారతీయులు సురక్షితంగా దేశానికి తిరిగి రావడానికి ప్రత్యేక చార్టర్ విమానాలు, ఇతర ఏర్పాట్లను చేస్తున్నట్లు పేర్కొన్నారు. విదేశాల్లో తమ పౌరుల భద్రతకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని కేంద్రమంత్రి తెలిపారు. ఆపరేషన్ అజయ్‌లో మొదటి బ్యాచ్ భారతీయులను ≫2

## రాష్ట్రంలో ఓట్ల దొంగలు

### ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగేలా చూడండి: అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోందని, ఈమేరకు ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతోందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు గురువారం సచివాలయంలో ఫిర్యాదుచేశారు.. వైఎస్సార్సీ దొంగ ఓట్ల వ్యవహారాన్ని పూర్తి వివరాలతో ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామబద్ధంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కమిషన్‌ను కోరినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్రంలో వైఎస్సార్సీ ఆవిర్భవించాకా, జగన్‌రెడ్డి వచ్చాక ప్రజా ఆమోదంతో గెలిచిన సందర్భాలు లేవన్నారు. ఎపుడూ మేనిప్లేట్ చేసి గెలవటం జగన్‌కు అలవాటైందన్నారు.. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ ఎలక్షన్స్, ప్రతి ఎన్నికల్లోనూ అదేవిధంగా గెలిచారన్నారు.. రానున్న కాలంలో అయినా ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని టిడిపి భావిస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఓట్ల దొంగలు రాష్ట్రంలో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ఆ వ్యవస్థను ఉపయోగించి ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారని చెప్పారు.. వారికి అనుకూలంగా ఉన్న వారి పేర్లను బూత్‌లలో చేర్చి అక్రమంగా గెలవాలని చూస్తున్నారనిఅన్నారు. జరుగుతున్న ఈ తతంగాన్ని స్టేట్ ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. గతంలో కూడ చంద్రబాబు ఢిల్లీ వెళ్లి సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌కు కూడ ఫిర్యాద చేసి ఉన్నారన్నారు.

## గంగాజలం జిఎస్‌టిపై ప్రభుత్వం వెనక్కి 5లో

వార్త


ఒక్క శత్రువు కూడా లేనివాడికి, ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-ఆల్‌ఫ్రెడ్ టెనిసన్

# వెట్టిచాకిరిలో రక్షకభటులు?


రాజ్యాలు అంతరించినా, రాజులు పోయినా ఆ అవశేషాలు ఎంతోకొంత ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అంతకంతకు పెరిగిపోతున్న విఐపి సంస్కృతి అటు సాధారణ ప్రజలతోపాటు ఇటు అధికారవర్గాలను కూడా ఇబ్బందికి గురి చేస్తున్నది. ఎర్ర బుగ్గ, నీలిబుగ్గ పెట్టుకోవడానికి వీలుకల్పించే నిబంధనలు ఏనాడో రద్దుచేసినా ఇప్పటికీ కొన్నిరాష్ట్రాల్లో ఆ సంస్కృతి కొనసాగుతూనే ఉంది. వాస్తవంగా రాష్ట్రపతి, ప్రధాన మంత్రితో సహా అన్నివాహనాలపై ఈ బుగ్గల సంస్కృతి కనుమరుగైపోతుందని ఆశించారు. అత్యవసరం సేవలు అందించే అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు, పోలీసు వాహనాలు లాంటి వాటికి మాత్రమే నీలిదీపాన్ని వాడేందుకు మినహాయింపు ఇచ్చారు.ఎర్రదీపం, నీలిదీపం తొలగింపునకు వీలుగా కేంద్రమోటారు వాహన నిబంధనలు 1989 సవరణలు చేస్తున్నట్లు అప్పటి కేంద్రమంత్రి ప్రకటించారు. అంతేకాదు ఉన్నతస్థాయిలో ఉన్న కొందరు వ్యక్తులు వాడే వాహనాలపై ఈ బుగ్గలు ఏర్పర్చడానికి వీలులేదని సైరన్‌లు కూడా రద్దు చేస్తున్నట్లు అప్పట్లో అధికారికంగా ప్రకటించారు. బుగ్గకార్లేకాదు విఐపి సంస్కృతి, వెట్టిచాకిరికి అద్దంపడుతూ ఆర్డర్లీ వ్యవస్థ మన ప్రజాస్వామ్యంలో నేటికీ ఏదోఒక రూపంలో కొనసాగుతుండడం దురదృష్టకరం. ప్రధానంగా పోలీసుశాఖలో దశాబ్దాల తరబడి సాగుతున్న ఈ వెట్టిచాకిరిని అంతమొందించేందుకు గతంలో ఎన్నోసార్లు ప్రయత్నాలు జరిగాయి. ఆర్డర్లీ వ్యవస్థన్నా, మరే పేరుతో పిలిచినా బ్రిటిష్ కాలం నుండే ఈ దుస్సంప్రదాయం కొనసాగుతున్నది. 1857 నాటి ప్రథమ స్వాతంత్ర్యం సంగ్రామం తర్వాత భారత్‌పై తమ పట్టును మరింత పెంచేందుకు నాటి బ్రిటిష్ ప్రభువులు 1861లో ప్రవేశపెట్టిన పోలీసు చట్టం నేటికీ అమలవుతోంది. ఆ చట్టప్రకారమే పోలీసు ఉన్నతాధికారులు సహకరించేందుకు ఆర్డర్లీవ్యవస్థను బ్రిటిష్ పాలకులు రూపొందించారు. ఇటీవల మద్రాసు హైకోర్టు కూడా ఈ వ్యవస్థ పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శాంతి భద్రతల పరిరక్షణ కొరకు తుపాకుల ఫైరింగ్‌లలో శిక్షణ పొందిన పోలీసు సిబ్బందితో ఇంటి పనులు చేయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడేకాదు గతంలో కూడా ఈ విషయం ఎన్నోసార్లు పాలకుల దృష్టికివచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1979లో ఆనాటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఈ వ్యవస్థను రద్దు చేస్తూ సెప్టెంబరు 19న జీవో 612 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యామ్నాయంగా ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించుకుంటున్న అధికారులకు కాంపెన్సీటరీ అలవెన్సు కింద రూ.120 నుంచి రూ.250 వరకు అదనంగా చెల్లించాలని ఆదేశించారు. ఒకటి రెండు నెలలు తాత్కాలికంగా ఈ వ్యవస్థ ఆగిపోయినా తర్వాత యధాతథంగా కొనసాగించారు. అటు ప్రభుత్వం ఇచ్చే కాంపెన్సీటరీ అలవెన్సు తీసుకుంటూనే ఆర్డర్లీని నియమించుకోవడంతో డబ్బుపోతున్నది, ఇటు వ్యవస్థ నియంత్రించలేకపోతుండడంతో 1988లో అక్టోబరు 31 కాంపెన్సీటరీ అలవెన్సు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. అలవెన్సు రద్దు కావడంతో వారిని నియమించుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయింది. దీంతో ఈ వ్యవస్థ వల్ల ముఖ్యంగా కిందిస్థాయిలో ఉన్న హోంగార్డులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజశేఖర్‌రెడ్డి దృష్టికి రావడంతో ఆయన తీవ్రంగా స్పందించి రద్దుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలా పాలకులు పదేపదే ప్రకటించినా అధికారులను హెచ్చరించినా ఆర్డర్లీవ్యవస్థ దూరంకాలేదు. అప్పుడప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడో తాము తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని ఆర్డర్లీగా పనిచేస్తున్న వారు తమ గోడులను వెళ్లబోసు కున్నప్పుడు విచారణ చేసి పెద్దపెద్ద ప్రకట నలు ఇచ్చి చర్యలు తీసుకున్నట్లు నటించి ఆ తర్వాత మరిచిపోతున్నారు. ఇది ఒక్క తెలుగు రాష్ట్రా ల్లోనే కాదు భారతదేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ఈ సంస్కృతి కొనసాగుతూనే ఉన్నది. వాస్తవంగా ఐక్యరాజ్యసమితి ప్రమాణాల ప్రకారం ప్రతి లక్ష మంది జనా భాకు సగటున 222 మంది పోలీసు సిబ్బంది ఉండాలి.భారత్‌లో కేవలం 137మంది మాత్రమే ఉన్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో సిబ్బందితో ఇంటి సొంత పనులు చేయించుకోవడం, మిగిలిన వారిపై పనిఒత్తిడి ఎంత పెంచుతుందో మనసు పెట్టి ఆలోచించాలి. అంతే కాదు గతంలో అంతగా చదువుకున్నవారు హోంగార్డులు, కానిస్టేబుల్ ఉద్యోగాలకు రావడానికి పెద్దగా ఇష్టపడేవారు కాదు. ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలి జీవనాధారం లేక మరోదిక్కులేక ఇదే పదివేలు అనుకుంటూ హోంగార్డు ఉద్యోగాలకు డిగ్రీ పోస్టుగ్రాడ్యు యేషన్ చదివిన వారు కూడా క్యూ కడుతున్నారు. అటువంటి వారితో ఇంటిపనులు చేయించడం ఎంతవరకు సమంజసం? ఇక భద్రత కోసం ఇచ్చిన సిబ్బందిని కూడా కొందరు నేతలు వ్యక్తిగత పనుల కోసం వాడు కోవడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. రక్షణ కోసం పెట్టిన ఈ కానిస్టేబుల్స్ ఏళ్లతరబడి ఒకే చోట ఉండడం తుపాకి వాడే పద్ధతులను, విధానాలను మరిచిపోవడంతో అటెండర్లుగానే కొనసాగుతున్నారు. ఆర్డర్లీ పేరు అన్ని శాఖల్లో లేకపోయినా ఏరూపంలో ఎక్కడ ఉన్నా కూకటివేళ్లతో పెకిలివేయాలి. వారూ ప్రభుత్వ ఉద్యోగులే. సాటిమానవులన్న విషయాన్ని విస్మరించరాదు. అందరిలాగే వారికి ఆత్మగౌరవం ఉంటుంది. దానికి భంగం వాటిల్లకుండా అవకాశం కల్పించాల్సిన బాధ్యత పాలకుల కనీస కర్తవ్యం.

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

ప్రపంచంలో మంచి మాటలకు కొరత ఎక్కువ. కనుక వాటిని దారుణంగా వృధా చేయకు.



షేక్స్‌పియర్

# ప్రజావాక్కు

## చిన్న రైల్వే స్టేషన్లపై చిన్నచూపు

కరోనా తర్వాత పలు చిన్నరైల్వేస్టేషన్లను రైల్వేశాఖ పట్టించుకోవడం తగ్గించేసింది. కరోనా కాలంలో రైళ్లను రద్దు చేసిన రైల్వే శాఖ అనంతరం తిరిగి రైళ్లను నడుపుతున్నప్పటికీ పలు ప్యాసింజర్ రైళ్లను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చి నడుపుతుంది. ఈ కారణంగా చిన్న రైల్వేస్టేషన్లలో వీటిని నిలపడం లేదు. దీంతో ప్రయాణికులు రోడ్డుమార్గాలపై ఆధారపడాల్సి వస్తుంది. సరుకు రవాణాకు ఇబ్బంది పడటమే కాక అధిక వ్యయం ఖర్చు చేయాల్సి వస్తుంది. కూరగాయలు, పాలు, ఇతర చిరు వ్యాపారాలు చేసుకునే వారికి కూడా సమస్యలు తప్పడం లేదు. రైళ్ల నిలపకపోవడంతో ఫ్లాట్‌ఫారం,స్టేషన్ పరిసరాలు అపరిశుభ్రంగా కన్పిస్తున్నాయి. ఆదాయం సాకుగా చూపి చిన్న స్టేషన్లపై చిన్నచూపు చూపడం తగదు. ఆదాయమే పరమావధిగా కాక ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## శాశ్వత షెడ్లను నిర్మించాలి

హైదరాబాద్ మహానగరంలో బోయిన పల్లి కూరగాయల మార్కెట్ దేశంలోనే అత్యంతపెద్దదిగా ఉన్నది. ఈ మార్కెట్‌కు ఆనుకొని పక్కనే ఉన్న దాదాపు వందమంది వ్యాపారులు కొంత స్థలాల్లో తాత్కాలిక షెడ్లు నిర్మించుకొని చిల్లరగా కూరగాయల క్రయవిక్రయాలు నిర్వహిస్తుంటారు. ఇవన్నీ కూడా ఒక క్రమపద్ధతిలో నిర్వహించడం లేదు. ఒక దుకాణం ముందుకు మరొక దుకాణం వెనుకకు సరైన క్రమపద్ధతిలో లేకపోవడంవలన కొనుగోలుదారులకు అమ్మకందారులకుచాలాఇబ్బంది కలుగుతున్నది. ఇరుకుర్రోడ్డు ఉండడం వల్ల అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాత్కాలిక షెడ్లస్థానంలో శాశ్వతప్రాతిపదికన సాంకేతిక పద్ధతిలో మార్కెట్ నిర్మించి అన్ని వసతులు కల్పించాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

## ఎందుకిన్ని పార్టీలు

రాజకీయ నాయకులకే కాదు ఇతర రంగాల నుంచి వచ్చిన వారికి కూడాఅధికార దాహం, పదవీవ్యామోహం అనేవి చాలా ఎక్కువగా ఉంటున్నాయి.వీటికోసం ఎవరుపడితే వారు సొంత పార్టీలు పెట్టుకుని రాజకీయాల్లోకి వస్తున్నారు. తమ చేతలతో మాటలతోపాలనచేస్తున్నవారిని డిస్టర్బ్ చేస్తున్నారు.ఇలా చేయడంవల్ల ప్రజల మద్దతులభించి అధికారంలోకి వచ్చేస్తామనుకోవడం కంటె మూర్ఖత్వం ఉండదు.వల్ల ప్రజల మద్దతు లభించి అధికారంలోకి వచ్చేస్తామనుకోవడంకంటె మూర్ఖత్వం ఉండదు.

-మిథునం, హైదరాబాద్

## విమాన సౌకర్యం కల్పించాలి

తెలుగు రాష్ట్రాలనుండి అమెరికాదేశంలో స్థిరపడ్డవారు, ఉన్నత విద్యకోసం వెళ్లే వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. నిత్యం అనేక మంది అమెరికాకు ప్రయాణం చేస్తూ ఉన్నారు. ప్రతి యేటా లక్షలాది మంది తెలుగు విద్యార్థులు ఉన్నత విద్య కోసం అమెరికా బాటపడుతున్నారు. హైదరాబాద్ నుండి అమెరికా దేశానికి నేరుగా విమానసౌకర్యం లేదు. హైదరాబాద్ నుండి ఖతార్, జర్మనీ,లండన్, దోహాల మీదుగా అమెరికా వెళ్లడానికి సుమారు ఇరవై ఆరుగంటల సమయం పడుతుంది. ప్రయాణం కన్నా ఆయా విమానాశ్రయంలలో ఆగే సమయం ఎక్కువగా ఉంది. లగేజీ మళ్లీ వేరే విమానంలోకి మార్చడం, ఎక్కడంఇబ్బందికరంగా మారుతుంది. అదే హైదరాబాద్ నుండి అమెరికాకి నేరుగా వెళ్లాలంటే సుమారు పదుమూడు గంటల సమయం పడుతుంది. కావున కేంద్ర ప్రభుత్వం తెలం గాణ రాజధాని అయిన హైదరాబాద్‌నుండి నేరుగా విమాన సౌకర్యాన్ని అమెరికాకు కల్పించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## సమర్థవంతమైన నాయకుని ఎన్నుకో..

ప్రస్తుతం సమాజంలో మంచి నాయకుల్ని ఎన్నుకోలేకపోతున్నాం.దానికి కారణం మనం అజ్ఞానంలో ఉండటమా మరేదైనా కారణాలు కావచ్చు. కొందరు నాయకులు ప్రజల మేలుని కోరకుండా పదవీవ్యామోహంలో పదవులు చేపట్టడం వల్ల అనుకున్నస్థాయిలో అభివృద్ధి సాధించలేకపోవడమే కాకుండా ప్రజల్లోకి వెళితే నాలుగు మాటలు అర్థవంతంగా, చైతన్యవంతంగా మాట్లాడలేకపోతున్నారు. కాబట్టి సమాజం మీద అవగాహన ఉండిసేవే లక్ష్యంగా ఉన్ననాయకున్ని ఎన్నుకోవడం ఉత్తమమైనది.తద్వారా సమాజం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుంది.

-కాల్వనిఖిత, సిద్దిపేట

## ఉగ్రవాదం అగ్రరాజ్యాల చలువ

ఇజ్రాయెల్‌పై హమస్ తీవ్రవాద సంస్థ దాడి ఫలితంగా వందలాది పౌరులు ప్రాణాలుకోల్పోవడం,కొనసాగుతున్న ఇజ్రాయెల్ ప్రతిదాడిలో అంతేస్థాయిలో గాజా పౌరుల ప్రాణాలు పోవడం అత్యంతబాధాకరం. బీకరపోరు ఆయాదేశాల మధ్యనున్న జాతి వైరానికి దర్పణం కాదు. ఏడు దశాబ్దాల క్రితం ఇజ్రాయిల్ పుట్టుక మొదలు పాలస్తీనాతో సమరం మొదలైంది.పాలస్తీనాను దశలవారీగా ఆక్రమిస్తూ దాడి చేస్తూ ఇజ్రాయెల్ తన బలం నిలుపుకుంటుంది.ప్రపంచ దేశాలుఏదోఒక వైపు నుండికాకుండా పై నుండి చూస్తేనే అసలు సమస్య అర్థమవుతుంది.

- డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కులగణనపై చిత్తశుద్ధిలేని కేంద్రం!

*బిసిలంతా ఏకమై చట్టసభలలోకి వెళ్లాల్సిన తరుణం వచ్చేసింది. ఇప్పుడు లెక్కలుతీస్తే ఓబిసి జనాభా 60శాతం దాటొచ్చు. దానికనుగుణంగా అన్నిరంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి.చారిత్రాత్మకమైన తప్పిదాలకు బహుజనులు అవకాశం ఇవ్వొద్దు. భవిష్యత్తుతరాలు నిందించకూడదు. ఓబిసిల దీర్ఘకాలిక ప్రయోజనాల సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు అర్థాకలితో అలమటిస్తుంటే కార్పొరేట్ల కంపెనీలకు రోజుకు వెయ్యి కోట్ల ఆదాయం వస్తున్నట్టు ఇటీవల ప్రసారమాధ్యమాల్లో వచ్చింది. ఈ ఆర్థిక దోపిడీని అరికట్టడంతోపాటు దేశంలోని బిసిలకు న్యాయంజరిగేంతవరకు అందరితో కలిసి ఉద్యమించాలి.*

డా.యం. సురేష్ బాబు

ఇటీవల బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కులాల సర్వే 2023 ఫలితాలను విడుదల చేసింది. ఇది ఇతర వెనుకబడిన తరగతులు,అత్యంత వెనుకబడిన తరగతులు కలిసి రాష్ట్ర మొత్తం జనాభాలో 63శాతం ఉన్నట్లు వెల్లడించింది. బీహార్‌లో నిర్వహించిన కులగణన మతాన్ని చీల్చేదిగా ఉందని ప్రధాని పరోక్షంగా వెల్లడించారు. అలాగే కులగణన అమలు చేయకుండా చేయాలని సుప్రీంకోర్టులో కేసులు దాఖలు చేశారు. అమ్మా పెట్టదు అడుక్కు తినమని చెప్పదు అన్నట్లుంది కేంద్రం పోకడ. మరోవైపు తెలంగాణలో అరవైశాతం ఉన్న బిసిలకు కేవలం 23 సీట్లు మాత్రమే ఇచ్చారు. దేశంలోని రాజస్థాన్‌లో కులగణన ప్రక్రియ ప్రారంభమైనది. అన్ని రాష్ట్రాలలో బిసి కులగణన జరగాల్సిందే. బిసి ఉద్యమకారులు, దళిత ప్రజాతంత్ర వాదులు, వామపక్షాలు, మేధావులు డిమాండ్ చేస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. కులగణన అనేది జరిగితే ఎవరు ఎంత శాతం ఉన్నారని తెలుస్తుంది. కులగణన చేపట్టక కేవలం ఎనిమిది శాతం ఉన్న ఆర్థికంగా వెనుకబడిన వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. జనాభాలో 57 శాతం ఉన్న వెనుకబడిన తరగతులకు కేవలం 27 శాతం రిజర్వేషన్స్ కల్పించారు. ఓబిసిలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారు. చట్టసభల్లోనే కాదు గ్రామ, మండల స్థాయి ప్రాతినిధ్యం లేని కులాలు అరవైశాతం వెనుకబడిన తరగతులలో ఉన్నాయి. ఇప్పుడు వచ్చే సార్వత్రిక ఎన్నికలలోగా ఓబిసి వాటా భవిష్యత్తు ఏంటో తేల్చాలి. బిసి కులగణన చేపట్టకుంటే కేంద్రంలోని సర్కారుతో తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని మేధావులు హెచ్చరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లు వేయబోమని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను ఎత్తేసేలా కేంద్రం వైఖరి ఉంటున్నది. బిసి కుల గణనను చట్టం అనుమతిస్తుందని, కోర్టులు కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాయి. బిసి జనాభా లెక్కలు లేకుండా దేశంలోని కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయింపులు ఎలా చేస్తారు. కులాల లెక్కలు తేల్చితే విద్యావంతులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఎంతమంది ఉన్నారో తెలుతుంది. దేశ సామాజిక, ఆర్థిక ముఖచిత్రం కూడా తెలుస్తుంది. కులగణన జరిగితే రిజర్వేషన్లు పెంచాలని బిసిల నుంచి డిమాండ్ వస్తుందన్న ఉద్దేశంతోనే కేంద్రంలోని సర్కారు ఆ పని చేయడం లేదు. తెలంగాణ, బీహార్, మహారాష్ట్ర, ఒడిశా, జార్ఖండ్, తమిళనాడు ముఖ్యమంత్రులు కులాల లెక్కలు తీయాలని కోరారు. అసెంబ్లీల్లో తీర్మానాలు సైతం చేశారు. ప్రజలంతా వారి కులలెక్కలు తీయాలని కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా బిసి వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నది.రూపాయి ఖర్చు లేకుండా కులగణన చేసే అవకాశం ఉన్నా ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. బిసి జనాభా లెక్కలు బయటకొస్తేనే దోపిడీ చేసేవారికి అడ్డుకట్ట పడుతుంది. అందుకే లెక్కలు బయటకు రాకుండా ఆ వర్గాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు.



బిసిల పోరాటానికి జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలవాలి. దేశంలో ఓబిసిల్లో 983 కులాలకు ఐదేళ్లుగా ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రయోజనాలు అందట్లేదు. వ్యవస్థలన్నీ పతనమైపోయాయి. నిరుద్యోగం 8.4శాతం పెరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలు దివాలా తీసేలా చేస్తున్నారు. ఇన్సూరెన్స్, రైల్వే కమ్యూనికేషన్, చివరికి ఇస్రో, హెచ్ఎఎల్ ప్రైవేట్‌పరం చేస్తున్నారు. ఆయన ఏదో చేస్తున్నారన్న భ్రమ నుంచి ప్రజలు బయటపడాలి. బిసిల్లోని అన్ని కులాలు ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా బలపడాలి. దేశ జనాభాలో 57 శాతం బిసిలే ఉన్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బాధాకరం. కులాల లెక్కలు తీయకపోతే కేంద్ర ప్రభుత్వం గద్దె దిగిపోవాల్సిందే. ఇప్పటివరకు వారి వాటాతోపాటు బిసిలకు వచ్చే వాటాను కూడా అనుభవిస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4)లలో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఈబిసి వర్గాలకు ఎక్కడ నుంచి వచ్చింది. రిజర్వేషన్‌కు ప్రాతిపదిక కులం (సామాజిక వెనుకబాటు) మాత్రమే. కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి అంతా తారుమారు అవుతుంది. మండల్ కమిషన్ రిపోర్టు ప్రకారం ఓబిసిల జనాభా 54 శాతం, అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి పది శాతం రిజర్వేషన్లేనా? అసలు ఏ లెక్కల ప్రకారం పది శాతం కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఓసిల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు లేకపోవడంతో పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50 శాతం దాటొచ్చు అన్న సుప్రీం తీర్పు వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం ఓబిసిలకు 54శాతం రిజర్వేషన్ల కోసం పోరాడాలి. సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి. వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. మండల్ మహనీయుడే మనకు మార్గదర్శి. ఇదే అంశంపై దేశవ్యాప్త చర్చ జరగాలి. రిజర్వేషన్లు 50 శాతం దాటొచ్చు అన్న సుప్రీంతీర్పు ప్రకారం ఓబిసిలకు 54 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. లేదా సమగ్రమైన శాస్త్రీయమైన కులగణన ద్వారా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలి. బిసి బిల్లును పార్లమెంటులో అడ్డుకొని బిసిలకు దక్కకుండా అప్పట్లో కేంద్రంలో ఉన్న పార్టీయే చేసిందనే ఆరోపణలున్నాయి. బిసి కులగణనను చేయకుండా మొత్తం బిసి, ఎస్సీ,ఎస్టీ మైనార్టీల చట్టసభలలోని ఎంపిలు, ఎమ్మెల్యేల సీట్లు అన్ని కేంద్రప్రభుత్వంలోని అగ్రవర్గాలు, అగ్రకులాలు అనుభవిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో బిసిలకు ఎక్కువ సీట్లు ఇచ్చే పార్టీలకు పట్టం కట్టాలి. బిసిలంతా ఏకమై చట్టసభలలోకి వెళ్లాల్సిన తరుణం వచ్చేసింది. ఇప్పుడు లెక్కలుతీస్తే ఓబిసి జనాభా 60శాతం దాటొచ్చు. దానికనుగుణంగా అన్నిరంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి.చారిత్రాత్మకమైన తప్పిదాలకు బహుజనులు అవకాశం ఇవ్వొద్దు. భవిష్యత్తు తరాలు నిందించకూడదు. ఓబిసిల దీర్ఘకాలిక ప్రయోజనాల సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు అర్థాకలితో అలమటిస్తుంటే కార్పొరేట్ల కంపెనీలకు రోజుకు వెయ్యి కోట్ల ఆదాయం వస్తున్నట్టు ఇటీవల ప్రసారమాధ్యమాల్లో వచ్చింది. ఈ ఆర్థిక దోపిడీని అరికట్టడం తోపాటు దేశంలోని బిసిలకు న్యాయంజరిగేంతవరకు అందరితో కలిసి ఉద్యమించాలి. ●

# మేనిఫెస్టోలోని హామీలు నెరవేరుస్తారా?



ఫిరోజ్‌ఖాన్
సీనియర్ జర్నలిస్టు

ఎలక్షన్ షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 30న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. పార్టీలు సైతం విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఈనెల 15న మేనిఫెస్టోను విడుదల చేస్తామని అధికార బిఆర్‌ఎస్ ప్రకటించింది. ఇంకా కసరత్తు జరుగుతున్నదని కాంగ్రెస్‌పార్టీ చెబుతున్నది. ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నామని బిజెపి పేర్కొంటున్నది. దీంతో ప్రజలకు ఏం కావాలో ప్రధాన పార్టీలు ఇప్పటికీ తెలుసుకోలేకపోతున్నాయా అనే అనుమానం వ్యక్తమవుతున్నది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో తీవ్ర జాప్యమున్నా ఎన్నికల కదనరంగంలో మాత్రం కాంగ్రెస్ ముందుగానే దూకిందని చెప్పాలి. గత మేలో వరంగల్‌లో రాహుల్ గాంధీతో సభ నిర్వహించి 'రైతు డిక్లరేషన్'ను 'హస్తం' పార్టీ ప్రకటించింది. అధికారంలోకి వస్తే రైతులకు ఏమేం చేస్తామో ఆ డిక్లరేషన్‌లో పేర్కొన్నది. ఆ తర్వాత ఎస్సీ,ఎస్టీ, యూత్ డిక్లరేషన్లను ప్రకటించింది. దీంతోపాటు మహిళా, బిసి, వివిధ డిక్లరేషన్లను ప్రక టించడానికి సిద్ధమవుతున్నది. మరోవైపు ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాయి. అయితే మేనిఫెస్టోను ఇప్పటికీ ఎందుకు ఫైనల్ చేయడం లేదనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. కమిటీ ఇంకెంత కాలం అభిప్రాయాలను సేకరిస్తుందోననే అనుమానం కాంగ్రెస్ కార్యకర్తల్లోనే నెలకొన్నది. ఈ కసరత్తును త్వరగా ముగించి మేనిఫెస్టోను ప్రకటించకపోతే వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడం కష్టమవుతుందని పార్టీ కేడర్ అభిప్రాయపడుతున్నది. అందరి కంటే ముందే అభ్యర్థులను ప్రకటించి దూకుడు మీదున్న బిఆర్‌ఎస్ ఇప్పటికీ తన మేనిఫెస్టోను విడుదల చేయలేదు. అయితే అక్టోబరు 15న రిలీజ్ చేస్తామని ఇటీవల డేట్‌ను ఫిక్స్ చేసింది. పదేళ్లుగా అధి కారంలో ఉన్న బిఆర్‌ఎస్ ప్రజలకు ఏం కావాలో ఇంకా తెలుసు కోలేకపోయిందా అనే ప్రశ్న సామాన్యుల నుంచి వ్యక్తమవుతు న్నది. గత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను బిఆర్‌ఎస్ పూర్తి స్థాయిలో నెరవేర్చలేకపోయింది. దీంతో ఇష్టాను సారంగా హామీలు ఇచ్చేస్తే బడ్జెట్ సెట్ చేయడం కష్టమేనని బిఆర్‌ఎస్‌కు అనుభవపూర్వకంగా తెలుసు. దీంతో అధికారంలో ఉన్నప్పుడే గృహలక్ష్మి, బిసి, మైనార్టీలకు చేయూత లాంటి స్కీమ్స్‌ను ముందుగానే ప్రవేశపెట్టి అమలును స్టార్ట్ చేసింది. అయితే తూతూ మంత్రంగా అమలు చేయడంతో వీటివల్ల ప్రజల్లో పార్టీ పట్ల పాజిటివిటీ రాలేదు. మరోవైపు కాంగ్రెస్ హామీల వర్షం కురిపిస్తుండడంతో తప్పనిసరిగా మేనిఫెస్టోలో పలు హామీలను చేర్చేందుకు బిఆర్‌ఎస్ రెడీ అయినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా మహాలక్ష్మి పేరుతో 'హస్తం' ఇచ్చిన గ్యారంటీలకు దీటుగా మహిళల కోసం కొత్త స్కీమ్‌ను ప్రవేశపెట్టాలని బిఆర్‌ఎస్ భావి స్తున్నది. మహిళల కోసం బిఆర్‌ఎస్ తెచ్చే స్కీమ్ ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ చేస్తుందని మంత్రిఒకరు వ్యాఖ్యానించడం ఇందుకు నిదర్శనం. అయితే మేనిఫెస్టో రిలీజ్‌లో ఆలస్యం చేస్తుండడంతో అది పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లగలమా అనే అనుమానం క్షేత్రస్థాయి కార్యకర్తల నుంచి వ్యక్తమవుతున్నది. కర్ణాటక ఎలక్షన్స్ కంటే ముందు తెలంగాణలో బిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపినే. అయితే కన్నడ ఓటర్లు బిజెపిని తిరస్కరించడంతో తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది. మరోవైపు బండి సంజయ్‌ను స్టేట్ చీఫ్ పదవి నుంచి తొలగించడంతో బిజెపి పతనం మొదలైంది. అయితే మేనిఫెస్టో తయారీని ఆపార్టీ లైట్ తీసుకుంటున్నట్లు అర్థమవుతున్నది. తాము ఉచితాలకు వ్యతిరేకమని ఇప్పటికే పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకులు బహిరంగంగానే చెబుతారు. సంక్షేమమే తమ ధ్యేయమని చెబుతారు. దీంతో బిజెపి మేనిఫెస్టో పట్ల ప్రజల్లోనూ ఆసక్తి కనిపించడం లేదు. అందుకే మేనిఫెస్టో రూపకల్పనపై పార్టీ అంతశ్రద్ధ తీసుకుంటున్నట్లు కనిపించడం లేదు. షెడ్యూల్ రావడానికి ఐదు రోజుల ముందు మాజీ ఎంపి వివేక వెంకటస్వామి నేతృత్వంలో మేనిఫెస్టో కమిటీని ఆ పార్టీ ఏర్పాటు చేసింది. అయితే ఆ కమిటీ కూడా మేనిఫెస్టోపై పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు కనిపించడం లేదు. ఇప్పటికీ అభిప్రాయాల సేకరణలోనే ఆ కమిటీ ఉన్నది. మరోవైపు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉచితవిద్య, ఉచిత వైద్యం,అందచేస్తామని ప్రకటించారు. ఇది నోటిమాటగానే తప్పా దీన్ని ఎలా అమలు చేస్తారో క్లారిటీ ఇవ్వలేదు. అయితే దశాబ్దాలుగా ప్రజలను పాలించిన, పాలిస్తున్న పార్టీలు ప్రజలకు ఏం కావాలో ఇప్పటికీ తెలుసుకోకపోవడం విడ్డూరంగానే ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ●

# ఇజ్రాయెల్‌పై హామాస్ దాడులు ఆగేదెప్పుడు?

డాక్టర్ కె.ఆసయ్య

ఇజ్రాయెల్‌పై పాలస్తీనా టెర్రరిస్టు గ్రూపు హమాస్ జరిపిన మిస్సైళ్ల దాడులు హఠాత్తుగా చేయడం వలన దాదాపు 300 మంది మరణించగా 1750 మందికిపైగా గాయపడడం ప్రపంచ దేశాలను విస్మయానికి గురి చేసింది. శనివారం ఉదయం హమాస్ మిస్సైళ్లను ఇజ్రాయెల్ ప్రజల నివాసాల మీద వేయడంతో వెంటనే ఇజ్రాయెలీ సైన్యం తిరిగి దాడులు చేయడంతో పాలస్తీనీయులు చనిపోవడంతో 1600 మంది గాయపడడం జరిగింది. ఇజ్రాయెల్ ప్రధాని నేతానాహ్యూ దేశంలో అత్యయిక పరిస్థితిని ప్రకటించారు. దానితో పాలక ఆర్మీ త్రివిధ దళాలు అప్రమత్తమై యుద్ధసన్నద్ధులు అయ్యాయి. హమాస్ పాలస్తీనీయులకు సౌది అరేబియా, ఇరాన్‌లు మద్దతు ప్రకటించాయి. వీటికి తోడు పాలస్తీనీయులకు రష్యా దాని మిత్ర దేశాలు కూడా మద్దతు ప్రకటించాయి. ఇజ్రాయెలు అత్యయిక పరిస్థితికి, ఇజ్రాయెలు దాడులకు అమెరికా అన్ని విధాలుగా మద్దతును తెలిపింది. యుద్ధానికి కావలసిన యుద్ధ సామాగ్రి మోరల్ సపోర్టు చేయడానికి నిర్ణయించింది. పాలస్తీనా ప్రాంతంలోని గాజా ప్రాంతంలో బంకర్లలో నివసిస్తూ హఠాత్తుగా ఇజ్రాయెలీయుల మీద దాడులు చేయడానికి సిద్ధంగా ఉండి సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారు. ఇటీవల కాలంలో ఇజ్రాయెల్ రాజకీయ అధికారం బలహీనమవ్వడం అంటే నెతానాహ్యాకు, తమ పార్టీకి పూర్తి మెజార్టీ ఎన్నికలలో లభించకపోవడంతో నెతానాహ్యా మూడు నెలల్లో ఎన్నికలు మూడు సార్లు జరగడంతో నెతానాహ్యాకు పూర్తి మెజార్టీ లభించకపోవడంతో ఆ ప్రభావం ఇంటెలిజెన్సు, సర్వయిలెన్సు, సిస్టమ్స్, రక్షణ, త్రివిధ దళాలు పట్టుపై లూస్‌నెస్ ఏర్పడి అప్రమత్తత రక్షణ వర్గాలలో కరవైంది. ఇజ్రాయెలు ఆక్రమిత పాలస్తీనా ప్రాంతమైన గాజా ప్రాంతంలో దాగిన హమాస్ ఉగ్రవాదులు అదనంగా ఎంచుకొని ఇజ్రాయెలీయులపై దండయాత్రకు పాల్పడి విచ్చలవిడిగా మిస్సైళ్లను ఉపయోగించి పౌరులపై వదిలింది. దీనికి స్పందించిన ఇజ్రాయెల్/ రక్షణ దళాలు దాడులు చేశాయి. విజయవంతంగా హమాస్ దాడులను తిప్పికొట్టినాయి. ఈ ఇజ్రాయెలు మధ్య ఆసియా దేశాలతో కలిసి పనిచేయడానికి ఇటీవల సంయుక్తంగా పనిచేయడానికి నిర్ణయించాయి. అరబ్బులు, యూదులు, ముస్లింలు మధ్య నుంచి ఆలోచనలు చోటు చేసుకొన్నా వాటిని అమలు చేయడం ద్వారా మధ్య ఆసియా దేశాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంచుకొనే లోపల హమాస్ దాడులవల్ల అన్ని ఆశల మీద నీళ్లు చల్లినట్లయింది. తిరిగి పాత వైరుధ్యాలకు జీవం పోసుకున్నట్లయింది. 1948 మే 16న ఇజ్రాయెల్ బెల్‌పోర్టు ప్రకటనతో అవతరించాక అరబ్బు దేశాలు ఈజిప్టు, సిరియా, లెబనాన్, తదితర దేశాలు దాడులు చేశాయి. పలుసార్లు ఇజ్రాయెల్ యూదులను మట్టుపెట్టాలని ఎంచి ఎన్నోసార్లు దాడులు చేశాయి. అయినా ఇజ్రాయెలుకు అగ్రరాజ్యం పెద్ద దేశాలు సహకారంతో అరబ్బు దేశాలను ఇజ్రాయెలు నియంత్రించగలిగింది. 1973, 1977 లలో అరబ్బులను కలిసి కట్టుగా



యుద్ధం చేయగా ఇజ్రాయె యూదులదే పైచేయి అయింది. ఇజ్రాయెల్‌ను సుయాజ్ కాలువ, గాజాస్ట్రిప్ ప్రాంతంలో సముద్ర వాణిజ్యాన్ని నియంత్రించుటకు అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్, జర్మనీల మద్దతు విజేతగా నిలబడటయే కాక ఇజ్రాయెలు గెరిల్లా టాక్టిక్ యుద్ధం దాడులకు జయించి అగ్రరాజ్యం అమెరికాకు మద్దతుతో నిలదొక్కుకున్నదనుట సత్యదూరం కాదు. ఇజ్రాయెల్ యూదులు తెలివి మంతులు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పెద్ద దేశాలకు యూదులకు విరుద్ధంగా పనిచేయగా మొత్తం యూదులు ఐరోపా,అమెరికా తదితర దేశాలకు తరలిన యూదులు ఇజ్రాయెల్‌కు మద్దతు తెలుపుతూ సహాయపడ్డారు. ముఖ్యంగా అమెరికా చేరిన యూదులు షిప్పింగ్, రవాణా, ఎయిర్ స్పేస్ రంగంలోను, ఆయుధాల ఉత్పత్తి రంగంలో వెలుగొంది మొత్తం అమెరికా బ్యాంకు లను బలపరిచి ధనిక దేశం చేశారు. అంతేగాక అమెరికా బ్యాంకుల నుంచి యూదులు తమ డిపాజిట్లు తీసుకుంటే ఆ బ్యాంకులు గుల్లపోయి దివాలా తీస్తాయి. అందుకే అన్ని రంగాల్లో యూదులు వ్యాపారాలను ప్రోత్సహించి తద్వారా అమెరికన్లు ఇజ్రాయెలును మద్దతునిచ్చేట్లు చేసుకొన్నారు. మరో విధంగా చూసినా యూదులకు ప్రపంచంలో ఏకైక దేశం ఇజ్రాయిల్. దీనికి అన్ని రకాలుగా సపోర్టు పలుకుతున్నారు. యూదులు నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు తెలివిమంతులని పేరు పొందారు. ప్రపంచంలో నోబెల్ బహుమతులను సాధించుకున్న శాస్త్రవేత్తలలో యూదులే అధికంగా ఉండటం గమనార్హం. ఇజ్రాయెలు ఆరోగ్యం,వైద్యరంగం వ్యవసాయంలలో ప్రసిద్ధి చెందింది. నూతన ఆర్థిక వంగడాలు విత్తనాలు కనిపెట్టడం, స్ప్రింకర్‌ఇరిగేషన్ అభివృద్ధి తయారుచేసిన శాస్త్రవేత్తలున్నారు. మానవ బాంబునూ కనిపెట్టింది కూడాయూదులే. ఎ.కె 47 గన్‌లను ఫైటర్ హెలికాప్టర్లను ప్రపంచానికి అందించిన వారు కూడా ఆయా దేశాలలో నివసించిన యూదు శాస్త్రవేత్తలే కారణం అయ్యారు.దానితో ఇజ్రాయెల్‌పై చుట్టుపక్కదేశాలు అసూయా,ద్వేషం, కార్పణ్యంతో తరచు ఇజ్రాయెలీ యూదులపై యుద్ధం చేయడం, వారిని నష్టపరచడం సహజంగా జరుగుతూనే ఉండేది. ఇప్పుడు మరి రెండు దశాబ్దాలుగా శాంతియుతంగా ఉన్న దేశపు చుట్టుపక్కల అరబ్బుదేశాలు కక్షకట్టి యూదులపై దండెత్తి యుద్ధంచేసి నష్టపరుస్తున్నాయి. అంతేగాక హమాస్ అనే ఉగ్రవాద సంస్థ పాలస్తీనీయులది. యూదులను నాశనం చేసి యూదులకు ఇజ్రాయెలీ లేకుండా చేయడానికి హమాస్ 1996లో ఏర్పడింది. ఆనాటి నుండి హమాస్ అరబ్బుల మద్దతు ఉగ్రవాద వ్యవస్థగా పనిచేస్తుంది. ఇజ్రాయెలీయులు దేశాన్ని ఐక్యరాజ్యసమితి టెర్రరిటస్టు దేశంగా ప్రకటించింది. ఆ తరువాత ఇజ్రాయెలు దేశంలో ఎన్నో ఉగ్రవాదాలుకు మద్దతునిస్తూ వస్తుంది. ఇజ్రాయెలు దేశం మానవ బాంబు తయారు విధానాన్ని రహస్య వ్యవస్థ ద్వారా అందించడమేకాక ఆయా మిలిటరీ గ్రూపులకు శిక్షణ, తర్ఫీదునివ్వడం ద్వారా లాభాలు పొందుతుంది. యూదు దేశం వారు ఎప్పుడు అర్బు దేశాలతో ఘర్షణ, దాడులు, యుద్ధాలకు తరచు తోడ్పడుతుంది. ఇప్పుడు అవే ఉగ్రవాదులు హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసి సామాన్య ప్రజలకు ఎన్నో ఇబ్బందులు సృష్టించుతున్నారు. ఇజ్రాయెలు దేశంలో యుద్ధం వచ్చినప్పుడు బంకర్లలో తలదాచుకొంటారు.ఇజ్రాయెలు హమాస్ దాడుల వలన దేశంలో అత్యయిక పరిస్థితి విధించి ఎదురు దాడులతో గాజాలో ఉన్న హమాస్ ఉగ్రవాదులను మట్టుపెట్టింది. ఇరాన్, సౌదీ అరేబియాకు అమెరికా ఇచ్చిన డబ్బుతోనే తిరిగి యూదుల మీద దాడులు చేసి మట్టుపెట్టడానికి ప్రయత్నించి వారే మట్టి కలిసిపోవడం జరిగింది. ఇందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా ఆర్థిక, ఆయుధ సహాయం సాంకేతిక పరిజ్ఞానమే కారణం. ●

13-10Pg5exH:Layout 1 1/1/02 1:15 PM Page 1





గురువారం ఉత్తరాఖండ్‌లోని పితోర్‌ఘర్‌లో గిరిజన ప్రాంతాలను సందర్శించి డ్రమ్స్ వాయిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ

# బాట్లా హౌస్ కేసు.. ఉగ్రవాది ఆరిజ్‌ఖాన్‌కు మరణశిక్ష తగ్గింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్ కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల నాటి ఈ కేసులో ఉరిశిక్ష పడిన దోషి, ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రవాది ఆరిజ్‌ఖాన్ మరణశిక్షను ధృవీకరించేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. అతడి శిక్షను జీవిత ఖైదుగా మారుస్తున్నట్లు వెల్లడించింది. ఢిల్లీ పోలీసు ఇన్‌స్పెక్టర్ మోహన్‌చంద్ హత్య, ఇతర అభియోగాలపై రెండేళ్ల క్రితం ఢిల్లీలోని ట్రయల్ కోర్టు ఆరిజ్‌ఖాన్‌ను దోషిగా తేల్చి మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. 2008 సెప్టెంబరు 13న ఢిల్లీలోని అయిదు ప్రదేశాల్లో బాంబు పేలుళ్లు జరిగాయి. ఆ ఘటనలో 39 మంది మృతిచెందగా మరో 150 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటన జరిగిన ఆరు రోజులకు ఢిల్లీ స్పెషల్ పోలీసులు కేసు దర్యాప్తులో భాగంగా ఓ ఆపరేషన్ చేపట్టారు. ఇండియన్ ముజాహిదీన్ సంస్థకు చెందిన ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో జామియా నగర్‌లోని బాట్లా హౌస్ ప్రాంతంలోని ఓ భవనానికి వెళ్లారు. పోలీసులను చూసి వెంటనే ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇందులో ఇన్‌స్పెక్టర్ మోహన్‌చంద్ శర్మ అమరుడయ్యారు. పోలీసులు కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు. సంఘటనా స్థలం నుంచి ఆరిజ్‌ఖాన్, షాజాద్ అహ్మద్ పరారయ్యారు. ఇందులో షాజాద్‌ను 2010లో పోలీసులు అరెస్టు చేశారు. 2013 జులైలో అతనికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. పరారీలోని ఆరిజ్‌ఖాన్‌ను పదేళ్ల తర్వాత 2018లో నేపాల్‌లో అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపర్చారు. ఆ తర్వాత ఈ కేసుపై విచారణ జరిపిన ఢిల్లీ ట్రయల్ కోర్టు ఆరిజ్‌ఖాన్‌ను దోషిగా తేల్చింది. ఇది అరుదైన కేసుల్లో ఒకటిగా పేర్కొన్న న్యాయస్థానం అతడికి మరణశిక్ష ఖరారు చేసింది. దీంతోపాటు రూ.11లక్షల జరిమానా కూడా విధించింది. ఇందులో రూ.10 లక్షలను మోహన్‌చంద్ శర్మ కుటుంబానికి ఇవ్వాలని ఆదేశించింది. అయితే ట్రయల్ కోర్టు ఏ దోషికైనా ఉరిశిక్ష విధిస్తే ఆ తీర్పును హైకోర్టు పరిశీలించి శిక్షను ధృవీకరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఆరిజ్‌ఖాన్ శిక్షను ధృవీకరించేందుకు హైకోర్టుకు రిఫరెన్స్ రాగా అతడి శిక్షను జీవితఖైదుకు తగ్గిస్తూ నేడు తీర్పు వెలువరించింది. అప్పట్లో బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్‌పై రాజకీయ దుమారం రేగింది. ఇది నకిలీ ఎన్‌కౌండర్ అని హక్కుల సంఘాలు, కొన్ని రాజకీయ పార్టీలు విమర్శించాయి. అమాయకులైన యువకులను పోలీసులు హత్య చేశారని ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ ఎన్‌కౌంటర్‌పై విచారణ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో పోలీసులకు క్లీన్‌చిట్ లభించింది.

# గంగాజలంపై జిఎస్టీ: విమర్శలతో వెనక్కితగ్గిన ప్రభుత్వం


**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** పవిత్ర గంగాజలంపై 18 శాతం జిఎస్టీ విధించడం పట్ల నరేంద్ర మోడీ సర్కార్ లక్ష్యంగా విపక్షాలు విరుచుకుపడటంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దేశవ్యాప్తంగా ప్రజలు గంగా నదిలో స్నానం చేసి పూజాదికాలు నిర్వహించే క్రమంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీవ్ర విమర్శలకు



తావిచ్చింది. గంగాజలంపై జిఎస్టీని మినహాయించామని ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రత్యక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు వివరణ ఇచ్చింది. ప్రధాని మోడీ సారథ్యంలోని కాషాయ సర్కార్ పవిత్ర గంగాజలంపై 18 శాతం జిఎస్టీ విధించడం దారుణమని కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే మండిపడ్డారు. ప్రతి భారతీయుడి పుట్టుక నుంచి మరణం వరకూ మోక్ష సాధనంగా గంగామాతను భావిస్తారని ఖర్గే ట్వీట్ చేశారు. మోడీజీ మీరు ఈ రోజు ఉత్తరాఖండ్‌లో ఉండగా, మీ ప్రభుత్వం పవిత్ర గంగాజలంపైనే 18 శాతం జిఎస్టీ విధించింది. గంగాజలాన్ని ఇంటికి తీసుకువెళ్లేందుకు ఆర్డర్ ఇచ్చిన వారిపై పన్ను భారం అధికంగా ఉంటుందని, ఇది మీ ప్రభత్వ నిర్వాకమని ఖర్గే ఆరోపించారు. గంగాజలంపై 18 శాతం జిఎస్టీ విధించడాన్ని చత్తీస్‌గఢ్ సిఎం, కాంగ్రెస్ నేత భూపేష్ బఘేల్ తప్పుపట్టారు. ఇది నకిలీ రామభక్తి అంటూ విమర్శలు గుప్పించారు. గంగాజలంపై పన్ను భారం రాజకీయ మలుపు తీసుకోవడంతో కేంద్రం దిద్దుబాటు చర్యలుచేపట్టింది. గంగాజలానికి పన్ను మినహాయింపు ఉంటుందని సిబిఐసి ట్విటర్ వేదికగా వివరణ ఇచ్చింది.

# రష్యా బయటకు పుతిన్.. ఈ యేడాదిలో తొలిసారి!

**మాస్కో,అక్టోబరు12 :** రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ ఏడాదిలో తొలిసారి స్వదేశం దాటి బయటకు వచ్చారు. కామన్‌వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ శిఖరాగ్ర సదస్సు (సిఐఎస్)లో పాల్గొనేం దుకుగానూ ఆయన కిర్గిస్థాన్ చేరుకున్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకుగానూ పుతిన్‌పై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు(ఐసి సి) అరెస్టు వారెంట్ జారీ చేసిన తర్వాత ఆయన చేపట్టిన తొలి విదేశీ పర్యటన ఇదే కావడం గమనార్హం! 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించినప్పటి నుంచి పుతిన్.. అరుదుగా ఇతర దేశాల్లో పర్యటిస్తున్నారు. మాజీ సోవియట్ దేశాలు, ఇరాన్ మినహా మరే దేశానికి వెళ్లలేదు. రష్యాతోపాటు రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ ప్రాంతాలకు వెలుపల పుతిన్ పర్యటించడం ఈ ఏడాది ఇదే తొలిసారి. 2023 ప్రారంభంలో పుతిన్ ఉక్రెయిన్‌లోని దొనెట్స్క్, లుహాన్స్క్, ఖేర్సన్, అలాగే క్రిమియాను సందర్శించారు. ఈ ఏడాది మార్చిలోని పుతిన్‌పై ఐసీసీ అరెస్టు వారెంట్ జారీ చేసింది. అంటే సభ్యత్వం ఉన్న దేశాల్లో ఆయన కనిపిస్తే అరెస్టు చేయాల్సి ఉంటుంది. దీంతో



ఆగస్టులో దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు పుతిన్ హాజరుకాలేదు. ఐసీసీ నిబంధనలను భారత్ అమలు చేయాల్సి అవసరం లేనప్పటికీ. ఢిల్లీలో జరిగిన జీ20 సమావేశానికి రాలేదు. అయితే, ఈ నెలాఖరున చైనాలో పర్య టించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కిమ్ రష్యా పర్యటన సందర్భంగా ఉత్తర కొరియా ఆహ్వానాన్ని అంగీకరించినప్పటికీ.. అది ఎప్పుడనేది స్పష్టత లేదు. పుతిన్ గురువారం కిర్గిజ్ అధ్యక్షుడు సదిర్ జాపరోవ్‌తో సమావేశం కానుననఆరు. శుక్రవారం 'కామన్ వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ సమ్మిట్లో పాల్గొంటారు. అజర్ బైజాన్, బెలారస్, కజకిస్తాన్, తజికిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్, ఉజ్బెకిసాథన్ దేశాధినేతలు కూడా హాజరు కానున్నారు. ఇవన్నీ మాజీ సోవియట్ యూనియస్ దేశాలే. మాస్కోతో సంబంధాలు దిగజారిన నేపథ్యంలో.. అర్మేనియా ప్రధాన మంత్రి నికోల్ పాషిన్యాన్ సదస్సుకు గైర్హాజరు కానున్నారు.

# గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్ దళాలు

## గాజా సరిహద్దులో ప్రకంపనలు

**జెరుసలెం,గాజా,అక్టోబరు 12 :** హమాస్ మిలిటెంట్లు సృష్టించిన మారణకాండకు ప్రతిగా ఇజ్రాయెల్ సైన్యం గాజాపై విరుచుకుపడుతోంది. ఇప్పటి వరకు కేవలం వైమానిక దాడులు మాత్రమే జరిపిన ఇజ్రెయెల్ దళాలు.. ఇకపై గాజాలో అడుగు పెట్టడానకి (గ్రౌండ్ ఆపరేషన్) సిద్ధమవుతున్నాయి. అయితే, దీనిపై రాజకీయ నాయకత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోనట్లు సమాచారం. మరోవైపు తమ దళాలు గాజాలో క్షేత్రస్థాయి యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయని దీనిపై నేతల నుంచి నిర్ణయం వెలువడిన వెంటనే రంగంలోకి దిగుతాయని ఇజ్రాయెల్ ఆర్మీ అధికారిక ప్రతినిధి రిజర్డ్ హెచ్ గురువారం మీడియా సమావేశం వెల్లడించారు.హమాస్ గ్రూప్ ఉనికి భూమిపై లేకుండా చేస్తామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పటికే ఇజ్రాయెల్ సైన్యం 3,60,000 రిజర్వు ఆర్మీని రంగంలోకి దింపింది. మరోవైపు హమాస్ మిలిటెంట్ల చేతిలో ఇజ్రాయెల్ వాసులు బందీలుగా ఉండటంతో గ్రౌండ్ ఆపరేషన్ విషంలో ఇజ్రాయెల్‌సైన్యం ఆచితూచి వ్యవహరిస్తోంది. గాజాలో జనసాంద్రత అధిక. దీంతో ఇజ్రాయెల్ సైన్యానికి ఇక్కడి వీధుల్లో మిలిటెంట్ల వేట కత్తిమీద సాములాంటిది. కానీ, అర్బన్ వార్ఫేర్‌లో ఇజ్రాయెల్ సైన్యానికి అద్భుతమైన అనుభవం



ఉంది. ఇందుకోసం వేల సంఖ్యలో ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంలోకి ప్రవేశించి హమాస్ మిలిటెంట్లను ఏరివేస్తాయని అంచనా గాజాలోకి హమాస్‌కు ఆయుధాలు అందకుండా భూ, జల వాయుమార్గాలను ఇజ్రాయెల్ మూసివేసింది. ఇప్పటికే గాజాకు నీరు, విద్యుత్ సరఫరా నిలిపివేసింది.హమాస్ విలిటెంట్లు ఉపయోగిస్తున్న కమ్యూనికేషన్ వ్యవస్థను ధ్వంసం చేసింది. గ్రౌండ్ ఆపరేషన్ మొదలైన తర్వాత ఇజ్రాయెల్ దళాలు గాజాలోని ప్రతి ఇంటికి హమాస్ మిలిటెంట్లు వెతికి మరీ మట్టుబెడతాయి. అయితే , గాజాలోని సొరంగాల నెట్‌వర్క్‌లో నక్కిన వారిని బయలకు తీసకొచ్చి అంతం చేయడం ఇజ్రాయెల్ ముందున్న అతి పెద్ద సవాల్ మరోవైపు ఇజ్రాయెల్‌తోపాటు ఇతర దేశలలకు చెందిన పౌరులు హమాస్ వద్ద బందీలుగా ఉండటంతో వారి ప్రాణాలకు హాని కలగకుండా.. మిటిటెంట్లను మట్టుబెట్టాల్సి రావడం ఇజ్రాయెల్ దళాలుకు ఆపరేసన్ సంక్లిష్టంగా మార్చేశాయి.

## పాలస్తీనా కోసం సౌదీ-ఇరాన్ నేతల ఫోన్

హమాస్ ఉగ్ర కేంద్రమైన గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ యుద్ధ పరిస్థితులపై ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహిం రైసీ, సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఇరాన్, సౌదీ మధ్య కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న శత్రుత్వానికి ముగింపు పలికేలా ఇటీవల ఈ రెండు దేశాలు చారిత్రక ఒప్పందం చేసుకున్న తర్వాత వీరిద్దరూ మాట్లాడుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. వీరిద్దరూ ఫోన్లో మాట్లాడుకున్నారు. పాలస్తీనాలో యుద్ధ నేరాలకు ముగింపు పలకాల్సిన అవసరంపై రైసీ, సల్మాన్ చర్చించినట్లు ఇరాన్ ఒక కథనంలో వెల్లడించింది. ఈ యుద్ధాన్ని నిలిపివేసేందుకు సౌదీ రాజ్యం శాయశక్తులా ప్రయత్నిస్తోంది. అన్ని అంతర్జాతీయ, ప్రాంతీయ భాగస్వాములతో చర్చలు జరుపుతోంది. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం, అమాయక ప్రజల ప్రాణాలు పోవడాన్ని సౌదీ ఎప్పుడూ వ్యతిరేకిస్తుంది. పాలస్తీనా ప్రజలకు చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించడం, ఆ ప్రాంతంలో శాంతి స్థాపక చర్యలకు సౌదీ మద్దతిస్తుంది అని యువరాజు ఇరాన్ అధినేతకు హామీ ఇచ్చినట్లు సౌదీ కథనం వెల్లడించింది. ఇరాన్, సౌదీ అరేబియా మధ్య కొన్ని దశాబ్దాలుగా నెలకొన్న ఘర్షణలకు ముగింపు పలికేలా ఈ యేడాది మార్చిలో కీలక పరిణామం జరిగింది. చైనా మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య దౌత్య ఒప్పందం కుదిరింది. పరస్పరం దౌత్య కార్యాలయాలను తెరిచేందుకు రెండు దేశాలు అంగీకారానికి వచ్చా యి. ఈ ఒప్పందం తర్వాత ఇరు దేశాధినేతలు నేరుగా మాట్లాడుతున్నారు. ఇక ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వేళ పాలస్తీనాకు ఇరాన్ మద్దతు ప్రకటించిన విషయం విదితమే. హమాస్ దాడుల వెనుక ఇరాన్ హస్తం ఉన్నట్లు అంతకు ముందు వార్తలు కాగా, వాటిని టెహ్రాన్ ఖండించింది.





## మోగిన రాకెట్ సైరన్
## ఇజ్రాయెల్‌లో ప్రాణభయంతో పరుగులు తీసిన బ్రిటన్ మంత్రి!

హమాస్-ఇజ్రాయెల్ మధ్య మొదలైన భీకర పోరు విదేశీయులకు ప్రాణాంతకంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రతి క్షణం వారు భయంభయంగా జీవిస్తున్నారు. యుద్ధం వేళ ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన బ్రిటన్ విదేశాంగ మంత్రి జేమ్స్ క్లెవర్లీకి ఓ చేదు అనుభవం ఎదురైంది. ఒక దశలో ఆయన ప్రాణభయంతో పరుగులు తీయాల్సిన పరిస్థితి తలెత్తింది. అసలేం జరిగిందంటే..హమాస్ దాడుల్లో గాయపడిన వారిని కలిసేందుకు బ్రిటన్ మంత్రి జేమ్స్ క్లెవర్లీ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా అక్కడి నేతలతో భేటీ అయ్యారు. దక్షిణ ఇజ్రాయెల్‌లోని ఓఫాకిమ్‌లో ఆయన పర్యటిస్తుండగా, రాకెట్ దాడి జరగనుందని హెచ్చరిస్తూ సైరన్ మోగింది. ఇంతలోనే గాజా నుంచి ఇజ్రాయెల్ వైపుగా ఓ రాకెట్ దూసుకొచ్చిన ఈ పరిస్థితుల్లో జేమ్స్ ప్రాణ భయంతో ఒక్కసారిగా పరుగులు తీశారు. దీనికి సంబంధించిన విడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ఘటనపై ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ వివరణ ఇచ్చింది. హమాస్ నుంచి రాకెట్ దూసుకు రావడంతో ఆయన పరుగులు తీశారని పేర్కొంది. యుద్ధ భూమిలో తన అనుభవాన్ని జేమ్స్ ఎక్స్ వేదికగా పంచుకొన్నారు. 'ఇజ్రాయెల్‌లో లక్షలాది మంది నిత్యం ఎదుర్కొంటున్న సమస్యను నేను ప్రత్యక్షంగా అనుభవించాను. అందుకే ఇజ్రాయెల్‌కు పూర్తి అండగా ఉన్నాము' అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, హమాస్ దాడులు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 1200 మందికిపైగా ఇజ్రాయెలీ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆ దేశ సైన్యం వెల్లడించింది. ప్రతిదాడిలో గాజాలో 900లకుపైగా మరణించినట్లు చెబుతోంది.

## ప్రపంచమంతా మా చట్టమే తెస్తాం హమాస్ కమాండర్ ప్రకటన

ఓ వైపు గాజాపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు తీవ్రతరం చేస్తుండగా, హమాస్ మరింత రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. హమాస్ కమాండర్ తమ సభ్యులకు ఇచ్చిన ఓ సందేశం ఈ యుద్ధాన్ని మరింత రక్తసిక్తం చేసేలా కనిపిస్తోంది. ఇజ్రాయెల్ తమ తొలి టార్గెట్ మాత్రమేనని, యావత్ ప్రపంచంపై తమ ప్రభావాన్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అతడు ప్రకటించాడు. హమాస్ కమాండర్ మహ్మౌద్ అల్ జహర్ మాట్లాడిన విడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందులో జహర్‌తో పాటు పలువురు హమాస్ సీనియర్ అధికారులు కల్పించారు. నిమిషానికి పైగా నిడివి ఉన్న ఆ విడియోలో జహర్ మాట్లాడుతూ, 'ఇజ్రాయెల్ కేవలం ప్రారంభ టార్గెట్ మాత్రమే. యావత్ భూగోళం మన చట్టం కిందకు రావాలి. యావత్ ప్రపంచంలో ఎలాంటి అన్యాయం, అణచివేత లేని వ్యవస్థ ఉండాలి. లెబనాన్, సిరియా, ఇరాక్ వంటి దేశాల్లో అరబ్‌లు, పాలస్తీనీయన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలు, హత్యలు, ఇంకెక్కడా చోటు చేసుకోకూడదు' అని అన్నాడు. హమాస్, లెబనాన్, సిరియాల నుంచీ ఇజ్రాయెల్ రాకెట్ దాడులను ఎదుర్కొంటున్న వేళ జహార్ విడియో కలకలం రేపుతోంది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా, సిరియాలో తలదాచుకుంటున్న పాలస్తీనా హమాస్ దళాలు ఇజ్రాయెల్‌పై దాడికి దిగడంతో ఈ యుద్ధం మరిన్ని దేశాలకు విస్తరించే ప్రమాదముందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేస్తోంది. కాగా ఈ విడియో వైరల్ అయిన కొద్ది గంటలకే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు హమాస్‌ను హెచ్చరిస్తూ ఓ ప్రకటన జారీచేశారు. హమాస్‌కు వ్యతిరేకంగా తమ పోరు కొనసాగుతుందని, ఆ గ్రూప్‌ను నాశనం చేస్తామని హెచ్చరించారు. మరోవైపు గాజాలో వైమానిక దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం, త్వరలోనే క్షేత్రస్థాయిలో దాడులు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇక హమాస్ చెరలో ఇజ్రాయెల్, ఇతర దేశాల పౌరులు బందీలుగా ఉన్నారు. ఇజ్రాయెల్ ఎలాంటి హెచ్చరికలు లేకుండా తమపై దాడులు చేస్తే, ఆ బందీలను చంపేస్తామని హమాస్ ఇప్పటికే ప్రకటించింది. అయితే ఇప్పుడు బందీల పరిస్థితి ఎలా ఉన్నదో మాత్రం తెలియరాలేదు.



## బీహార్ రైలు ప్రమాదం: రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా, ఏడుకు పెరిగిన మృతుల సంఖ్య

**పాట్నా, అక్టోబరు 12:** బీహార్ రాష్ట్రంలో బుధవారం రాత్రి రైలు ప్రమాదం చోటు చేసుకుంది. బీహార్‌లోని బక్సర్ జిల్లాలోని రఘురాథ్ స్టేషన్ సమీపంలో బుధవారం కామాఖ్య వెళ్లే నార్త్-ఈస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఐదు కోచ్‌లు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ మేరకు భారతీయ రైల్వే అధికారి మీడియాకు తెలిపారు. రైల్వే అధికారి తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం రాత్రి బక్సర్ సమీపంలోని రఘునాథ్‌పూర్ స్టేషన్‌కు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. కాగా అస్సాంలోని గౌహతి సమీపంలోని కామాణ్యకు సూపర్‌ఫాస్ట్ రైలు వెళ్తోంది. 'ఆనంద్ విహార్ టెర్మినల్ నుంచి కామాఖ్యకు వెళ్తున్న రైలు నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్‌లోని కొన్ని కోచ్‌లు బుధవారం దానాపూర్ డివిజన్‌లోని రఘునాథ్‌పూర్ స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పాయి' అని రైల్వే అధికారి వెల్లడించారు. రైలు ప్రమాదం చోటు చేసుకున్న సమయంలో అందులోని ప్రయాణికులు ప్రాణభయంతో కాపాడాలంటూ కేకలు వేశారు. ఈ ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. సహాయక చర్యలు కొనసాగాయి. కాగా, ఎమర్జెన్సీ కాంటాక్ట్ కోసం ఉత్తర రైల్వే హెల్ప్‌లైన్‌ను షేర్ చేసింది. క్షతగాత్రులకు అవసరమైన చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, సంబంధిత అధికారులను వీలైనంత త్వరగా ఘటనా స్థలికి పంపాలని విపత్తు నిర్వహణ, ఆరోగ్య శాఖ, బక్సర్, అర్రా జిల్లా అధికారులను ఆదేశించినట్లు బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్ తెలిపారు. ఇదిలా ఉండగా, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం డిప్యూటీ జనరల్‌తో పాటు ఇతర అధికారులతో పాటు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మాట్లాడినట్లు కేంద్ర మంత్రి అశ్విని చౌబే తెలిపారు. రైలు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులకు రైల్వేశాఖ రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించింది. గాయపడిన వారికి ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున అందించనున్నట్లు పేర్కొంది. అదేవిధంగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కూడా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలు పరిహారం ప్రకటించారు.

## ఉగ్రవాది నా దగ్గరే ఉన్నాడు.. ఏ క్షణమైనా కాల్చేస్తాడు.. యుద్ధభూమి నుంచి కుటుంబానికి మెసేజ్ చేసిన ఇజ్రాయెల్ యువతి

**జెరూసలేం, అక్టోబరు 12:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధం నేపథ్యంలో కన్నీళ్లు పెట్టించే ఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై రాకెట్ల వర్షం కురిపించిన తొలి రోజు ఓ మ్యూజిక్ ఫెస్ట్‌పై దాడి చేసి పలువురిని చంపేసి ఓ యువతిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన విడియో ఒకటి అప్పట్లో వైరల్ అయింది. తనను వదిలేయాలని వేడుకున్నా వారు కనికరించలేదు. ఓ కుటుంబాన్ని బందీగా చేసుకున్న మిలిటెంట్లు వారి 18 యేళ్ల కుమార్తెను వారి కళ్లముందే కాల్చేశారు. అక్క కావాలంటూ తోబుట్టువులు ఏడుస్తున్న విడియో ప్రపంచంతో కన్నీరు పెట్టింది. తాజాగా మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఇజ్రాయెల్ సైన్యంలోని 77వ బెటాలియన్‌లో సైనికురాలిగా పనిచేస్తున్న 19 యేళ్ల కార్పొరల్ నామా బోని విపత్కర పరిస్థితుల్లో కుటుంబసభ్యులకు పంపిన సందేశం ఒకటి ఇప్పుడు వైరల్ అవుతోంది. హమాస్ సాయుధుడి దాడిలో బోని తలకు తీవ్ర గాయమైంది. బాధను అనుభవిస్తూనే అతడి నుంచి ఎలాగోలా తప్పించుకుంది. ఓ తాత్కాలిక షెల్టర్‌లోకి వెళ్లిన ఆమె అక్కడి నుంచి కుటుంబసభ్యులకు మెసేజ్ చేసింది. 'మీ గురించి నేను చాలా చింతిస్తున్నాను. నా తలకు తీవ్ర గాయమైంది. నాకు దగ్గర



ల్లోనే ఉగ్రవాది ఉన్నాడు. ఏ క్షణాన్నైనా నన్ను కాల్చేయొచ్చు. ప్రస్తుతం నేను గోలానీ బ్రిగేడ్‌కు చెందిన గాయపడిన సైనికుడితో ఉన్నాను. ఇక్కడ మాకు ఎలాంటి బలగాలు అందుబాటులో లేవు' అని ఆ మెసేజ్‌లో ఆమె పేర్కొంది. ఆ తర్వాత కాసేపటికే మరో మెసేజ్ పంపుతూ, 'ఇక్కడున్న ఉగ్రవాది దతూరంగా వెళ్లేలా కనిపించడం లేదు. ఎవరో అరుస్తున్నట్లు నాకు వినిపిస్తోంది. అక్కడ ప్రాణనష్టం బాగా జరిగినట్లు కనిపిస్తోంది' అని అందులో పేర్కొంది. ఉదయం వరకు బోని నుంచి మెసేజ్‌లు వచ్చాయని, ఆ తర్వాత ఆగిపోయినట్లు బోని బంధువుతెలిపారు. కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం ప్రయత్నించగా బోని ఆసుపత్రిలో చేరినట్లు తెలిసినా ఆమె పరిస్థితి గురించి మాత్రం తెలియరాలేదు. ఆమె బతికే ఉందని భావిస్తున్నట్లు వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇలాంటి ఘోరాలను చూస్తాననుకోలేదు హమాస్ నరమేధంపై బైడెన్ ఆవేదన!



**వాషింగ్టన్, అక్టోబరు 12:** ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులు చిన్న పిల్లల తల్లులను తెగ్గోసే చిత్రాలను చూస్తానని జీవితంలో ఎన్నడూ అనుకోలేదని బైడెన్ వ్యాఖ్యానించారు. దీన్ని అత్యంత పాశవికమైన దాడిగా అభివర్ణించిన ఆయన, జీవితంలో అత్యంత ఘోర కలిని చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత శనివారం ఇజ్రాయెల్‌లోకి చొరబడిన హమాస్ ఉగ్రవాదులు, పౌరులపై భీకర దాడులు చేసిన విషయం విదితమే. హమాస్ వందల మందిని బందీలుగా చేసుకుని వారిని అతి దారుణంగా చంపేశారని ఐడిఎఫ్‌సి ప్రకటించిన నేపథ్యంలో బైడెన్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. బైడెన్ వ్యాఖ్యలపై శ్వేతసౌథం అధికారి ఒకరుట వివరణ ఇచ్చారు. హమాస్ ఘోరాలకు సంబంధించిన చిత్రాలను అధ్యక్షుడు స్వయంగా చూడలేదని తెలిపారు. అయితే ఇజ్రాయెల్‌లో వారు సృష్టిస్తోన్న విధ్వంసానికి సంబంధించి అందిన నివేదికల ఆధారంగానే ఆయన స్పందించారని వెల్లడించారు. ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో పలువురు అమెరికా పౌరులు మరణించినట్లు బైడెన్ ధ్రువీకరించారు. మరోవైపు బైడెన్ అమెరికాలోని యూదుల ప్రతినిధులతో బుధవారం సమావేశమయ్యారు. ఇజ్రాయెల్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే హమాస్‌కు మద్దతుగా ఉన్న ఇరాన్‌ను కూడా హెచ్చరించినట్లు బైడెన్ వారికి వెల్లడించారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య నెలకొన్న ఉద్రికత్తలను మరింత తీవ్రం చేయొద్దని, ఈ విషయానికి దూరంగా ఉండాలని ఇరాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌లో పరిస్థితిని ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ దేశ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహుతో నిరంతరం వాకబు చేస్తున్నట్లు చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో ఉగ్రవాదాన్ని సహించేది లేదనిస్పష్టం చేశారు. యూదు ప్రజల భద్రతకు తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. నిరంతరం ఇజ్రాయెల్‌తో కలిసి పనిచేస్తామన్నారు.

# యుద్ధం వేళ.. ఇజ్రాయెల్‌లో అడుగుపెట్టిన అమెరికా విదేశాంగ మంత్రి



**జెరుసలెం,అక్టోబరు12 :** హమాస్ మిలిటెంట్ల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నవేళ కీలకపరిణామం చోటు చేసుకుంది. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ ఇజ్రాయెల్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆ దేశప్రధానమంత్రి బెంజమిన్ నేతన్యాహు, అధ్యక్షుడితోపాటు ఇతర ముఖ్యనేతలతో బ్లింకెన్ సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా యుద్ధ నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు అవసరమైన సాయం, అమెరికా మద్దతు వంటి అంశాలు చర్చించనున్నట్లు తెలుస్తోంది.ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా అమెరికా విదేశాంగశాఖ మంత్రి ఆంటోని బ్లింకెన్ టెల్ అవీస్ సమీపంలోని బెన్ గురియన్ ఇంటర్నేషనల్ ఎయిపోర్టుకు చేరుకున్నారు. అక్కడ ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి ఎలీ కోహెన్‌తోపాటు ఇతర అధికారులు ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయిన ఆయన..ఇజ్రాయెల్‌లో ఉన్న నేను.. ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పదలచుకున్నా. ఇజ్రాయెల్ పౌరులకు అమెరికా అండగా ఉంటుంది. అంతేకాకుండా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎప్పుడూ పనిచేస్తాం అని పేర్కొంటూ ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్‌ప్రధానమంత్రి నేతన్యాహు, అధ్యక్షుడు ఇసాక్ హెర్జోక్‌తోపాటు ఇతర ముఖ్య అధికారులతో బ్లింకెన్ బేటీ కానున్నారు. అక్కడి అమెరికా రాయబార కార్యాలయ సిబ్బందితోనూ సమావేశమవుతారు. అనంతరం పాలస్తీనా అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్, జోర్డన్ రాజు అబ్దుల్లాతోనూ బ్లింకెన్ శుక్రవారం భేటీ అవుతారు.మరోవైపు హమాస్‌పై ప్రతిదాడులు మొదలు పెట్టిన ఇజ్రాయెల్‌కు అమెరికా, బ్రిటన్‌తోపాటు పలు దేశాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. రెండు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తలను మరింత తీవ్రం చేయొద్దని .. ఈ విషయానికి దూరంగా ఉండాలని ఇరాన్ ప్రభుత్వాన్ని అమెరికా హెచ్చరించింది. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌కు అవసరమైన ఆయుధాలు, సైనిక సహాయానననఇన కూడా అందించనున్నట్లు అమెరికా ఇప్పటికే పేర్కొంది. ఇందుకు సంబంధించి తొలి బ్యాచ్ మందుగుండు సామాగ్రి ఇజ్రాయెల్‌కు చేరుకుంది.

## విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్‌జైశంకర్‌కు జడ్ క్యాటగిరీ భద్రత

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్‌జైశంకర్‌కు కేంద్ర ప్రభుత్వం భద్రతను పెంచింది. జైశంకర్‌కు జడ్ క్యాటగిరీ భద్రత కల్పించాలని ప్రభుత్వం గురువారం నిర్ణయించింది. జడ్ క్యాటగిరీ భద్రత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జడ్ భద్రతలో భాగంగా విదేశీ వ్యవహారాల మంత్రి రక్షణ కోసం 33 మంది సిఆర్పీఎఫ్ కమెండోలను నియమించింది. జైశంకర్ భద్రతను అప్‌గ్రేడ్ చేసినట్లు హోం మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. ఇంటెలిజెన్స్ నివేదిక ఆధారంగా కేంద్ర హోంశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, అంతకుముందు మంత్రి జైశంకర్‌కు వై కేటగిరీ భద్రతను కల్పించించింది.



గురువారం మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

## వెనుకబడిన ప్రాంతాలపై స్పష్టత లేని సిఎం

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సమైక్య ఉద్యమానికి శ్రీకారం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, అక్టోబరు 12 ప్రభాతవార్త బ్యూరో :** వెనుకబడిన ప్రాంతాలపై స్పష్టత లేని అసమర్థపు ముఖ్యమంత్రి ఎపిలో కొనసాగుతున్నాడని, వేల కోట్లతో ఏర్పాటైన అమరావతి రాజధానిని ధ్వంసం చేసి మూడు రాజధానులకు మొగ్గు చూపుతున్న సిఎం జగన్ మోహన్‌రెడ్డి సుప్రీం కోర్టు ఉత్తర్వులను దిక్కరించడమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామ కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, ఇతర నాయకులతో కలిసి విలే కర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల నిరంకుశ వైఖరితో ఎపి జరుగుతున్న అన్యా యాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బచావత్ ట్రిబ్యూ నల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎం సిల నీటిలో తెలంగాణకు 299, ఆంధ్రాకు 512 టీఎంసిల నీటిని కేటాయించారని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ తీర్పు పెండింగ్‌లో ఉందని రామకృష్ణ గుర్తు చేశారు. విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం సహాయ రెండు తెలుగు రాష్ట్రాలు కలసి నీటి వాటా లపై నిర్ణయాలు చేసుకుని అందుకు విరుద్ధంగా నేడు బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఘాటుగా విమర్శించారు. గతంలో కర్ణాటకలో అప్పర్ భద్రా ప్రాజెక్టునిర్మాణం, నేడు కృష్ణాజలాల పున: పంపిణీ వ్యవహారంలో ఎపికి తీవ్ర అన్యాయం జరుగు తుంటే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నోరు మెదపకుండా ఉన్నాడని ఏకరువు పెట్టారు. కృష్ణా జలాలపై కేంద్ర మంత్రి మండలి నోటిఫికేషన్ ఇచ్చిన రోజు ఎపి సిఎం జగన్ ఢిల్లీలోనే ఉన్నాడని ఆయనతో ఏ మంత్రి మాట్లాడలేదని కనీసం సిఎం జగన్ కేంద్ర జల వనరులశాఖ మంత్రి షకావత్‌ను సైతం కలవక పోవడం దుర్మార్గమని తూర్పారబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వార్థ ప్రయోజనాలకు రాయల సీమ, నెల్లూరు, ప్రకాశం, సాగర్‌ఆయకట్టు ప్రాంతా లకు తీవ్రంగా అన్యాయం జరుగుతోందని నీటి కేటాయింపుఏల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ నెల 18న కడప జిల్లా కేంద్రంలో 12 జిల్లాల నాయకులను ఆహ్వానించి భారీగా సదస్సు ఏర్పాటు చేశామని, అదే విధంగా 14న తెలుగు దేశం పార్టీ విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరవు తున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఇంత జరుగుతున్నా ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిజెపి ప్రభుత్వానికి జీ హుజూర్ అంటూ సాగిల పడుతు న్నాడని విరుచుకు పడ్డారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయడం లేదని, ఏపికి ప్రత్యేక హోదా కల్పించడం లేదని, విశాఖ స్టీల్ ప్లాంట్ తరలిస్తున్నా సిఎం జగన్ ఏమీ మాట్లాడటం లేదని దుమ్మెత్తి పోశారు. ప్రస్తుతం బజీపి ప్రభుత్వం ఎపికి రావాల్సిన సాగు తాగునీటికి అడ్డు తగులుతున్నారని ఈ అన్యాయాన్ని సహించమని రామకృష్ణ స్పష్టం చేశారు. కేంద్రంపై పెద్ద ఎత్తున సమైక్య ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, నగర కార్యదర్శి శ్రీరాములు పాల్గొన్నారు.

## ఆర్టిసి బస్సులో మాజీ మంత్రి పరిటాల సునీత ప్రయాణం

### బాబుతోనే నేను కార్యక్రమంలో భాగంగాప్రయాణికులను కలిసిన సునీత



**అనంతపురం, అక్టోబరు 12 ప్రభాతవార్త బ్యూరో:** చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మాజీ మంత్రి పరిటాల సునీత అన్నివర్గాల వారిని కలుస్తున్నారు. గ్రామ గ్రామానికి వెళ్లడమే కాకుండా వినూత్నంగా ముందుకెళ్తు న్నారు. ఇందులో గురువారం ఆర్టిసి బస్సులో ప్రయాణం చేస్తూ ప్రయాణికులకు చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. కనగానపల్లి మండలం గుదివాండ్లపల్లి నుంచి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్గ మధ్యంలో రైతులు, కూలీలను కలుస్తూ చంద్రబాబు అక్రమ అరెస్టు మీద కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆ మార్గంలో ఆర్టిసి బస్సు రాగా ఆమె బస్సు ఆపి ప్రయాణికులతోపాటు కొంత దూరం ప్రయాణించారు. వారి సమస్యలు తెలుసుకోవ డంతోపాటు చంద్రబాబు అక్రమ అరెస్టును వారికి వివరించారు. ఇందుకు సంబంధించి కరపత్రాలు కూడా అందజేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో ఎలాంటి అవినీతి చేయకపోయినా, అక్రమంగా జైలుకు పంపారన్నారు. చంద్రబాబు రాష్ట్రానికి ఏం చేశారో.. సిఎం జగన్‌రెడ్డి ఏం చేశారో ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. చంద్రబాబు అరెస్టుపై అన్ని వర్గాల వారు ఆగ్రహంగా ఉన్నారని సునీత అన్నారు. రానున్న రోజుల్లో దీనికి ప్రజలే బుద్ధి చెబుతారని సునీత అన్నారు.

## రైల్వేలో పటిష్టమైన నిఘా వ్యవస్థ

### ప్రయాణికుల రక్షణకై ప్రత్యేక చర్యలు: రైల్వే ఐజి



మీడియాతో మాట్లాడుతున్న రైల్వే ఐజీ అరోమా సింగ్ ఠాగూర్

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 12 ప్రభాతవార్త:** ప్రయాణికుల, రైల్వే ఆస్తుల పరిరక్షణకై రైల్వే శాఖ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే రక్షణ దళం జోనల్ ఐజీ, ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యురిటీ కమిషనర్ అరోమాసింగ్ ఠాకూర్ తె లిపారు. రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం గుంతకల్లు డివిజన్‌కు విచ్చేసిన ఆమె గురువారం స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో డిఎస్‌సి టి.మురళీ కృష్ణ, ఎఎస్‌సిబి ఎన్. మిశ్రాలతో కలిసి మీడి యాతో మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో నేరాల నివారణకై జిఆర్‌పి, స్థానిక పోలీసులతోపాటు ప్రయాణికులకు పటిష్టమైన రక్షణ చర్యలను తీసు కుంటున్నామన్నారు. డివిజన్ పరిధిలో 25 శాతం మేర ఆర్‌పిఎఫ్ మహిళా సిబ్బంది పని చేస్తున్నారని వారి సౌకర్యార్థం ధర్మవరం, రాయచూరు, గుంతక ల్లులలో ప్రత్యేకంగా బారెక్స్‌లతోపాటు తిరుపతి సబ్ డివిజన్‌ల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నా మన్నారు. డివిజన్‌లో కొంత మేరకు ఖాళీల సమస్య ఉన్నప్పటికీ, ప్రయాణికులకు రక్షణా కల్పించడంలో అది పెద్ద సమస్య కాదన్నారు. అంతకు ముందు ఆమె రైల్వే రక్షక దళం సమర్పించిన కవాతు స్వీకరించి, అనంతరం తన అధికారులతో కలిసి డిఆర్ఎం మనీష్ అగర్వాల్‌ను రైల్వే ఎస్పీ చౌడేశ్వరిలను గౌరవ పూర్వకంగా కలిశారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో డివిజన్ పరిధిలోని వివిధ సర్కిల్స్‌లో పనితీరుపై క్రైమ్ మీటింగ్‌ను నిర్వహించి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఐపిఎఫ్‌లు బెనయ్య, మధుసూధన్ గౌడ్, ఆనందప్ప, జయప్రకాష్‌రెడ్డి, రవిశంకర్‌రావు అధిక సంఖ్యలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాచార శాఖ సేవలు అసాధారణం



గురువారం విజయవాడలో సమాచారశాఖ పత్రాలను ఆవిష్కరిస్తున్న ఐఅండ్‌పీఆర్ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

### సంక్షేమ ఫలాలు ప్రజలు సద్వినియోగం చేసుకొనడానికి చేయూత

### ఐ అండ్ పిఆర్ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ,అక్టోబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ ఫలాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవడంలో ఎపి సమాచార, పౌరసంబంధాల శాఖ అందిస్తున్న సేవలు అపూర్వం, అనితర సాధ్యమని ఐ అండ్ పిఆర్ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం గురించి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వెళ్లడంతో మీడియా అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. విజయవాడ గోపాల్‌రెడ్డిలోని ప్రభుత్వ అతిథి గృహ ప్రాంగణంలో ఉన్న జిల్లా సమాచార, పౌరసంబం ధాల కార్యనిర్వాహక విభాగం, మీడియా సమావేశ మందిరాన్ని గురువారం ఐ అండ్ పిఆర్ రాష్ట్ర కమీషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్‌లతో కలిసి లాంఛనంగా ప్రారం భించారు. సమాచారశాఖ సేవల పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చి 35 సంక్షేమ పథకాలను సమాచార, పౌరసంబంధాల శాఖ అందరికి అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో గురుతర పాత్రను నిర్వహి స్తుందన్నారు.ఇందులో మీడియా తమకు మంచి చేయూతను ఇస్తుందన్నారు. సమాచార శాఖకు, మీడియాకు జిల్లా కలెక్టరు ఢిల్లీరావు ఇస్తున్న చేయూత అభినందనీయమన్నారు.రానున్న ఎన్నికల దృష్ట్యా మీడియాకు పూర్తిస్థాయి సహకారాన్ని అందించేదిశలో పూర్తి స్థాయి సాంకేతిక, సమాచార వ్యవస్థను అందుబాటులో ఉంచామన్నారు. సమా వేశ మందిరం మీడియాకు అన్ని విధాలుగా సహక రిస్తుందన్నారు.విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం రాయితీని అందించే విషయంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తీసుకున్న చొరవ ప్రశంసనీయ మన్నారు. జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ప్రజా అభ్యున్నతి కార్యక్రమాల అమలులో సమా చార శాఖ అందిస్తున్న సేవలు ప్రశంసనీయ మన్నారు. ఎప్పటికప్పుడు మీడియాకు రాష్ట్రీయ, జాతీయ,అంతర్జాతీయ సమాచారాన్ని, ఫోటోలను వీడియో క్లిపింగ్స్‌ను అందించడంలో సమాచార శాఖ పనితీరు అనిర్వచనీయమన్నారు.అందుకే సమాచారశాఖకు,మీడియాకు ఉపకరించే రీతిలో భవన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఐఅండ్‌పీఆర్ జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్ కుమార్, కస్తూరిబాయి, డీపీఆర్వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్వో ఎస్వీ మోహనరావు, డ్వామా పీడీ జె.సునీత, డీపీవో జయచంద్ర గాంధీ,జిల్లా సాంఘిక సంక్షేమ విద్యాలయాల సంస్థ అధికారిణి బి.సుమిత్రదేవి,ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ జె.సుమన్,సమాచారశాఖ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పార్టీని నమ్ముకున్న వారికి అండగా జగన్



### శాసనమండలి విప్, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

**గూడూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త :** పార్టీని నమ్ముకుని అంకితభావంతో పనిచేసిన వారికి తగిన గుర్తింపు గౌరవం కలిగించే మహోన్నత వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని శాసన మండలి విప్ ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తెలిపారు. శాసన మండలి విప్‌గా ఎన్నికైన అనంతరం గూడూరు పట్టణానికి వచ్చిన మేరిగ మురళీధర్‌కు వైఎస్సార్సీ శ్రేణులు ఘన స్వాగతం పలికి గూడూరు పట్టణంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు మురళీధర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గూడూరు పట్టణంలో పలుమార్గాల మీదుగా వైఎస్సార్సీ నాయకులు ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక సంయుక్త నగర్‌లో సమావేశం నిర్వహించారు. నియోజవర్గం పరిధిలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన వైఎస్సార్సీ నాయకులు శాసనమండలి విప్ ఎమ్మెల్సీ మేరిగ మురళీ ధర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ తాను వైఎస్సార్సీలో చేరిన నాటి నుండి అంకితభావంతో పార్టీ కోసం పని చేసుకుంటూ ముందుకు వెళ్లానని పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ కోసం పనిచేస్తున్న వారిని గుర్తించి వారికి అవకాశాలు గౌరవం కల్పించాలని ఆ క్రమంలో తనకు ఎమ్మెల్సీ పదవితో పాటు శాసన మండలి విప్‌గా నియమించి నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివయ్య సన్నిధిలో మహారాష్ట్ర మాజీ సిఎం రాహుకేతుదోష నివారణ పూజలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు చేసుకుంటున్న మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్

**శ్రీకాళహస్తి,అక్టోబరు 12 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను గురువారం రాహుకాల సమయంలో మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుతం డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ తన అనుచరులతో జరిపించు కున్నారు.ఆయనకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో భారీ స్వాగత ఏర్పాటు చేసారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు సారథ్యంలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వెంటనే ఇఓ ఆదేశాలతో ఎఇఓలు సతీష్‌మాలిక్, ధనపాల్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు పర్యవేక్షించారు.ఆయనకు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించారు.వేద పండితులు బాలసుబ్రమణ్యం, హేమంత శర్మ, సంఘమేశ్వరశాస్త్రి, రాకేష్‌శర్మ ప్రభాకర్ శర్మలు పూజలు జరిపించారు. తరువాత అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.

**కాటేజీల ఏర్పాటుకు సహకరించండి:**

మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పంచభూత లింగాల్లో ఒకటైన వాయులింగేశ్వరుని దర్శనం కోసం వచ్చిన ఫడ్నవీస్‌ను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కలసి ఆలయాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి మహారాష్ట్ర నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తున్నారని కాబట్టి ఇక్కడ దేవస్థానం లోబావిలో కాటేజీల పథకాన్ని రూపొందించిందని తిరుమల తరహాలో శ్రీకాళహస్తీశ్వరాలయ అభివృద్ధి కోసం పాటు పడుతుందని వివరించారు.

మహార్ష్ట ప్రభుత్వం ఇక్కడ కాటేజీలను నిర్మాణానికి సహకరించాలని కోరారు. పర్యాటక శాఖలో శ్రీకాళహస్తికి అవకాశం కల్పించాలని అభ్యర్థించారు.కాటేజీల నిర్మాణానికి సంబంధించి దేవస్థానం స్థలం కేటాయిస్తుందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉపముఖ్యమంత్రికి విన్నవించారు.ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనలను ప్రభుత్వంలో చర్చించి ఆమోదిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో బోర్డు సభ్యులు రమాప్రభ, పాండు,జూలుగంటి సుబ్బారావు, కొండూరు నరసింహులు, సుబ్బరాయులు తదితరులు పాల్గొన్నారు.

## గురువుకు ప్రత్యేక పూజలు హోమాలు

### సాయిబాబాకు అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు



సాయిబాబా ఆలయంలో షిరిడిసాయికి విశేషాలంకరణ దృశ్యం

**శ్రీకాళహస్తి, అక్టోబరు 12 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు.గురువారం జరిగిన ప్రత్యేక అభిషేకాల సందర్భంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పాల్గొన్నారు.ఆయనతో పాటు ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి పాల్గొన్నారు.

పట్టణంలోని చెన్నై రోడ్డులో వెలసిన సాయిబాబా,కర్నాలవీధిలో బాబాగుడిలో భక్తులు బాబా విగ్రహానికి విశేష సేవలు, పాలాభిషేకాలు నిర్వహించారు. గురువారం ఆలయాలకు భక్తుల తాకిడి పెరిగింది.శ్రీకాళహస్తీశ్వరాలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు.ఈ నేప థ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**విశేషాలంకరణలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురు వారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెల సిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయ మానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతు లిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం నాయక్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజ రైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ఉపప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.



## రెండు కేసుల్లో 25 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

### 21 ఎర్రచందనం దుంగలు, లారీ, రెండు టూవీలర్లు, గొడ్డళ్లు స్వాధీనం

**తిరుపతి కార్పొరేషన్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** కర్నూలు, అన్నమయ్య జిల్లాలో 21 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని 25 మంది స్మగ్లర్లను టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేసారు. వారి నుంచి ఒకలారీ, రెండు ద్విచక్రవాహనాలు, రంపాలు, గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్సు డిఎస్పిలు మురళీధర్, చెంచుబాబుల ఆధ్వర్యంలో కడప, రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐలు నరేష్, ఆలీబాషా టీములు రాబడిన సమాచారం మేరకు కర్నూలు జిల్లా వైపు కూంబింగ్ చేపట్టారు. చాగలమర్రి దగ్గర ఇరమడక వైపు వస్తున్న లారీని తనిఖీ చేయగా, అందులో 20 మంది స్మగ్లర్లు కని పించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారిం చగా వీరు సిరసెల్ల రిజర్వు ఫారెస్టు నందు డంప్ చేసిన 11 ఎర్రచందనం దుంగలను, లారీని స్వాధీనం చేసుకున్నారు. 22 మంది నిందితులను అరెస్టు చేసారు. మరో సంఘటనలో ఆర్ఐ చిరంజీ వులుకు చెందిన ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డి టీమ్ రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ నుంచి రాజంపేట చిట్వేల్ రేంజ్ రెడ్డి వారిపల్లి వైపు కూంబింగ్ చేపట్టారు. పెద్దకోన వంక వద్ద కొందరు వ్యక్తులు రెండు మోటారు సైకిళ్ల పక్కన పెట్టి అనుమానా స్పదంగా కనిపించారు. వీరి టాస్క్‌ఫోర్సు అధికారు లను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా, వారిలో ముగ్గురిని పట్టుకున్నారు. వారి వద్ద 10 ఎర్రచందనం దుంగలను, మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురుని అరెస్టు చేసారు. ఈ రెండు కేసులను సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ రఫీలు తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దుంగలు సుమారు టన్నుకు పైగా ఉండగా, రూ. 60 లక్షలు ఉండవచ్చునని అంచనా వేశారు. ఆపరేషన్లలో పాల్గొన్న సిబ్బందికి కర్నూలు రేంజి డిఐజీ సెంథిల్ కుమార్ రివార్డులను ప్రకటించారు. విలేకరుల సమావేశంలో ఆర్ఐ సురేష్, కుమార్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరిని కలిసిన మహిళలు, కొమరవోలు వాసులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 12, ప్రభాతవార్త:** టిడిపీ అధినేత నారా చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరిని కలిసి సంఘీ భావం తెలిపేందుకు మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం నియోజక వర్గాలతో పాటు భువనేశ్వరి దత్తత తీసుకుని అభివృద్ధి చేసిన కొమరవోలు గ్రామస్థులు గురువారం రాజమహేంద్రవరంలో ఆమెను కలిసి సంఘీభావం తెలిపారు. చంద్రబాబు అరెస్టుతో తాము ఎంతో మనోవేదనకు గురయ్యా మని చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆందోళనలు చేస్తున్న విషయాన్ని భువనేశ్వరి దృష్టికి తీసుకొ చ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజల్లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయన్నారు. నిత్యం రాష్ట్రం కోసం శ్రమించే చంద్రబాబును జైలులో పెట్టడాన్ని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ తమకు అండగా నిలుస్తున్న ప్రతీఒక్కరికీ రుణపడి ఉంటామ న్నారు. త్వరలోనే చంద్రబాబు విడుదలై మళ్లీ ప్రజా క్షేత్రంలోకి వస్తారని భువనేశ్వరి అన్నారు.

**భువనేశ్వరిని కలిసిన పార్టీ సీనియర్ నేతలు..**

నారా భువనేశ్వరిని పలువురు టిడిపి సీనియర్ నేతలు గురువారం కలిశారు. మాజీ మంత్రులు యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కెఎస్ జవహర్ భువనేశ్వరిని కలిశారు. చంద్రబాబు అరెస్టుపై పార్టీ పరంగా జరుగుతున్న కార్యక్రమాలు ఆమెకు వివరించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం, 13 అక్టోబర్, 2023




# పురందేశ్వరి బీజేపీలో ఉన్నారా ? టీడీపీలో ఉన్నారా ?

**-చుట్టానికి చట్టం వర్తింపజేయొద్దంటూ పోరాటం -ఎంపీ విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి

తన మరిది చంద్రబాబు నేరం చేసి అడ్డంగా దొరికిపోయి నా చట్టం వర్తింపజేయొద్దంటూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురా లు పురంధేశ్వరీ ఢిల్లీలో ప్రచారం చేస్తున్నారని రాజ్య సభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. చంద్ర బాబు అవినీతికి పాల్పడ్డారు, 13 సార్లు సంతకం కూడా పెట్టారు,అయినప్పటికీ మిగతా 11లో



విశాఖపట్నం సీతమ్మధార కెవిఆర్ ఎస్టేట్స్ ఆఫీస్ వద్దకు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి ని కలిసేందుకు ఇచ్ఛాపురం నియోజకవర్గం కంచిలి మండలం ఎక్స్ ఎంపిటీసీ కొత్తకోట శేఖర్ పలువురు నాయకులు కార్యకర్తలు ఆఫీస్ వద్దకు రావడం జరిగింద కాయల వెంకటరెడ్డి విశాఖలో లేని కారణనా కాయల వెంకటరెడ్డి సోదరులు కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సురారెడ్డి ని కలవడం జరిగింది. -విశాఖపట్నం ప్రభాతవార్త

# ఐటీ రంగంలో ఏపికి ఇన్ఫోసిస్ ఒక మైలురాయి

**16న ఇన్ఫోసిస్ కార్యకలాపాలను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి -రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి -ఇన్ఫోసిస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన -ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి**







11లో

# త్వరలో విశాఖకు ఎలక్ట్రిక్ బస్సులు

11లో



# బ్రహ్మరథం పట్టిన పశ్చిమ నియోజకవర్గ ప్రజలు





11లో

# రాజధానిని దొంగదారిలో తరలింపు

**-ఉత్తరాంధ్రరాంధ్ర వెనుకబాటు పేరుతో చీకటి జీవో విడుదల**

**-మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు**





11లో

# జగనన్న భూసర్వేలో తప్పులతో పాస్ పుస్తకం...

**-అయోమయంలో రైతులు... -పర్యవేక్షణలో తహశీల్దార్ విఫలం...**

అనకాపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మక భూసర్వే కార్యక్రమం చేపట్టారు. 50ఏళ్ల తర్వాత సమగ్ర భూ సర్వే చేయాలని అధికారుల ఆదేశించారు. ఎక్కడ కూడా ఎటువంటి తప్పులు ఉండకుండా డ్రోన్ తో సర్వే చేఐసి రైతులకు మేలు చేయాలని సంకల్పంతో పధకాన్ని ప్రారంబించారు. ప్రతి జిల్లాలో ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద సమగ్ర భూ సర్వే చేయాలని ఎక్కడ కూడా రైతుల ఇబ్బందులు లేకుండా సర్వే చేసి పాస్ పుస్తకారలు ఇవ్వాలని ఆదేశించారు. కసింకోట మండలం ఏనుగుతుని గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద సర్వే చేశారు. రెండు రోజుల క్రితం రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనేకమంది రైతులు పాస్‌పుస్తకాలు అనేక తప్పుల తో పాస్సు పుస్తకాలు అనేక తప్పులతో పాస్సు పుస్తకాలు ఇచ్చారు. సర్వే నంబర్లు తప్పుగా, వారసత్వం తో వస్తే కొన్నట్లు కొంటే వారసత్వం అని రైతుకు ఉన్న భూమి ని తక్కువ , ఎక్కువ చూపించడం అనేక తప్పులను చూపి స్తూ పాస్ పుస్తకాలు ఇచ్చారు. రైతుల అడిగితే పాస్ బుక్కులు అన్లైన్ అయిన తర్వాత తప్పులు సరి చేస్తామని సచివాలయం వీఆర్వో సర్వేలు చెప్పడం విడ్డూరంగా ఉంది. జగన్మోహన్‌రెడ్డి ఎక్కడ ఎటువంటి తప్పులు ఉండకూడదని ఉద్దేశంతో లక్షలాది రూపాయలను సర్వేకి కేటాయించి రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో సమగ్ర సర్వే చేయాలని ఉద్దేశంతో సమగ్ర సర్వే చేయాలని అధికారులకు మిగతా 11లో

# సింహాచలం, కొత్తవలస రైల్వేస్టేషన్లను తనిఖీ చేసిన డిఆర్ఎం



జగదాంబ, అక్టోబర్ 12, ప్రభాతవార్త

కొత్తవలస, సింహాచలం రైల్వేస్టేషన్లను వాల్తేరు డిఆర్ఎం సౌరబ్‌ప్రసాద్ గురువారం తనిఖీ చేసారు. వాల్తేరు డివిజన్‌లోని సీనియర్ అధికారులతో కలిసి డిఆర్ఎం ఈ రైల్వేస్టేషన్లలో వివిధ సౌకర్యాలు, సౌకార్యలను ఎంట్రీ అండ్ ఎగ్జిట్ పాయింటు, మొదలైన వాటి ప్రణాళికను సమీక్షించారు. అమృత్ భారత్ కింద అభివృద్ధి యేయబోయే స్టేషన్ ప్రణాళికపై చర్చించారు. స్టేషన్ పథకం.ఇంకా డిఆర్ఎం సౌరబ్‌ప్రసాద్ సింహాచలం స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యాలను పరిశీలించారు.మరియు అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద స్టేషన్ పునర్నిర్మాణ ప్రణాళికను సమీక్షించారు. వాల్తేరు డివిజన్‌లోని 16 స్టేషన్లలో సింహాచలం స్టేషన్ కూడా ఒకటి, స్టేషన్ మిగతా 11లో

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చిన నాయకుడు జగనన్న : ముత్తంశెట్టి



విశాఖపట్నం అక్టోబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వర్చువల్ గా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న ప్రతీ పేదవాడి సొంతింటి కళ అయిన జగనన్న కోలనీ స్వగృహ ప్రవేశ కార్యక్రమం మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశాఖ జిల్లా జాయింట కలెక్టర్ విశ్వనాధ్ ముఖ్య అతిధిగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా లొడగనివాని పాలెం సొంతిల్లు లేని 102మంది పేద కుటుంబాలకు ప్రభుత్వం నిర్మించిన జగనన్న ఇళ్లను ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు విశాఖ జిల్లా జాయింట కలెక్టర్ విశ్వనాధ్ చేతుల మీదుగా ప్రారంభత్సవం చేయడం జరిగింది అనంతరం అవంతి చేతులు మీదుగా జగనన్న ఇళ్ల అర్హులు కొత్త వస్త్రాలు అ అందివ్వడం జరిగింది. కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ నవరత్నాలులో పేదలు మిగతా 11లో





**విశాఖపట్నం డిఆర్‌డిఎ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ బోర్డు సమావేశం జరిగింది (నక్కపల్లి,ప్రభాతవార్త)**

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడుగడుగునా మోకాలడ్డుతున్న టీడీపీ

**పరిపాలనా రాజధానిగా విశాఖపట్నం మేము వ్యతిరేకం అని మీ మేనిఫెస్టోలో పొందు పరిచి మీరుగాని మీ చినబాబు గాని చంద్రబాబు గాని విశాఖ ఉత్తర నియోజకవర్గంలో నాపై పోటీ చేసి గెలవగలరా - మాజీ మంత్రి గంటాకు వైసిపి నార్త్ ఇంచార్జ్ కేకే రాజు సవాల్ -వైఎస్ జగన్ చేపడుతున్న అభివృద్ధి - సంక్షేమ కార్యక్రమాలు కనిపిచండం లేదా అని ఎద్దేవా మంత్రి గంటా ప్రెస్ మీట్‌కు కేకే రాజు కౌంటర్**



విశాఖపట్నం అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గంలో మీకు గాని, లోకేష్‌కు గాని, నారా చంద్రబాబుకు తనపై పోటీ చేసి గెలిచే దమ్ముందా? అని.. మాజీ మంత్రి గంటాశ్రీనివాస రావు ను వైసీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ కేకే రాజు సవాల్ చేశారు. విశాఖను ఎందుకు పరిపాలనా రాజధానిగా కోరుకోవడం లేదని గంటా శ్రీనివాసరావు మీడియా సమావేశంలో గురువారం వెల్లడించారు. ఈ నేపథ్యంలో కేకే రాజు కూడా తనదైన శైలిలో వెనువెం టనే స్పందిస్తూ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. 2024 ఎన్నికలలో విశాఖను పరి పాలనా రాజ ధానిగా చేయబోమని తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించి తనపై పోటీకి సిద్ధం కావా లన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీల కన్నా మిన్నగా నవరత్నాలను అమలు పరుస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న సంగతి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాలతో పాటు మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత వైయస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుం దన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విశాఖ సదస్సుల పేరుతో హడావిడి చేయ డం తప్ప రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి చేసింది ఏమీ లేదన్నారు. కాని ఇటీవల విశాఖలో జీ 20 సమ్మెట్ పేరుతో నిర్వహించిన సదస్సులో జాతీయ అంతర్జాతీయ స్థాయి పారిశ్రామికవేత్తల ను ఆకర్షించి 13 లక్షల కోట్ల రూపా యల పెట్టుబడులను వైయస్ జగన్ సర్కారు సమీకరించిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. విశాఖ పరిపాలన రాజధానిగా చేయడం ద్వారా ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి సాధించాయని, అమ్మఒడి, జగనన్న విద్యా కానుక తదితర పథకాల ద్వారావిద్యను అన్ని వర్గాల వారికి జగన్ ప్రభుత్వం చేరువ చేసింద న్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నాడు-నేడు పనుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అభివృద్ధి సాధించా యని, అమ్మఒడి, జగనన్న విద్యా కానుక తదితర పథకాల ద్వారా విద్యాను అన్ని వర్గాల వారికి జగన్ ప్రభుత్వం చేరువ చేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ఒకేసారి 17 వైద్య కళాశాలలను అందుబాటులోకి వైయస్ జగన్మోహన్ రెడ్డి సర్కారు తీసుకువస్తోందన్నారు. ఎస్టీబీసీ, మైనారిటీ వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం మీకు నచ్చలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యాక్రమాలు చేపడుతుంటే ఓర్వలేక అభాండాలు వేయడం సరికాదన్నారు.

# ఘనంగా శ్రీసత్యమాంబ అమ్మవారి పండగ



కశింకోట,అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలో గల సత్యానగర్ కోలనీలో వెలసియున్న శ్రీసత్యమాంబ అమ్మవారి పండగ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.అమ్మవారి ఆలయం వద్ద ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యానగర్ కోలనీలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు అమ్మవారి ప్రసాదం ఆలయం వద్ద పంపిణీ చేసారు.వైసీపీ పార్లమెంటు నియోజవర్గ పరిశీలకుడు దాడి రత్నాకర్ తదితరులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ళపాలెం కళ్యాణ మండపం ప్రారంభించిన మంత్రి

## ఆర్థిక సహాయం అందించిన అరబిందో ఫార్మా



కశింకోట,అక్టోబరు 12, ప్రభాతవార్త

మండలంలోని తాళ్ళపాలెంలో అరబిందో ఫార్మా కంపెనీ ఎండి కె.నిత్యానందరెడ్డి ఆర్థిక సహాయంతో నిర్మించిన కళ్యాణ మండపం గురువారం రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రారంభించారు.గత 20 సంవత్సరాల కాలం నుంచి అసంపూర్తిగా నిలిచిపోయిన కళ్యాణమండపం గుడివాడ అమర్‌నాథ్ ప్రారంభించారు. మంత్రి అమర్‌నాథ్ విజ్ఞప్తి మేరకు అరబిందో ఫార్మా ఎండి కె.నిత్యానందరెడ్డి సిఎస్ఆర్ నిధుల నుంచి 50 లక్షల రూపాయలు నిధులు సమకూర్చి కళ్యాణ మండపం అన్ని హంగులతో నిర్మించారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు,తాళ్ళపాలెం గ్రామ ప్రజలు నిత్యానందరెడ్డికి,మంత్రి అమరనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మంత్రి అమర్‌నాథ్‌కు,నిత్యానందరెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయుకులు ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు,జడ్పీటీసి దంతులూరి శ్రీధర్‌రాజు, ఎంపీటీసి లగిశెట్టి భవానీగణేష్,మండల కోఆప్షన్ సభ్యుడు అద్దంకి సతీష్,వైస్ ఎంపీపీలు,నమ్మి మీనా,పెంటకోట జ్యోతి,చిన్ని వల్లభనారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

# నోబెల్ రికార్డు సాధించిన ఏడాది బాలుడు



కశింకోట,అక్టోబరు 12, ప్రభాతవార్త

ఏడాది బాబు ఇంట్లో ఉంటే బుడిబుడి అడుగులు వేసుకుంటూ, సందడి చేస్తు ఉంటాడు,పాల బుగ్గల నవ్వులతో చేసే సరదా ఇంతా అంతా కాదు.ఆ వయసులో తల్లిదండ్రులను గుర్తు పట్టడం తక్కువనే చెప్పాలి,అయితే అనకాపల్లి జిల్లా,కశింకోట మండలం ఉగ్గినపాలెం గ్రామానికి చెందిన ఓ బాలుడు అందరికి బిన్నంగా ఉన్నాడు.ఏడాదికే అద్భుతమైన జ్ఞాపకశక్తితో నోబెల్ ప్రపంచ రికార్డు సాధించాడు.ఉగ్గినపాలెం గ్రామానికి చెందిన గాలి దృశ్యంత్‌కుమార్ పేరు ఇప్పుడు నోబుల్ వరల్డ్ రికార్డు సాధించాడు. శ్రీదేవి,నాగేశ్వరరావు దంపతులకు ఏడాది కుమారుడు దృశంత్ పుట్టినప్పటి నుంచి ఎంతో హుషార్ ఉండేవాడు అద్భుతమైన గ్రాహక శక్తి ఉందని తల్లిదండ్రులు గుర్తించారు.పది నెలల వయసు నుంచి తల్లిదండ్రులు అనేక రకాల వస్తువులు, ఫోటోలో,అనేక దేశాల సంబందించిన జెండాలను చూపిస్తూ శిక్షణ ఇచ్చారు.దీంతో ఆబాలుడు క్రమంగా వస్తువులను గుర్తుపట్టడం ఫోటోలను గుర్తించడం అలవాటు చేసుకున్నాడు.ఇప్పుడు బాబు వయసు ఏడాది కావస్తుంది.బాలుడు గ్రాహకశక్తిని చూసి తల్లిదండ్రులే కాదు,స్థానికులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఏడాది బాబు సుమారుగా 300రకాల ఫోటోలను గుర్తించడమే కాకుండా వస్తువులు, పూలు,పండ్లు,కూరగాయలు తేలిగ్గా గుర్తుపడుతున్నాడు.దీంతో బాబు తల్లిదండ్రులు గ్రాహకశక్తిని రికార్డు చేసి నోబెల్ రికార్డు చేసి ప్రపంచ రికార్డు కోసం పంపగా అనేక సంస్థలు చిన్నారికి అవార్డులు మెడల్స్ ఇచ్చి అభినందించారు.నోబెల్ రికార్డు సాధించిన దృశ్యంత్‌ను అందరూ ప్రసంశిస్తు న్నారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు బిశెట్టి వెంకటసత్యవతి డాక్టరు విష్ణుమూర్తి దృశ్యంత్‌ను పిలిచి సత్కరించి మెమెంటో అందజేసారు. ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ చిన్న వయసులోనే అన్ని అద్భుతాలు చేస్తున్న బాలుడు భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు సాధించి అందరికి ఆదర్శంగా నిలుస్తాడని ఆమే పేర్కొన్నారు.బాలుడును కొంత సేపు ముచ్చటించి తల్లిదండ్రులను సత్కరించారు.

# సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు అభివృద్ధికి సాక్ష్యాలు!

## బకులూరు సచివాలయం,రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి




కొయ్యూరు, అక్టోబర్12, ప్రభాతవార్త

ప్రజలకు పాలన మరింత అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో సిఎంజగన్ ఆచరణలోనికితెచ్చిన గ్రామసచివాలయాలు, వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్మిస్తున్న రైతుభరోసా కేంద్రాలు గ్రామాల్లో అభివృద్ధికి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి అభిప్రాయపడ్డారు. మండలంలోని బకులూరులో రూ.40లక్షలతో నిర్మించిన గ్రామసచివాలయ భవనాన్ని, అలాగే రైతుభరోసాకేంద్రాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ-గతప్రభుత్వాలు ప్రజలను ముఖ్యంగా రైతులను పూర్తిగా విస్మరించాయని, కానినేడు అందుకు భిన్నంగా సిఎంజగన్ నేతృత్వంలోని వైసిపిప్రభుత్వం ప్రజలకు చేరువలోనికి పాలననుతెచ్చి, ప్రతినిరుపేద కుటుంబానికి ప్రభుత్వపథకాలు అందేవిధంగా సచివాలయసిబ్బంది, గ్రామవాలంటీర్లను నియమించిందన్నారు. అలాగే రైతులను వ్యవసాయంవైపు మరింత ప్రోత్సహిస్తూ రైతుభరోసాకేంద్రాల ద్వారా వారికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, వైస్ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, సచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, స్థానిక సర్పంచ్ పొట్టికశ్రీను, బిసిడైరెక్టర్ గాడినాగమణి, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్లసరస్వతి, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, మల్లేశ్వరి, సావిత్రి, వైసిపిజిల్లా ఎగ్జిక్యూటివ్‌మెంబర్లు నీలావుసూరిబాబు, రీమెలగంగాధర్, సర్పంచులు సుర్లచంద్రరావు, నత్తూరుసోమన్నదొర, జంపారాజకుమారి, మాజీపిఎసిఎస్ చైర్మన్ గజ్జయదొర, పాటిశేఖర్, పొట్టిక పోతురాజు, పొట్టికరాంబాబు, పెయ్యలకుమారి, పెయ్యలదేముడు, కోడారాజుబాబు, గాడిఅచ్చిరాజు, కాళ్ళవనంబాబు అలాగే ఎంపిడిఓ లాలంసీతయ్య, ఇఒపిఆర్డీ ఆర్‌పినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ నిరుపేదవానికి ఆరోగ్యరక్ష..జగనన్న ఆరోగ్యసురక్ష..!

## అందరూ సద్వినియోగపర్చుకోవాలి- కొండగోకిరిలో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



కొయ్యూరు, అక్టోబర్12, ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతీ నిరుపేదవాని ఆరోగ్యాన్ని రక్షించేందుకే సిఎంజగన్ జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని అమల్లోనికి తేవడం జరిగిందని, ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని ప్రతీఒక్కరూ సద్వినియోవర్చు కోవాలని పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి కోరారు. గురువారం మండలంలోని కొండగోకిరి గ్రామసచివాల యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్ర మంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని, కార్యక్రమతీరును పరిశీలించి, రోగుల వివరాలను వైద్యనిపుణులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ-ఏ ఒక్క నిరుపేద కూడా వైద్యం అందక మృతి చెందకూడదన్నదే కార్యక్రమం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైద్యనిపుణుల పర్యవేక్షణలో సుమారు 18రకాల వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తున్నట్టు ఆమె వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, వైస్ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, సచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, స్థానిక సర్పంచ్ పొట్టికశ్రీను, బిసిడైరెక్టర్ గాడినాగమణి, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్లసరస్వతి, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలి నాయుడు, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, మల్లేశ్వరి, సావిత్రి, వైసిపిజిల్లా ఎగ్జిక్యూటివ్‌మెంబర్లు నీలావుసూరిబాబు, రీమెలగంగాధర్, సర్పంచులు సుర్లచంద్రరావు, నత్తూరుసోమన్నదొర, జంపారాజకుమారి, మాజీపిఎసిఎస్ చైర్మన్ గజ్జయదొర, పాటిశేఖర్, పొట్టికపోతురాజు, పొట్టిక రాంబాబు, పెయ్యలకుమారి, పెయ్యలదేముడు, కోడారాజుబాబు, గాడిఅచ్చిరాజు, కాళ్ళవనంబాబు అలాగే ఎంపిడిఓ లాలంసీతయ్య, ఇఒపిఆర్డీ ఆర్‌పినాయుడు, వైద్యాధికారిణి డా.మనోజు, సిహెచ్ఓ ప్రశాంత్‌కుమార్, వైద్యసిబ్బంది, అంగనవాడికార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**రూ. 8లక్షలతో సిసిరోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన**

కాగా అటుపై కొండగోకిరి పంచాయితీ గుజ్జుమానుపాకలు గ్రామంలో రూ.8లక్షలతో నిర్మించనున్న సిసిరోడ్డు నిర్మాణానికిగాను పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి శంఖుస్థాపనచేసారు. గ్రామాల్లో మౌళికసదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నట్టు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వివరించారు. అన్నిపంచాయితీల్లో అభివృద్ధిపనులకు సమప్రాధాన్యతనిస్తామని, ఏఒక్కరూ కినుక వహించవద్దని ఎమ్మెల్యేకోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆ వీధిలైటు.. నిరుపేద విద్యార్థిని భవిష్యత్‌కు బంగారుమెట్టు!!

## -రోడ్డుమీద కూరగాయలు అమ్ముకుంటూ తల్లికి తోడుగా అక్కడే విద్యాభ్యాసం!!

## -చాలీచాలని ఆదాయంతో అద్దె ఇంట్లో బతుకు బండి!!



పాయకరావుపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :

సుమారు 70 శతాబ్దాల క్రితం వీధిదీపాల కింద కూర్చొని రాజ్యాంగనిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్,ఆనాటి రాష్ట్రపతి అబ్దుల్‌కలాం , ఇండియాప్రెసిడెంటు బాబూరాజేంద్రప్రసాద్, అబ్రహం లింకన్ తదితరులు చదువులు చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించిన విషయం తెలిసిందే. ఆనాటి పరిస్థితులను బట్టి వారంతా వీధిలైట్ల క్రింద చదువులు చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి చరిత్రలో ఒకగుర్తింపు తెచ్చుకున్నారు. ఆనాటి పురాతన గాధలు మళ్ళీపునరావృతం అవుతాయా అని అనుకుంటే ఈసంఘటన చూస్తే అవుతాయని చెప్పవచ్చు. కూరగాయలు అమ్ముకుంటూ వీధిలైట్లు కింద విద్యను అభ్యశిస్తున్న కాముడు శైలునుచూస్తే మనకు దశాబ్దాల చరిత్ర కలిగిన మహానుభావులు గుర్తుకువస్థారు. ఒకప్రక్క రెండుపూటలా కడుపు నింపుకోవడానికి మరోపక్క ఇద్దరు పిల్లల్ని చదివించుకోవడానికి అష్టకష్టాలు పడుతూ శైలు తండ్రినూకరాజు అలాగే తల్లి కుటుంబంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ వస్తున్నారు. వివరాలలోనికి వెళితే తుని ప్రభుత్వబాలికల పాఠశాలలోని 9వ తరగతి చదువుతున్న కాముడుశైలు అనకాపల్లిజిల్లా పాయకరావుపేట తాండవాబ్రిడ్జికి సమీపంలో తల్లికితోడుగా రోడ్డుప్రక్కన కూరగాయల వ్యాపారం చేస్థోంది. శైలుతండ్రి తునిరైల్వేస్టేషన్ దగ్గరజోళ్ళు కుడుతూ వచ్చినఆదాయంతో కాస్తోకూస్తో కుటుంబాన్ని ఆదుకుంటున్నాడు. తండ్రితెచ్చిన ఆదాయంసరిపోకపోవడంతో తల్లికూడా రోడ్డుప్రక్కన బరకంవేసి కూరగాయలు వ్యాపారం చేసుకుంటూ బతుకు జీవనం సాగిస్థోంది. అయితే తల్లికి తోడుగా శైలు స్కూలు ముగిసిన వెంటనే కూరగాయల దుకాణం వద్దకు వచ్చి ఒకప్రక్కకూరగాయలు అమ్ముకుంటూ మరోప్రక్క పాఠశాలలో వచ్చిన హోంవర్కు చేసుకుంటూ చీకటిఅయ్యేంతవరకూ సూర్యుడు వెలుతురులోనూ చీకటిపడిన తరువాత వీధిదీపాల క్రింద కూర్చుని శైలు విద్యను అభ్యశిస్థోంది. శైలు ప్రభుత్వం ఇచ్చిన యూనిఫారం వేసుకుని ఒకప్రక్క కూరగాయలు అమ్ముకుంటూ మరోప్రక్క చదువుకుంటూ ఉండటాన్ని చూసిన మెయిన్‌రోడ్ మీద అటుఇటు వెళ్ళే ప్రయాణికులు ప్రజలు మనం ఇంకా ఇలాంటి రోజుల్లో ఉన్నామా అని చర్చించుకుంటున్నారు.చిన్నతనంలోనే ఈపాప వీధిలైట్లు క్రింద చదువుకుంటూ కూరగాయలు వ్యాపారం చేసుకోవడం చూసిన అనేకమంది ఈపాపకు ఎన్నికష్టాలు వచ్చాయో అని అంటున్నారు. నూకరాజు కుటుంబం కొండవారిపేటలోని అద్దెఇంట్లో నివశిస్తున్నారు. నెలనెలా అద్దెచెల్లించడం కష్టంగా ఉన్న ఈకుటుంబానికి కష్టాలు కూడా అదేవిధంగా తోడవుతున్నాయి. జగన్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత నూకరాజుకు రాజుపేటలో ప్రభుత్వం ఇంటిస్థలం ఇచ్చింది. అయితే నూకరాజు ఆరోగ్యం బాగోకపోవడంతో ప్రభుత్వం ఇచ్చిన స్థలం కూడా అమ్మేసారు. ఇప్పుడు ఈకుటుంబానికి ఏఆధారం లేదు. రెక్కలకష్టంమీద జీవిస్తున్నారు. శైలు అన్న రాజా హైస్కూల్లో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. మరో విచిత్రం ఏమిటంటే ఇంత నిరుపేద కుటుంబానికి చెందిన శైలుకు అమ్మఒడిపథకం క్రింద డబ్బులు ఇవ్వకపోవడం చాలాభాదాకరం. తనకు ఎన్నికష్టాలు ఎదురైనా తల్లిదండ్రులకు తోడుగా ఉంటూ వీధిలైట్లు కిందే విద్యను అభ్యశిస్తూ డాక్టర్‌స్థాయికి ఎదగాలన్నది తన లక్ష్యంగా 9వతరగతి విధ్యార్ధిని శైలు అన్నారు. తాను డాక్టర్ అయిన తర్వాత తనతల్లిదండ్రులను జీవితాంతం తానే చూసుకుంటూ పలువురు నిరుపేదలకు ఉచితంగా సేవలు అందించాలని శైలు పేర్కొన్నారు. శైలు తండ్రి నూకరాజు తల్లి మాట్లాడు తూ ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్న తనకుటుంబాన్ని ఆదుకుని తమ పిల్లలకు భవిష్యత్ ఇవ్వాలని కోరారు.

# 'జగనన్న ఆరోగ్య సురక్ష 'తో 'ఆరోగ్యాంధ్రప్రదేశ్'

## -గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక అక్టోబర్12,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ కల సాకారం అవుతుందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గురువారం జీవీయంసీ 68వ వార్డు, మింది మండలం-4 పరిధి గుడివాడ అప్పన్న కళ్యాణ మండపంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు పేద ప్రజలకు ఉచితంగా అనేక వైద్య సేవలు అందించి, అవసరమగు మందులను ఉచితంగా పంపిణీ చేసారు. మెరుగైన వైద్యం కోసం పెద్ద అసుపత్రులకు సిఫార్సు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష బడుగు బలహీన వర్గాల వారికి ఒక వరమని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఇంటి వద్దకే వైద్య సేవలు అందిస్తున్నారని, దీనిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, వార్డు కార్పొరేటర్ గుడివాడ లతీష్,డి.ఎం.హెచ్.ఓ, జోన్-6 ఎ.ఎం.హెచ్.ఓ, ఏపిడి, యుపిహెచ్‌సి సిబ్బంది, జీవీయంసీ సిబ్బంది, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంత సమస్యలపై ప్రత్యేక దృష్టి!

## గంజాయిపై ఉక్కుపాదం-పోలీసుస్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ తుహీన్‌సిన్హా



కొయ్యూరు, అక్టోబర్12, ప్రభాతవార్త

మావోయిస్టుప్రభావిత ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి, వాటిపరిష్కారానికి శాఖాపరమైన సహకారం అందించేందుకు దృష్టిసారించాలని స్థానిక కొయ్యూరుసిఐ ఎ.స్వామినాయుడు, కొయ్యూరు,మంప ఎస్ఐలు రాజారావు, లోకేష్‌కుమార్‌ను ఉద్ధేశించి అల్లూరిసీతారామరాజు జిల్లా ఎస్పీ తుహీన్‌సిన్హా సూచించారు. గురువారం అకస్మాత్తుగా కొయ్యూరు,మంప పోలీసుస్టేషన్‌లను సందర్శించిన జిల్లాఎస్పీ స్టేషన్‌పరిసరాలను పరిశీలించి, రికార్డులను తనిఖీచేసారు. అనంతరం సిఐ,ఎస్ఐలను ఉద్ధేశించి మాట్లాడుతూ-గంజాయి నిర్మూలనకు పగడ్బంధీచర్యలు తీసుకోవాలని సూచించారు. మావోయిస్టుప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే గుర్తించిన సమస్యలను ఆయాశాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారిపరిష్కారానికి కృషిచేయనున్నట్టు ఆయన వివరించారు. ఆయా ప్రభావితప్రాంతాల్లో ప్రత్యేకఅభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు కూడా ఎస్పీ వివరించారు. అలాగే కమ్యూనిటిపోలీసింగ్ పేరుతో కార్యక్రమాలు నిర్వహించి మారుమూలగ్రామాల గిరిజనులకు పోలీసుశాఖ మరింత దగ్గరవనున్నట్టు తెలిపారు. అలాగే గంజాయిసాగు, రవాణా నిర్మూలనకు ఎస్పీ తగుసూచనలు, సలహాలు అందించారు. సిఐ,ఎస్ఐలతోపాటు పలువురు సిబ్బందిపాల్గొన్నారు.

# లింగనిర్ధారణ చట్టరీత్యా నేరం




పాడేరు,అక్టోబర్ 12, ప్రభాతవార్త:

లింగనిర్ధారణ చట్టరిత్యా నేరమని జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ రవికుమార్ పేర్కొన్నారు.పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి అధ్యక్షతన భ్రుణహత్యల నివారణ,లింగనిర్ధారణ నేరం అనే అంశాలపై బాలికలతో అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి రవికుమార్ మాట్లాడుతూ లింగనిర్ధా రణ చట్టరిత్యా నేరమన్నారు.బాల్యాన్ని బాలికలను,గర్భస్థ శిశువును సంరక్షించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కొత్తపల్లిఅప్పలరాము,విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ



పాయకరావుపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త :

పాయకరావుపేట పట్టణ నూకాలమ్మతోటవీది శ్రీలక్ష్మీదిఏటర్‌వెనుక ప్రాంతాలలో బుధవారం టిడిపినాయకులు బాబుతోనేను కార్యక్రమం చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ బాబుతోనేను కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పల్లావిలియంకేరి, జూరెడ్డిప్రసాద్, జాజులమరిడయ్య, వారాదిరాజు, సూరాసుబ్రహ్మణ్యం, వీసంమహేష్, వేములపూడిఅప్పారావు, రాజాన ఆది, సిహెచ్‌పేర్రాజు, బోడపాటిశ్రీను, సూర్యభాస్కరచౌదరి, దువ్విశ్రీను, గంపలచినరాజు, దుర్గాప్రసాద్, లచ్చబాబు,తదితరులు పాల్గొన్నారు.

# త్రోబాల్ పోటీలకు చినదొడ్డిగల్లు విద్యార్థిని ప్రియదర్శిని ఎంపిక



నక్కపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలలో చినదొడ్డిగల్లు 10వ తరగతి విద్యార్థిని విశ్వనాదుల ప్రియదర్శిని ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన కణితిహైస్కూలులో జరిగిన ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయిలో జరిగిన త్రోబాల్ పోటీలలో 15 నియోజక వర్గాల జట్లు పాల్గొనగా పాయకరావుపేట నియోజకవర్గం తరుపున చినదొడ్డిగల్లు విద్యార్థిని విశ్వనాదుల ప్రియదర్శిని ఎంపిక కాబడినట్లు వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎంఆదిలక్ష్మి తెలిపారు. ఎంపికైన విద్యార్థిని అలాగే వ్యాయమ ఉపాధ్యాయురాలు, పాఠశాల హెచ్ఎం బికవిత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియచేసారు.

# విశాఖ రాజధానిగా చేసి పాలన సాగించే సీఎంకి బి.సీ.సంఘాల స్వాగతం



మాకవరపాలెం ,అక్టోబరు 12 ప్రభాతవార్త :

విశాఖపట్నం రాజదానిగా పాలన సాగించేందుకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి వినమ్రత స్వాగతం పలుకుతున్నట్లు అలిండియా జ్యోతీరావ్‌పూలే ఓబిసి అధ్యక్షులు పోతల ప్రసాద్‌నాయుడు తెలిపారు. ఈమేరకు గురువారం నర్సీపట్నం నియోజవర్గ మాకవరపాలెంలో బి.సి సంఘాలతో కలిసి ముఖ్యమ oత్రి విశాఖపట్నంలో నివాసం ఉంచి పాలన సాగించేందుకు సిద్దమయినందుకు వారికి బి.సి,సంఘాలు తరుపున సా ్వగతం పలుకుతున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మాకవరపాలెం ప్రదాన రహదారి నుంచి అర్.టి.సి కాంప్లెక్స్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజదానిగా విశాఖపట్నం ప్రకటించడంతో పాటు పాలన ఇక్కడ నుంచే సాగించడం ఉత్తరాంధ్రకు ఎంతో మేలు జరుగుతుందని ప్రసాద్‌నాయుడు తెలిపారు. పార్లమెంట్‌లో ఓబిసి బిల్లుతోపాటు మహిళా బిల్లుకు మద్దత్తుగా రాష్ట్రంలో 22మంది పార్లమెంట్ సభ్యులతో సహ సహకరించిన జగన్మోహన్‌రెడ్డికి ఓబిసి సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాధాలు తెలియజేసారు.రాష్ట్రరాజదానిగా అన్నివిధాలుగా అర్హత కలిగిన విశాఖపట్నం నుంచి పాలన సాగించే ముఖ్యమ oత్రి దేశంలోనే మన రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించగలదని ప్రసాద్‌నాయుడు అశాభావం వ్యక్తపరిచారు. రాష్ట్రంలో సామాన్య ప్రజలకు ఉపయోగకరమైన ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్ట పారదర్శికంగా వాటిని అమలు చేస్తున్న ముఖ్యమ oత్రిగా జగన్మోహన్‌రెడ్డి దేశంలోనే అదర్శవంతునిగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో బి.సి.నాయకులు విధ్యార్ధులు పాల్గోన్నారు.

# 'ఆపరేషన్ పరివర్తన'లో భాగంగా పోలీసుశాఖ దాడులు..!

## గంజాయి సాగుచేస్తున్న ఇద్దరు గిరిజనుల అరెస్టు



కొయ్యూరు, అక్టోబర్12, ప్రభాతవార్త

జిల్లాఎస్పీ తుహీన్‌సిన్హా ఆదేశాలమేరకు, చింతపల్లి సబ్‌డివిజన్ ఆఫీసర్ కె.ప్రతాప్‌శివకిశోర్ నేతృత్వంలో ఆపరేషన్‌పరివర్తనలో భాగంగా గతకొంతకాలంగా గంజాయిసాగు,రవాణాపై ఉక్కుపాదంమోపిన కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు, కొయ్యూరు,మంప ఎస్ఐలు రాజారావు,లోకేష్‌కుమార్ ఇప్పటికే పలునిర్మూలనా చర్యలు చేపట్టిన సంగతివిధితమే. అయితే ఇందులోభాగంగా గంజాయిసాగుచేస్తున్న ఇద్దరు గిరిజనులను మంప పోలీసులు ఈ బుధవారం పట్టుకుని అరెస్టుచేసారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బూదరాళ్లపంచాయితీ పిట్టలపాడు గ్రామానికిచెందిన మర్రినాగరాజు తనసాగుభూమిలో 100గంజాయిమొక్కలను మరో గిరిజనుడు గెమ్మెలివెంకటేష్ సహకారంతో సాగుచేస్తూ ఈ బుధవారం మొక్కలకు నీళ్లపోస్తుండగా, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ తన సిబ్బందికలిసి దాడిచేసి పట్టుకుని వారిపై కేసునమోదుచేసి గురువారం రిమాండ్ నిమిత్తం చింతపల్లికోర్టుకు తరలించారు. ఈ సంధర్భంగా ఎస్ఐ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ-గంజాయిసాగును నిర్మూలించేందుకుగాను రైతులకు ప్రత్యమ్నాయపంటలను ప్రోత్సహించడంలోభాగంగా పండ్ల మొక్కలను అందించడం జరిగిందనీ, అయినప్పటికీ గంజాయిసాగుచేస్తే కఠినచర్యలు తప్పవని, ఎన్‌డిపిఎస్ కేసు నమోదు చేస్తామని, సాగుచేస్తున్న భూములను జప్తుచేయడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయిసాగు వలన కలిగే అనర్ధాలను గిరిజనులకు వివరించారు. దీనితో సుమారు 5ఎకరాల్లో సాగుచేస్తున్న గంజాయిని గిరిజనులు స్వచ్ఛంధంగా ధ్వంసం చేసినట్టు పోలీసులు వివరించారు.

# మహిళా సంఘాల ఆధ్వర్యంలో సీమంతాలు



రాజవొమ్మంగి, అక్టోబరు 12, ప్రభాతవార్త:

అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ చీడిపాలెం గ్రామంలో గురువారం వెలుగు ఏపియం ఆదినారాయణ ఆద్వర్యంలో హెచ్‌డి సిసి నిర్మల స్రీ మంతాలను నిర్వహించారు. ప్రియాంక గ్రూపు సభ్యురాలు గర్భవతులు అయిన కాకూరి సుబ్బలక్ష్మి, బంగారుతల్లి గ్రూపు సభ్యురాలయిన లోసుల గాయిత్రిలకు బొట్టు పెట్టి నూతన వస్త్రాలను ఇచ్చి మహిళా సంఘ సభ్యులు ఆశీర్వదించారు. ప్రసవానికి ముందే ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్యసేవలను పొందాలని ఏపియం ఆదినారాయణ అన్నారు. పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకుంటూ వైద్యసేవలను పొందాలని హెచ్‌డి సిసి నిర్మల తెలిపారు. సర్పంచ్ సవిరాల చంద్రుడు, సిసినిర్మల, సిసి సూర్యనారాయణ, విఓలీడరు సత్యవతి, విఓఏ పొత్తూరి సత్యవతి,ఆశవర్కర్లు బచ్చలి సత్యవతి, సుమ్మర్ల వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్లు దూలి కరుణమ్మ, గుడ్ల సుందరమ్మ , తదితరులు పాల్గొన్నారు.

# 21 కిలోల గంజాయితో ఇద్దరు అరెస్టు

## స్కూటీ, సెల్‌పోన్లు స్వాధీనం



రాజవొమ్మంగి, అక్టోబరు 12, ప్రభాతవార్త:

అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామశివారు శివాలయంకు వెళ్ళే ముఖద్వారం ఎదురుగా 516 ఈ జాతీయ రహదారిపై జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావుకు రాబడిన సమాచారం మేరకు రాజవొమ్మంగి డిప్యూటీ తహాశీల్ధారు అల్లి సత్యనారాయణ, మద్యవర్తులుతో కలిసి పోలీసులు వాహన తనిఖీలను నిర్వహిస్తుండగా 21 కిలోలు గంజాయిని తరలిస్తున్న ఇద్దరుని జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు పట్టుకున్నారని సిఐ షేక్ బాజీలాల్ తెలిపారు. గంజాయిని తరలిస్తున్న ఏపి.39.ఎఫ్.ఎన్.4345 నెంబరు గల హోండా డియో మోటార్ సైకిల్, రెండు సెల్‌పోన్లు, రూ.300లు నగదుని జెడ్డంగి పోలీసులు స్వాదీనం చేసుకొన్నారన్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.42 వేలు అని ఎస్ఐ అన్నారు. గంజాయితో పట్టుబడిన కోనసీమ జిల్లా మల్కిపురంకు చెందిన గుత్తుల సాయికిరణ్ (20) సం., ఒరిస్సా రాష్ట్రం చిత్రకొండకు చెందిన బిత్తరి బాబులు (40)సం.లను అరెస్టు చేసి అడ్డతీగల కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్.ఐ రఘునాధరావు వెల్లడించారు. డిప్యూటీ తహాశీల్ధారు అల్లి సత్యనారాయణ, కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, శివరామకృష్ణ, విఆర్వో సీతారపు నానాజీ, విఆర్ఏ సాగిన అర్జున్ పాల్గొన్నారు.

# రిజర్వాయర్లలో చేపపిల్లలు విడుదల



రాజవొమ్మంగి, అక్టోబరు 12, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో 11 తేదీన మత్యశాఖాధికారి సిహెచ్.రమేష్ ఆద్వర్యంలో ఐదు గిరిజన మత్య సహాకార సంఘ చెర్వుల్లో చేపపిల్లలను వేసారు. ప్రధానమంత్రి మత్య సంపద యోజన పథకంలో 40శాతం సబ్సిడీపై క్ట్లా, రోహు, మిగ్రా చేపపిల్లలను సొసైటీలకు ఇచ్చినట్లు రమేష్ వెల్లడించారు. వట్టిగడ్డ రిజర్వాయిర్‌లో 12, 800పిల్లలు, గింజర్తి రిజర్వాయిర్‌లో 6,800 చేపపిల్లలు, సింగంపల్లి రిజర్వాయిర్‌లో 6400 చేపపిల్లలు, ఉర్లాకులపాడు యం,ఐ చెర్వులో 8వేలు, కొండలింగంపర్తిలో 3200 చేపపిల్లలను వేయడం జరిగిందని రమేష్ వివరించారు. కార్యక్రమంలో మత్యశాఖ సహాయకులు దంతులూరి శివసాయి, జె.సత్యవతి, సంఘసభ్యులు పాల్గొన్నారు.

## వరాహా లక్ష్మీనరసింహా దేవస్థానానికి
# పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రసాదం, ట్రేలు అందజేత



**విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ విశాఖపట్నం సర్కిల్ ఆఫీస్ గురువారం నాడు సింహాచలం లోని శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానమునకు 100ప్రసాదం ట్రే లను సర్కిల్ హెడ్ వి.నీలిమ చేతుల మీదుగా దేవస్థానం సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈసందర్భంగా సర్కిల్ హెడ్, డిజిఎమ్.నీలిమ మాట్లాడుతూ బ్యాంక్ సామాజికసేవలో భాగంగా (సిఆర్ఎస్) గురువారం నాడు సింహాచలం దేవస్థానానికి ప్రసాదాల పంపిణీలో ఉపయోగపడటానికి 100ట్రేలను అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ పి రామారావు, సీనియర్ మేనేజర్ ఎస్ శేఖర్, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# ఏయూ డాక్టరేట్ పొందిన అగనంపూడి మహిళ



**అగనంపూడి, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

ప్రతిష్ఠాత్మకమైన ఆంధ్ర యూనివర్సిటీలో రసాయన శాస్త్రంలో డాక్టరేట్ విజయం సాధించిన మహిళ, విశాఖ స్టీల్ ప్లాంట్ లోఫోర్ మెన్ గా పనిచేస్తున్న గొర్లె శ్రీనివాసరావు కుమార్తె గొర్లె దివ్య డాక్టరేట్ పట్టా పొందారు. ఆంధ్రయూనివర్సిటీ వైస్ ఛాన్స్లర్ పివిజిడి ప్రసాదరెడ్డి చేతుల మీదుగా ప్రొవిడింగ్ ఆర్డర్స్ అందజేసి అభినందించారు. డిజైన్ ఆఫ్ మైక్రోవేవ్ అండ్ డిస్పెర్డ్ అసిస్టెడ్ సోల్ జెల్ సింథసిస్ ఆఫ్ బయో ఫండింగ్మేషన్ 2, అనే థీసిస్ పై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీకి అర్హత పొందింది. రసాయన శాస్త్రంలో డాక్టరేట్ సాధించడంలో పరిశోధన చేయడంలో ఆంధ్ర యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఆచార్య టి శివరాన్ దివ్యగైడ్ గా పర్యవేక్షణలో సాధ్యపడిందని ఈసందర్భంగా డాక్టర్ దివ్య మాట్లాడుతూ తనకి అన్ని విధాల సహకరించిన కుటుంబ సభ్యులకు తోటి సహచరుల మిత్రులకు తన కృతజ్ఞతలు తెలియజేసింది.

# ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం చూపితే సహించం

**-మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు**



**విశాఖపట్నం అక్టోబర్ 12, ప్రభాతవార్త**

మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఈ నాలుగు ఏళ్ళలో ఆనందపురం భీమిలి మండలంలో సంక్షేమ అభివృద్ధి క్రింద ఎంత ఖర్చు చేసామో వివరించారు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలు ఎంత వరకూ పూర్తి కాని పనులను నాయకులతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ అలాగే ప్రజల సమస్యలు పరిష్కారం చేయడంలో అలసత్వం చూపితే సహించేదే లేదని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని నా దృష్టికి తీసుకురావాలని ప్రతి ఒక్కరు బాధ్యతతో పని చేయాలని పిలుపునిస్తూ చెప్పారు. ప్రభుత్వం అధికారులు యంపిపిలు, జెడ్పిటీసీలు వైస్ యంపిపీలు సర్పంచ్లు యంపిటిసిలు పాల్గొన్నారు.

## గీతంలో అట్టహాసంగా
# గుసాక్ కార్నివాల్-23 ప్రారంభం




**విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**

గీతం సైన్స్ యాక్టివిటీ సెంటర్ (గుసాక్) ఆధ్వర్యంలో విద్యార్థులు సాంకేతిక యువజన ఉత్సవం వందాలదిమంది విద్యార్థుల సమక్షంలో గురువారం గీతం డీమ్డ విశ్వవిద్యాలయం అట్టహాసంగా ప్రారంభమైంది రెండు రోజులపాటు నిర్వహించే ఈ యువజన సాంకేతిక ఉత్సవంలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు సాంకేతిక అంశాలపై వర్క్సాప్ లను అలాగే విద్యార్థులు రూపొందించిన సాంకేతిక నమూనాలతో కూడిన ప్రదర్శనలను సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కాగా ఈ ఉత్సవాలను గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొపెసర్ వై. గౌతమ్ రావు ముఖ్య అతిధిగా హాజరై గురువారం ప్రారంబించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా ఉన్న ప్రతిభా పాటవాలనువెలికితీయడానికి ఈ తరమా యువజన ఉత్సవాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గుసాక్ కార్నివాల్ పేరిట గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ సాంకేతిక యువజన ఉత్సవం ఎందరో భావిభారత పౌరులను పారిశ్రామికవేత్తలను దేశానికి అందించిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికి తీసి నూతన ఆవిష్కరణలకు ఊపిరి పోయాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతోపాటు సమకాలీన అంశాలపై అవగాహన సాంకేతిక మేనేజ్మెంట్ అంశాలలో శాస్త్ర విజ్ఞాన ప్రగతిలో జరుగుతున్న అభివృద్ధిపై పట్టు ప్రతి విద్యార్థి సాధించాలని కోరారు. ఈ యువజనోత్సవాలతో గీతం డీమ్డ్ విశ్వవిద్లాయయం ఆవరణ పండుగ వాతావరణ సందర్శించుకుంది విద్యార్థులు పర్యవేక్షణలో వర్క్ షాప్ లను ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు ఆనందం అంబరానిన తాకింది శాస్త్రీయ పాశ్చాత్య సంగీతాలతో నృత్యాలతో విద్యార్థులు వేదకపైచేసిన ప్రదర్శనలు విశేషంగాఅకట్టుకున్నాయి.

# 18వ వార్డులో 15 నుంచి దుర్గాదేవి నవరాత్రులు



**జగదాంబ, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

జివిఎంసి పరిధిలో గల 18వవార్డులో ఈనెల 15 నుంచి దుర్గాదేవి నవరాత్ర మహోత్సవాలను నిర్వహిస్తున్నట్టు వార్డు ఇన్చార్జి పుక్కళ్ళ లక్ష్మిశంకర్ తెలిపారు. ఈ మేరకు వారి స్వగృహంలో జరపతల పెట్టిన నవరాత్రి ఉత్సవాలకు ముఖ్యఅతిధిగా హాజరుకావాలని వైసిసి జిల్లా అధ్యక్షులు కోలా గురువులకు ఆహ్వానపత్రికను అందచేసారు. ఎండాడ వైసిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఉమారాణి, రాష్ట్ర అదనపుకార్యదర్శి రవిరెడ్డి, మధు పాల్గొన్నారు.

# గాలక్సీ ఏ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌పై క్యాష్ బ్యాక్ ఆఫర్స్ ప్రకటించిన శాంసంగ్

**విశాఖపట్నం అక్టోబర్ 12, ప్రభాతవార్త**

ఎంపిక చేయబడిన గెలాక్సీ ఏ సిరీస్ స్మార్ట్ ఫోన్ స పైసాంసంగ్ ప్రకటించిన ఉత్తేజభరితమైన ఆఫర్స్ ఈ పండుగ సీజన్ లో ఇంతకు ముందు లేని డీల్స్ ను తెచ్చాయి రూ. 3500రూ వరకు తక్షణ క్యాష్ బ్యాక్, బ్యాంక్ క్యాస్ బాక్స్ రూ. 2వేల వరకు 14నెలల వరకు సులభ ఈఎంఐ చెల్లింపు ఆప్షన్ స వంటి ఆఫర్స్ తో వినియోగదారులు ఈ స్మార్ట్ ఫోన్స్ ను ఈ దీపావళి సులభంగ కొనుగోలు చేయగలరు భారతదేశపు నంబర్ 1గా విక్రయించబడే 5జీ స్మార్ట్ ఫోన్ గెలాక్సీ ఏ 145జీ, (4జీబీప్లస్ 64జీబీ రకం) రూ 18499(ఎంఆర్పీ) కి లభిస్తోంది అది ఇప్పుడు కేవలం రూ. 14499కి మాత్రమే లభిస్తోంది కొనగోలు చేయడానికి ఇష్టపడే వినియోగదారులు శామ్‌సంగ్ ఫైనాన్స్ పై నో కాస్ట్ ఈఎంఐ కి 8నెలలు వరకు ఎంపిక చేయవచ్చు రూ. 28990కి లభించే గెలాక్సీ ఏ 23 5 జీ ఆకర్షణీయమైన పండుగ ధర ఇప్పుడు రూ. 18999కి లభిస్తుంది రూ. 35499కి లభించే గెలాక్సీ ఏ 34 5 జీ, వంటి ప్రీమియం ఏ సీరీస్ మోడల్స్ ఇప్పుడు లభిస్తున్నాయి.

# డిగ్రీ ప్రథమ సంవత్సరం మిగుల సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు


**విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశానికి ఈనెల 13వ తేదీన డిగ్రీ ప్రథమ సంవత్సరం లో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర ఐ విజయబాబు ఓ ప్రకటనలో తెలియజేశారు. కావున విద్యార్థులు సర్టిఫికేట్స్ తీసుకొని కళాశాలలో 13వ తేదీ 10గంటలకు ప్రిన్సిపల్ ను కలవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## అరకొర నిమజ్జనం...
# అనంత పంచముఖ మహాగణపతికి అవమానం

**-చవితికి ఒక వెలుగువెలిగి......నేడు నిర్జీవంగా మిగిలి -భక్తులు ఆగ్రహం**

**-అటుగా చూడని బిజేపి నేత కె.ఎన్.ఆర్**



**గాజువాక అక్టోబర్12,ప్రభాతవార్త**

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మూడు వారాల పాటు భక్తులకు దర్శనమిచ్చిన 'అనంత పంచముఖ మహాగణపతి' నేడు అర...కొర... నిమజ్జనంతో నిర్జీవంగా మిగిలి దెయ్యాన్ని తలపిస్తున్నాడు. ఉత్సవ కమిటీ చైర్మన్ కొసిరెడ్డి గణేష్ 117 అడుగులు భారీ గణనాధుడు అంటూ ఊరు...వాడ...ప్రచారాలతో హోరెత్తించి, భక్తి ముసుగులో లక్షలు నొక్కేసి...వినాయక విగ్రహంతో సహా ఎక్కడిదక్కడ వదిలేసి చేతులేత్తేసాడు. అక్టోబర్ 8వ తేదీన అసంపూర్తి నిమజ్జనం జరిగి రోజులు గడుస్తున్నా.... ఆద్యాంతం నిర్వాహకుడు వెంట అన్నింటఉన్న బిజేపి నేత కె.ఎన్.ఆర్ అటుగా చూడకపోవడం పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సెప్టెంబర్ 18వ తేదీన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా గాజువాక లంకా మైదానంలో మేలతాళాల నడుమ, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో అత్యంత వైభవంగా కొలువుదీరిన అనంత పంచముఖ మహాగణపతయ్య నేడు దేవుడా.....దెయ్యమా అన్న పరిస్థితి నెలకొంది. 21రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న గణనాధుడు చివరకు అరకొర నిమజ్జనంతో దెయ్యాన్ని తలపిస్తున్నాడని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మహాగణపతిని నిలిపిన చోటే సాంప్రదాయ పద్ధతిలో పవిత్ర గంగాజలంతో నిమజ్జనం చేయవలసి ఉండగా, భక్తి ముసుగులో లక్షలు పోగేసుకొని... నిమజ్జనాన్ని గాలికి వదిలేయడంపై నిర్వాహకులు ఎస్వీ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత కొసిరెడ్డి గణేష్ పై పలు ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. సుమారు 75లక్షలతో విగ్రహానికి మెరుగులు దిద్దామని అంటున్న నిర్వాహకులు, దేశంలోనే 117 అడుగుల అత్యంత భారీ ఎత్తు గణనాధున్ని నెలకొల్పామని, వండర్ బుక్‌లో చోటు సంపాదించామని గొప్పలు ప్రచారం చేసుకొవడంతోపాటు, చివరకు లడ్డూ ప్రసాదాన్ని 11లక్షల పై చిలుకు అమ్ముకొని దేవుడు సంపాదనని పప్పు....బెల్లాలుగా ఎవరి వాటా వారు నొక్కేసారనే వాదన బలంగా వినిపిస్తుంది. దేవుడుపేరుతో వ్యాపారానికి, అన్ని అనుకున్నట్లు జరిగేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహాకారం అందించిన, నిమజ్జనం సాంప్రదాయ పద్దతిగా నిర్వహించకుండా, సాధారణ నీటితో అరకొర నిమజ్జనం చేసి సరుగుడు కర్రలకు వినాయకుడిని వేలాడదీసి వదిలేయడంపై భక్తులు ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు. వాహన పార్కింగ్, గణనాధుడు దర్శనం, అనుమతులకన్నా ఎక్కువ స్టాల్స్ వేసి, కోర్టు ఉత్తరువుల ముసుగులో క్యాసినో నిర్వహించి భక్తి ముసుగులో భక్తులను నిలువుదోపిడి చేసి లక్షలు నొక్కేసి చివరకు నిమజ్జనం పూర్తి చేయకపోవడంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గణేష్‌ని భూచిగా పెట్టి తెరవెనుకనుంచి ఆద్యాంతం కీలక పాత్ర పోషించిన బిజేపి నేత కర్ణంరెడ్డి నడిపించిన 'వినాయక ఉత్సవ చిత్రం'పై భక్తులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అరకొర నిమజ్జనంపై కర్ణరెడ్డి మౌనం వెనుక అంతర్యంమేమిటో అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. గాజువాక నడి బొడ్డులో ఇంత జరుగుతున్న అస్తిక సంఘాలు నిద్రపోతున్న తీరును భక్తులు ఎండగడుతున్నారు. ఇది ముమ్మాటికీ గాజువాకకు, జిల్లాకు, రాష్ట్రానికి చెడ్డపేరని, గాజువాకకు అరిష్టమని వేదపండితులే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అనంత పంచముఖ మహాగణపతిని సంప్రాదాయ పద్దతులలో పూర్తిగా నిమజ్జనం చేయాలని భక్తులు, భక్తి సంఘాలు అభ్యర్థిస్తున్నాయి.

# ఏయూను సందర్శించిన ఆరోగ్య వర్సిటీ వీసీ

**విశాఖపట్నం అక్టోబర్ 12, ప్రభాతవార్త**



ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవి ద్యాలయం ఉపకులపతి ఆచార్య డాక్టర్ కె బాబ్జి సందర్శిం చారు. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వీసీ ప్రసాద రెడ్డి వివర్శించారు. ఈసందర్భంగా ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య డా. కె బాబ్జీ మాట్లాడుతూ ఆంధ్రమెడికల్ కళాశాల విద్యార్థిగా ఉన్న సమయంలో ఏయూకు వచ్చిన సందర్భంగా ఏయూకి తాను పూర్వ విద్యార్థిననే విషయాన్ని గుర్తుచేసుకున్నారు. తాను వైద్య విద్యార్థిగా ఉన్న సమయంలో ఏయూకు వచ్చిన అనుభూ తులను గుర్తుచేసుకున్నారు. ఈసందర్భంగా ఏయూ తరపున డాక్టర్ బాబ్జీని ఏయూ వీసీ ఆచార్య ప్రసా దరెడ్డి సత్కరించి జ్ఞాపిక ను బహూకరించారు. అనంతరం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్ ని ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కలిసి అభినందించారు.

## ఫ్లిప్‌కార్ట్ వినియోగదారుల
# అసాధారణ సేవలకు ముందంజలో ఉంది

**జగదాంబ, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

ఈ పండుగ సీజన్‌లో ప్రతి ఒక్కరు తమ స్మార్ట్‌ఫోన్‌లను ఫ్లిప్‌కార్ట్ వావ్ డీల్స్ మరియు సరసమైన 5జి పరికరాలతో అప్‌గ్రేడ్ చేయవచ్చు. భారతదేశంలో పండుగసీజన్ అనేది వేడుకలకు పర్యాయపదంగా ఉంటుంది. ఇక మనలో చాలా మందికి కొత్త గాడ్జెట్‌లకు, దానంగా స్మార్ట్‌ఫోన్‌లకు అప్‌గ్రేడ్ కావడానికి ఇది సీజన్‌గా కూడా నిలస్తుంటుంది. భారతదేశ స్వదేశీ ఇ-కామర్స్ గమ్యస్థానమైన ఫ్లిప్‌కార్ట్ తమ వినియోగదారులకు అసాధారణమైన విలువను అందించడంలో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది. ప్రీమియం, సరసమైన స్మార్ట్‌ఫోన్‌ల యొక్క విస్తృత ఎంపిక కోసం గోటు డెస్టినేషన్‌గాను రింది. ఫ్లిప్‌కార్ట్ తమ కస్టమర్‌ల అభివృద్ధి చెందుతున్న స్మార్ట్‌ఫోన్ అవసరాలను ర్చడానికి, అనేక రకాల పరికరాలను అందించడం కోసం వివిధ రకాలైన చెల్లింపు ఎంపికలు, విక్రేతలు అందించే అద్భుతమైన డీల్‌లు, మొత్తంగా మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించడం ద్వారా అనేక కార్యక్రమాలను చేపట్టింది.

# గ్లోబల్‌కు మారుపేరు జగన్‌రెడ్డి : నాగజగదీష్



**విశాఖపట్నం అక్టోబర్ 12, ప్రభాతవార్త:**

అసత్య ప్రచారానికి మారుపేరు జగన్‌రెడ్డి నిరంకుశ నియంతృత్వ అసమర్థ నిర్ణయాలను రాష్ట్రానికి మేలు చేకూరే మంచి పనులేనని అసత్య ప్రచారం చేసే వాడే జగన్ రెడ్డి ని ఇటువంటి వ్యక్తిని నమ్మి ఓటు వేసిన ప్రజలు ఇప్పుడు ఏపీ తీవ్రంగా నష్టపోయిందని ఇప్పుడిప్పుడే ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా వున్నారని తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ ఘాటుగా విమర్శలు చేశారు. 84వ వార్డులో నెయ్యిల వీధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతర మీడియాతో మాట్లాడుతూ ఎవరు ఎత్తుకెళ్తే 16నెలలు జైల్లో ఉన్నారో జగన్ ని అరెస్టు చేసింది. సిబిఐ ఈడి అధికారులు జగన్‌రెడ్డి అధీనంలో ఉన్న అధికారులు చంద్రబాబుని అరెస్టు చేసిన విషయం తనకు తెలియదని ఆయన మానసిక రుగ్మతకు సైకో ఇజానికి నిదర్శనమని అన్నారు. అధికారం ఉంది కదా అని సిఐడి అధికారులను ఉపయోగించి అక్రమ కేసులు అన్యాయంగా పెట్టి వెకిలిగా మాట్లాడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ జనసేన, మిత్రపక్షాలు సత్తా ఏమిటో ప్రజా క్షేత్రంలో చూపిస్తామని సవాల్ విసిరారు. రేబాక ఈశ్వర అప్పారావు, రేబాక లోవరాజు, ఆళ్ల రామచంద్రరావు ధనాల విష్ణు చైదరి బోడి వెంకటరావు కుప్పిలి జగన్ పోలిమేర నాయుడు మల్ల గేనేష్ విల్లూరి రమణబాబు, బుద్ధ భువనేశ్వరరావు, సూరిశెట్టి బల్లమ్మ, పెంటకోట శివరాం, పెంటకోట వరప్రసాద్, చింతపల్లి కృష్ణ పూడ త్రినాధ్ సూరిశెట్టి నూక శివఅప్పారావు ఎర్రంశెట్టి వెంకట్‌కాయల ప్రసన్నలక్ష్మి బీశెట్టి హేమ కూరాకుల భారతి సారిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పోషకాహార శక్తిగా బాదం పప్పు

**విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

బాదంపప్పులు రుచికరమైనవి పోషకాహార శక్తిగా నిలుస్తాయని పలువురు ఆహార రంగ నిపుణులు సోహ ఆలీ ఖాన్ రితిక సమద్దార్, షీలా కృష్ణ వ్యాఖ్యానించారు. బాదంపప్పులు చిన్నవిగా కనిపించవచ్చు కానీ అవి పోషక విలువల పరంగా మాత్రం చాలా ఉన్నతమైనవన్నారు. విటమిన్ ఈ డైటరీ ఫైబర్ ప్రొటీన్ , రిబోఫ్లావిన్ మాగనీష్, ఫోలేట్‌తో సహా 15రకాల పోషకాలు ఉంటాయన్నారు. అనేక శాస్త్రీయ అధ్యయనాలు బాదం వినియోగం యొక్క బహుముఖ ప్రయోజనాలను వెల్లడించాయని గుండె ఆరోగాన్ని ప్రోత్సహించడం, డయాబెటిస్ నిర్వహణకు సహాయం చేయడం నుంచి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం బరువు నిర్వహణలో సహాయ చేయడం వరకు బాదం పప్పులు తమ సామర్థ్యాన్ని పదే పదే నిరూపించాయని చెప్పారు.

# 14న సినీ సంగీత విభావరి

**జగదాంబ, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

రాగమయి సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ సాయంత్రం 6 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంధాలయం హాల్లో సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపకురాలు, సీనియర్ గాయనిమణి కందర్పరాధ తెలిపారు. సంగీతాభిమానులు, కళాకారులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కందర్పరాధ కోరారు.


ఇండియన్ బ్యాంక్
మాధవధార బ్రాంచ్
హెచ్ఐజి-45, డోర్ నెం.39-33-104/1/13, ఈస్ట్ పార్క్ దగ్గర, బిఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్ ఎదురుగా, మాధవధార వుడా కాలనీ, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 18. ఫోన్. 0891-2794044

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, మాధవధార శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.30-10-2023న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, మాధవధార శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం ది.11-10-2023 నాటికి రూ.14,64,137/- (అక్షరాల పద్నాలుగు లక్షల అరవై నాలుగు వేల నూట ముప్పై ఏడు రూపాయలు మాత్రము) మరియు తేది.12.10.2023 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు అదనం. ఋణగ్రహీత : మెస్సర్స్ భువన్ ఇంజినీరింగ్ వర్క్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ మొదలవలస నరసింహ మూర్తి, డి.నెం.6-77, లక్ష్మీపురం, వార్డు నెం.70, వేపగుంట, విశాఖపట్నం - 530047. శ్రీమతి సలారి రమణమ్మ (హామీదారు), డి.నెం.36-18-27/1, మాధవధార, విశాఖపట్నం.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| ఆస్తి -1 : విశాఖపట్నం జిల్లా, సబ్బవరం ఎస్ఆర్ఓ., సబ్బవరం మండలం, అసకపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, సర్వే నెం.31/7బి-ఎ.0.21 సెంట్లు / 0.082 హెక్టార్లు, సర్వే నెం.31/8బి-ఎ.0.09 సెంట్లు/0.036 హెక్టార్లు, సర్వే నెం.31/9బి-ఎ.0.11 సెంట్లు/0.044 హెక్టార్లు కలిపి ఎ.0.41 సెంట్లలో భాగమైన పాస్‌బుక్ నెం.117481, పట్టా నెం.29 వద్ద 146.66 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : మొదలవలస సత్యనారాయణ గారికి చెందిన భూమి, పడమర: మొదలవలస శ్రీదేవి గారి ఆస్తి, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : లాగిశెట్టి నారాయణ & నూకాలు గార్లకు చెందిన భూమి. ఆస్తి ఐడి నెం.: IDIBBE01 | రూ. 6,16,000/- (అక్షరాల ఆరు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే) | రూ. 61,600/- (అక్షరాల అరవై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే) | 30-10-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి -2 : విశాఖపట్నం జిల్లా, సబ్బవరం ఎస్ఆర్ఓ., సబ్బవరం మండలం, అసకపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, సర్వే నెం.31/7బి,8బి,9బి లోని 135.10 చ॥గ॥లు లేదా 112.95 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : అక్కిరెడ్డి పైడిరాజు గారికి చెందిన స్థలం, పడమర: కూటికుప్పల కూర్మయ్య గారికి చెందిన స్థలం, ఉత్తరం : దట్ల వీర వెంకట సత్య సూర్యనారాయణ గారికి చెందిన స్థలం, దక్షిణం : రోడ్డు. ఆస్తి ఐడి నెం.: IDIBBE02 | రూ. 5,52,000/- (అక్షరాల ఐదు లక్షల యాభై రెండు వేల రూపాయలు మాత్రమే) | రూ. 55,200/- (అక్షరాల యాభై ఐదు వేల రెండు వందల రూపాయలు మాత్రమే) | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.29.10.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 11-10-2023
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం



यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
విశాఖపట్నం గాజువాక బ్రాంచ్
పి కె ప్లాజా, ఎలక్ట్రికల్ సబ్-స్టేషన్ ఎదురుగా, ఎన్‌హెచ్-5, చెట్టివానిపాలెం, గాజువాక, విశాఖపట్నం, ఎపి-530026. ఫోన్: 0891-2709964. ఇ-మెయిల్ ఐడి: ubin0912239@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
(1). శ్రీ బండారు చిట్టి శ్రీధర్, ఫ్లాట్ నెం. 404, హర్షిత విక్టోరియస్ అపార్ట్‌మెంట్స్, సనత్ నగర్, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044. (2). శ్రీమతి బండారు గాయత్రి, ఫ్లాట్ నెం. 404, హర్షిత విక్టోరియస్ అపార్ట్‌మెంట్స్, సనత్ నగర్, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044.

డియర్ సర్ / మేడమ్

విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా గాజువాక బ్రాంచ్ నందలి శ్రీ బండారు చిట్టి శ్రీధర్, శ్రీమతి బండారు గాయత్రి మరియు మెస్సర్స్ శ్రీధర్ అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే పేరున గల మీ ఖాతాను తేది 29.08.2023న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 07.09.2023 నాటికి ఈ క్రింద చూపిన విధముగా రూ.24,00,000 (అక్షరాల ఇరవై నాలుగు లక్షల రూపాయలు) బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| TLU40 (Mortagage plus) | రూ. 23,00,000 | రూ. 9,30,000.00 |
| TLU02 (U MILES) | రూ. 11,80,000 | రూ. 10,90,000 |
| TLP07 (Term Loan) | రూ. 5,00,000 | రూ. 3,80,000 |
| మొత్తం | రూ. 39,80,000 | రూ. 24,00,000 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన రూ.24,00,000 (అక్షరాల ఇరవై నాలుగు లక్షల రూపాయలు) మరియు తేది. 08.09.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

(డాక్యుమెంట్ నెం. 3059/2007, గాజువాక ఎస్ఆర్ఓ, శ్రీ బండారు చిట్టి శ్రీధర్ పేరునగల ఆస్తి: విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, రిజిస్ట్రేషన్ గాజువాక సబ్-జిల్లా, గాజువాక మండలం, చిన గంట్యాడ గ్రామం, ఎస్‌నెం. 186 భాగం, మొత్తం 769.38 చ॥గ॥ లేదా 643.301 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 38.46 చ॥గ॥ లేదా 32.157 చ॥మీ॥ వాటాతో "హర్షిత విక్టోరియస్", 2వ అంతస్తులో 1165 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని) ప్లింత్ ఏరియా మరియు కారు పార్కింగ్ గల ఫ్లాట్ నెం. 404. స్థలానికి హద్దులు: తూర్పు: వుడా 130 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: మున్నా& చౌదరి బిల్డింగ్, పడమర: శ్రీమతి వై. మీనాక్షి యొక్క బిల్డింగ్, ఉత్తరం: 20 అ॥ వెడల్పు రోడ్డు. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: మెట్లు మరియు ఉమ్మడి వరండా, దక్షిణం: మున్నా & చౌదరి బిల్డింగ్, పడమర: శ్రీమతి వై. మీనాక్షి యొక్క బిల్డింగ్, ఉత్తరం: ఉమ్మడి వరండా.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 07.09.2023, స్థలం: విశాఖపట్నం
సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



ఇండియన్ బ్యాంక్
సీతమ్మధార బ్రాంచ్
డోర్ నెం.50-96-8/5, మొదటి అంతస్తు, ప్లాట్ నెం.ఎమ్ఐజి-23, సీతమ్మధార, ఎన్ఇ లే అవుట్, విశాఖపట్నం - 530013. ఫోన్. 0891-2723300

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.30-10-2023న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం ది.10-10-2023 నాటికి రూ.1,28,19,078/- (అక్షరాల ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రము) మరియు తేది.11.10.2023 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఇతర ఖర్చులు అదనం. ఋణగ్రహీత ఆఫీసు చిరునామా : మెస్సర్స్ శ్రీ సాయి సూర్య ట్రాన్స్‌పోర్ట్, ప్రొప్రయిటర్: పి. హరికృష్ణ. డి.నెం.32-5-12/2, ఎన్‌హెచ్-5, నాతయ్యపాలెం బస్ స్టాప్, వెనుకవైపు, గాజువాక, విశాఖపట్నం - 530012. ఋణగ్రహీత నివాస చిరునామా : శ్రీ పూలపర్తి హరికృష్ణ, తండ్రి : పూలపర్తి నరసింహారావు, ఫ్లాట్ నెం.101, జికె సదన్, 21-207/5, కాకాని నగర్, విశాఖపట్నం - 530041. వేరొక చిరునామా: శ్రీ పూలపర్తి హరికృష్ణ, తండ్రి : పూలపర్తి నరసింహారావు, ఇంటి నెం.5-11/2, కనుకుయివాడ, బేతపూడి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్. హామీదారు నివాస చిరునామా : శ్రీమతి పి.లావణ్య, భర్త : పూలపర్తి హరికృష్ణ.ఫ్లాట్ నెం.101, జికె సదన్, 21-207/5, కాకాని నగర్, విశాఖపట్నం - 530041.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| ఆస్తి-1: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం టౌన్ & మండలం, గునుపూడి గ్రామం పరిధిలో, ఎస్.నెం.570/2లోని 236.5 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు కామన్ రోడ్డు, దక్షిణం: ఆకుల విజయలక్ష్మి గారు అమ్మిన స్థలం, పడమర : ఆకుల విజయలక్ష్మి గారి భూమి, ఉత్తరం : దాసరి వెంకట సత్యనారాయణ గారి నుండి అప్లికెంట్ కొనుగోలు చేసిన ప్లాట్ నెం.24లోని స్థలం. ఆస్తి ఐడి నెం.: IDIBBE - 01 | రూ. 32,64,000/- (అక్షరాల ముప్పై రెండు లక్షల అరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే) | రూ. 3,27,000/- (అక్షరాల మూడు లక్షల ఇరవై ఏడు వేల రూపాయలు మాత్రమే) | 30-10-2023 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి -2 : పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం టౌన్ & మండలం, గునుపూడి గ్రామం పరిధిలో, ఎస్.నెం.570/2లోని 241.77 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు కామన్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.24-ఎ లోని అప్లికెంట్ యొక్క స్థలం, పడమర : ఆకుల విజయలక్ష్మి గారి భూమి, ఉత్తరం : నాచు రత్న సందీప్ మరియు వెంకటరత్న దిలీప్ గారికి అమ్మిన స్థలం. ఆస్తి ఐడి నెం.: IDIBBE - 02 | రూ. 31,93,000/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల తొంభై మూడు వేల రూపాయలు మాత్రమే) | రూ. 3,20,000/- (అక్షరాల మూడు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే) | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.29.10.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 11-10-2023
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

## బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శిగా పెనుమాక రవికుమార్ నియామకం



పాడేరు,అక్టోబర్12,ప్రభాతవార్త

బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శిగా పెనుమాక రవి కుమార్ నియమిస్తు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ నాపై విశ్వాసం ఉంచి నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు పార్టీ బలోపేతం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం, నిరంతరం నిర్విరామంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ బాధ్యత రావడానికి సహకరించిన నాయకులకు అరకు జిల్లా ఇంచార్జి పరుసరమరాజు, జిల్లా అధ్యక్షులు పాంగి రాజరావుకి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్, బీజేపీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు షైక్ బాజీకి బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కుడా కృష్ణారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాంతకుమారి, రాజరావు కి సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు, రాష్ట్ర జిల్లా నాయకులకు రవికుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాఫీకి మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### కాఫీ రైతుల సంఘం జాతీయ అధ్యక్షులు జి.చినబాబు




అరకులోయ, అక్టోబర్ 12 ప్రభాతవార్త

అరకులోయ గిరిజన సంఘం భవనంలో గురువారం కాఫీ రైతులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాఫీ రైతుల సంఘం జాతీయ అధ్యక్షులు జి.చిన్న బాబు మాట్లాడుతూ కాఫీ రైతుల డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలి అన్నారు. ఏజెన్సీ 11 మండలల్లో కాఫీ పళ్ళు కోత సీజన్ ప్రారంభం అయ్యిందని, ప్రభుత్వమే కాఫీని కొనుగోలు చేసి, మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఐటిడిఏలో కాఫీ పళ్ళు కొనుగోలు చేయడానికి ప్రత్యేక జి.సి.సి సంస్థ ఉన్నా, ఇప్పటి వరకు కనీస మద్దత్తు ధర ప్రకటించక పోవడం చాలా దారణన్నారు. గత సంవత్సరం కాఫీ పళ్ళు సీజన్ రాకుండా ముందే ఆగస్టు నెలలోనే ధర ప్రకటించిన ఐ.టి.డి.ఏ అధికారులు, ఈ సంవత్సరం పళ్ళు కోత సీజన్ ప్రారంభం అయిన కూడ ధర ప్రకటించక పోవడం వలన రైతులు ఎవరికీ, ఎంత ధరకు అమ్మల్లో తెలియక దళారుల చేతుల్లో మోస పోతున్నారని తెలిపారు. గతంలో కిలో పార్చిమెంట్ కాఫీ 270 రూపాయలు, చెర్రీ 135 రూపాయల చెప్పన కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది కనీసం కిలో కాఫీ పళ్ళు పచ్చివి 100 రూపాయలకు, పార్చిమెంట్ 500 రూపాయలు కు చెర్రీ కాఫీ, 270 లకు కొనాలన్నారు. ప్రయివేట్ సంస్థలైన నాంది కూడా కిలో పళ్ళు కాఫీ 100 రూపాయలకు తగ్గకుండా కొనాలని డిమాండ్ చేశారు. రైతులకు బకాయి పడ్డ 60 కోట్లు డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. జి.సి.సి నుండి రైతులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, ప్రతి రైతుకు పల్పింగ్ మిషన్, ఇండివిద్యుయల్ అల్యూమినియం నిచ్చెనలు ఇవ్వాలని, ఆర్గానిక్ సర్టిఫికెట్ ప్రతి రైతుకు ఇవ్వాలని, రైతులకు నేరుగా మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఐటిడిఏ అధికారులు మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కాఫీ రైతులకు మద్దత్తు ధర కల్పించుట మీద ఎందుకు స్పందించటం లేదు అని అయన ప్రశ్నించారు. ఈ డిమాండ్స్ పరిష్కారించక పోతే కాఫీ రైతులతో ఐ.టి.డి.ఏ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కాఫీ రైతుల మండల కార్యదర్శి సిహెచ్ గురుమూర్తి, గిరిజన సంఘం అధ్యక్షులు జి.బుజ్జిబాబు నాయకులు నాని బాబు పాల్గొన్నారు.

## ఊరు వాడ జగనన్న ఆరోగ్య సురక్ష

### ఏపీలో మరో వినూత్న పథకం: అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అరకులోయ, అక్టోబర్ 12, ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష పథకం రాష్ట్రంలోనే మరో వినూత్న పథకమని అరకలోయ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గురువారం అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం, గుంట గన్నెల గ్రామ సచివాలయం ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం బృహత్తర పదకమని చెప్పారు. అరకు నియోజకవర్గ వ్యాప్తంగా స్పెషలిస్టు డాక్టర్ల పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజ యవంతంగా కొనసాగుతోందని అన్నారు. వైద్య శాఖ షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాలను జోరుగా నిర్వహిస్తోందని చెప్పారు. శిబిరాల్లో ప్రజలు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా స్పెషలిస్ట్ వైద్యుల సేవలను పొందుతున్నారని, డాక్టర్లు సూచించిన మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోంద న్నారు. గ్రామాలలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరాలను గుర్తించి పరిష్కరించేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతముగా కొనసాగుతుందని తెలిపారు. ఐదు దశల్లో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, కావున సంబంధిత ప్రతి ఒక్కరు ఈ బృహత్తర జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. డుంబ్రిగుడ మండల ఎంపీపీ బాక ఈశ్వరి, డుంబ్రిగుడ మండల జెడ్పీటీసీ సభ్యురాలు చటారీ జానకమ్మ, డుంబ్రిగుడ మండల వైస్ ఎంపీపీలు శెట్టి అనంద్, పంచడి లలితా, సర్పంచ్, ఎంపీటీసీ తాంగుల మోతిలాస్, గెడ్డంగి పద్మ, న్యాయవాది అల్లూరి సీతారామరాజు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు పట్నాయకుని మురళీ మోహన్, అల్లూరి జిల్లా వైఎస్సార్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బురిడీ లీలారాణి డుంబ్రిగుడ మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు, బీజేపీఎస్ మండల సచివాలయ కన్వీనర్, వైఎస్సార్ పార్టీ మండల ఉప అధ్యక్షుడు అగతంటి గణపతి, డుంబ్రిగుడ మండల (పీపీఎస్) చైర్మన్ గొల్లోరి మొద్దు, రంగెల సింగి పంచాయితీ సర్పంచ్ వంతాలలక్ష్మి, గుంటసీమ పంచాయతీ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరావు, డుంబ్రిగుడ మండల వైఎస్సీ పార్టీ కార్యదర్శి ముత్తేం వినోద్ కుమార్, పలు గ్రామ పంచాయతీల ఎంపీటీసీలు లోతుగడ్డ వర హాలమ్మ, దశపత పద్మ, డుంబ్రిగుడ మండల మాజీ జెడ్పీటీసీ అడకట్ల కృష్ణారావు, మండ్యగూరా శ్రీరాములు, అరకు వైసిపి సోషల్ మీడియా అధ్యక్షులు పాంగి నరసింగారావు, వైఎస్సీ పార్టీ మండల నాయకులు బాకా సింహాచలం, చాటరి కృష్ణారావు, పంచాది నరేష్, బిరిక్కుల లింగు, తడబారికి దాసు, కిల్లో రాంచందర్ పాంగి సంజీవరావు కిల్లో సింహాచలం, అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వార్డు వాలంటీర్లు, గృహ సారథులు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టూరిజం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన

అరకులోయ, అక్టోబర్ 12, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేస్తున్న టూరిజం కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు గురువారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు ఐటీడీఏ పరిధిలో ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్లో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అనేక సందర్భంలో టూరిజం యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. గత ఏడాది, టూరిజం ప్రిన్సిపల్ సెక్రెటరీ, మేనేజింగ్ డైరెక్టర్, ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ విజయవాడ సెక్రెటేరియట్లో కార్మికుల సమస్యలను తెలియజేసినట్లు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ నుంచి రివ్యూ సమావేశం కూడా జరిగిందన్నారు. అయినప్పటికీ నేటికీ సంవత్సరాలు గడుస్తున్నా, ఏ ఒక్క డిమాండ్ నెరవేర లేదని చెప్పారు. పలుమార్లు ఇదే సమస్యపై విజయవాడ వెళ్లి అక్కడ టూరిజం అధికారులకు కూడా విన్నవించినా, స్పందన లేకపోవడంతో కార్మికులంతా ఏకతాటి పైకి వచ్చి ఈ నెల 22 తర్వాత సమ్మెలోకి వెళ్లడానికి నిర్ణయించుకున్నట్లు తెలిపారు. టూరిజం యాజమాన్యం, కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మొదటి రోజుగా నల్లబ్యాడ్జీ నిరసన తెలియజేసినట్లు చెప్పారు. టూరిజం యాజమాన్యం డిమాండ్లను పరిష్కరించనిచో 22 తరువాత సమ్మెబాటలో పయనిస్తామని టూరిజం కార్మికుల సంఘం నిర్ణయించినట్లు తెలిపారు.

## నేడు నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం..

నక్కపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన శుక్రవారం ఉదయం జరుగనున్నదని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరుకావాలని కోరారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగే ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా శాసనసభ్యులు గొల్ల బాబూరావు హాజరుకానున్నారని తెలిపారు.

## ప్రజారోగ్యమే ఆరోగ్య సురక్ష లక్ష్యం : డిప్యూటీ సీఎం.ముత్యాలనాయుడు

మాడుగుల, అక్టోబర్12, ప్రభాతవార్త



ప్రజారోగ్యమే ఆరోగ్య సురక్ష ప్రధాన లక్ష్యమని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు గురువారం ఆయన మాడుగుల బీడికాడ దేవరపల్లి మండలాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ ప్రాధాన్యం ఇస్తూ అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వందల మంది ప్రజలకు నిపుణులైన వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. దేవరాపల్లి మండలం మారేపల్లి, బీడికాడ మండలం వైలుపూడి, మాడుగుల మండలం తాడిపర్తి గ్రామాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలలో రోగులతో మాట్లాడుతూ ఐదు దశలుగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాడిపర్తిలో పలువురు బాలికలకు కంటి వెలుగు ద్వారా వైద్య పరీక్షల అనంతరం వారికి కళ్లద్దాలను అందజేశారు. వైలుపూడి గ్రామ ప్రజలు కల్యాణ మండపానికి అవసరమైన స్థల సేకరణ చేస్తే కల్యాణ మండపం నిర్మాణానికి అవసరమైన 25 లక్షల రూపాయలను తక్షణమే మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. బీడికాడ మండలంలో గతంలో లేని విధంగా ప్రజలందరికి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలతో పాటు రోడ్లు, ప్రాథమిక భవనాలు నిర్మిస్తున్నామని వైలుపూడి గ్రామ ప్రజలు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు కర్రీ సత్యం, లాలం శారదా జానకిరామ్, ఎంపీపీలు కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, కురచా జయమ్మ, మాడుగుల ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, మండలాధికారులు, వైద్యాధికారులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దిగజారుడు రాజకీయానికి నిదర్శనం చంద్రబాబు నాయుడు అరెస్టు : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అరకులోయ, అక్టోబర్ 12, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం డుంబ్రిగూడ మండలం, కురిడి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి, ఇంటింటికీ తిరిగి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజులని, ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దారుణమన్నారు. ఇది ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగు వారికి జరిగిన అవమానమని, తెలుగు దేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక అసహనంతో వైసీపీ జగన్ ప్రభుత్వం ఈ విధంగా అరెస్ట్ చేయించిందని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా అక్రమ అరెస్టును చేదించుకొని వస్తారని, చంద్రబాబు మీద నింద వెయ్యడం సూర్యుని వెలుగుకి చెయ్యి అడ్డు పెట్టడమే అంటూ తీవ్రంగా దుయ్యబట్టారు. మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట మండల అధ్యక్షుడు సుబ్బారావు, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సుబ్బారావు, అరకు మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ భాస్కరరావు, మాజీ సర్పంచ్ లక్ష్మి, క్లస్టర్ ఇంచార్జీలు సాయిరాం, యూనిట్ ఇంచార్జీ మంద్యా గురు స్వామి, కళావతి, అప్పలరాజు టీడీపీ నాయకులు దన్ను, ప్రేమ్, పండు, గేన్ను వయబారికి గేన్ను, గుజ్జెలి రాజు, కామేష్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ స్టాంపు పెంపును వ్యతిరేకస్తూ న్యాయవాదులు విధుల బహిష్కరణ



గాజువాక, అక్టోబర్ 12, ప్రభాతవార్త

న్యాయవాదుల సంక్షేమ స్టాంపును పెంచుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గాజువాక బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు. గురువారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కెవి స్వామి ఆధ్వ ర్యంలో న్యాయవాదులు నినాదాలు చేశారు. స్వామి మాట్లాడుతూ ప్రతి పిటిషన్‌కు 20 రూపాయల స్టాంపులు అతికించాలనే నిర్ణయం ఆమోదయోగ్యం కాదని అన్నారు. అది కక్షిదారులపై తీవ్రమైన భారం పడుతుందని అభిప్రాయపడ్డారు. ఆ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు తమ నిరసన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బివిఎం కృష్ణ,మహిళా ప్రతినిధి ఏ.సీతామహాలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు డివి రామారావు, ఎస్ ఆదిలక్ష్మి, రెయ్యి విశ్వనాధం, ఈ.గిల్బర్ట్, ఎం.రామ సుధాకర్, యు.రామశాస్త్రి, జి.అప్పారావు, జే.శ్యామలరావు, పి.పురుషోత్తం, సంతోషి పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో కలయిక ప్రత్యేక అనుభూతి



ములగాడ,అక్టోబర్ 12, ప్రభాతవార్త

భారతదేశ అత్యున్నత వ్యక్తుల్లో ఒకరైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో సంభాషించడం ఒక ప్రత్యేక అనుభూతి అని వైకాపా విశాఖ నగర ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు పేర్కొన్నారు. గురువారం విశాఖపట్నంలో సూర్యోదయం సమయంలో ఆర్కే బీచ్ వ్యాయామం కోసం వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును పత్నిరావు కలుసుకొని పిచ్చాపాటిగా సంభాషించుకోవడం జరిగిందని పత్నీరావు తన అనుభూతిని వెల్లబుచ్చారు. గతంలో తాను బిజెపి పార్టీకి అందించిన సేవలతో పాటు 48వ వార్డు కార్పొరేటర్‌గా, భారతీయ జనతా పార్టీ నగర ప్రధాన కార్యదర్శిగా, యువ మోర్చా కార్యదర్శిగా, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడిగా, ఎన్నో పదవులు చేపట్టి పారిశ్రామిక ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ మునుగడను మరింత విస్తరింపచేశానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు తెలియజేశానని దీంతో ఆయన ఎంతో సంతోషించి అభినందించారని అన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో మరింత ముందుకు సాగాలని తద్వారా నాయకుడిగా మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారని, గతంలో వెంకయ్య నాయుడు కేంద్ర మంత్రిగా, ఉపరాష్ట్రపతిగా పదవులు చేపట్టి విశాఖపట్నం పర్యటనకు వచ్చే సమయంలో విశాఖ విమానాశ్రయంలో కలుసుకున్న సందర్భాలను వీరు ఇరువురు గుర్తుచేసుకున్నారు. ఆనాటి కలయికలు ఎంతో మధురాతి మధురమైనవని సరగడం పత్ని రావు అన్నారు.

## పంచాయితీలలో అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయించాలని కోరిన సర్పంచులు

గూడెంకొత్తవీధి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



మండలంలో దారకొండ గుమ్మిరేవుల పంచాయితీలలో నెలకొన్న వివిధ సమస్యలను తెలియజేసేందుకు ఎంపీ గొడ్డేటి మాధవి దృష్టికి తీసుకువెళ్లేందుకు విశాఖపట్నంలో ఎంపీ నివాసంలో ఆమెను కలవడం జరిగిందని దారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు తెలిపారు. తమ పంచాయితీలలో సీసీ రోడ్డు, గుమ్మి రేవుల, దుప్పులవాడ పంచాయితీలలో అభివృద్ధి పనులకు ఎంపీ నిధులు కొంతమేర కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ గొడ్డేటి మాధవి పంచాయితీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఆయనన్నారు. సర్పంచులపోరం అధ్యక్షులు కుందేరి రామకృష్ణ, గుమ్మిరేవుల సర్పంచ్ ముర్ల కమలమ్మ, ఎంపీటీసీ మాడి రామన్న, బీసీ సెల్ అధ్యక్షులు పిల్లా బుజ్జి పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష గిరిజన ప్రజలకు రక్ష

### సంకాడలో జగనన్న ఆరోగ్య సురక్ష 350 మందికి వైద్య పరీక్షలు -జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి :ఎంపీపీ బోయిన కుమారి

గూడెంకొత్తవీధి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ఆదివాసీలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు గూడెంకొత్త వీధి ఎంపీపీ బోయిన కుమారి తెలిపారు. గురువారం సంకాడ గ్రామపంచాయతీ కేంద్రంలో ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. శిబిరానికి హాజరైన 350 మంది గిరిజన రోగులకు ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు మందులను పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆరోగ్య సురక్ష శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ శిబిరాల్లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో పాటు ప్రత్యేక వైద్య నిపుణులతో పరీక్షలు చేయిస్తున్నామన్నారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా పారామెడికల్ ఉద్యోగులు 14 రోజులపాటు గ్రామాల్లో ప్రతి గృహాన్ని సందర్శించి ప్రజలకు ఆరోగ్య తనిఖీలు చేశారన్నారు. ప్రజల ఆరోగ్య స్థితిగతులను యాప్లో నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, శిబిరంలో పరీక్షలు అనంతరం మెరుగైన చికిత్స అవసరమైన రోగులను మైదాన ప్రాంతాలకు పంపిస్తున్నామన్నారు. వైద్యులు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల వద్దకే కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొని రావడం జరుగుతుందన్నారు. దీర్ఘకాల రోగులు సాధారణ వ్యాధులతో బాధపడుతున్న రోగులు శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకోవాలన్నారు. నాటువైద్యం పసర మందులకు దూరంగా ఉంటూ వ్యాధి సోకిన వెంటనే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స చేయించుకోవాలని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఐసిడిఎస్ ఉద్యోగులు ప్రదర్శించిన వివిధ పోషకాహారాల స్టాల్ అమితంగా ఆకట్టుకున్నది. జడ్పిటిసి కిముడు శివరత్నం, ఈవోపీఆర్డి పాపారావు, అల్లూరి జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, స్థానిక సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, కార్యదర్శి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

### మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్



నక్కపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన సెలవుదినాల్లో తరగతులను నిర్వహించరాదని స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ గురువారం సాయంత్రం తెలియజేశారు. నెలలో రెండవ శనివారం, పండుగ రోజులలో తరగతులను నిర్వహించరాదని బాలల హక్కుల కమీషన్ నుండి ఆదేశాలు వెలువడ్డాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలా తరగతులను నిర్వహించడం బాలల హక్కుల ఉల్లంఘనల క్రింద పరిగణిస్తారన్నారు. ఎవరైనా ప్రైవేటు పాఠశాలలలో సైతం నిబంధనలను ఉల్లంఘించినట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లయితే ఆ పాఠశాల గుర్తింపు రద్దవుతుందని ఆయన అన్నారు. ఈ విషయమై స్పష్టమైన ఆదేశాలున్నాయన్నారు.

## భీమరంగంలో ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు

చోడవరం, అక్టోబర్ 12, ప్రభాతవార్త



చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భీమా రంగంలో ఉపాధి అవకాశాలు అనే అంశంపై గురువారం కెరీర్ గైడెన్స్ సెల్ వాణిజ్యశాస్త్రం ఆర్థిక శాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులకు జీవిత బీమా సంస్థ చోడవరం బ్రాంచ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కుమార్ పి లావణ్య దేవి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం దేశంలో బీమా పాలసీలు నాలుగు శాతం మందికి మాత్రమే ఉన్నాయని 2047 నాటికి 100% బీమాసదుపాయాలను ప్రజలకు అందించే ప్రణాళికలు బీమా నియంత్రణ అభివృద్ధి సంస్థ రూపొందిస్తుందని కాబట్టి విద్యార్థులకు భీమా రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి రాధాకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ పి కిరణ్ కుమార్ అధ్యాపకులు అప్పలనాయుడు పిచ్చమ్మ రాధాకృష్ణ కృష్ణారావు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న శాంతి సాధన పాఠశాల పూర్వ విద్యార్థులు

### స్నేహితురాలు మృతితో కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం



గూడెంకొత్తవీధి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండలంలో శాంతి సాధన పాఠశాల పూర్వ విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. తమతో పాటు చదువుకొని శాంతి సాధన పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న సునీత (30) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. దీంతో ముసలి వాళ్ళయినా కుటుంబ సభ్యుల దీన పరిస్థితిని గమనించిన తోటి పూర్వ విద్యార్థులు కుటుంబానికి మేమున్నామంటూ భరోసానిస్తూ చేయిచేయి కలిపి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని ధైర్యాన్ని చెప్పారు. రక్తసంబందులే పట్టించుకోని ఈ కాలంలో ఆ పరిస్థితిని చూసి చలించి పోయిన పూర్వ విద్యార్థులు చేయి చేయి కలిపి ఆర్థిక సహాయం అందించడాన్ని సునీత కుటుంబ సభ్యులు మండల వాసులు ఆ యువకులను అభినందిస్తున్నారు.

## మా స్మశానం కాపాడండి మహాప్రభో... జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి

ఎస్.రాయవరం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



దళితులకు కేటాయించిన స్మశాన వాటికను గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆక్రమణ చేసి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. వివరాల్లోకి వెళ్తే బుధవారం మండల పరిషత్ కార్యాల యంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మండలంలోని గుర్రాజుపేట గ్రామానికి చెందిన పలువురు దళితులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గుర్రాజుపేట గ్రామం గుడివాడ రెవిన్యూ పరిధిలో గల సర్వే నెంబర్ 98లో గల 1.60 సెంట్లు గల ప్రభుత్వ భూమిని పూర్వం నుండి గ్రామ దళితులకు అప్పటి ప్రభుత్వం, గ్రామ పెద్దలు స్మశాన వాటికకై కేటాయించడం జరిగిందని, కానీ గత కొన్ని నెలల కిందట గుర్రాజుపేట గ్రామానికి చెందిన యాదవ కులస్తులైన గొంప వెంకన్న, గొంప లోవరాజు అనే వ్యక్తులు స్మశాన భూమిని ఆక్రమించుకున్నారని, ఈ ఘటనపై సదరు వ్యక్తులను ప్రశ్నించగా ఇది మా భూమి మీకు సంభందం లేదు అంటూ దుర్భషలాడు తున్నారని, గ్రామ పెద్దలు పూర్వికులు చెప్పిన వినడం లేదని, ఇటీవల తమ కులస్తుడు మరణిస్తే స్మశానానికి తీసుకువెళ్లకుండా అడ్డుకున్నారని, దళితులు ఎవరైనా మరణిస్తే పూడ్చడానికి స్మశానం లేని దుస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై స్పందించి తగు విచారణ చేసి మాకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కుందేటి గోవిందు, రమణ, పిట్టా విజయ్ కుమార్, కొమ్ము శ్రీను, అప్పారావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గృహ నిర్భంధంపై కలెక్టర్‌కు ఫిర్యాదు



ఎస్.రాయవరం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళడానికి ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే, తెలుగు మహిళా అధ్యక్షరాలు వంగలపూడి అనిత ను విశాఖ పట్నంలో గృహనిర్భంధం చేయడం అన్యాయమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్దం తెలిపారు. మండలంలోని పెనుగొల్లు గ్రోయిన్, వరహానది గట్టు, పోలవరం ప్రాథమిక పాఠశాల ఊరికి రెండుకిలోమీటర్ల దూరం ఉండటం లాంటి పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళడానికి ప్రయత్నిస్తే గృహ నిర్భంధం చేయడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. మండలంలోని పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువస్తే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల డొల్లతనం ఎక్కడ బయటపడుతుందో అనే భయంతో ఇలా అడ్డగించడం దారుణమని, ఈ ఘటనకు నక్కపల్లి సీఐ అప్పన్న, ఎస్.రాయవరం ఎస్ఐ ప్రసాద రావుతో పాటుగా ఇతర అధికారులను బాద్యులను చేస్తూ, ఈరోజు ఘటనపై స్థానిక పోలీసులను, అధికారులను విచారించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ నాయకులు నల్లపరాజు వెంకటరాజు, రావి రమణబాబు, తుమ్మపాల నాగేశ్వర్రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ కార్యాలయాల ఆకస్మిక తనిఖీ

ఎస్.రాయవరం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి ఆదేశాల మేరకు మండలంలోని కొరుప్రోలు గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలను అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా ఉధ్యానవన శాఖాధికారి జి ప్రభాకరరావు, హార్టికల్చర్ అధికారి సాయిప్రియలు అంగన్ వాడీ, ప్రాధమిక పాఠశాల, సచివాలయాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అంగన్ వాడీ కేంద్రాలలో రిజిష్టర్‌లను తనిఖీ నిర్వహించారు. బాలింతలు, గర్భిణులను సరుకులు సకాలంలో అందిస్తున్నారా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపిపి పాఠశాల మెయిన్ లో విద్యార్థుల హాజరు, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు ఆరా తీశారు. ప్రజా సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించారు. ఈయన వెంట గ్రామ కార్యదర్శి రామలక్ష్మి, ఏఎన్ఎం లక్ష్మి పాల్గొన్నారు.

## చందనాడలో బాబుతో మేము...

### కళ్ళకు గంతులు కట్టుకొని నిరసన కాగడాల ప్రదర్శన...

నక్కపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నివసిస్తూ బుధవారం రాత్రి టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సారధ్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని కాగడాలతో గ్రామంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ తనకి సంపూర్ణమైన ఆరోగ్యం ఆ దేవుడు ప్రసాదించాలని కోరుతూ ముందుగా పూజలు నిర్వహించారు. జనసేన, టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ప్రతిపక్ష పార్టీ అయిన టిడిపి పైన రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చంద్రబాబు అక్రమ అక్రమ అరెస్టు తనపై రుద్దుతున్న పలు కేసులు విషయంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరుతూ ఈ ర్యాలీ నిర్వహించారు. ఇదిలా ఉండగా మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి కక్ష పూర్తిగా వ్యవహరిస్తున్నారని ప్రపంచమంతా చంద్రబాబు నీతికి నిజాయితీకి కట్టుబడిన వ్యక్తిని అటువంటి వ్యక్తిని జైలు పాలు చేయడం దారుణమని అన్నారు. ఈ భారత దేశంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని నలు దిశల అభివృద్ధి చేసిన నాయకుడు ఒక విజన్‌తో ముందడుగు వేసిన మహోన్నతమైన వ్యక్తిని జైల్లో పెట్టి ఆనందం పడడం అది ఒక పైశాచిక ఆనందమే తప్ప ప్రజల హర్షించి ఆనందం కాదని 2024లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికే సర్వేలు చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెబుతున్నాయని, అది తట్టుకోలేక ఇటువంటి తప్పుడు మార్గాల వైపు పయనిస్తున్నారని, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగదని వెంకటేష్ అన్నారు. న్యాయం గెలుస్తుంది చంద్రబాబు త్వరగా బయటికి వస్తారని వెంకటేష్ అన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా మండల నాయకులు కూరందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు. గింజల లక్ష్మణరావు, అయినంపూడి అప్పలరాజు, గింజల శ్రీను. పుణ్యం మంతుల సత్తిబాబు, సూర కాసుల పెదకాపు, రోకళ్ల గోవింద్, పుణ్యమంతుల బాబ్జి, పి.రాజు, చిన్నోడు సన్యాసి, చంద్రరావు, పీక్కి గంగ రాజు, కర్రి బాబ్జి, అల్లాడ తాతారావు, అకేటి శాంతి, సకూరు అప్పారావు తదితరులు ఉన్నారు.

## పాస్ పుస్తకాలను అందజేసిన డిప్యూటీ సీఎం



మాడుగుల, అక్టోబరు12, ప్రభాతవార్త

దేవరపల్లి మండలంలోని చేనులపాలెం గ్రామానికి చెందిన 8 మంది రైతులకు మంజూరైన జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్ష కార్యక్రమం ద్వారా పాస్ పుస్తకాలను మంత్రి తారువ లోని క్యాంప్ కార్యాలయంలో గురువారం రాత్రి అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మంచి చేస్తున్న సీఎం జగన్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని, ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా పాస్ పుస్తకాలు అందుకోవడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## మిజోరం గవర్నర్‌ని కలిసిన ఈర్ల



చోడవరం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మిజోరం రాష్ట్ర గవర్నర్ కే హరిబాబుని చోడవరంకి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అధికార ప్రతినిధి అయిన ఈర్ల శ్రీరామ్మూర్తి గురువారం విశాఖలో ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌నీ సత్కరించి వివిధ అంశాలపై చర్చించారు.

## జాతీయ రెజ్లింగ్ పోటీల్లో చోడవరం విద్యార్థి ప్రతిభ




చోడవరం,అక్టోబర్ 12, ప్రభాతవార్త

చోడవరం వివేకానంద విద్యాసంస్థల విద్యార్థిడిగ్రీ కళాశాల డిగ్రీ విద్యార్థి జీ మనీష్ ఇటీవల హర్యానా లో జరిగిన సీనియర్ రెజ్లింగ్ జాతీయ ఛాంపియ న్షిప్‌లో బ్రాంజ్ మెడల్ సాధించి తృతీయ స్థానం పొందాడు. అంతేకాకుండా వచ్చే నెలలో రష్యాలో జరిగే రెజ్లింగ్ ప్రపంచ ఛాంపియన్షిప్‌కి భారత్ తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం వచ్చింది. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని పాఠశాల అధ్యాపకులు సత్కరించారు.

# పురందేశ్వరి బీజేపీలో ఉన్నారా ? టీడీపీలో ఉన్నారా ?

7వ పేజీ తరువాయి

ఆయనకు చట్టం వర్తింపజేయుద్దంటూ పోరాటం చేయడం ఎంతవరకు సమంజసమని పురంధేశ్వరీని ఆయన ప్రశ్నించారు. గురువారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఆయన తనదైనశైలిలో స్పందించారు. ఫైక్ అగ్రిమెంట్ తో స్కిల్‌స్కాం చేశారని కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడీ కూడా నిర్ధారించిందన్నారు. మరో వైపు ఆ అగ్రిమెంట్ ఫేక్ అని సీమెన్స్ కంపెనీ కూడా ధృవీకరించిందన్నారు. డబ్బు తమకు అందలేదని కంపెనీ స్టేట్ మెంట్‌లో తేల్చి చెప్పిందన్నారు. స్కిల్ స్కాం ద్వారా దోచుకున్న డబ్బులు చంద్రబాబు షెల్ కంపెనీల ద్వారా ఎలా రూట్ చేశారో స్వయంగా చంద్రబాబు పీఎ వెల్లడించిన విషయాన్ని ఐటీ శాఖ నిర్ధారించిందన్నారు. ఈ విషయాన్ని పురంధేశ్వరీ తెలుసుకోవాలన్నారు. 119 కోట్లు ముడుపుల్ని నిర్ధారిస్తూ కేంద్ర ప్రభుత్వ ఐటీ శాఖ చంద్రబాబుకు సుదీర్ఘమైన ఉత్తర ప్రత్యుత్తరాల తర్వాత షోకాజ్ నోటీసులు కూడా ఇచ్చిందని పురంధేశ్వరీ గుర్తించాలన్నారు. జాతీయ పార్టీ బీజేపీని బావ (చంద్రబాబు) సారూప్య పార్టీగా మార్చిన ఘనత ఆ పార్టీ అధ్యక్షురాలు పురంధేశ్వరికే దక్కుతుందన్నారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న తర్వాతే న్యాయస్థానం చంద్రబాబును అరెస్టును సమర్థించి రిమాండ్ విధించిందన్నారు. రిమాండ్ సరికాదన్న వాదనలు హైకోర్టు , సుప్రీంకోర్టు కూడా తిరస్కరించాయన్నారు. ఇన్ని ఆధారాలు కనిపిస్తున్నా , దీన్ని రాష్ట్ర ప్రభుత్వ కక్ష సాధింపు అని అబద్ధాలు చెబుతూ లోకేష్‌ని వెంటపెట్టుకుని బాబు తరపున మధ్యవర్తిత్వం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలవడం చూస్తే ఆమెకు బంధుప్రీతి కన్నా వేరేది ముఖ్యం కాదని స్పష్టమవుతోందని ఆరోపించారు. పురంధేశ్వరీ బీజేపీలో ఉన్నారా? లేక టీడీపీలో ఉన్నారా? అని ప్రజలు సందిగ్ధంలో ఉన్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్నానని ఇప్పుడు బీజేపీలో ఉన్నానని చెబుతున్నా ఆమె టాప్ ప్రయారిటీ మాత్రం అవినీతి మరిది చంద్రబాబుకు శిక్ష పడకుండా కాపాడుకోవడమేనని పురందేశ్వరి నిరూపిస్తున్నారని విజయసాయిరెడ్డి అన్నారు.

# రాజధానిని దొంగదారిలో తరలింపు

**విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఎంవిపి కాలనీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధానిని దొంగదారిలో తరలించేందుకు ఉత్తరాంధ్రరాంధ్ర వెనుకబాటు పేరుతో చీకటి జీవో విడుదల .... ఉత్తరాంధ్ర వెనుకబాటు నాలుగున్నదరేళ్లకు గుర్తుకొచ్చిందా ఇంత కాలం ఆయన ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం చేసింది శూన్యం విశాఖకు రాజధాని తరలిస్తామన్న ప్రకటన తప్ప... హైకోర్టు తీర్పు అడ్డంకిగా మారడంతో దొడ్డిదారిని రాజధాని తరలిస్తున్నారు. ఇక అమరావతిలో మిగిలేది కేవలం సాధారణ ఉద్యోగులు మాత్రమే ప్రభుత్వ రికార్డుల్లో అమరావతే రాజధాని...వాస్తవంలో విశాఖ రాజధాని అన్నమాట! రుషికొండ పై పర్యాటక శాఖకు చెందిన దృడంగా ఉన్న రీసార్టు ను కొల్లగొట్టి ఏపీటీడీసీ 65ఎకరాల్లో విదేశీ స్వదేశీ పర్యాటక కులను ఆకట్టుకునేలా సమీకృత పర్యాటక సముదాయం నిర్మిస్తున్నట్లు ప్రకటించి నమ్మబలికించారు. ఆరోగ్యం, విద్య, నీటిపారుదల రావాణా అనుసంధానత వంటి అనేక రంగాల్లో ఉత్తరాంధ్ర ఎంతో వెనుకబడి ఉందనే ఒంకతో జీవో తెచ్చారు. అప్పటి ఒక మంత్రి మో విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో 7స్టార్ హోటల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆ తర్వాత మరొక మంత్రిమో రుషికొండ పై భవనాలు కట్ట కూడదా? అక్కడ సీ ఎం ఉండకూడదా? అంటారు మరొక మంత్రేమో ఈ నిర్మాణాలు ప్రభుత్వ అవసరాల కోసమే అ ంటూ స్పందించారు. తర్వాత వైకాపీ అధికారిక ట్విటర్లో సీఎం క్యాంపు కారా ్యలయంగా రుషికొండ అంటూ వెబ్సైట్లో ఫోటోలతో ట్వీట్ చేశారు... ఇది వైరల్ కావడంతో మరుసటి రోజు వాటిని తొలగిం చారు. రిసార్ట్స్ పేరిట రుషికొండను బోడిగుండు చేసి సీఎం క్యాంపు కార్యాలయం కోసం సుమారు రూ. 270 కోట్ల భారీ ఖర్చుతో విలాసవంతమైన భవనాన్ని శరవేగంతో నిర్మించారు రిసార్టు పనులు కోసం రెండు దశల్లో మొత్తం రూ. 168.47కోట్లు లాండ్ స్కేపింగ్ కాంపౌండ్ వాల్ లైటింగ్ కు రూ. 8.58కోట్లు రోడ్లు కాల్వలు పార్కింగ్ సౌకర్యాలు కోసం రూ. 16.40కోట్లు నీటి సరఫరా విద్యుత్ మురగునీటి, సంబంధిత పనులకు రూ. 29.80కోట్లు ఇంటీరియల్ నిర్మాణాల ఆకృతుల కోసం రూ. 19కోట్లు, ఏపీ గ్రీనింగ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 10ఎకరాల్లో లాండ్ స్కాపింగ కోసం 4.20కోట్లు, కంటైనర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు రూ. 7కోట్లు , 10కి.మీ పైగా భూగర్భ కేబుల్ ఏర్పాటుకు రూ. 14.73కోట్లు ఇంత ఖర్చు చేసి ముఖ్యమంత్రి విలస భవనం కట్టుకుని ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం పోగొట్టుడం అంటే ఇదేనా? సీఎం కుటుంబానికి అత్యంత సన్నిహితులైన అర్కిటెక్చర్లతో భవన నిర్మాణాలకు సంబంధించిన ఇంటీరియర్ డిజైన్ వరకు అన్ని పనులు చేయిస్తున్నారు. ఇందుకు ఏకంగా రూ. 19కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. ఇప్పటి వరకు రుషికొండలో ఏం జరుగు తుందో ఎవ్వరికీ తెలియకుండా ఇనుప రేకులతో కంచె ఏర్పాటు చేసి గుట్టచప్పుడు కాకుండా నిర్మాణాలు పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. తాజాగా కంచె ముసుగు తొలగించి ప్రవేశద్వారం, ప్రహరీ నిర్మాణాల పనులు బహాటంగానే చేపడుతున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని పర్యవేక్షించాలి ఉన్నతాధికారులు కూడా అందుబాటోలో ఉండాల నీ జీవోలో తెలిపారు. ప్రాజెక్టు పేరుతో అనుమతులు తీసుకుని అతి రహస్యంగా అక్రమంగా ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించారు అన్ని రకాల నిబంధనలనూ ఉల్లంఘించి మరో రెండు రోజుల్లో రుషికొండ ప్యాలెస్ సముదాయం మొత్తం సెక్యూరిటీ చేతికి వచ్చేస్తుంది అదే సమయానికి అధికార యంత్రాంగం మొత్తం విశాఖలో వాలిపోయేలా తీజా జీవోలు జారీ చేశారు. చంద్రబాబు అరెస్ట్ వార్త తెలియగానే వెకిలినవ్వు నవ్వినప్పుడే జగన్మోహన్‌రెడ్డి విషస్వభావం బయటపడిందని చంద్రబాబుని జైల్లో పెట్టి జగన్ వికృతానందాన్ని పొందుతున్నారు. రానున్న ఎన్నికలు పేదలకు పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధమే. ఇంతకీ పేదవాడు ఎవరు పెత్తందారు ఎవరు జగన్మోహన్‌రెడ్డి. దేశంలోని ముఖ్యమంత్రులందరికంటే ధనవంతుడైన ముఖ్యమంత్రి 'పేదవాడా...పెత్తందారుడా...?'లక్షల కోట్ల ప్రజా ధనాన్ని అనుభవిస్తున్న వాడు 'పేదవాడా...'పెత్తందారుడా..? అయ్యా జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 'పేదవారు [illegible] నిన్నటిదాకా మా నమ్మకం నువ్వే జగన్ అని ప్రచారం చేశారు. నిన్ను నమ్మం జగన్ అని ప్రజలు తరుముకున్నారు. ఇప్పుడు మా వై ఏపీ నీడ్స్ జగన్ అనే కొత్త పల్లవి అందుకున్నారు. ప్రజలు ఉయ్ హేట్ జగన్ అని రీ కొడుతున్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ అని రీ కొడుతున్నారు. వైఏపీ నీడ్స్ జగన్ దేని కోసం ..? పోలవరం పూర్తి చేయనందుకా..? రాజధాని నిర్మాణం చేపట్టనందుకు కా..? ప్రత్యేక హోదా సాధించనందుకా..? విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను అంగీకరించినందు కా..? విశాఖ కు రైల్వేజోన్ సాధించనందుకా..? మద్యపాన నిషేధం కాస్తా మద్యం ఏరులై పరిస్తున్నందుకా..? యువతకు ఉద్యోగ కల్పన చేయనందుకా..? రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నేతల మీద కక్ష పూరిత రాజకీయాలకు పాల్పడినందుకా? రాష్ట్రం నుంచి పెట్టుబడుదారులను తరిమేసిందుకా..? రాష్ట్ర ంలో నిత్యావసరాల ధరలు పెంచినందుకా..? ఇలా చెప్పుకుంటూ పోతే జగన్ కేసుల లిస్ట్ మాదిరి ప్రశ్నల పోద్దు పెరుగుతూ పోతుంది. రాష్ట్రానికి జగన్ కాదు, జగన్‌కే రాష్ట్రం కావాలి ఇదిప్రజలు ఆలోచించాలి ఇప్పుడు అంతా హడావిడిగా విశాఖలో మీ కాపురం ఎందుకు పెట్టానుకుం టున్నారు. జగన్మోహన్‌రెడ్డి మీ ప్రోటోకాల్‌తో పోలీసులు హడావుడితో ప్రశాంత విశాఖలో గందరగోళం తప్ప..ఎప్పుడు మీ స్వార్థం మీ రాజకీయ లబ్ది తప్పా.. విశాఖ రపజలు అన్నీ ప్రాంతాల అభివృద్ధి కోరుకుంటున్నారు. కానీ ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించే రాజధాని కాదు.. అమరావతి రైతుల పొట్టకొట్టి, మా పొట్ట నింపుకోవాలని కోరుకోవడం లేదు... విశాఖ ప్రజలు అమరావతిలో నిర్మానాలను మధ్యలో ఆపేసి మా దగ్గర నిరి ్మంచాలని కోరుకోవడం లేదు... విశాఖప్రజలు గంగవరం మత్స్యకారులకు జట్టి నిరి ్మంచడం కోసం పాటుపడాలని కోరుకుంటున్నారు రాజధాని కాదు... విశాఖ ప్రజలు ముడసర్లోవ రిజర్వాయర్ ను రక్షించాలని కోరుకుంటున్నారు. రాజధాని కాదు... విశాఖ ప్రజలు విశాఖపట్నంలో పర్యాటక రంగాన్ని కాపాడాలని కోరుకుంటున్నారు. నిజంగా విశాఖ మీద ప్రేమ చిత్తశుద్ధి ఉంటే రాజధాని పైన ఒపీనియన్ పోల్‌ను నిర్వహించిన విశాఖ ప్రజలు మనోగతం తెలుసుకోండి నూటికి 90శాతం మంది వ్యతిరేకిస్తారు. కాదని ఇలాంటి ఒంటెద్దు పోకడ నిర్ణయాలు తీసుకుంటే 2024లో ఇదే విశాఖ నుంచే వైకాపా కు శాశ్వతంగా రాజకీయ సమాధి కట్టడం తథ్యం అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇన్చిర్జి విజయ్‌బాబు పాల్గొన్నారు.

# జగనన్న భూసర్వేలో తప్పులతో పాస్ పుస్తకం...

7వ పేజీ తరువాయి

చెప్పిన జగనన్న ఆశయాలను తుంగలోకి తొక్కి తప్పుడు తడకలతో పాస్ పుస్తకాలను ఇవ్వడం పట్ల రైతుల్లో ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా అధికారుల వ్యవహరిచడం సిగ్గుచేటునే పలువురు వాపోతున్నారు. ఎంతో ప్రతిష్టమైన సమగ్ర భూ సర్వేను నిర్వహించడంలో విఫలమైన సిబ్బందిపై చర్యలు రైతుల డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వ్యవహరించడం సిగ్గుచేటునే పలువురు వాపోతున్నారు. ఎంతో ప్రతిష్టమైన సమగ్ర భూ సర్వేను నిర్వహించడంలో విఫలమైన సిబ్బందిపై చర్యలు రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నాతాధికారులు పర్యవేక్షించి సమస్య పరిస్కారానికి కృషి చేయాలని పలువురు వాపోతున్నారు. పర్యవేక్షణలో తాసిల్దార్ విఫలం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అంగరంగ వైభవంగా ప్రవేశపెట్టిన భూ సర్వే ను స్ధానిక తాసిల్దార్‌లో పర్యవేక్షణ చేయాలని ఉన్నత అధికారులు ప్రభుత్వం పదే పదే చెబుతున్న కసింకోట తాసిల్దారు వైఫల్యం వల పాస్ బుక్కులు తప్పులు తడకలుగా ముద్రించి రైతులకు ఇవ్వడం రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతులకు పాస్ పుస్తకాలు ఇచ్చేముంది సమగ్ర సర్వే అవుతుందో లేదో అని చూడలవసిన తాసిల్దారు పట్టించుకోకపోవడం వల్లే సచివాలయం సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఎక్కడ పనిచేసిన తాసిల్దారు సమగ్ర సర్వే పై పర్యవేక్షణ లేకపోవడంతో జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. కొత్తగా వచ్చిన కలెక్టర్ తాసిల్దార్ కూడా సమగ్ర సర్వేపై దృష్టి పెట్టకపోవడం వల్లే సర్వేపై రైతుల్లో లేనిపోని అపోహలు గురవుతున్నారు. జిల్లా కలెక్టర స్పందించి సమగ్ర సర్వేపై దృష్టి సారించాలని రైతులు వేడుకుంటున్నారు.

# ఐటీ రంగంలో ఏపికి ఇన్ఫోసిస్ ఒక మైలురాయి



**విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి**

ఐటీ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ ఐటి రంగంలో ఆ ంధ్రప్రదేశ్‌కు మైలురాయి కానున్నదని రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. విశాఖ ఐటీ సెజ్ హిల్ నెం.2లో ఏర్పాటు చేసిన ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నెల 16న ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి అమర్నాత్ గురువారం పరిశీలించారు. ఇన్ఫోసిస్ కార్యాలయం ప్రాంగణాన్ని ముందుగా ఆయన పరిశీలించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సందర్శించవలసిన విభాగాలను ఈ సందర్భంగా నిర్ణయించారు. అలాగే ఇన్ఫోసిస్ ఉద్యోగులతో ముఖ్యమ ంత్రి జగన్మోహన్ రెడ్డి ముచ్చటించే అవకాశం ఉన్నందున ఇందుకు తగిన ఏర్పాట్ల చేయాలని ఇన్ఫోసిస్ అధికారులను మంత్రి కోఆరరు. అనంతరం ఇన్ఫోసిస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సాధజంచిందని దానికి ధీటుగా విశాఖ నగరాన్ని కూడా ఈ రంగంలో ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావించారని చెప్పారు. ప్రముఖ ఐటీ పరిశ్రమలు విశాఖకు వస్తేనే ఇది సాధ్యమవుతుందని ఆయన భావించి ఈ దిశగా చర్యలు తీసుకున్నారని అమర్నాథ్ వివరించారు. ఈ నేపథ్యంలోని ఇన్ఫోసిస్ సంస్థ విశాఖలో తన కార్యకలాపాలను ప్రారంభించేందుకు గత సెప్టెంబర్ లోనే అంగీకరించిందని అమర్నాథ్ చెప్పారు. మొదటి విడతగా వెయ్యి మంది ఉద్యోగులతో తమ కార్యకలాపాలను ప్రారంభిస్తామని ఇన్ఫోసిస్ యాజమాన్యం ప్రకటించడం విశాఖ ఐటీ రంగానికి శుభ పరిణామమం ఆయన అన్నారు. విశాఖ నగరాన్ని బీచ్ ఐటి డెస్టినీగా తీర్చిదిద్దే ందుకు ఇప్పటికే ప్రభుత్వం చొరవ తీసుకుందని పలు కంపెనీలు విశాఖలో అడుగుపెట్టాయని ఆయన చెప్పారు. అయితే ప్రముఖ ఐటీ కంపెనీ విశాఖపట్నం వస్తే మిగిలిన పెద్ద పెద్ద ఐటీ ంస్తలు విశాఖపట్నం వైపు దృష్టి కేంద్రీకరిస్తాయని, అప్పుడే విశాఖ ఐటి రంగంలో ఎదగడానికి అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అందులో భాగంగానే ఇన్ఫోసిస్ కంపెనీని విశాఖకు తీసుకు వచ్చామని ఆయన తెలిపారు. ఇన్ఫోసిస్ సంస్థ 3000 మందికి ఉద్యోగాలు ఇచ్చే దిశగా పయనించాలని మంత్రి అమర్నాథ్ ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రభుత్వం తరపున కావాల్సిన సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న ఇన్ఫోసిస్ కంపెనీలలో విశాఖకు చెందిన నాలుగు నుంచి ఐదు వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని, వారిని విశాఖ కార్యాలయానికి బదిలీ చేస్తే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని ఇన్ఫోసిస్ యాజమాన్యం భావిస్తోందని అమర్నాథ్ తెలిపారు. అంతేకాకుండా విశాఖలో వర్క్ ఫోర్స్ సులభంగా లభిస్తుందన్న ఆలోచన కూడా ఇన్ఫోసిస్ యాజమాన్యానికి ఉన్నందువలన, మరింత మందికి ఇక్కడ ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని మంత్రి అమర్నాథ్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు, కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, ఇన్ఫోసిస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో విశాఖకు ఎలక్ట్రిక్ బస్సులు

**విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి**

అతి త్వరలోనే విశాఖ కేంద్రంగా పాలన వ్యవహారాలను సాగించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ రహదారులపై ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు తీయించాలని ప్రభుత్వం యోచిస్తోంది. సుమారు 100 ఎలక్ట్రిక్ బస్సులను తెప్పించడానికి ఆర్టీసీ యంత్రాంగం చర్యలు తీసు కుంది. అయితే ఈ ఎల క్ట్రిక్ బస్సులు ఎప్పుడు ప్రవేశపెట్టనున్నారో ఆర్టీసీ వర్గాలు స్పష్టత ఇవ్వడం లేదు. అయితే ఎలక్ట్రిక్ బస్సులు రావడం ఖాయమని అంటున్నారు. తొలి విడతలో 100 బస్సులు, మలివిడతలో మరో 100 బస్సులను తీసుకొచ్చేందుకు ఆర్టీసీ చర్యలు తీసుకుంది. గాజువాక, సింహా చలం డిపోల నుంచి ఈ ఎలక్ట్రిక్ బస్సులు నడపాలని ఆర్టీసీ ఆలోచన. ఇప్పటికే తిరుపతి నుంచి తిరు మల కొండపైకి విద్యుత్ బస్సులను రాకపోకలు సాగిస్తున్నాయి. నెల్లూరు–తిరుపతి మధ్య కూడా నడుస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్య ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని ఆర్టీసీ టెండర్ల ప్రక్రియ పూర్తి చేసింది.

# బ్రమ్మారథం పట్టిన పశ్చిమ నియోజకవర్గం ప్రజలు

**విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జివిఎంసీ 58వ వార్డు ములగాడ–2 సచివాలయం పరిధిలోగల శ్రీరాంనగర్ , కుంచమ్మ కాలనీ కాలనీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ కి బ్రమ్మారథం పట్టిన ప్రజలు సంక్షేమ ప్రధాత జగనన్నకు మేము ఎప్పుడు తోడుగా ఉంటామని హామీ గడపగడకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఏపిఎంఎస్‌ఎంఈ డిసి చైర్మన్ ఆనంద్‌కుమార్ కి పూలమవర్షంతో ఘన స్వాగతం పలికిన ప్రజలు ఈసందర్భంగా ప్రజలు డ్రైనేజ్ సమస్యను సమన్వయకర్త ఆనంద్ దృష్టికి తీసుకువచ్చారు అలాగే టిడ్కో ఇళ్ల గురించి సమస్యను తెలియజేశారు. ఆనంద్ వారితో మాట్లాడుతూ దాదాపు ఐదు వేల టిడ్కో ఇల్లును అచ్చంనాయుడు లోవ ప్రాంతంలో ఇచ్చామని ఆనంద్ తెలియజేశారు. అలాగే 30 సంవత్సరాలుగా ఈ ఏరియాలో రోడ్లు ఎవరు వేయలేదని మన ప్రభుత్వం వచ్చినా క రోడ్లు వేసామని త్వరలోనే డ్రైనేజ్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈసందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అలాగే అర్హత ఉండి పథకాలు అందని లబ్దిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు అదేశించారు. ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గులుగిందల లావణ్య వార్డు అధ్యక్షులు గులిగిందల కృష్ణారావు మండల క్లస్టర్ అధ్యక్షులు ఆంగా రాంప్రసాద్ జెసిఎస్ కన్వీనర్ పిల్ల కన్నబాబు సచివాలయ కన్వీనర్లు ప్లి కన్నబాబు, సచివాలయ కన్వీనర్లు పిట్ట అప్పలరెడ్డి సిరిపురం సత్యవతి వేణుగోపాల్‌రెడ్డి సూర్యప్రసాద్‌రెడ్డి కన్నబాబు రాంబాబు రామారావు చిప్పల సంతోష్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, సత్యనారాయణరెడ్డి చిన్న సత్యనారాయణరెడ్డి పిలక వెంకటరమణ కోట సుబ్బలక్ష్మి బర్రి సంతోష్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు చుక్క వరలక్ష్మి తోనంగి వెంకటరమణి స్థానిక నాయకులు శ్రీరామ్ నగర్ కుంచమ్మ కాలనీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సిహెచ్ కాసులు ఆదినారాయణ, స్థానిక ప్రజలు కార్యకర్తలు వైయస్సార్ పార్టీ అభిమానులు, సచివాలయ సిబ్బంది ఆర్పీలు వాలంటీర్లు పాల్గొన్నారు

## పేదవాడి సొంతింటి కళ నెరవేర్చిన గొప్ప నాయకుడు

# జగనన్న అంటున్న ముత్తంశెట్టి

7వ పేజీ తరువాయి

అందరికీ ఇళ్ళు పథకం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సామూహిక గృహ ప్రవేశాలకు ఆహ్వానం పలుకుతొంది ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రాష్ట్రం మొత్తం మీద 5లక్షల గృహాల ప్రవేశంకి శ్రీకారం చుట్టడం జరిగిందని అంతేకాక ఇంటి స్థలం దగ్గర నుంచి నిర్మాణం అయ్యేంత వరకూ ప్రభుత్వం చేదోడు వాదోడుగా ఉంటూ ప్రతీ పేదవాడికి సొంతింటి కళ నెరవేర్చిందని సీటీ ప్రాంతాల్లో అయితే నేమి పల్లెటూరులలో పలు చోట్ల అద్దెలు కట్టుకోలేక సంపాదన సరిపోక కుటుంబ పోషణ కష్టమై బ్రతుకు బండిని లాగుతున్న ఎంతో మంది కలలో కూడా ఊహించిన విధంగా చిరాస్థి రూపంలో సొంతింటి కల నెరవేర్చడం జరిగిందని ఆయన అందించిన ప్రతీ పథకంలో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా అందించారని దివంగత ముఖ్యమంత్రి అని అన్ని వార్గాలతో పాటు బుడుగు బలహీన వర్గాల వారికి అన్నింటా పెద్దపీట వేయాలని రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఏదైతే పొందు పరిచారో వాటిని సంపూర్ణంగా అమలు చేసిన ఘనత జగనన్నదే అని ప్రజలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనస్సు కావాని అది జగనన్న కు ఉందని విద్యా వైద్యం విషయంలో దేశంలో ఆదర్శవంతమైన ముఖ్యమంత్రి గా పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా పాలన అందించిన ఘనత ఆయనదే అని రాబోయేది వైసీపీ ప్రభుత్వం అని దానికి మీరంతా బాధ్యతతో పని చేసి ఆయనను గెలిపించాలని సొంతి ఇళ్ల లేక అర్హత కలిగిన నాయులు అధికారులు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో విశాఖ జిల్లా జయింట్ కలెక్టర్ విశ్వనాథ, హౌసింగ్ పిడి పి శ్రీనివాసరావు, కార్యనిర్వహఖ ఇంజనీరు జి సత్యనారాయణ, యంపిడిఓ లోవ రాజు, ఎమ్మార్వో రామారావు మండలం వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్ లు గృహ సారధులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# సింహాచలం,కొత్తవలస రైల్వేస్టేషన్లను తనిఖీ చేసిన డిఆర్‌ఎం

7వ పేజీ తరువాయి..

అభివృద్ధికార్యక్రమాల కోసం ఎంపిక చేయబడింది. ఎడిఆర్‌ఎం (ఇన్‌ఫ్రా) సుధీర్ కుమార్‌గుప్తా, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కోఆర్డినేషన్) ఎకె మోహరానా, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ జి.సునీల్‌కుమార్, సీనియర్ డివిజనల్‌కమర్షియల్ మేనేజే ఎకె త్రిపాఠి,సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఎంఎస్‌ఎన్ మూర్తి, వివిధ శాఖల నుండి ఇతర అధికారులు పాల్గొన్నారని, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, పరిష్టమండల వాణిజ్యప్రబంధకం ఎ.కె.త్రిపాఠి తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటింటికీ కార్పొరేట్ ఉచిత వైద్యసేవలు

**రాజవొమ్మంగి, అక్టోబరు 12, ప్రభాతవార్త:**



జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఇంటింటికీ కార్పొరేట్ ఉచిత వైద్యసేవలను అందించడం జరుగుతుందని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల వైకాపా కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండలం దూసరపాము యంపిపి స్కూల్ ఆవరణలో జరిగిన జగన్నన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ చీడి శివ ప్రారంబించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో కలవలపల్లి రాంబాబు మాట్లాడుతూ నవరత్నాలకు మించి అనేక ప్రభుత్వ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒకక్కరూ ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి ఆశయమని అల్లూరి జిల్లా వైసిపి బిసిసెల్ అద్యక్షులు అధికారి సత్యనారాయణ అన్నారు. డియల్.డిఓ కొండలరావు మాట్లాడు తూ ఆరోగ్య సురక్షలో అన్ని రకాల వైద్యపరీక్షలను చేయడం జరుగుతుందన్నారు. ఐసిడియస్ సేవలను సిడిపిఓ యల్.దేవమణి వివరించారు. రాజవొమ్మంగి పిహెచ్‌సిని సిహెచ్‌సిగా అప్‌గ్రేడ్ చేయాలని యంపిటిసి నల్లా సత్యనారాయణ అన్నారు. అనంతరం డా.యస్.తేజస్విని, డా.యస్.లిఖిత, డా.జి.సుష్మ,డా. సుధాకర్‌లు 274 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. 346 మందికి ల్యాబ్ పరీక్షలు, హెచ్.బి 160 మందికి పరీక్షలను చేసారు. 74 మందికి కంటి పరీక్షలను నానాజీ నిర్వహించారు. ఐసిడియస్ సిడిపిఓ యల్.దేవమణి ఆద్వర్యంలో ఏర్పాటు చేసి పోషకాహార స్టాల్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు చూసారు. కార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, మండల సొసైటీ అద్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ, యంపిటిసి నల్లా సత్యనారాయణ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్లు కనిగిరి పరంజ్యోతి రాజు, కలవలపల్లి రాంబాబు, కనిగిరి వీరబాబు, వార్డుమెంబర్లు తోలాటి నాగేశ్వరరావు, మార్తి త్రిమూర్తులు, డియల్ డిఓ కోటేశ్వరరావు, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, సిడిపిఓ యల్.దేవమణి, మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్, యంటియస్ పల్లాల సోమరాజురెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస సుబ్రమణ్యం సిహెచ్ఓ పద్మావతి, సిహెచ్ఓలు, యం.యల్.హెచ్‌పిలు జి.రేవతి, కె.లక్ష్మణరావు, జి.రామరావు, టి.సంపత్‌కుమార్, వి.దేవి, హెచ్.వి.రమాబాయి, పార్మాసిస్ట్ అప్పలరాజు, ఎల్.టి తమ్మారావు, ఎఎన్‌ఎమ్‌లు సత్యవతి, సిహెచ్.సుజాత, ఎల్,కృష్ణకుమారి, రత్నకుమారి, హెల్త్‌అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, అంగన్‌వాడీ వర్కర్లు హెచ్.గడ్డమ్మ, యం.లక్ష్మీప్రసన్న, జి.లక్ష్మి, నూకరత్నం, అరుణ, సచివాలయ మహిళా పోలీసు శిరీష పాల్గొన్నారు.

# విద్యుత్ లోఓల్టేజి సమస్య పరిష్కరించడంపై అభినందనలు

**రాజవొమ్మంగి, అక్టోబరు 12, ప్రభాతవార్త:**

అల్లూరి సీతారామరాజు జిల్లా వంచంగి పంచాయతీ బలిజిపాడు గ్రామంలో తరుచుగా లోఓల్టేజి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడటం జరిగింది. గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి దృష్టికి సర్పంచ్ కూంట్రు కాంతం తీసుకుని వెళ్ళడం జరిగింది. రూ.1.80 లక్షలు విలువైన విద్యుత్ 16 కె.వి ట్రాన్స్‌పార్మరు, స్విచ్చులు, విద్యుత్ స్థంబాలను సబ్ ఇంజనీర్ సురేష్‌కుమార్ ఆద్వర్యంలో విద్యుత్ సిబ్బంది దుర్గారావు,రాఘవరెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. నూతన విద్యుత్ ట్రాన్స్‌పార్మరుని సర్పంచ్ కాంతం పూజలను చేసి ప్రారంబించారు. విద్యుత్ లోఓల్టేజి సమస్య నివారణకు కృషి చేసిన ఎమ్మెల్యే ధనలక్ష్మి, విద్యుత్ సిబ్బందికి సర్పంచ్ కాంతం, ప్రజలు అభినందనలు తెలిపారు. చికిలింత పంచాయతీ దుర్గానగర్‌లో కూడా 16 కె.వి. విద్యుత్ ట్రాన్స్‌పార్మరుని ఏర్పాటు చేసినట్లు సురేష్‌కుమార్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కూంట్రు కాంతం, యంపిటిసి కోసూరి చిన్నాలమ్మ, పంచాయతీ వైసిపి కన్వీనర్ కూంట్రు అర్జున్, వార్డుమెంబర్లు యం.నూకరత్నం, కె.నూకరాజు, వలంటీరు ఇజ్రాయేలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# 'వృక్షశాస్త్ర' వనంలో విరిసిన 'గిరిపుష్పం'

## 'ఎయు'లో 'పిహెచ్‌డి'చేసి డాక్టరేట్ అందుకున్న గిరిజన యువతి దిబ్బాచంద్రావతి

**కొయ్యూరు, అక్టోబర్12, ప్రభాతవార్త**

కృషి,పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీలేదని ఆ గిరిజనయువతి మరోసారి నిరూపించింది. వృక్షశాస్త్రం అనే వనంలో విరిసిన గిరిపుష్పంలా సాటి,తోటిగిరిజనులకు గర్వకారణంగా నిలిచింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రాజేంద్రపాలెం గ్రామానికిచెందిన నిరుపేద గిరిజనదంపతులు దిబ్బాసుందర్రావు, సింగారమ్మలకు చెందిన రెండోసంతానమైన దిబ్బాచంద్రావతి ఆంధ్రాయూనివర్సిటిలో వృక్షశాస్త్రంలో పిహెచ్‌డి పూర్తిచేసి ఎయు వైస్‌ఛాన్సలర్ చేతులమీదుగా అరుదైన డాక్టరేట్ అందుకుంది. ఒక నిరుపేద గిరిజనకుటుంబానికి చెందిన యువతి అరుదైన డాక్టరేట్ పొందడంపట్ల స్థానిక గిరిజనులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. తమ కుమార్తె వృక్షశాస్త్రంలో పిహెచ్‌డి పూర్తిచేసి అరుదైన డాక్టరేట్ పొందిందన్న విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు దిబ్బాసుందర్రావు, సింగారమ్మలు కూడా ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానికులు డాక్టరేట్ గ్రహీత చంద్రావతిని అభినందనలతో ముంచెత్తుతున్నారు. కాగా దిబ్బాచంద్రావతిని ఆదర్శంగా తీసుకుని గిరియువత ఉన్నతశిఖరాలవైపు అడుగులు వేయాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.


# అరకు ఎంపి గొడ్డేటిమాధవి సేవాదృక్పథం!

## ఎస్ఐ తుది రాతపరీక్షల అభ్యర్థులకు ఉచిత వసతి,భోజన సదుపాయం

**కొయ్యూరు, అక్టోబర్12, ప్రభాతవార్త**

సేవాకార్యక్రమాలు చేయడంలో ఎప్పుడూ ముందుండే అరకుఎంపి గొడ్డేటిమాధవి, ఆమెభర్త నేనుసైతం ఛారిటబుల్‌ట్రస్టు వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ మరో అరుదైన సేవాకార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈనెల14,15తేదీల్లో ఎస్ఐ తుదిరాత పరీక్షల నిమిత్తం విశాఖపట్నంనకు ఎంతోసుదూరమైన ఏజన్సీనుండి వచ్చే అభ్యర్థులకు విశాఖలో ఉచితవసతి,భోజన సదుపాయాలను కల్పించేందుకు ఏర్పాట్లుచేసారు. 2019సం.లో కూడా గ్రామసచివాలయ ఉద్యోగాలపరీక్షలకు విశాఖపట్నం వచ్చిన సుమారు 150మంది అభ్యర్థులకు ఉచితంగా భోజన,వసతిసదుపాయాలను కల్పించిన విషయం తెలిసిందే. మరలా ఇప్పుడే అదేరీతిలో ఎస్ఐ తుదిరాతపరీక్షలకు వచ్చే అభ్యర్ధులకు ఈ అవకాశం కల్పించడంపై పలువురు అరకుఎంపి గొడ్డేటిమాధవి,శివప్రసాద్ దంపతులను కొనియాడుతున్నారు.


# విద్యార్ధులకు ఎమ్మెల్యే అభినందనలు



**అరకులోయ, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**

సాంకేతిక శిక్షణ పొందినట్లైతే ఉపాది అవకాశాలు లభిస్తాయని అరకులోయ శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. గురువారం స్థానిక ఆర్ఐటిఐ లో వివిద ట్రేడ్ ల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ వెంకటేశ ్వరావు ఆద్వర్యంలో దృవపత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ముఖ్య అతిదిగా పాల్గొని విద్యార్ధులకు దృవపత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య తో పాటు ఉద్యోగం జీవితంలో ఎంతో విలువైనవని, అందుకే విధ్యార్థులందరూ ఎదో రంగంలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. అరకులోయ ఆర్ఐటిఐ లో వివిద ట్రేడ్ లలో విధ్యార్థులు మెరుగైన ఫలితాలు సాదించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విధ్యార్థులు 98 శాతం ఫలితాలు సాదించడం అభినందనీయమన్నారు. నేటి సమాజంలో విధ్యార్థుల పాత్ర కీలకమని చెప్పారు. తమకు నంచిన రంగంలో మంచి శిక్షణ పొంది సమాజానికి, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఆర్ఐటిఐ లో శిక్షణ పొంది మంచి భవిష్యత్ ను పొందాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ విధ్యార్థులకు దృవపత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో శిక్షణాదికారి పిఎస్‌ఎన్ మూర్తి, సూపరెండెంట్ ఎస్వి రమణ, ఏటిఓ ఎల్ చిరంజీవి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో ప్రారంభమైన చలికాలం



**పాడేరు,అక్టోబర్ 12,ప్రభాతవార్త:**

అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో చలికాలం ప్రారంభం అయింది. గత మూడు రోజుల నుంచి చలి మంచు కురుస్తూ ఉండటంతో మన్యం వాసులు స్వెట్టర్లకు, జర్కినీలకు, మంకీ టోపీలు ధరించడం ప్రారంభించారు. రోజూ ఉదయం మంచు కురుస్తుండటంతో వాహన చోదకులు రహదారి క్లీయరెన్స్ లేకపోవడంతో ఎల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తున్నారు. ఉదయం పూల చలి మొదలు కాగా సాయంత్రం నుంచి చల్లగా వాతావరణం మారిపోతుంది. దీంతో ప్రజలు స్వెట్టర్లకు, మంకీ టోపీలు, జర్కినీలు ధరిస్తూ ఉన్నారు.

## సీతంలో ఇన్నోవేషన్ ఇన్ కనస్ట్రక్షన్

### బి.ఐ.ఎమ్, ఈటాబ్స్ కనస్ట్రక్షన్ సాఫ్ట్‌వేర్‌పై సెమినార్



మాధవధార, అక్టోబర్ 12, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం నిర్మాణ రంగంలో బి.ఐ.ఎమ్, ఇటాబ్స్ సాఫ్ట్వేర్‌లపై ఇన్నోవేషన్ ఇన్ కనస్ట్రక్షన్ ఏ సెషన్ ఆన్ బి.ఐ.ఎం ఈటాబ్స్‌పై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు విశాఖపట్టణంకు చెందిన మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, డిజైనర్, ట్రైనర్ సిహెచ్.కామేశ్వర రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన నిర్మాణ రంగంలో బి.ఐ.ఎం. ఈటాబ్స్ వంటి సాఫ్ట్వేర్‌ల ప్రాముఖ్యత, సరికొత్త ఫీచర్లు, మెరుగుదలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, సాఫ్ట్‌వేర్ ట్రైనీ, కె.అనిత నిర్మాణ వ్యవస్థల అత్యంత సమర్థత, సమగ్రతను నిర్ధారిస్తూ నిర్మాణ విశ్లేషణ, రూపకల్పనలో ఈటాబ్స్ పరిజ్ఞానాన్ని విశ్లేషించారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు ప్రసంగిస్తూ విద్యార్థులు ఇటువంటి నూతన నైపుణ్యాలను నేర్చుకుని వృద్ధిలోనికి రావాలని కోరారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి.రవికిషోర్ ప్రసంగిస్తూ నిర్మాణ, ఇంజనీరింగ్ ల్యాండ్‌స్కేప్‌ను మార్చే రెండు శక్తివంతమైన సాధనాల గురించి లోతైన అంతర్ దృష్టిని తెలుకోవడం యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి సివిల్ ఇంజినీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24వ ప్రపంచ దృష్టి దినోత్సవం

పీఎం పాలెం, అక్టోబర్ 12, ప్రభాతవార్త



24వ ప్రపంచ దృష్టి దినోత్సవం ఈ సంవత్సరం అక్టోబర్ 12 (గురువారం) జరుపకోవడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశ్యం లవ్ యువర్ ఐస్ ఎట్ వర్క్ (పని చేసే చోట మీ కళ్ళని ప్రేమించండి), జిల్లా అంధత్వ నివారణా సంస్థ, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో గాజువాకలో ఉన్న వరుణ్ మోటార్స్ గ్రూప్‌లో పని చేస్తున్న కార్మికులు, సిబ్బందికి నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డా.పివిశ్వ మిత్ర నేత్ర వైద్యశాల వైద్య సిబ్బంది ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్యం అందించి కంటికి సంబంధించి వారు పని చేసే చోట ఏ విధమైన కంటి జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. అదే విధంగా ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కంటి వెలుగు శిబిరాల్లో కూడా కంటి ఆరోగ్యం పట్ల ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ విశాఖపట్నం ప్రతినిధులు అగర్వాల్, మహేష్, జూనియర్ వైద్యులు డాక్టర్ ఐ కరిష్మా, డాక్టర్ స్నేహ, డాక్టర్ అమూల్య ఆప్తలమిక్ ఆఫీసర్ ఆర్ సురేష్ ఆప్టో మెట్రిస్ట్ హరి కల్యాణి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పులగవానిపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఈనెల 13న పులగవానిపాలెం మెయిన్‌రోడ్ క్రాసింగ్ లైన్స్ తొలగించే పనులు పెట్టడం వలన ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు వీరభద్రనగర్, ప్రశాంతినగర్, బీసీ కాలనీ, శ్రీప్రకాష్ స్కూల్ ఏరియాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ జోన్ 3, విశాఖపట్నం తెలిపారు.

**పెద్దిపాలెం పల్లిపేట తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం...**

13న లైన్ మెయింటెనెన్స్ కొరకు, ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. పెద్దిపాలెం పల్లిపేట మచ్చవానిపాలెం బీ.పీ.కల్లలు పొడుగు పాలెం, చందాక, గొట్టిపల్లి, వెంకటాపురం, జగన్నాధాపురం, బోనిరోడ్ ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగును.

## పాఠశాలకు పక్కా భవనం నిర్మించాలని జనసేన పార్టీ నాయకుల డిమాండ్



అడ్డతీగల, అక్టోబర్12, ప్రభాతవార్త

అడ్డతీగల మండలంలో గల చినమునకనగడ్డ ప్రభుత్వ పాఠశాలకు పక్కా భవనం నిర్మించాలని జనసేన పార్టీ అడ్డతీగల మండలం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జనసేన నాయకులు కప్పాల జయరాం, పొడుగు సాయి తదితరులు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చినమునకనగడ్డ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని అది ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితిలో వుందని అన్నారు. పాఠశాలలో 28 మంది విద్యార్థులు ఉన్నారని వారందరికీ ఒక్క టీచరే చదువు చెప్పడం జరుగుతుందని తెలిపారు. భవనం కూలిపోయే పరిస్థితి ఉండడంతో తాటాకుపాకలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి పాఠశాలకు పక్కా భవనం నిర్మించి పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సమస్యను పరిష్కరించాలని జనసేన నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అడ్డతీగల మండల నాయకులు కుప్పాల జయరాం, కర్ర నర్సయ్య, పొడుగు సాయి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కడిగిన ముత్యంలా బయటకు రావాలని పాదయాత్ర



యలమంచిలి,అక్టోబర్ 12, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు నియోజవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరావు ఆదేశాలతో చంద్రబాబు నాయుడుపై పెట్టిన కేసులు నిరసనగా ఆయన కడిగిన ముత్యంలా బయటకు రావాలని మాజీఎంపీపీ, అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరు విజయరామరాజు పురుషోత్తపురం గ్రామం నుండి పోతిరెడ్డిపాలెం రుక్మిణిపురం గ్రామాల మీదుగా రేగుపాలెం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవాలయాలను దర్శించుకుని పూజలు చేసి చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులను ప్రజలకు వివరించడం జరిగినది. ఇత్తంశెట్టి వెంకటరమణ ఎక్స్ సర్పంచ్ ఇత్తం శెట్టి రాము రుక్మిణి పురం గ్రామం నుండి కాళ్ళ సత్యనారాయణ ఎక్స్ సర్పంచ్ కాళ్ళ సన్యాసిరావు కాళ్ళ సీతారాం కాళ్ళ వెంకటరమణ కెవికె కాళ్ళ సన్నిబాబు ఎక్స్ పాల ప్రెసిడెంట్ సత్యనారాయణ పాల ప్రెసిడెంట్ కాళ్ళ రాజునాయుడు రుత్తల శ్రీనివాస్ ఎక్స్ సర్పంచ్ రేగుపాలెం గ్రామం నుండి రాజాసకోం దబాలు రాజాన సోమినాయుడు రాజాన రమణబాబు మల్లిపేట సత్తిబాబు మల్లిపేటి మహాలక్ష్మ నాయుడు కొల్లి సత్యనారాయణ ఎక్స్ సర్పంచ్ రాజా నారాయణమ్మ ఎక్స్ జెడ్పీటీసి పులపర్తి నుండి కర్రం వెంకటేష్ పురుషోత్తపురం నుంచి బంగారు దేవుడు పివిఆర్ పేట టిడిపి యూత్ లీడర్ ఎర్ర చిన్నబాబు ఏటి కొప్పాక ఎక్స్ ఎంపీటీసి ఈఓ రామకృష్ణ జనసేన నాయకులు సోమినాయుడు అనపర్తి రాజు మల్లి పాటి చిన్నా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొని పాదయాత్ర విజయవంతం చేశారు.

## నా మట్టి నా దేశం కార్యక్రమం

యలమంచిలి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బోదుపు గోవిందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలమంచిలి మండలంలో గల గ్రామాల నుండి సేకరించిన నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో మట్టిని సేకరించి వాటిని రెండు పెద్ద కుండీల్లో వేసి ఎక్కడ నుండి ఢిల్లీకి పంపిస్తామని తెలిపారు స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధుల గుర్తింపుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యలమంచిలి మండలంలోని గల సర్పంచులు యలమంచిలి మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న పెదబయలు జడ్పీటీసీ కూడ బొంజుబాబు



పెదబయలు, అక్టోబర్ 12, ప్రభాతవార్త

పెదబయలు మండలం పెడకొండపల్లి పంచాయితీకి చెందిన కొత్తపోయిపాలి గ్రామానికి చెందిన కొర్రా శాంతి వైఫ్ ఆఫ్ మాలేశ్వరావు అనే ఆమెకు రక్తహీనతతో బాధపడుతున్న సంగతి తెలుసుకొని తక్షణమే పెదబయలు జడ్పీటీసీ కూడ బొంజు బాబు ఆమెకు తక్షణమే రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పెదబయలు మాజీ ఎంపీటీసీ శాలంగి ఉమామహేశ్వరావు పెడకొండపల్లి ఎంపీటీసీ పాంగి. అప్పారావు నాయకులు శెటి రవీంద్ర కొర్రా జీవన్ కూడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబుతో నేను చెవులలో పూలు పెట్టుకొని టిడిపి నిరసన

పాడేరు,అక్టోబర్12,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆధ్వర్యంలో పాడేరు మండలం వంజంగి గ్రామ పంచాయతీ దొడ్డిపల్లి గ్రామంలో నేను సైతం బాబు అక్రమ అరెస్టును బాబుతో నేను కరపత్రాలు అందజేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు మత్స్యరాస మణి కుమారి, మాజీ జెడ్పీ వైస్ పర్సన్ వంజంగి కాంతమ్మ, టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయ రాణి, మాజీ సర్పంచ్ కాడెలా రంగమ్మ కాడెలా బాబురావునాయుడు మురళి, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే !!

### విద్యార్థులకు అవగాహన కల్పించించిన డా.సౌమ్య కమాండెంట్ సురేష్



మోతుగూడెం, అక్టోబర్12, ప్రభాతవార్త

ఆరోగ్యమే మహా భాగ్యం.. ప్రతి మనిషి ఆరోగ్యంగా వున్నప్పుడే ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కో వచ్చు అలా వుండాలి అంటే మనం మానసికంగా శారిరకంగా వ్యాయామం ఆహారం పరిసరాల శుభ్రత ల పట్లు శ్రద్ద వహించాలి. ప్రతి ఒక్కరు చదువుల పట్ల శ్రద్ద వహించి విజ్ఞాన వంతులుగా ఎదగాలని అన్నారు. సీలేరు సీఆర్పీఎప్ బి.యన్ 42 బెటాలియన్ కమాండెంట్ పి.సిరేష్, ప్రభుత్వ వైద్యాధికారి కె.సౌమ్యా విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీలేరు ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల (జిటిడబ్ల్యూఎస్) బాలికల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో బాలికలకు డెంగు మలేరియా చికెన్ గున్యా మెదడు వాపు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పట్ల, వ్యక్తి గత శుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించడం ఆరోగ్యంపై అవగాహన, ముఖ్యముగా ఆడపిల్లలు ఏ ఒక్కరిపై ఆధార పడకుండా ఎవ్వరికీ వారు స్వతంత్రంగా ఆదర్శ ప్రాయంగా జీవించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీలేరు సిఆర్పిఎప్ సి.42 బి.ఎన్ సిబ్బంది అధికారులు సీలేరు ప్రాధమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది హెల్త్ సూపర్‌వైజర్ ఎన్.త్రినాథ్, ప్రధాన ఉధ్యాయురాలు దేవమణి వార్డెన్ పసుపులేటి శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్‌కు సన్మానం

హుకుంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి అనకాపల్లి జిల్లా కే.కోటపాడు మండలంలో బదిలీపై వెల్తున్న పి.అరుణ దేవికు ఎంపిపి కూడా రాజుబాబు, ఎంపిడీవో వెంకటరావు పుష్పగుచ్చం అందించి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో ఎంపిపి మాట్లాడుతు ఎంపిడీవో కార్యలయంలో ఆమే విధుల నిర్వహణలో ఎంతో క్రమశిక్షణతో అంకితభావంతో అంకితభావంతో పని చేసేవారని, అమే సేవలపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఈఆర్డి పాల్గొన్నారు.

## అధిష్టానం ఆదేశిస్తే అరకు వైసిపి అభ్యర్థిగా పోటీకి సిద్ధం : నైని సత్తిబాబు

హుకుంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త



వైసీపీ అధిష్టానం ఆదేశిస్తే అరకు వైసిపి అభ్యర్థిగా పోటీకి సిద్ధంగా ఉన్నానని నైని సత్తిబాబు తెలిపారు. గురువారం విలేకరి సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుకుంపేట మండల సీనియర్ నాయకులుగా గుర్తింపు పొంది ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా పార్టీ సేవలందిస్తూ వైసిపి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ రాజకీయ ప్రముఖులతో సంబంధాలు కలిగి గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ పరిధి సమస్యలపై అవగాహన కలిగి ప్రజల్లో తనదైన శైలిలో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తిగా అందరితో పరిచయాలు కలిగి గతంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో తన భార్యను బాకురు ఎంపీటీసీగా గెలిపించానాని ఆయన చెప్పారు. నియోజక వర్గంలో గల 135 పంచాయతీలలో గల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, యువకులు, మహిళలును, జగన్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశిస్తే రాబోయే ఎన్నికలలో అరకు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా అవకాశం వస్తే తప్పక పోటీ చేస్తానని చెప్పారు. దీనివల్ల ప్రజలను మరింతంగా చేరువై సేవ చేసుకునే భాగ్యం కలుగుతుందని పేర్కొన్నారు. పోటీ చేయడానికి అవకాశం ఉంటుందా.. లేదా అనేది పార్టీ నిర్ణయం అని తెలిపారు. తన సామర్థ్యం సరిపోతుందని పార్టీ గుర్తించి అవకాశం ఇస్తే పోటీ చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు.

## భూమి పట్టాలకు సర్వే నెంబర్లు ఆన్‌లైన్లో కల్పించాలని ఫిర్యాదు



హుకుంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

కొట్నాపల్లి గ్రామపంచాయితీలో గలలో పొలం, సాలెప్ గొంది గ్రామంలో భూమి పట్టాలు ఉండి సర్వే నెంబర్లు ఆన్లైన్‌లో కన్పించడం లేదని స్థానిక తహశీల్దార్ రాజ్యలక్ష్మికి ఫిర్యాదు చేసామని ఎంపిటీసీ సంబే బాలకృష్ణ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ భూమి ఉండి కూడా సర్వే నెంబర్లు కనిపించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా, పంటల బీమా వంటి ప్రభుత్వం పథకాలకు రైతులు లబ్ధిదారులు పొందలేకపోతున్నారన్నారు. ఈస్థానిక తహశీల్దార్ వారికి ఫిర్యాదు చేశామని త్వరిత గతిన దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలని లేకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని కోరారు. టీడీపీ ఎస్.టీ.సెల్ అధికారి ప్రతి నిధి పట్టిబోయిని శంకర్ నాయుడు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం

పెదబయలు, అక్టోబర్ 12, ప్రభాతవార్త



పెదబయలు మండలం కుంతుర్ల పంచాయతీలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా స్థానిక జిల్లా పరిషత్ ప్రాధేసిక సభ్యులు కె.బొంజుబాబు ప్రారంభించారు కుంతుర్ల పంచాయతీ పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మెల్ 185 ఫీమెల్ 265 మంది రిపరాలు చేసినవారు 32 మందిగా ఎంపీడీఓ ఎల్.పూర్ణయ్య తెలిపారు. ఈకార్యక్రమం నిర్ధేశించి జిల్లా పరిషత్ సభ్యులు బొంజుబాబు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గడచినా 20 దినములలో ప్రత్యేకమైనటువంటి సర్వే నిర్వహించి సదరు సర్వేలో స్థానిక ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది గ్రామ వాలంటీర్లు ఇచ్చిన సమాచారం మేరకు వైద్యసేవలు కెంపులు నిర్వహించి వున్నంత వైద్యాధికారు లను రప్పించి మెరుగైన వైద్యాసేవలు అందించనున్నరన్నారు. ఎవరైనా అనారోగ్యంతో ఉంటే సదరు పేసెంట్‌ని వైద్యశిబిరానికి తరలించి సేవలు వినియోగించు కోవాలన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అవసరమైతే కార్పొరేట్ వైద్యాసేవలు అందించనున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ సల్లంగి ఉమా మహేశ్వర్‌రావు ప్రత్యేక వైద్యాధికారులు నిఖిల్ కిరణ్‌కుమార్ మండల విద్యాశాఖధి కారి పుష్ప డేవిడ్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్స్ సింహాచలం స్థానిక సర్పంచ్ వి.కాసులమ్మ ఎంపీటీసీ జ్యోతి పంచాయతీ కార్యదర్శి మనోజ్ సచివాలయం సిబ్బంది పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

నర్సీపట్నం,అక్టోబర్ 12, ప్రభాతవార్త



నర్సీపట్నం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత క్యాన్సర్ వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. విశాఖపట్నం క్యాన్సర్ ఆసుపత్రికి చెందిన వైద్యులు మహిళలకు రొమ్ము క్యాన్సర్, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెలగా నారాయణరావు, దేవత శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

## సమస్యలపై ముఖ్యమంత్రికి ఉత్తరాలు



నర్సీపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

విద్యాశాఖ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు తమ ఉద్యోగులను రెగ్యులర్ చేసి, జీతాలు పెంచాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డికి నర్సీపట్నం మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు ఉత్తరాలు పంపించారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఉత్తరాలలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పూడి వెంకట్రావు, పట్నాల సతీష్, ఎన్.రమేశ్, ఎం.లోకేష్, బి.భవాని, దారలక్ష్మి, రామలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష.. సద్వినియోగం చేసుకోవాలి

గొలుగొండ, అక్టోబర్ 12, ప్రభాతవార్త



మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా గ్రామాల్లోనే వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తుందని ఎంపీపీ గజ్జల మణికుమారి అన్నారు. కొత్త మల్లం పేటలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఆమె పాల్గొని ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉచితంగా అన్ని రకాల వైద్య సేవలు అందిస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్లు మధుసూదన్ రావు, ధనుంజతో పాటు మరికొంతమంది ప్రత్యేక వైద్య నిపుణులు ద్వారా ఈ మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఇప్పటికే పంచాయతీ గ్రామాల్లో ఆరోగ్యశాఖ సిబ్బంది సర్వే నిర్వహించి వారు కేటాయించిన టోకెన్ ద్వారా ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేశారు. అలాగే మెరుగైన వైద్య సేవలు కావలసిన వారికి అందుకు అనువైన వైద్య పరీక్షలు వైద్యం అందించే ఆసుపత్రులను సూచించారు. సర్పంచ్ పోలిరెడ్డి రాజబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, యూత్ అధ్యక్షుడు రామకృష్ణ నాయుడు, బొడ్డు ఎర్నాయుడు, చిన్న య్య పాలెం సర్పంచ్ సింగంపల్లి నాయుడు, ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, పిఓపిఆర్డి రఘురాం, సచివాలయ కార్యదర్శి శ్రీను, సిబ్బంది, ఆరోగ్యశాఖ సహాయ సిబ్బంది ప్రజలు పాల్గొనగా, అంగన్వాడి సూపర్వైజర్, సిబ్బంది ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు.

## తోటగరువు పాఠశాలకు వంట పాత్రలు అందించిన మేయర్

ఆరిలోవ, అక్టోబర్ 12, ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద విద్యార్థులకు మంచి విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నారని నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక 10వ వార్డు తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన వంట పాత్రను అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేద విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులుగా చేయడంతో పాటు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా తోటగరువు పాఠశాలకు ఆహారం వండేందుకు వంట పాత్రలను సమకూర్చడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పించిన ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఉన్నత స్థితికి ఎదగాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న బౌద్ధ ధమ్మచక్ర మహోత్సవం



జగదాంబ, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఈనెల 14న నిర్వహించనున్న 67వ ధమ్మచక్ర మహోత్సవాన్ని యప్రదం చేయాలని అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్ష,కార్యదర్శులు బొడ్డుకళ్యాణరావు, జెవి.ప్రభాకర్‌రావు కోరారు. గురువారం అంబేద్కర్ భవన్లోజరిగిన విలేకరుల సమావేశంలో వారు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 1956 అక్టోబర్ 14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లక్షలాది మందితోబౌద్ధాన్ని స్వీకరించారు. అన్నారు. టి నుంచి ప్రతి ఏటా ధమ్మచక్రమహోత్స వాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహోత్స వానికి నిష్ణాతులైన బౌద్ధులు, ప్రముఖ ఉపాసకుఉ పాల్గొంటారన్నారు. సమతా, మమత, మానవతతో నడుచుకోవాలని బౌద్ధం భోధిస్తుందన్నారు. బౌద్ధ ధర్మ భారతీయ సంస్కృతికి నిదర్శనం అన్నారు. నమానవాళి మనుగడకుఉపయోగపడాలని బౌద్ధం భోధిస్తుందన్నారు. బౌద్ధం కేవలం దళితులకుచెందింది కాదని, దేశ ప్రజలంతా ఆచరించాఇ్సన స్వేచ్ఛ మార్గం అన్నారు. అన్ని లాలు, జాతుల, మతాలు చెందినవారు బౌద్ధధమ్మ ఆచరించే విధంగా స్తున్నప్రయత్నమే ధర్మచక్రం మహోత్స వం అని తెలిపారు. మతం వనిషి మనుగడకు ఉపయోగపడాలన్నారు. ఎం.మల్లయ్యరాజు, బి.గౌతం, ఆర్.సరస్వతి పాల్గొన్నారు.

## 14న మానవహక్కుల అవగాహన సదస్సు

విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త:




విశాఖ మానవహక్కులు కాపాడటం అనేది ఒక్క యజ్ఞంలాంటిందని దీనిని పరిరక్షించేందుకు తమ వంతు బాధ్యతగా పనిచేస్తున్నామని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యాం ప్రసాద్ అన్నారు. గురువారం విశాఖ రామనగర్‌లో ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన నగరంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మానవహక్కుల పరిరక్షణ ఇతర అంశాలపై ప్రత్యేక అవగాహన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానవా హక్కులను గ్రామ స్థాయి నుంచి తెలియచేయాలని ఉద్ధేశ్యంతో పాటు బాధితులకు తగిన న్యాయం చేసేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు పలు ప్రాంతాల నుంచి రిటైర్డ్ పోలీసు ఉద్యోగులు ప్రభుత్వ అధికారుతలు, న్యాయవాదులు వైద్యులు మీడియా మిత్రులు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సులో మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు అందరూ పాల్గొని కౌన్సిల్ సభ్యులు అందరూ పాల్గొని సదస్సులో మానవ హక్కుల పరిరక్షణకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వివిఎన్ మూర్తి, ఎస్వీ రమణ, గుండు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గీతం వర్సిటీ భాగస్వామ్యంతో ఫైజర్ అటానమస్ టీమ్స్



విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త:

ఫైజర్ హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వైజాగ్‌లోని గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ గీతం విశ్వవిద్యాలయంతో కలిసి 103 మంది విద్యార్థినులును తన మూడవ ఫైజర్ అటానమస్ టీమ్ ప్రోగ్రామ్ బృందంలో చేర్చుకుంది ఫైజర్ అటానమస్ టీమ్ అనేది విద్యార్థినులకు మాత్రమే బ్యాచిలర్ ఆఫ్ కెమిస్ట్రీ డిగ్రీని అందించే కార్యక్రమం ఇది మైక్రోబయాలజీపై దృష్టి సారిస్తూనే అదే సమయంలో పరిశ్రమలలోని వివిధ విధుల్లో ప్రయోగాత్మక అనుభవాన్ని పొందేందుకు వారికి అవకాశం కల్పిస్తూ వారి అధ్యయనాలను తోడ్పాటు ఇస్తుంది. పార్మ హెల్_త్‌కేర్ సెక్టార్ లో కెరీర్ కోసం మహిళా విద్యార్థినులు భవిష్యత్తుకు సిద్దంగా ఉండేలా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం ఫైజర్‌లో ఉపాధ్యక్షుడు ఫైజర్ గ్లోబల్ సప్లై సైట్ లీడ్ మురళీధర్ శర్మ మాట్లాడుతూ ఫైజర్ అటానమస్ టీమ్స్ ప్రోగ్రాం అనేది ఇండస్ట్రీ చేసిన 3బ్యాచ్‌లలో భవిష్యత్తులో పనిచేసి నిపుణుల కోసం ఉత్తమమైనది అత్యంత ప్రాధాన్యమైన అభా ్యస అనుభవాలను రూపొందించేందుకు ప్రయత్నించే ఒక సాధికారత కార్యక్రమం ఇందులో పాల్గొనేవారు తమ బ్యాచినల్ డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న సమయంలోనే ఫార్మా తయారీకి సంబంధించి అన్ని విభాగాలలో మూడేళ్ల అనుభవాన్ని పొందేందుకు అవకాశం ఉంటుంది ఫైజర్ అటామనమస్ టీమ్ (పిఏటి) కార్యక్రమం 2022 లో 47మంది విద్యార్థులతో ప్రారంభమైంది అది 2023లో అదనంగా 120మంది విద్యార్థలకు విస్తరిం చింది నేడు మరో 103 మంది విద్యార్థులు పరిశ్రమ నిర్వహించే విద్యా కార్యక్రమంలో చేరారు. దీని గురించి ఫైజర్ గ్లోబల్ సప్లై ఇండియా డైరెక్టర్ పీపుల్ రవికిరణ్ తీగల మాట్లాడుతూ గత రెండు బ్యాచ్‌లలో ఆధునిక పని సెట్టింగ్‌లో బహుళ నైపుణ్యాలను పొందే అవకాశాన్ని ఫైజర్ అటామనమస్ టీమ్ ప్రోగ్రామ్ విద్యార్థులకు ఎలా అందించిందో మేము చూశాము రోగనిర్దారణ అధ్యయనం నాలుగు దశల ఎంపిక ప్రక్రియ శిక్షణ మరియు ఎందుకున్న విద్యార్థులను సమగ్ర పద్దతిలో అభివృద్ధి చేయడంతో సహా ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాప్పుడు శాస్త్రీయ విధానాన్ని అవలంబించడంతో పాటు కోర్సు పరిశ్రమ ప్రమాణానికి సరిపోయేలా చూసేందుకు ఫైజర్ కోర్సును అప్‌డేట్ చేస్తూనే కార్యక్రమాన్ని మరింత బలపరుస్తుంది అని వివరించారు. ఫైజర్ ఇక్కడి విద్యార్థునులకు ఆదరణానత్మక జ్ఞానాన్ని అందిస్తూ శ్రామికశక్తిలో వారిని ఏకీకృతం చేసేందుకు ఈ అవకాశాన్ని కల్పిస్తోంది మా విద్యార్థినులు ఈ రంగంలోని నిపుణులు నుంచి నేర్చుకుని ఎదిగేందుకు అలాగే సైన్స్ రంగంలో తమను తాము విద్యా పరంగా అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుంది అని గీతంలో డీన్ స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ పేర్కొన్నారు అడబిడ్డకు చదువులో తోడ్పాటు అందించేందుకు ముందుకు వచ్చినం దుకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు అని గీతంలో నూతన ప్రొ వీసీ ప్రొఫెసర్ బి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ఆల్ ఇండియా ఆప్తల్మలోజికల్ సొసైటీ మిడ్ టార్మ్ కాన్ఫరెన్స్ దోహదం

### -ఏపీ ఆప్తాల్మిక్ సొసైటీ ప్రతినిధులు వెల్లడి

విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త



నేత్ర విధానంలో అత్యాధునిక పోకడలను నేటి తరం నేత్ర వైద్యులు వైద్య విద్యార్థులకు చేరువచేసేం దుకు ఆల్ ఇండియా ఆప్తల్మలోజికల్ సొసైటీ మిడ టార్మ్ కాన్ఫరెన్స్ ఎంతగానో దోహదపడుతుందని ఆంధ్రప్రదేశ్ ఆప్తాల్మిక్ సొసైటీ ప్రతినిధులు డాక్టర్ నమత్రా శర్మ, డాక్టర్ మనోజ్ మాధుర్ డాక్టర్ జి ఆర్ రెడ్డి డాక్టర ఉద్దరాజు మధు, డాక్టర్ ఎ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిఎం పాలెం వైజాగ్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈనెల 13నుంచి 15వరకు వైజాగ్ కన్వెన్షన్ హాల్ లో జరగనున్న సెకండ్ ఎఐఓసి మిడ్ టార్మ్ కాన్ఫరెన్స్ వివరాలను వెల్లడించారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈసదస్సులో 18వందల మది నేత్ర వైద్య నిపుణులు పాల్గొంటున్నాట్టు తెలిపారు నేత్ర వైద్యంలో అత్యాధునిక సాంకేతికతతో పాటు ఆధునిక నే త్ర వైద్య విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నాఉ. నేత్ర వైద్య విద్యార్థులకు అవగాహనతో పాటు వారికి కావలసిన సహాయ సహకారాలు తమ సొసైటీ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు ఈసదస్సుకి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఎ మల్లికార్జున ఇతర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈకాన్ఫరెన్స్ లో నేత్ర వైద్యులకు నేత్ర విద్యా విద్యార్థుకు అవసరమైన వివిధ ఫార్మా కంపెనీల నేత్ర వైద్యసంబంధిత అత్యాధునిక యంత్రాల ఎక్స్‌పో నిర్వహించడం జరుగుతువందన్నారు.

## ప్రజల సంరక్షణ కోసం ఆరోగ్య సురక్ష : ఎమ్మెల్యే



శృంగవరపుకోట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ప్రజల సంరక్షణ కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మండలంలోని సీతంపేట గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి పాల్గొని ముందుగా ఆరోగ్య శిబిరాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనేది సీఎం జగన్ ఆశయమని అందువల్ల భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత ఏడాది గ్రామానిక చెందిన కొర్రయి హేమంత్ విద్యుత్ షాక్ గురై మృతి చెందిన సంఘటనకు సంబందించి ఈ మేరకు అతని తల్లి కొర్రయి లక్ష్మికు సీఎం రిలీఫ్ ఫండ్ కింద లక్ష రూపాయల చెక్‌ను ఎమ్మెల్యే కడుబండి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోక్ డైరెక్టర వాకాడ రాంబాబు, వైస్ఎంపిపి పి.వెంకట రమణ, వైస్ సర్పంచ్ ఎం.కుమార్, పోతనాపల్లి సర్పంచ్ కె.వెంకటరావు, తలారి సర్పంచ్ అనంత్, ఎంపిటిసి నాగలోఇ్మ, వైసిపి నేతలు జగదీష్, నాగరాజు, గోవింద్, విశ్వనాథం, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ శేషుబాబు, ఈఓ కన్నబాబు వైద్యాధికారులు, సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో నెం. 2015పై కోర్టుకు వెళతాం : తెలుగు శక్తి అధ్యక్షులు బివి రామ్ స్పష్టీకరణ



విజయనగరం అర్బన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త

వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తనపై తప్పుడు కేసులు పెట్టినప్పటికీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు న్యాయస్థానాలపై గౌరవంతో న్యాయ పోరాటం చేస్తున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. కానీ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాత్రం న్యాయస్థానాల ఆదేశాలను దిక్కరిస్తున్నారని ఆరోపించారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ వై.ఎస్.జగనో ్మన్‌రెడ్డి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం 2015 అని పేర్కొన్నారు. కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు పి.అశోక్‌గజపతిరాజును విజయనగరంలో గురువారం ఉదయం ఆయన నివాసంలో బి.వి రామ్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కొనసాగుతున్న పరిణామాలకు అద్దం పట్టే విధంగా ఉన్న పోస్టర్‌ను అశోక్ గజపతిరాజు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామ్ మాట్లాడుతూ విశాఖలో పరిపాలన రాజధాని ప్రస్తావన లేకుండానే అధికారులను విశాఖకు తరలించేందుకు వై.ఎస్.జగన్ ప్రయత్నాలు చేశ్తున్నారన్నారు. రాజధాని ప్రస్తావన లేకుండానే ఉత్తరాంధ్ర అభివృద్ధి పేరుతో వై.ఎస్.జగనో ్మహన్‌రెడ్డి ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని ఆరోపించారు. వై.ఎస్ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జివో నెంబర్ 2015పై తాను న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని బి.వి.రామ్ స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర మంత్రులు బొత్స సత్యనారాయణతో పాటు ఉత్తరాంధ్ర మంత్రులు ద్రోహులని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారం సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారని, తాగునీర, సాగునీరు అందించే సుజల స్రవతి ప్రాజెక్టు పరిస్థితి ఏమిటో చెప్పలేక పోతున్నారన్నారు. విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడెపూడి దొరబాబు, డి.పరమేశ్వరరావు, డి.వి.రమణ, వి.శ్రీనివాస్, జె.రమణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీపై విజిలెన్స్ దర్యాప్తు నిర్వహించాలి



పాచిపెంట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట జగనన్న కాలనీలో అక్రమాలపై విజిలెన్స్ దర్యాప్తు నిర్వహించాలని పాచిపెంట 3 మండల ప్రాదేశిక సభ్యుడు దండి ఏడుకొండలు డిమాండ్ చేశారు. స్థానిక విలేకర్లతో గురువారం ఆయన మాట్లాడుతూ కులాలు మతాలు రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జగనన్న పక్క ఇల్లు పథకం కింద ఇంటి స్థలం, ఇల్లు మంజూరు చేయుట జరిగిందని అందులో భాగంగా పాచిపెంట పంచాయితీ మండల కేంద్రమైన పాచిపెంట జగనన్న కాలనీ నిర్మాణం కోసం సుమారు ఐదెకరాల స్థలం కొనుగోలు చేసి ప్రతి లబ్ధిదారునికి 1.5 సెంట్ల స్థలాన్ని ఇంటికి కేటాయించి మంజూరు చేయడం జరిగింది. ఈ కాలనీలో ప్రధానంగా స్థానిక నాయకులు కొంతమంది స్వార్థానికి అర్హులకు మొండి చేయి చూపి అర్హులు లేని సంపన్న ులకు, ఇప్పటికే పక్కా ఇళ్లు ఒకటి నుంచి మరి కొన్ని ఇళ్లు ఉన్న వారికి ఆర్థికపరమైన ప్రయోజనాలు లాలూచీకి కక్కుర్తి పడి పథకం లక్ష్యాలు తుంగలోకి తొక్కారు అన్న ఆరోపణలు మేరకు వాస్తవాలను నిగ్గుతేల్చాలని ఉద్దేశంతో ఈ సారి స్థానిక మండల ప్రాదేశిక సభ్యుడిగా వైస్సార్‌సిపి కార్యకర్తగా నిష్పక్ష పాతంగా దర్యాప్తు కోరుతున్నారు. ఏదైతే ప్రభుత్వ ఆశయాలు లక్ష్యాలు భంగం వాటిల్లిందని ఆరోపణలలో నిజా నిజాలు వెలుగు చూస్తాయని విశ్వాసంతో ఉన్నారు. అందువల్ల ప్రభుత్వ అధికారులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి వాస్తవాలు తేల్చేలా చేస్తారని ప్రార్థిస్తూ ఉన్నారు. అలాగే నిజమైన లబ్ధిదారులు కాకుండా బోగస్ లబ్ధిదారులుగ్గపాలు సొంతం చేసుకున్నారన్న ఆరోపణలపై కూడా అధికారులు నిగ్గు తేల్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ప్రతి ఒక్క ఇంటి స్థలం మంజూరైన ఇల్లు పూర్తి పారదర్శకంగా అర్హత కలిగిన వారికే కేటాయించాలని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా కాలనీ ఆవరణలో అక్రమ కట్టడాలు నివారించాలని, ఆరోపణలు కలిగి ఉన్న మేరకు నిజాలు నిగ్గు తేల్చి వాటిని తొలగించాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయాలు, లక్ష్యాలు నూటికి నూరు శాతం పాచిపెంట జగనన్న ఇళ్ల కాలనీలో సుస్పష్టం కావాలని నా ఆకాంక్ష .

## వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడాలి : టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీసాల గీత

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రశ్నించిన వారిపై దాడులే లక్ష్యంగా అరాచక పాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా నగరంలోని దాసన్నపేట రైతుబజారు ఏరియాలో గురువారం జరిగిన కరపత్రాల పంపిణీ పోస్టుకార్డులపై సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా పని చేసి, రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి కంకణం కట్టుకున్న నారా చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు బనాయించారని ఆమె ఆరోపించారు. అక్రమ కేసులపై రెండు తెలుగు రాష్ట్రాల్లో కాకుండా అనేక రాష్ట్రాల్లో తెలుగు ప్రజలు తీవ్ర స్థాయిలో నిరసన తెలియజేస్తూ చంద్రబాబునాయుడుకు మద్దతుగా ప్రదర్శనలు చేస్తున్నారని ఆమె తెలిపారు. ఏదిఏమైనప్పటికీ చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా కేసు నుంచి బయటపడతారని ఆమె అన్నారు. కెల్ల సూరిబాబు, పాలూరి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## సుందర నగరంగా విజయనగరం : నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త

విజయనగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి వెల్లడించారు. నగరంలోని 45,46 డివిజన్లలో వివిధ అభివృద్ధి పనులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ నగరంలో కని వినీ ఎరగని రీతిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కోట్లాది రూపాయల వ్యయంతో ప్రధాన రహదారులను అభివృద్ధి చేయడమే కాకుండా శివారు కాలనీల అభివృద్ధిపై కూడా దృష్టి సారించామన్నారు. ఓవైపు నగర సుందరీకరణ పనులు చేపడుతూనే పెద్దఎత్తున రోడ్లు, కాలువలు తదితర నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నేతృత్వంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. 45వ డివిజన్ కార్పొరేటర్ తాళ్ళపూడి సంతోష్‌కుమారి మాట్లాడుతూ తమ ఎన్నో ఏళ్ళుగా నీటి కష్టాలు ఎదుర్కొంటున్న తమ కాలనీ వాసులు దాహార్తిని తీర్చేందుకు మూడు కోట్ల వ్యయంతో వాటర్‌ట్యాంకు నిర్మాణానికి డిప్యూటీ స్పీకర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఒకవైపు మౌళిక సదుపాయాలను కల్పిస్తూనే మరోవైపు ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ బొద్దూరు గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ వైద్యం



దత్తిరాజేరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు అన్నారు. టి.భూర్జువలస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ వైద్యులతో ఆరోగ్య తనిఖీలు నిర్వహించి ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడమే ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. పల్లెల్లో పేద ప్రజలు డబ్బులు లేక జబ్బులు బాగు చేసుకోలేని నిరుపేదలకు ఆరోగ్య సురక్షత ద్వారా మెరుగైన వైద్యం అందించాలని ఆలోచనతో ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి జగన్ మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి జబ్బుకు మెరుగైన వైద్యులను తెప్పించి ఆరోగ్య తనిఖీలు న్విహించి అవసరమైన వారిని కార్పొరేట్ ఆసుపత్రికి తరలిస్తున్నారని ఆయన అన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షమ్ర పథకాలను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు ఓట్ల ద్వారా రుణం తీర్చుకోవాలని ఆయన కోరారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పల నాయుడు, మిత్తిరెడ్డి రమేష్, వైద్యులు ఆనంద్‌కుమార్, సంతోష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

సీతంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఐటిడిఏ పరిధిలోని పాతపట్నం,సారవకోట ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు సంబంధించి ఇంటర్వ్యూలను నిర్వహించారు.గురువారం స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో ఐటిడిఏ పీవో కల్పనకుమారి ఆధ్వర్యంలో పారదర్శకంగా ఇంటర్వ్యూల ప్రక్రియను పూర్తిచేసారు.పాతపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 8,సారవకోట ప్రాజెక్ట్ పరిధిలో 1ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఉద్యోగాలకు మొత్తంగా 23 ధరఖాస్తులు వచ్చాయన్నారు.అర్హులైన ఈ 23మందికి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు పీవో తెలిపారు.ఈ ఇంటర్వ్యూల్లో పీవోతో పాటు శ్రీకాకుళం పీడి బి శాంతి,టెక్కలి డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ప్రసాదరావు,పాతపట్నం సీడిపీవో విమలారాణి,అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను పరిశీలించిన ఎమ్మెల్యే



లక్కవరపుకోట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని జమ్మాదేవిపేట సచివాలయం పరిధిలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్యం సురక్ష క్యాంప్‌లో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించారు. అందుబాటులో ఉన్న బిపి, సుగర్, మలేరియా, డెంగ్యూ ఇలా పలు రకాల రక్త పరీక్షలు చేసుకోమని రోగులకు సూచించారు. ఎమ్మెల్యే స్వయంగా రక్త పరీక్షలు చేయించుకున్నారు. సురక్ష క్యాంపులో పాల్గొన్న వైద్యుల్ని సిబ్బందిని కలిసి ఇప్పటివరకు ఎంతమందికి పరీక్షలు చేశారని అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా విశ్రాంతి లేకుండా శ్రమిస్తున్న వైద్య సిబ్బందిని ఆయన మనస్పూర్తిగా అభినందించారు. అక్కడున్న కొంత మంది వృద్ధులను కలిసి ఆరోగ్య సురక్ష ద్వారా ఏర్పాటు చేయబడిన అన్ని రక్త పరీక్షలు గురించి వాళ్ళకి వివరించి చెప్పారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గేదెల శ్రీనివారావు, జడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, వైస్ ఎంపిపి అవాల శ్యామల, వైఎస్సార్‌సిపి బెహరా వరహాలు బాలు, నాయకులు బెహరా సంతోష్‌కిరణ్, మొయ్యి దేముడు, దాసరి అప్పారావు, పెదిరెడ్ల వెంకటేష్, సంతపేట ఎంపిటిసి జగ్గన్నదొర, కార్యకర్తలు, వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష హెూదా కోల్పోతావు : మాజీ ఎమ్మెల్యే



శృంగవరపుకోట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వ వైఫల్యం అవినీతి ఆరాచక పాలనకు స్వస్తి పలికే సమయం అసన్నమైందని ఆఖరుకు ప్రతిపక్ష హోదా కూడా కోల్పోతుందని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ గురువారం ఎస్.కోటలోని 4,5 వార్డులలో ఇంటింటికి వెళ్ళి వైసిపి ప్రభుత్వ దుష్ట పరిపాలన ఏ విధంగా ఉందో తెలియజేసేందుకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ జగన్ ప్రజలను వేడుకుని అధికారంలో వచ్చిన నాలుగేళ్ళలో రాష్ట్రాన్ని నట్టేట అప్పుల్లో ముంచేశాడని ఆమె ఆరోపించారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. చంద్రబాబు జైల్లో నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు, మాజీ వైస్ ఎంపిపి రమణాజీ, నాయకులు, మల్లేశ్వరరావు, కాపుగంటి వాసు, పెదగాడ రాజు, తెలుగు యువత అధ్యక్షుడు వాకాడ బాబు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బంగారమ్మ కాలనీలో బాబుతో నేను కార్యక్రమం



సాలూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త

సాలూరు పట్టణ 14వ వార్డు బంగారమ్మ కాలనీలో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ బాబుతో నేను అనే కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయం అక్కడకు చేరుకున్న సంధ్యారాణికి కాలనీ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. సంధ్యారాణి అక్కడ ఉన్న ఆలయంలో ఆంజనేస్వామి, బంగారమ్మ తల్లిని దర్శించుకుని చంద్రబాబు ఆరోగ్యంగా బయటకు రావాలని కోరుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉనన ప్రతీ ఇంటి వద్దకు వెళ్ళి చంద్రబాబు అక్రమ అరెస్టును ఏ విధంగా వైసిపి ప్రభుత్వ కుట్ర చేసిందో తెలియజేసే కరపత్రాలను స్థానికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, అల్లు అప్పయ్యమ్మ, శ్రీరాములు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిశోర్‌దేవ్‌ను పరామర్శించిన విజయరామరాజు



కురుపాం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఇటీవల చెన్నైలో ఆకస్మాత్తుగా గుండెపోటుతో మాజీ కేంద్రమంత్రి వైరిచర్ల కిశోర్ చంద్రదేవ్ సోదరి కుసుమాంజలీ దేవి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు గురువారం కురుపాంలో కిశోర్‌దేవ్ కోటకు వచ్చి పరామర్శించారు. కిశోర్‌దేవ్ యోగక్షేమాలు విజయరామరాజు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు కురుపాం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి, కురుపాం గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కోమరాడ, గరుగుబిల్లి మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆర్థిక, రాజకీయ స్థితిగతులను మార్చే బీసీ



విజయనగరం అర్బన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త

బీసీ కుల గణనను ప్రజల్లోకి తీసుకెళ్తాం డిసిసి అధ్యక్షుడు రమేష్‌కుమార్ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు గురువారం విజయనగరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 9వ తేదీ డిల్లీల్లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశం జరిగిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సమావేశం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆధ్వర యంలో జరిగిన ప్రియతమ నేత రాహుల్ గాంధీ బీసీ కుల గణన ద్వారా సమాజంలోని అనిన కులాలకు, ముఖ్యం గా బి.సి, ఎస్.టి, ఎస్.టి మైనారిటీ వర్గాలకు రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా ఎంతో లాభం చేకూరుతుందన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే కుల ఆదారిత జనగణన కావాలని డిమాండ్ చేయడమే కాకుండా, కాంగ్రెస్ అధికారంలోకి ఉన్న రాష్ట్రాల్లో కుల అధిరిత జనగణనకు శ్రీకారం చుట్టిందని దానికి అనుగుణంగా కార్యాచరణ కూడా ప్రారంభించిందని రమేష్ కుమార్ తెలియజేశారు. ఈ నిర్ణయాన్ని జిల్లాలో గ్రామస్థాయి వరకు ప్రజలకు తెలిసిలా కార్యక్రమాలు చేపడతామని జిల్లా అధ్యక్షుడు సరగడ రమేష్ కుమార్ తెలిపారు. బడుగు, బలహీనవర్గాల ఆర్థిక, రాజకీయ స్థితి గతులను మార్చే బీసీ కులగణను ఆంధ్ర ప్రదేశ్‌లో అధికారంలోకి ఉన్న వైసిపి ప్రభుత్వం కూడా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేశారు.నగర అధ్యక్షులు సుంకర సతీష్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సర్వేకి సహకరించడం... ఆక్రమణదారులు హక్కులేదు



గరుగుబిల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండలంలో గొట్టివలస రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 279 గల భూమిని అటవీశాఖకు కేటాయించిన విషయం విదితమే. అందుకు రైతులు వ్యతిరేకించడం జరిగింది. ఈ అంశంపై గురువారం రైతులతో ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్డీఓ హేమలత రైతుల సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రభుత్వ చర్యలు చేపడుతుననట్టు తెలిపారు. బాదిత రైతులు ఆదివారం లోపు అటవీశాఖకు కేటాయించినటువంటి భూమిపై సర్వేపై డిపార్ట్‌మెంటు ఫారెస్టు డిపార్ట్‌మెంటు, రెవెన్యూ డిపార్ట్‌మెంటు, హార్టికల్చర్ డిపార్ట్‌మెంటు వారు అందుబాటులో ఉంటారని అందుకు రైతులు తమ భూమిని చూపించే సర్వే చేయించుకోవాలని సర్వే అన్నది చేయించకపోయినట్లయితే ఈ అటవీశాఖకు సంబంధించి నటువంటి భూములపై ఎలాంటి రైతులు లేరని చెప్పి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రమణదారులు ఎవరైనా ఉన్నట్లయితే తప్పకుండా అక్రమణ చేసినటువంటి పెట్టుకోవాలని తెలిపారు. ఒకవేళ ఆక్రమణ చేసిన భూమిపై మొక్కలు నాటినట్లయితే వాటిని తొలగించుకున్న తరలించి పోవాలని అన్నారు.

**చట్టాన్ని అతిక్రమిస్తే శిక్ష తప్పదు...**

ఈ కొండపై ఏర్పాటు చేసుకున్న క్రైస్తవులు ఎవరి మనోభావాలను దెబ్బతీసి విధంగా ఎవరైనా చర్యలు చేపడితే వారిపై తప్పకుండా కఠినమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ కె.వి కృష్ణారావు అన్నారు. మతపరంగా ఏర్పాటు చేసుకున్నటువంటి విగ్రహాలను ఆదివారం లోపు తీసివేయాలని తెలిపారు. అందుకు రెవెన్యూ డిపార్ట్‌మెంటు సహకరించాలని సిఐసిహెచ్ ప్రసాద్ అన్నారు. మత సంబంధమైన ఏర్పాట్లు చేసుకోవాలనుకుంటే ప్రభుత్వం నుంచి కొనుగోలు చేసుకుని స్థిరంగా ఏర్పాటు చేసుకోవాలని ఆర్డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.సిహెచ్.ప్రసాద్, ఎస్.ఐ ఎం.రాజేష్ తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పాలన జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యం : ఎమ్మెల్యే అప్పలనర్సయ్య

గజపతినగరం, అక్టోబర్ 12, ప్రభాతవార్త



రాష్ట ్రంలో సంక్షేమ పాలన జగన్మోహనరెడ్డితోనే సాధ్యమని ఎంఎల్ఎ బొత్స అప్పలనర్స య్య అన్నారు. మండలంలోని వేమలి గ్రామంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామంలో ఎంఎల్ఎ బొత్స కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహనరెడ్డి వలే సంక్షేమ పాలన గతంలో ఏ ముఖ్యమంత్రి అందించలేదని, ఈ విషయాన్నిప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైసిపికే ఓటు వేయాలని అన్నారు. సంక్షేమ పాలకుడు జగన్మోహనరెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్‌పిటిసి గార తవుడు, ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, మాజీ సర్పంచ్ బయిరెడ్డి శ్రీనివాసరావు ,బెల్లాన త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## పండుగ వాతావరణంలో సామూహిక గృహప్రవేశాలు

### జిల్లా వ్యాప్తంగా 41,499 ఇళ్లు నిర్మాణం పూర్తి -పేదల సొంతింటి కలను సాకారం చేసిన వైఎస్సార్ ప్రభుత్వం



బొబ్బిలి (విజయనగరం), అక్టోబర్ 12, ప్రభాతవార్త

పేదల సొంతింటి కలసాకరామయ్యందని ఎంపి బెల్లాన చంద్రశేఖరరావు అన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గృహప్రవేశాలు పండగవాతావరణంలో జరిగింది. జిల్లావ్యాప్తంగా 41499ఇళ్ళ నిర్మాణం పూర్తికాగా బొబ్బిలి జగనన్న కాలనీలో 361ఇళ్ళులో గురువారం సామూహిక గృహప్రవేశం జిల్లాఅధికార్లు జరిపారు.కాకినాడ జిల్లా సామర్లకోటలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి వైభవంగా నిర్వహించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ నవరత్నాలు కార్యక్రమాలు లో బాగంగా అందరుకు ఇళ్ళు నిర్మాణం ప్రభుత్వం త్వరిత గతిన చేపట్టిందని అన్నారు.జిల్లా వ్యాపంగా 80వేల ఇళ్ళు , స్థలాలు మంజూరి చేయడం జరిందన్నారు.41499 ఇళ్ళు మంజూరి చేసామన్నారు.ఈకాలనీలో విద్యుత్ తాగునీరు,రోడ్లు నిర్మాణం జరుగుతుందని అన్నారు.ఈకార్యక్రంలో జిల్లా వ్యాప్తంగా జరిగిన కార్యక్రం బొబ్బిలి చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు మాట్లాతూఅన్నారు. ఈకార్యక్రమంలో రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు,మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, వైఎస్‌చైర్మన్ చెలికాని మురళీకృష్ణారావు, ఇంటి గోపాలరావు, శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపిపి శంబంగిలక్ష్మి, జెడ్పీటీసి సంకిలిశాతంకుమారి, హౌసింగ్‌డిఎం కృష్ణ మూర్తి, డిఇలు,ఏఇలు , కమీషనర్ ఎస్ శ్రీనివాసరావు, తాహాశీల్దార్ డోల రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి అవార్డుకు బొబ్బిలివీణ



బొబ్బిలి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి అవార్డుకు బొబ్బిలి వీణ నామినేట్ చేయడం తో గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆద్వర్యంలో డిల్లీనుంచి వచ్చిన టీమ్ నేడు వీణా కేంద్రాన్ని పరిశీలించారు. ప్రపంచ ప్రసిద్ధికాంచిన బొబ్బిలి వీణ ఇన్వెస్ట్ ఇండియా వారు చేత నామినేట్ చేసారు. డిల్లీవిభాగానికి చెందిన రాబినెన్,సమిరా తో కూడిన బృందం వచ్చింది.జేసి మయూరి ఆశోక్, సాహిత్ వెంకట్, ట్రేయింగ్ )విటి, పిపి లక్ష్మినారాయణ, ఆర్‌విహెచ్ కృష్ణా, ఎడి, బి వసంతరావు, డి రాజేశ్వరరావు ఎంఆర్ఓ, వీణా కేంద్రం అధ్యక్షుడు ఎస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. బొబ్బిలి వీణ చరిత్రను కళాకారులు వద్ద తెలుసు కొన్నారు. ఎక్కడనుంచి వచ్చింది ఈకళ అనిఅడిగి తెలుసు కొన్నారు.ఇంతవిష్టిత గల వీణ ఇక్కడ ఎలా తయారు చేస్తున్నారని అడిగి తెలుసు కొన్నారు. మాస్థాయి నించి బొబ్బిలి వీణ గొప్పతనం గూర్తి తెలియ జేస్తామని అన్నారు.

## టీడీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిశీలకుడుగా సీనియర్ నేత రవిశేఖర్‌కు పదవి



నెల్లిమర్ల, అక్టోబర్ 12, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌కు పార్టీ అధిష్టానం మంచి గుర్తింపు నిచ్చింది.ఆయనను శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడుగా నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు నుంచి కూడా నేరుగా సమాచారం అందింది. టిడిపి పుట్టిన నుంచి పార్టీకి సేవలు అందిస్తున ్న రవిశేఖర్ గత నాలుగు దశాబ్దాల కాలంలో కార్యకర్త నుంచి జిల్లా స్థాయి నాయకుడిగా ఎన్నో పదవులు నిర్వరి_ంచి పార్టీ నాయకుల వద్ద ప్రధానంగా అధిష్టానం వద్ద మంచి గుర్తింపు పొందారు. జిల్లా తెలుగు విద్యార్థి అధ్యక్షుడుగా, జిల్లా టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడుగా, జిల్లా ఉపాధ్యక్షుడుగా, నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడుగా ఎన్నో పదవులు నిర్వరి_ంచి పార్టీ పటిష్టానికి గుర్తింపు తెచ్చారు. ఆయన సతీమణి సువ్వాడ వనజాక్షి పార్టీ జిల్లా మహిళా అధ్యక్షుడుగా కొనసాగుతుండగా, మేనల్లుడు కడగల ఆనంద్‌కుమార్ మండల కమిటి అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. మండలంలో సువ్వాడ రవిశేఖర్ కుటుంబానికి మంచి పట్టు ఉంది. పార్టీ కేడర్ కూడా ఒకే మాటగా వీరిని అనుసరిస్తారు. రవిశేఖర్‌కు నియోజక వర్గ పరిశీలకుడుగా పదవి రావడంతో మండలంలో పార్ట ీ శ్రేణుల్లో హర్షాతి రేకాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన సీనియారిటీకి, ఆయన సేవలకు మంచి గుర్తింపు లభించినట్లు అయిందని వ్యాఖ్యానిసు_్నారు. ఈ సందర్బంగా రవిశేఖర్ మాట్లాడుతూ తనకు అధిష్టానం ఇచ్చిన పదవితో పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తానని, పదవిని హోదా గా కాకుండా బాధ్యతగా స్వీకరిస్తానని అన్నారు. తనకు పదవి వచ్చేందుకు సిపార్సు చేసిన నాయకులకు,ప్రధానంగా చంద్రబాబునాయుడు, లోకేష్‌బాబుకు, రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. రవి శేఖర్‌ను పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజుతో పాటు నాయకులు అభినందించారు

## పైడితల్లమ్మ ఆశీస్సులు అందరికి అందాలి : రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనాప్రసాద్



నెల్లిమర్ల, అక్టోబర్ 12, ప్రభాతవార్త

విజయనగరం పైడితల్లమ్మ నెల్లిమర్ల నగర పంచాయితీ ప్రజలతో పాటు జిల్లా ప్రజలను చల్లగా ఆశీర్వదించాలని, అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్ అన్నారు. జరజాపుపేటలోని సిరిమాను చెట్టును జనా ప్రసాద్ కుటుంబీకులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. సిరిమాను చెట్టు వద్ద పూజలు చేసి అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర ్భంగా జనా ప్రసాద్ మాట్లాడుతూ పైడితల్లమ్మ కరుణా కటాక్షాలు నగర పంచాయితీ ప్రజలకు లభించడం , చెట్టును ఈ ప్రాంతంలో అమ్మవారు కోరుకోవడం మనందరి అదృష్టమన్నారు. తల్లికి సేవలు చేసేందుకు ప్రతి ఒక్కరికి అవకాశం లభించిందని అన్నారు. ప్రతి ఒక్కరు పైడితల్లిమ్మకు పూజలు చేయాలని సూచించారు. దైవ భక్తితోనే మానసిక ప్రశాంతత లభిసు_ందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనా ప్రసాద్‌తో పాటు వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, 14వ వార్డు కౌన్సిలర్ జనా సంధ్యారాణి, వైసిపి నాయకురాలు జనా రమణమ్మ ,కిక్ బాక్సింగ్ అంతర్జాతీయ కోచ్ కాళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిమాను చెట్టును సందర్శించిన ఆర్‌డిఓ సూర్యకళ



నెల్లిమర్ల, అక్టోబర్ 12, ప్రభాతవార్త

పైడితల్లిమ్మ సిరిమాను చెట్టు తరలింపును పక్కాగా ఏర్పాట్లు చేయాలని విజయనగరం ఆర్‌డిఓ సూర్యకళ సూచిం చారు. జరజాపుపేటలోని సిరిమాను చెట్టును ఆమె గురువారం సాయంత్రం సందర్శించారు. పూజలు జరిపారు, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నగర పంచాయితీ వైస్‌చైర్మన్ సముద్రపు రామారావు, కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ, గ్రామ పెద్దలు తోనూ,రెవెన్యూ అధికారులతోనూ మాట్లాడారు. చెట్టు తరలింపు కార్యక్రమం 15వ తేదీ ఆది వారం నిర్వహిస్తున్న దృష్ట్యా ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. తరలింపు నాడు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై గ్రామస్తులకు, భక్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. తహసీల్దార్ ధర్మరాజు, డిప్యూటీ తహసీల్దార్ డి.శైలజ, విఆర్ఓ వెంకటలక్ష్మి, చెట్టు యజమానులు తుమ్మ వెంకటరమణ, సన్యాసిరావు, అశోక్‌కుమార్, టిడిపి నాయకుడు కాళ్ల రాజశేఖర్ పాల్గొన్నారు

## ప్రజలు చంద్రబాబుకు అండగా నిలవాలి : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ



గజపతినగరం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ప్రజలు చంద్రబాబుకు దన్నుగా నిలవాలని టిడిపి రాష్ట్ర కార్య దర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. మండల కేంద్రం గజపతి నగరంలో గురువారం శివరామకృష్ణ ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం జరిగింది.భాగంగా శివరామకృష్ణ ,పార్ ్ట నాయకులు పలు వీధుల్లోనూ, దుకాణాల వద్ద కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాజకీయ కుట్రతోనే సిఎం జగన్ చంద్రబాబును మానసికంగా వేధిస్తున్నారని, ఈ సమయంలో ప్రజలు చంద్రబాబుకు మద్దతునివ్వాలని సూచించారు.పార్టీ నాయకులు లెంక చిన ్నం నాయుడు, మజ్జి గోవింద్, లెంక సత్యనారాయణ, కర్రి సత్యనారాయణ, లక్ష్ ్మనాయుడు, మిడతాన మహేష్, పార్టీనాయకులు పాల్గొన్నారు

## పాఠశాలను తనిఖీ చేసిన డిఈఓ



మక్కువ, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని మునక్కాయవలస ఆదర్శ పాఠశాలను మక్కువ జిల్లా పరిషత్ ఉననత పాఠశాలను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్‌కుమార్ తనిఖీ చేశారు. ఉపా ధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని ఆయన సూచించారు. సమావేశం అనంతరం విద్యార్థులు తినే మధ్యాహ్న భోజనం పథకంను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం ఏ మెనూ అయితే సూచించిందో తప్పనిసరిగా విద్యార్థులకు అందే విధంగా అందించాలని ఆయన సూచించారు. ఆయనతోపాటు మండల విద్యాశాఖ అధికారులు సత్యనారాయణ, శ్యాం సుందరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రశాంత విశాఖ నగరానికి........ఫ్యాక్షన్ రంగు....? : మాజీ ఎమ్మెల్యే పల్లా ఆరోపణ



గాజువాక, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ప్రశాంత విశాఖ నగరానికి, వైకాపా ప్రభుత్వం ఫ్యాక్షన్ రంగు పులిమి, విశాఖ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆరోపణలు గుప్పించారు. గాజువాక టీడీపీ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కూర్మన్నపాలెం సర్వే నెంబర్ 39/1సిలో ఎకరా తొమ్మిది సెంట్లు భూమిని వైసిపి పెద్దనాయకుల ప్రమేయం వలనే రోజారాణి అనే వైసీపీ మహిళ నాయకురాలు హిజ్రాలను రౌడీమూకలను తీసుకువచ్చి విధ్వంసం సృష్టించారని ఆరోపించారు. ప్రశాంతమైన గాజువాకలోనే కూర్మన్నపాలెం ప్రాంతంలో రౌడీ మూకలు కబ్జాదారులు ఎక్కువగా పేద ప్రజల భూములు కబ్జా చేస్తున్నారని మండిపడ్డారు. యథా రాజా తథా ప్రజా అనే సామెత విధంగా వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఇక్కడ ప్రత్యేకంగా కనబడుతుందని అన్నారు. 10 కోట్ల విలువ చేసే స్థలం కబ్జా వెనక వైసీపీ ప్రముఖ నేతల అండదండలు ఉండడంతో రౌడీ మూకలు రెచ్చిపోయి మరీ కబ్జాకు, విధ్వంసకు తెరతీస్తున్నారు. నాలుగున్నర ఏళ్లగా వైసీపీ ప్రభుత్వం విశాఖపట్నం పరిపాలన రాజధానిగా చెబుతూ ఇక్కడ ప్రశాంతతకు భంగం చేసే విధంగా చోటా మోటా నాయకులను, వైసీపీ నేతలను వైసిపి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. విశాఖలో ఎన్నడూ లేని పరిస్థితి కొత్తగా ఫ్యాక్షన్ కబ్జాలు మొదలయ్యాయి, ప్రశాంతమైన విశాఖపట్నంలో ఉద్యోగస్తులు ఫ్లాట్లు కొనుగోలు చేసి నివాసయోగ్యంగా ఉండాలనుకుంటుంటే ఆ ఫ్లాట్ ను వైసీపీ నేతలు ఇప్పుడు కబ్జాలు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. పోలీసులకు మేము చెబుతుంది ఒక్కటే ఇటువంటి పరిస్థితులో భూకబ్జాలకి పాల్పడుతున్న వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకోవాలి లేకపోతే భవిష్యత్తులో చాలా ప్రమాదకరంగా మారిపోతుందని పల్లా శ్రీనివాసరావు హెచ్చరించారు. తెదేపా కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లా ఆధ్వర్యంలో ఐ ఆమ్ విత్ చంద్రబాబు నాయుడు గోడపత్రిక ఆవిష్కరణ



గాజువాక, అక్టోబర్ 12, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులు, అక్రమ అరెస్టుకు నిరసనగా పాత గాజువాక కూడలిలో గత 32 రోజులుగా కొనసాగుతున్నటువంటి నిరసన దీక్ష, నిరాహార దీక్ష శిబిరంలో నేను సైతం బాబు కోసం అనే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈవైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతో రాజకీయాలు, సిద్ధాంత పరంగా ఎదుర్కొనలేక ఈ నాలుగున్నర సంవత్సరాలలో ప్రజలకు చేసిన ఒక్క మంచి పని కూడా చెప్పుకోలేక ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టి వ్యవస్థలను అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ది పొందుతున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు నల్లూరి సూర్యనారాయణ, విల్లా రామ్మోహన్, మొల్లి పెంట్రాజు, గోమేద వాసు,జనసేన నాయకులూ ఇంటి లలిత తదితర తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎఎన్ఎంలకు ఆశ వర్కర్లులకు వైద్య పరికరాలు అందజేత



ములగాడ,అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఎఎన్ఎంలకు, ఆశవర్కర్లకు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసేందుకు వైద్య పరికరాలను 61వ వార్డ్ కార్పొరేటర్ కొణతాల సుధ అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో కొణతాల సుధ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ సహకారంతో 61వ వార్డు పరిధిలో ఉన్నటువంటి సచివాలయాలకు జగనన్న సురక్ష కార్యక్రమంలో ఏఎన్ఎం లకు,ఆశా వర్కర్లకు, గడపగడపకు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకొనుటకు కావలసినటువంటి బీపీ షుగర్, హిమోగ్లోబిన్ మిషనరీలకొరత ఉన్నదని సచివాలయం సిబ్బంది పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్కు తెలియజేయగా ఆనంద్ కుమార్ బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ మిషనరీ పరికరాలను సచివాలయం సిబ్బందికి అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 345 సచివాలయం కన్వీనర్లు బుసా అప్పల రెడ్డి, సిహెచ్ నూకరాజు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం :జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

### స్థానిక ప్రజలనుండి సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ



ఎస్.రాయవరం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికై జగనన్నకు చెబు దాం కార్యక్రమం ముఖ్యోద్దేశమని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అన్నారు. బుధవారంనాడు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్ర మంలో పాల్గొన్న ఆయన స్థానిక ప్రజలనుండి వినతి పత్రాలను స్వీకరించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. మండలంలోని పలు గ్రామాల నుండి ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడానికి రాగా హెల్ప్ డెస్కు, సుమారు 13 కౌంటర్లను ఏర్పాటు చేసి ఫిర్యాదులను ఆన్లైన్ రిజిస్టర్ చేసి సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జాహ్నవి, నర్సీపట్నం ఏఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, డిఆర్డివో పీడీ లక్ష్మీపతి, ఆర్డివో జయరామ్, డిఎంహెచ్వో హిమంత్, తహసీల్దార్ కే. విజయ్ కుమార్, ఎంపిడివో రామచంద్ర మూర్తి, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్ కుమార్, నక్కపల్లి సీఐ అప్పన్న, ఎస్.రాయవరం ఎస్ఐ ప్రసాద్ రావు, ఇతర శాఖల ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడారంగంలో ఎస్.రాయవరం విద్యార్థుల ప్రతిభ



ఎస్.రాయవరం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 17 బాలురు కేటగిరిలో ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు వ్యాయామ ఉపాధ్యాయుడు కే శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి టోర్నమెంట్ కామ్ సెలక్షన్లో భాగంగా కశింకోట మండలం ఎపిఆర్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సెపక్ తక్రా ఆటల పోటీలలో ఎస్ రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కొల్లాటి ఫణీంద్ర, బుధవారం ఆర్ఆర్ ఆక్వా స్పోర్ట్స్ రైల్వే స్విమ్మింగ్ పూల్ విశాఖపట్నంలో జరిగిన అండర్ 17 విభాగం స్విమ్మింగ్ పోటీలలో కారే భరణి వీరేంద్ర అర్హత సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు ఆయన తెలిపారు. వీరు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్ సత్యనారాయణ, ఇతర ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## కరువు మండలంగా ప్రకటించాలి : జీ.జగన్నాథపురం ఉప సర్పంచ్ నానాజీ



నక్కపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో వర్షాభావ పరిస్థితుల కారణంగా నక్కపల్లి మండలంలోని మెరకగ్రామాల్లో వరి పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, టీడీపీ నాయకుడు, జీ జగన్నాధపురం ఉప సర్పంచ్ మారిశెట్టి నానాజీ ఆవేదన వెలిబుచ్చారు. అందువల్ల తక్షణమే నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గురువారం జగన్నాధపురం గ్రామంలో ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. నీటి తడులు లేక రైతులు పెట్టిన పెట్టుబడులన్ని నేలపాలయ్యాయని చెప్పారు. ఆయన వెంట బొద్దు తాతాజీ, నానేపల్లి బాబీ, శానాపతి సత్తిబాబు ఉన్నారు.

## వంగలపూడి అనిత పరామర్శ...



నక్కపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ చిన్న దొడ్డి గళ్ళు గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు.. లేకు అప్పారావు కుటుంబాన్ని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత గురువారం పరామర్శించారు. ఇటీవల అప్పారావు తల్లి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆమెతోపాటు పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, మాజీ సర్పంచ్ వెలగ శ్రీనివాసరావులు ఉన్నారు.



మండలంలోని దొంకాడ గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు, ఆయనతోపాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ చెందిన కొండలరావు, మండల వైకాపా అధ్యక్షులు వీసం నరసింహమూర్తిలు ఉన్న దృశ్యం (నక్కపల్లి - ప్రభాతవార్త)

## నిరంకుశ పాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వం



ఎస్.రాయవరం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

నిరంకుశ పాలనతో ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్న జగన్మోహనరెడ్డి ప్రభుత్వం, ప్రజా సమస్యలను గాలికి వదిలి ప్రచార్భాటాలకు ప్రాధాన్యతనిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. గురువారం మండలంలోని అడ్డురోడ్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బుధవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిందని ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళడానికి ప్రయత్నిస్తున్న సమయంలో ఇక్కడి సీఐ, ఎస్ఐలు విశాఖపట్నంలో ఉన్న తన స్వగృహంలో అక్కడి పోలీసు అధికారులతో నన్ను గృహ నిర్బంధం చేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. మండలంలోని పెనుగొల్లు గ్రోయిన్, వరహానది గట్టు, పోలవరం ప్రాథమిక పాఠశాల ఊరికి దూరంగా 3 కిలోమీటర్ల దూరంలో నిర్మించడం వంటి పలు సమస్యలను తెలియపరచాలి అనుకోవడం నేరమా అని ఆమె ప్రశ్నించారు. వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం మండలంలోని సుమారు 12 వేల ఎకరాలకు నీరు లేక బీడు భూములుగా మారే ప్రమాదం ఏర్పడుతుందని, ఈ ప్రభుత్వ చర్యలవల్ల రైతాంగానికి అనధికార క్రాప్ హాలిడే ప్రకటిస్తున్నట్లు ఉన్నదని,గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తనతోనే సాధ్యమని గొప్పలు చెప్పుకుంటున్న ఈ సైకో ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీ నిధులను మళ్ళించి, పంచాయతీ అధికారాలను రద్దు చేసి, పంచాయతీ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన ఘనుడని ఆమె అన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పలు సమస్యలను తెలియజేస్తే ఇక్కడి అధికారులు, ప్రజాప్రతినిధుల డొల్లతనం బయటపడుతుందనే భయంతో తనను అడ్డుకున్నారని, తనను గృహ నిర్బంధం చేసిన ఘటనను జిల్లా కలెక్టర్, ఏఎస్పిల దృష్టికి తీసుకువెళ్తే తమకు తెలియదని చెప్పడం విడ్డూరమని, ఈ ఘటనపై మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా జనరల్ సెక్రటరీ లాలం కాశీ నాయుడు, మాజీ ఎంపిపి యేజర్ల వినోద్ రాజు, ఎస్.రాయవరం మండల పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్దం, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గుర్రం రామకృష్ణ, మాజీ మండల అధ్యక్షులు నల్లపరాజు వెంకట్రాజు, పార్టీ సీనియర్ నాయకులు అల్లు నర్సింహామూర్తి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పనులు ప్రారంభం..



నక్కపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని అమలాపురం పాటిమీద సిసి రోడ్ల నిర్మాణాలకు గురువారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. మాజీ సర్పంచ్ సూరకాసుల రామలక్ష్మి, గోవిందు ఈ పనులను గురువారం నిర్వహించి గడపగడప కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు నిధుల నుంచి మంజూరు చేయడంతో ఈ పనులు ప్రారంభించామని తెలిపారు. ఆయనతోపాటు వంకా కృష్ణ, పారాజోగులు, బత్తిన అప్పలరాజు, రావి ఈశ్వరరావు, బాబురావు, చిన్నరాజు, భూషణ్ రాజులు ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యాంధ్రప్రదేశ్ : ఎమ్మెల్యే గొల్ల బాబురావు



### విజయవంతంగా దొంకాడలో జగనన్న సురక్ష

నక్కపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యాంధ్రప్రదేశ్ కలసాకారం అవుతుందని పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. గురువారం మండలంలోని దొంకాడ గ్రామంలో సచివాలయ ఆవరణలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచి చెందిన కొండలరావు, ఎండిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ అంబేద్కర్ల ఆధ్వర్యంలో గొడ్డిచెర్ల పీహెచ్సీ వైద్యాధికారి మురళీకృష్ణ రెడ్డి పర్యవేక్షణలో వైద్యులతో కూడిన బృందం ఈ శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ వైద్యులు పేద ప్రజలకు ఉచితంగా అనేక వైద్య సేవలు అందించి, అవసరమగు మందులను ఉచితంగా పంపిణీ చేసారు. మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రులకు సిఫార్సు చేసారు. ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక శాసనసభ్యులు గొల్ల బాబురావు ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష బడుగు బలహీన వర్గాల వారికి ఒక వరం మని అన్నారు. వైకాపా ప్రభుత్వం పార్టీ లకు అతీతంగా పేద ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందిస్తుందని, దీనిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సచివాలయ కార్యదర్శి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకులకు గాయాలు...



నక్కపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

నక్కపల్లి జాతీయ రహదారిపై గురువారం వ్యాన్ ఢీకొట్టిన ప్రమాదంలో ఇరువురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉపమాక శివారు సారివానిపాలెం గ్రామానికి చెందిన సీరం దుర్గాప్రసాద్, స్నేహితుడితో కలిసి నక్కపల్లి బైక్పై వస్తుండగా వ్యాన్ ఢీకొట్టిన సంఘటనలో ఇరువురు గాయపడ్డారు. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు ఎస్సి వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని రాజయ్యపేట గ్రామంలో ఓ వ్యక్తిని గాయపరిచిన సంఘటనలో నక్కపల్లి పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన కారే రామకృష్ణపై అదే గ్రామానికి చెందిన అప్పారావు, కారే తాతాజీలు వ్యక్తిగత కక్షతో దాడికి పాల్పడ్డారు. బాధితుడు ఫిర్యాదు మేరకు హెచ్ సి వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాబుపై జగన్ మోహన్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యే



మాడుగుల, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం, కే కోటపాడు మండలం, చౌడువాడ గ్రామంలో గురువారం బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడుగుల నియోజకవర్గం తెలుగదేశం పార్టీ ఇంఛార్జి పివిజి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదు ప్రజా క్షేత్రంలోని తేల్చుకుంటాం అన్నారు. ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థలన్నీ అడ్డపెట్టుకొని చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులతో రాజకీయా కక్ష సాధిస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్మెంట్, ఇన్నర్రింగ్ రోడ్, ఫైబర్ గ్రిడ్, అంటూ ఒకదాని తర్వాత మరో కేసులు పెడుతున్నారు అన్నారు. కానీ జగన్ రాజకీయ కక్షతోనే దాన్ని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారన్నారు. ఇందులో ఎలాంటి అవినీతి జరగకుండా కేవలం రాజకీయ కక్ష దురాలోచన లతో అక్రమ కేసులు మోపుతున్నారు. వ్యవస్థల్ని మేనేజ్ చేసి చంద్రబాబునాయుడు కి బెయిలు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఈ వైసీపీ పాలనలో నేరస్తులు బయటి తిరుగుతున్నారు, నిరపరాదులు చెరసాల లో ఉంటున్నారు. అరాచక పాలనకు కాలం చెల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాడి ఎరుకునాయుడు, జనసేన నాయకులు అంజి, అనకాపల్లి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు కసిరెడ్డి అప్పల నాయుడు, నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ ఇంఛార్జి జురెడ్డి రాము, యూనిట్ ఇంఛార్జి మొల్లి గోవింద, రాళ్ళపల్లి శ్రీ రామమూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చల్లపల్లి శ్రీను, బొడ్డెడ సన్ని,రాష్ట్ర పార్టీ ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పైలా నారాయణ మూర్తి, ఎక్స్ సర్పంచ్ రొంగలి అప్పల నాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జన సైనికులు, మహిళలు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్య ఎదురవకూడదన్నదే సీఎం ఆశయం



చోడవరం,అక్టోబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్రంలో అనారోగ్య సమస్యలు ఎదురవకూడదన్నదే ముఖ్యమంత్రి ఆశయమని ఆ నేపథ్యంలోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభమైందని ప్రభుత్వ విప్ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గురువారం ఆయన చోడవరం మండలం చాకిపల్లి, బుచ్చయ్యపేట మండలం కేపీ అగ్రహారం, రావికమతం మండలం మటవానిపాలెం సచివాలయాల పరిధిలో నిర్వహించిన సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా శిబిరాలను పరిశీలించి అధికారులతో మాట్లాడిన తర్వాత జరిగిన సభలో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ ఇంటింటినీ జల్లెడ పట్టబోతున్నాం. ఏ ఇంట్లో అనారోగ్య సమస్య ఉన్నా..మీ గ్రామంలోనే ఉచితంగా వైద్య పరీక్షలు రక్త, షుగర్, కంటి, గుండే..... తదితర ఏడూ రకాల పరీక్షలు? నిర్వహించి అవసరమైన మందులు అందజేసి.. ఓవరాల్గా పేషెంట్ ఆరోగ్యం పూర్తిగా కుదుటపడే వరకూ తోడుగా నిలబడటం ఈ కార్యక్రమం అంతిమ లక్ష్యం అని ధర్మశ్రీ అన్నారు. ప్రజల కోసం మంచి నిర్ణయం తీసుకొని వారి ఆరోగ్య సితగతులు తెలుసుకుంటున్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఈ రాష్ట్ర ప్రజలంతా రుణపడి ఉంటారని వారు జీవితాంతం ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు హాయిగా ఆనందంగా జీవించాలని ధర్మశ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్లు ఎంపీటీసీలు, మండల వైసీపీ నాయకులు, గ్రామ పంచాయతీ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## భువనేశ్వరికి సంఘీభావం తెలిపిన టిడిపి నేతలు

జగదాంబ, అక్టోబర్ 12, ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టకునిరసనగా ఈ రోజుకు 34వ రోజు బాబుని రాజమండ్రి సెంట్రల్జైల్లో వైసిపి ప్రభుత్వం అక్రమ కేసుపెట్టి చంద్రబాబును ఉంచడంలో భాగంగా గురువారం రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల కాలేజీ క్యాంపు కార్యాలయం వద్ద చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి మేడంను రాజమండ్రి వెళ్ళి ఆమెను కలిసిన విశాఖ టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, జివిఎంసి 33వ వార్డుక్లస్టర్ ఇన్చార్జి , టిడిపిరాష్ట్ర బిసి గవర సామాజిక వర్గం సాది కారికి సమితి సభ్యురాలు తిరుమలదేవిచక్రవర్తి భువనేశ్వరి మేడంకు సంఘీభావం తెలిపారు.అనంతరం తాము చేసిన కార్యక్రమాలను భువనేశ్వరిదేవికి వివరించి ,మెమోరాండం సమర్పించామని తెలిపారు.

## 14న లక్కవరంలో విద్యా ప్రాముఖ్యత-మహా అన్నదాన కార్యక్రమం

### అల్లూరి యువ గిరిజన సేవా సంఘం అధ్యక్షులు, హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు టి.మల్లేష్



నర్సీపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఈ నెల 14న రెండవ శనివారం అల్లూరి యువ గిరిజన సేవా సంఘం, హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం కిటుముల పంచాయితీ మారుమూల గ్రామమైన లక్కవరంలో విద్యా ప్రాముఖ్యత, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అల్లూరి యువ గిరిజన సేవా సంఘం అధ్యక్షులు, హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు టి.మల్లేష్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తమ సేవా సంఘం ద్వారా ప్రతీ నెలా రెండో శనివారం దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అయితే ఈసారి మాత్రం అన్నదానంతో పాటు విద్య యొక్క ప్రాముఖ్యత తెలిపేలా మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమాలను దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని, ఎందరో దాతలు అన్నదాన కార్యక్రమానికి విరివిగా విరాళాలు అందజేయడం హర్షించదగ్గ విషయ మన్నారు. వారందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కావున ఈ నెల 14న జరిగే ఈ విద్య ప్రాముఖ్యత, అన్నదాన కార్యక్రమానికి అల్లూరి యువ గిరిజన సేవా సంఘం, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరై ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రపంచ దృష్టి దినోత్సవం

పాడేరు,అక్టోబర్12,ప్రభాతవార్త

మనం పని చేసే ప్రదేశంలో కంటి చూపు అవశ్యకత. సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే ఆర్యోక్తి ప్రతి ఏడాది అక్టోబర్ రెండవ గురువారం ప్రపంచ దృష్టి దినోత్సవం జరుపుకుంటున్నామని అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా అందత్వ నివారణ సంస్థ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డా.టి విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. ఈ ఏడాది 24వ ప్రపంచ దృష్టి దినోత్సవం పురస్కరించుకొని ప్రపంచ ఆరోగ్య సంస్థ పర్యవేక్షణలో అంతర్జాతీయ అందత్వ నివారణ ఏజెన్సీ(ఐ.ఎ.పి.బి.) ఆధ్వర్యంలో, జాతీయ అంధత్వం-దృష్టిలోపాల నివారణ కార్యక్రమంలో భాగంగా 24వ ప్రపంచ దృష్టి దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ ఏడాది ప్రపంచ దృష్టి దినోత్సవం మనం పని చేసే ప్రదేశంలో కంటి చూపు అవశ్యకత అనే నినాదంతో ప్రజల ముందుకు వస్తుందన్నారు. జాతీయ అందత్వం దృష్టిలోపాల నివారణ సంస్థ 2019 మధ్య కాలంలో భారతదేశంలో చేపట్టిన సర్వే ప్రకారం దేశంలో అంధత్వం మరియు తీవ్రమైన దృష్టి లోపాలు కారణంగా 1.37 కోట్ల మంది అంధత్వం కలిగి ఉన్నారని తెలుస్తుంది. అనగా దేశ జనాభాలో 0.36% మంది అంధత్వం కలిగి ఉన్నారు. పైన తెలిపిన సర్వే ప్రకారం భారతదేశంలో శుక్లాల వలన 62.6% దృష్టి లోపాల వలన 19.7%, గ్లూకోమా వలన 5.8%, నల్ల గుడ్డు పొరల అందత్వం వలన 0.90%, ఇతర కారణాల వలన 11% అంధత్వంతో బాధపడుతున్నారు. ప్రస్తుత ఆధునిక శాస్త్ర సాంకేతిక ప్రపంచంలో 90% అంధత్వం నివారించ వచ్చు అని చెప్పవచ్చును. దిశగా ప్రపంచ ఆరోగ్య సంస్థ అందత్వ నివారణ కొరకు మేనరికం వివాహాలు చేయరాదని తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు నిర్దేశించిన టీకాలు తీసుకోవడం, తగిన పోషకాహారం తీసుకోవాలని, తక్కువ బరువుతో పుట్టిన లేదా నెలలు నిండకుండా జన్మించిన బిడ్డలకు రెటీనాపతి ఆఫ్ప్రీ మెచ్యూరిటీ (ఆర్.ఒ.పి.) రావచ్చునని చిన్నారుల్లో మెల్లకన్ను వలన, చిన్నారులను పాఠశాలలో వేసినప్పుడు కంటి పరీక్షలు చేయించడం, మొబైల్, లాప్టాప్, కంప్యూటర్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అవసరం మేరకు వినియోగం, వైద్యులు సలహా లేకుండా స్టెరాయిడ్ మందులు వేసుకోవడం, కంటి ముందు రంగురంగుల వలయాలు (శుక్లాలు లేదా గ్లకోమా కావచ్చు) చక్కెర వ్యాధి, రక్త పోటు నియంత్రణలో ఉంచడం. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని 5 కోట్ల జనాభా కొరకు మిక్కిలి ప్రతిష్టాత్మకంగా డా.వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా సమగ్ర నేత్ర పరీక్షలు కార్యక్రమాన్ని అక్టోబర్ 10,2019న ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో పేజ్-1లో రాష్ట్రంలోని 62,459 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉన్న 70 లక్షల 41 వేల 988 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు లక్ష్యముగా కాగా, 66 లక్షల 17వేల 413 మందికి క్షేత్ర వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. ఫేజ్ 2 లో భాగంగా రాష్ట్రంలోని పాఠశాలలను సందర్శించి దృష్టిలోపాలు ఉన్నవారికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 1 లక్ష 58 వేల 227 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించి ఉచితముగా అందజేశారు. అవసరమైన....విద్యార్థులకు సస్య చికిత్సల కొరకు రిఫర్ చేయడమైనది. డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు ఫేజ్ 3 కార్యక్రమం భాగంగా రాష్ట్రములోని 60 సంవత్సరాలు పైబడిన అవ్వ తాతలకు నేత్ర పరీక్షలు కొరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించగా రాష్ట్రంలోని 56,88,424 మంది వృద్ధులకు నేత్ర పరీక్షలు నిర్దేశించగా రాష్ట్రంలో 46,10,176మంది వృద్ధులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. వీరిలో 12,26,753 మందికి కంటి అద్దాలు కొరకు సిఫారసు చేయగా, 1,74,305 మందికి కంటి శుక్లాలు గుర్తించడం జరిగింది. వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల పాత్ర కంటి సంరక్షణ, కంటి ఆరోగ్యంపై పాఠశాల విద్యార్థులకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు విరివిగా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ ప్రోగ్రామ్ మేనేజర్ డా.టి విశ్వేశ్వర నాయుడు పిలుపు నిచ్చారు.

## సుపరిపాలనను ఆశీర్వదించండి

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,అక్టోబర్12, ప్రభాతవార్త

అన్ని వర్గాలకు మేలు చేసేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనకు మరోసారి అండగా నిలవాలని పాడేరు శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి విజ్ఞప్తి చేశారు. జి.మాడుగుల మండలం వంతాల గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై 120 గడపలను సందర్శించి ప్రజల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గడపలనూ అమలు చేసిన సంక్షేమ పథకాల రూపంలో పొందిన సహాయాన్ని గణాంకాలతో సహా వివరించే ప్రయత్నం చేశారు. స్థానికులు తెలియజేసిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తనను నమ్మి అధికారమిచ్చిన ప్రజలకు రాజకీయాలకు అతీతంగా మంచి చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తెలుసునని ఆమె తెలిపారు. ఇచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు తెలిసిన విద్య అనీ ఆమె పేర్కొన్నారు.

### జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి...

పేదవాడు ఆరోగ్యానికి మరింత భరోసా దక్కేలా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. వంతల గ్రామ సచివాలయం పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఏడు రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేసి, మందులు అందించడం జరుగుతుందన్నారు. గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడేలా జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ, గెమ్మిలి సర్పంచ్ పద్మ, స్థానిక ఎంపీటీసీ కళ్యాణి, జెసిఎస్ కన్వీనర్ ఎల్ కళ్యాణ్, మండల అధ్యక్షులు మత్స్యకొండం నాయుడు, సర్పంచ్ రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆంధ్రయ్య, సర్పంచ్ రాంబాబు, సర్పంచ్ నూకబాబు, బోనంగి బాలయ్య పడాల్, మాజీ సర్పంచ్ దేవుడు నాయుడు, పూజారి రమణమూర్తి, ఎం గంగరాజు, కన్వీనర్ ప్రకాష్, ఎంపీటీసీ చిట్టిబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంతాల నుంచి 50 మంది వైఎస్ఆర్సిపిలో చేరిక

### పార్టీ కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించిన వైఎస్సార్సీపి అల్లూరి జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,అక్టోబర్12,ప్రభాతవార్త

జి.మాడుగుల మండలం వంతాల గ్రామం నుంచి 50 మంది టిడిపి, జనసేన పార్టీలకు చెందిన కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ గురువారం పాడేరు శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సాదరంగా ఆహ్వానించారు. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన విధానాలు నచ్చి పార్టీలోకి చేరిన వారందరికీ సాదరంగా స్వాగతం పలుకుతున్నట్లు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం అంత ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యుడు కోర్ర సీతారాంతో పాటు ఎం.చంటి, ఎం.దేములు, ఎం.బాబురావు, ఎస్.అప్పారావు, ఎం.చిన్నారావు, తెల్సు, ఎం.కొండబాబు, ఎం.అప్పారావు, ఎస్.సోంబాబు, ఎం.నూకరాజు, కే.సన్యాసిరావు, కే.అప్పా రావు, ఎం.సన్యాసిరావు, ఎం.చిట్టిబాబు, ఎం.భాస్కరరావు, ఎం.నాగేశ్వరరావు, కె.చిట్టిబాబు, ఎం. పాల్సు, ఎస్.మల్లేష్, ఎం గణేష్, ఎం.గోపాల్ రావు, ఎం.సోమిరాజు, ఎం.సోంబాబు, కే.రామారావు, ఎం.గసన్న, ఎం.సన్నిబాబు, ఎస్.భీమన్న, ఎం.సుంకరన్న, కే.లక్ష్మణరావు, ఎం.అనిల్, కిల్లో నాగేశ్వర రావు, పాంగి సుందర్ రావు, నర్సింగరావు, మువ్వల లక్ష్మణరావు, మువ్వల భాస్కరరావు, మువ్వల రమేష్ భానుచందర్, బోవు రాజు, పాంగి సాధు తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వైస్ ఎంపీపీ సత్య నారాయణ, గెమ్మిలి సర్పంచ్ పద్మ, స్థానిక ఎంపీటీసీ కళ్యాణి, జెసిఎస్ కన్వీనర్ ఎల్.కళ్యాణ్, మండల అధ్యక్షులు మత్స్య కొండం నాయుడు, సర్పంచ్ రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆంధ్రయ్య, సర్పంచ్ రాంబాబు, సర్పంచ్ నూకబాబు, బోనంగి బాలయ్య పడాల్, మాజీ సర్పంచ్ దేవుడు నాయుడు, పూజారి రమణమూర్తి, ఎం. గంగరాజు, కన్వీనర్ ప్రకాష్, ఎంపీటీసీ చిట్టిబాబు, వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలీబాల్ అండర్ 14 బాలబాలిలు, క్రీడా పోటీలకు క్రీడాకారులు ఎంపిక



పాడేరు,అక్టోబర్12, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ అండర్ 14 బాలబాలిలు, క్రీడా పోటీల సెలెక్షన్ ట్రైల్స్లో బాగంగా గురువారం తలారిసింగి ఆశ్రమ పాఠశాలలో మైదానంలో నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయ వృత్తి నుండి,ప్రధానో పాధ్యాయులుగా పదోన్నతి పొందిన ఆళ్ళ శేఖర్ని అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. డిప్యూటీ డిఈ ఓ చెల్లయ్య లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు రీమలిజాన్, ప్రసాద్, నియోజక వర్గ ఇంఛార్జి సత్యవతి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పాంగిసూరిబాబు, వ్యాయమ ఉపాధ్యాయులు క్రిడా కారులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు త్రాగునీరు : ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, అక్టోబర్ 12, ప్రభాతవార్త

నియోజకవర్గంలో ప్రతి గడపకు త్రాగునీరు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండలం వెదుళ్లవలస గ్రామంలో సుమారు 44.58 లక్షల నిధులతో కట్టాచార్యులపేట గ్రామంలో సుమారు 37.07 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి గురువారం స్పీకర్ తమ్మినేని సీతారాం చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో మహిళలు పడుతున్న కష్టాలను చూసి చలించి గ్రామాల్లో నీటి కొరత లేకుండా ప్రతి గడపకు త్రాగునీరు అందించాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు, కొత్తవలస ఉపసర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చంద్రమౌళి, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలి

### ఏపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల సుభాష్‌బాబు



మందస, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల సుభాష్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన గురువారం మందస మండలంలో పలు పాఠశాలలను సందర్శించి ఆయా ఉపాధ్యాయుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తామన్నారు. 2022 పిఆర్‌సి విషయంలో కూడా ప్రభుత్వం సుమారుగా 7 డిఎలను పిఆర్‌సిలో మెర్జింగ్ చేసి మీకు మంచి పిఆర్‌సి ఇచ్చామని ఉద్యోగులను మోసం చేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా సిపిఎస్ ఉపాధ్యాయులు డిఎ అరియర్లు కూడా ఇంత వరకు జమ కాలేదని వాపోయారు. అదే విధంగా కొత్త పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని కోరారు. ఐటిడిఎ పరిధి పాఠశాలల్లో పీజీ హెడ్మాస్టర్ ప్రమోషన్‌లు వెంటనే చేపట్టాలని కోరారు. అదే విధంగా ఐటిడిఎ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో వార్డెన్ పోస్టును మంజూరు చేయకుండా ఉపాధ్యాయులుకే అదనపు బాధ్యత ఇవ్వడం సరి కాదని వారు తెలిపారు. ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు, మందస మండల ఎపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్ల డిల్లీశ్వరరావు, దున్న చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు వి.వి.వరప్రసాద్, దువ్వు వైకుంఠరావు, ఎస్.ప్రభాకరరావు, పి.సత్యం, బి.రామారావు, డి.రామారావు, డి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## డెమింగ్ గ్రాండ్ ప్రైజ్‌ను గెలుచుకున్న సియట్

ఎల్.ఎన్.పేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

భారతదేశంలో ప్రముఖ టైర్ తయారీదారు అయిన సియట్ లిమిటెడ్ 2023 సంవత్సరానికి గానూ ప్రతిష్టాత్మకమైన డెమింగ్ గ్రాండ్ ప్రైజ్‌ని అందుకుంది. ఈ అరుదైన విశిష్టతను అందుకున్న ప్రపంచంలోనే మొట్టమొదటి టైర్ బ్రాండ్‌గా నిలిచింది, డెమింగ్ గ్రాండ్ ప్రైజ్ అనేది డేమింగ్ ప్రైజ్‌ని సాధించిన సంస్థలకు మరియు మూడు సంవత్సరాలకు పైగా తమ టోటల్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ పద్ధతులను కొనసాగించడం మరియు మార్పు చేయడం కొనసాగించిన సంస్థలకు లభించే ఒక అద్భుతమైన గౌరవం. సియట్ పదిహేనేళ్లకు పైగా టిక్యుఎం ప్రయాణంలో ఉంది మరియు 2017లో ప్రతిష్టాత్మకమైన డెమింగ్ ప్రైజ్‌ను గెలుచుకున్న జపాన్ వెలుపల మొదటి టైర్ కంపెనీగా నిలిచింది.

## ప్రజారోగ్య సంరక్షణే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

### ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతీ పౌరుడు భాగస్వామ్యం కావాలి : ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు చేరువ కావడానికి ఇప్పటికే అనేక పథకాలను అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజల సంరక్షణ కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గురువారం మండల పదరిధిలోని కట్టాచార్యులపేట గ్రామంలో వైఎస్సార్ జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు జగన్ చేస్తున్న ప్రతి పనిలో పేదవారి గురించే తపన ఉందన్నారు. ఎవరూ అడగకపోయినా ప్రజల ఇంటి గుమ్మం వద్దకే ప్రభుత్వ పాలనను తీసుకు వస్తున్నారని గుర్తు చేశారు. చిన్న పిల్లల దగ్గర నుంచి ముసలి వయసు వారిదాకా అందరి గురించి ఆలోచిస్తున్న సిఎం జగన్ ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను తీసుకు వచ్చారన్నారు. ఇప్పుడు ప్రజల ఆరోగ్యం కోసం మరో బృహత్తరమైన కార్యక్రమాన్ని తీసుకు రావడం జరిగిందని, అదే జగనన్న ఆరోగ్య సురక్ష అని తెలిపారు. ఈ ఆరోగ్య సురక్షలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి మనిషి ఆరోగ్య సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వాటిని పరిష్కరించే బాధ్యత కూడా ప్రభుత్వమే తీసుకుంటుందన్నారు. దీనిలో భాగంగానే క్యాంపుల్లో వైద్యుల ద్వారా ప్రజలకు అన్ని రకాల టెస్టులు చేసి మందులు కూడా ఇస్తున్నారని దాంతో పాటు కళ్లద్దాలు, ఇతర పరికరాలు అవసరం అయితే వాటిని కూడా అందజేస్తారని అన్నారు. హెల్త్ క్యాంపు నిర్వహించిన గ్రామాన్ని మ్యాపింగ్ చేసి ఏ సమస్యలున్నాయన్నది తెలుసుకుని, ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ క్లినిక్ ద్వారా వాటిని పరిష్కరిస్తారని పేర్కొన్నారు. షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉంటే వారికి రెగ్యులర్‌గా మెడిసిన్ ఇస్తారని, క్రానిక్ పేషెంట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి గర్భిణులు, బాలింతలతో పాటు రక్తహీనత ఉన్న వాళ్లకు కూడా సెపరేట్ ట్రీట్‌మెంట్ అందించడం జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు, కొత్తవలస ఉపసర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, తొగరాం వైద్యాధికారి మెట్ట స్రవంతి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి హుండీ లెక్కింపు



పాతపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఆంధ్ర దేశాన ఆదిశక్తిగా అవతరించిన పాతపట్నం అమ్మతల్లి శ్రీనీలమణి దుర్గమ్మ తల్లి దర్శనాలు పెరుగుతుండడంతో గురువారం అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు మందిర ప్రాంగణంలో శ్రీకాకుళం దేవాదాయశాఖ అధికారి సమక్షాన అమ్మవారి కార్యనిర్వాహణాధికారి టి.వాసుదేవరావు, ఆలయ కమిటీ చైర్మన్, నూలు ఈశ్వరరావు, కమిటీ సభ్యులు హుండీ లెక్కించగా 3లక్షల 24వేల 126 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈఓ వాసుదేవరావు పేర్కొన్నారు. హుండీ లెక్కింపులో ఎస్.కృష్ణారావు, పద్మ నేతాజీ, గనుగుల సంతోష్‌కుమార్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## సెమ్స్ ఒలింపియాడ్‌లో సత్తా చాటిన బోరుభద్ర విద్యార్థులు



సంతబొమ్మాళి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

గత ఏడాది నిర్వహించిన జాతీయస్థాయి ప్రతిభ పరీక్ష సెమ్స్ ఒలింపియాడ్‌లో సంతబొమ్మాళి మండలం బోరుభద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటి మంచి ర్యాంకులు సాధించినట్లు గురువారం ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ అన్నారు. జోనల్ స్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించి నగదు పురస్కారం, బంగారు పతకం, ప్రశంసాపత్రం పొందినట్లు ఆయన చెప్పారు. బెక్క సంధ్య, పాలిన ప్రవీణ్‌కుమార్, మామిడి హేమ, ఎన్ని తనుశ్రీ, సంకు వర్షిత్‌లు మంచి ప్రతిభ చూపి బంగారు పతకాలు ప్రశంసాపత్రాలు పొందినట్లు ఆయన చెప్పారు.

## గురువులకు గురుబ్రహ్మ పురస్కారం



సంతబొమ్మాళి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

గత ఏడాది నిర్వహించిన జాతీయస్థాయి ప్రతిభ పరీక్ష సెమ్స్ ఒలింపియాడ్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దండుగోపాలపురం విద్యార్థులు దాసరి లహరి, పంచాదారు మనోజ్‌కుమార్, ఆదర్శ ప్రాథమిక పాఠశాల సంతబొమ్మాళి విద్యార్థులు సత్తా చాటి మంచి ర్యాంకులు రేఖల చందన, కొన్న కళ్యాణి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు వారికి జ్ఞాపిక, ప్రశంసాపత్రం, పతకములను సెమ్స్ సంస్థ వ్యవస్థాపకుడు రెడ్డి, జెడ్పీటీసీ, మండల అధ్యక్షులు, కోటబొమ్మాళి మండల విద్యాధికారి చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న దండుగోపాలపురం ఉన్నత పాఠశాల తెలుగు భాస్కరరావు మరియు ఆదర్శ ప్రాథమిక పాఠశాల సంతబొమ్మాళి ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణలకు దుశ్శాలువతో సత్కరిస్తూ జ్ఞాపికలను అందజేశారు. వారిని ఆయా పాఠశాలల సిబ్బంది అభినందించారు.

## రాజపురం రోడ్డును పరిశీలించిన సబ్‌కలెక్టర్



సంతబొమ్మాళి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు రహదారి కోసం రాజపురం బ్రిడ్జి వద్ద వరదనీటికి అడ్డంగా వేసిన కాంక్రీట్ రోడ్డును టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ గురువారం పరిశీలించారు. దీనిపై జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదనరావు ముందురోజు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో బుధవారం ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన సబ్‌కలెక్టర్ పోర్టు కాంట్రాక్టర్ విశ్వ సముద్రం అధికారులను పిలిపించి కల్వర్టుకే అడ్డంగా వేసిన కాంక్రీట్ రోడ్డును తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ చలమయ్య, మధుసూదనరావులు ఉన్నారు.

## బాలకృష్ణాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

బాలకృష్ణాపురం పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మలు ప్రారంభించారు. సుమారు 300 మంది రోగులు శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకున్నారు. కంటి పరీక్షల లబ్ధిదారులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఉచితంగా మందులు అందజదేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, బదకల మోహన్‌దాస్, చిట్టిబాబు, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టి.బరంపురంలో గడపగడపకు మన ప్రభుత్వం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

అరకభద్ర సచివాలయం పరిధి టి.బరంపురంలో గడపగడపకు మన ప్రభుత్వం 264 వ రోజు కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ఇంటిం టికి వెళ్లి లబ్ధిదారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రశ్నించారు. ఈ కార ్యక్రమంలో మాజీ ఎమె ్మల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, పైల దేవదాసురెడ్డి, బాబూరావు, ఆశి పురుషోత్తం, దున్న గురుమూర్తి, కారంగి మోహనరావు, కారంగి త్రినాధ్, ఉప్పాడ రాజారెడ్డి, దక్కత నూకయ్యరెడ్డి, తిప్పన నాగరాజు పాల్గొన్నారు.

## మెట్టూరు బిట్-3లో కలమట ఆధ్వర్యంలో బాబుతో నేను కరపత్రాలు పంపిణీ



కొత్తూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు కారణమైన వైకాపా ప్రభుత్వ తీరుకు గురువారం మండలంలోని మెట్టూరు బిట్ 3 (ఇరపాడు) పాతపట్నం మాజీ ఎమ్మెల్యే తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ కలమట మెట్టూరు బిట్ 3లోని అన్ని వీధుల్లో ఇంటింటికి వెళ్లి బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ గురించి వైకాపా ప్రభుత్వం అరాచకాలు గురించి ఆయన ప్రజలకు వివరించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తితో సహా క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం




పాతపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండలం తిడ్డిమి గ్రామంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఏపీ శాక్స్ సహకారంతో జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సలహా మేరకు మెడికవర్ హాస్పిటల్ వైద్యులు మరియు ఇతర వైద్య సిబ్బంది సహకారంతో ఉచితంగా వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు నిర్వహించి 130 మందికి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఎంపిక చేయబడిన 50 మందికి హెచ్‌ఐవి పరీక్షలు, ఈసీజీ 32 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోటి, డాక్టర్ దిలీప్, జనరల్ వైద్య నిపుణులు, సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్ టి .శ్రావ్య, మాజీ ఎంపీటీసీ టి.ప్రవీణ్, పంచాయతీ సెక్రటరీ ఎన్.పాపారావు, గ్రామ పెద్దలు, ఎంపీటీసీ, విలేజ్ వాలంటీర్లు యూత్ ఆశ, ఎఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం జిల్లా రిసోర్సు పర్సన్ హెచ్.నాగభూషణరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హెచ్‌ఐవి మరియు నిర్మూలన గూర్చి సిఎఫ్‌ఐ లింక్ వర్కర్ సేవలు గూర్చి వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరూ తన యొక్క హెచ్‌ఐవి స్థితిని తెలుసుకోవాలని అందరూ ఆరోగ్య వంతమైన జీవనం గడపాలని పిలుపునిచ్చారు. జోనల్ సూపర్‌వైజర్ పి.సుధాకర్, క్లస్టర్ లింక్ వర్కర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఒంద్రుజోల సర్పంచ్ ఆధ్వర్యంలో కొత్త పనులు గుర్తింపు



కొత్తూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త

కొత్తూరు మండలం ఒంద్రుజోల గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ గందవరపు ఈశ్వరి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం 2024-2025వ సంవత్సరంలో కొత్త పనులు గుర్తించుట, కొండపోడు పట్టాలు జాబ్‌కార్డులు లేని వారికి ఇప్పించాలన్న ఉద్దేశ్యంతో గ్రామ సభ నిర్వహించారు. రైతులకు సంబంధించిన పనులు గుర్తించి నిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర మండల కార్యదర్శి ఎస్.వరహాలింగం, పంచాయతీ సెక్రటరీ జి.ఢిల్లేశ్వరరావు, విఆర్వో హరిహరరావు, టెక్నికల్ అసిస్టెంట్ ఎస్.కామేష్, ఫీల్డ్ అసిస్టెంట్ హెచ్.అశోక్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సౌజన్య, గ్రామపెద్దలు, రైతులు, వేతనదారులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రజలకు ఆరోగ్య రక్ష : టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ వాణి



సంతబొమ్మాళి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

పేద ప్రజల ఆరోగ్యం కోసం పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరం వంటిదని టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని గోవిందపురంలో సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దువ్వాడ వాణి మాట్లాడుతూ జగనన్న ప్రజలకు కావల్సిన అన్ని అవసరాలు స్వయంగా తీర్చుతున్నారన్నారు. గ్రామీణ స్థాయిలో విలేజ్ క్లినిక్ సెంటర్స్‌ని ఏర్పాటు చేసి ఫ్యామిలీ డాక్టర్ సదుపాయాన్ని తీసుకొచ్చి ప్రతి గడపగడపకు వైద్యాన్ని అందించిన ఘనత జగనన్నదని అన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సుమారు 320 మంది రోగులకు వైద్యులు వివిధ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేసి చికిత్సను అందజేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పెట్టిన పోషకాహారం స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రేమలీల, పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రెయ్యి ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి సనపల ఢిల్లేశ్వరరావు, పిహెచ్‌సి వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## కుద్దిగాంలో జిల్లేడు తూటికాడ ద్రావణం తయారీ విధానంపై అవగాహన



కొత్తూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త

కొత్తూరు మండలం కుద్దిగాం గ్రామంలో సామూహికంగా జిల్లేడు ద్రావణం తూటికాడ కషాయం తయారీ విధానంపై గురువారం రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పూనం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ప్రస్తుతం వరి పంట పొలాల్లో దోమపోటు విపరీతంగా ఉన్నట్లు రైతులు గుర్తించడం జరిగిందన్నారు. ప్రధాన సమస్య దోమపోటుకు నివారణగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ప్రకృతిలో దొరికే తూటికాడ (సిగ్గుమాలిన) మొక్క ఆకులు మరియు ఆవు మూత్రంతో ఎటువంటి ఖర్చు లేకుండా దోమపోటును నివారించవచ్చునని పూనం రైతులకు తెలియజేశారు. అలాగే పొటాష్ వద్దు జిల్లేడు ద్రావణం ముద్దు అని నినాదాలు చేశారు. అలాగే జిల్లేడు ద్రావణం తయారీలో 200 తయారీ వాటిని వాడే విధానం ఉపయోగాలు గురించి డెమో రూపంలో తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ నెల్లి అచ్యుతరావు, ఐసిఆర్‌పిలు పూనం ధనలక్ష్మి, ఎస్.వెంకటరావు, లోకేష్, రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయాధికారుల సూచనలు రైతులు పాటించాలి



కోటబొమ్మాళి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు రైతులు తప్పనిసరిగా పాటించాలని టెక్కలి ఏడీఈ బి.వి.తిరుమల రావు కోరారు. గురువారం మండలంలోని హరిశ్చంద్ర పురం గ్రామంలో కొత్తమ్మతల్లి ఫార్మర్స్ ప్రొడ్యుసర్ కంపెనీ లిమిటెడ్ ప్రథమ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి ఆయన వివరించారు. వరికి ఆశ్రయించిన తెగుళ్ళ, వాటి నివారణ చర్యలు గురించి తెలిపారు. ఉద్యానవన శాఖాధికారి సునీత మాట్లాడుతూ కూరగాయల పంటలు, దాన్ని ఆశ్రయించే పురుగులు క్రిమి సంహారక మందులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీఈఓ పూజారి సత్యప్రియ పెద్దపేట నుంచి ఆర్ట్స్ డైరెక్టర్ అనూప్, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి వ్యవసాయాధికారులు ఎస్.గోవిందరావు, రంగారావు సుమారు వంద మంది రైతులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## కొట్టిశ పాఠశాలలో చురుకైన విద్యార్థులు



వంగర, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండలంలో కొట్టిశ ఎంపీపీ పాఠశాలను గురువారం ఆకస్మికంగా సందర్శించారు. స్కూల్‌ను సందర్శించిన ఆయన విద్యార్థులకు పలు ప్రశ్నలు వేశారు. మండల విద్యాశాఖ అధికారి వేసిన పలు ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధానాలు తెలిపినట్లు ఎంఇఓ దుర్గారావు తెలిపారు. విద్యార్థులు చురుగ్గా ఉన్నట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులతో ఆయన సహపంక్తి భోజనాన్ని చేశారు. విద్యార్థులకు పెట్టిన భోజనం అంతా సంతృప్తికరంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం విద్యార్థుల స్థాయిని గుర్తించి ఏ గ్రేడ్‌లో తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, అసిస్టెంట్ లక్ష్మికు ఆదేశాలు జారీ చేశారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## ప్రజారోగ్యానికే పెద్దపీట



కోటబొమ్మాళి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వంలో ప్రజారోగ్యానికే పెద్దపీట వేస్తున్నట్లు ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. గురువారం మండలంలోని తర్లిపేట సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. సుమారు 13 రకాల వైద్యపరీక్షలు, 112 రకాల మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. పల్లెముందుకే స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమం ప్రవేశపెట్టి వైద్యపరంగా అందరినీ ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, ఇఓపిఆర్‌డి బి.రామారావు, కార్యదర్శి రమేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## పోటీ పరీక్షలతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు



కోటబొమ్మాళి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

పోటీ పరీక్షలతోనే విద్యార్థులకు రానున్న రోజుల్లో బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గత ఏడాది నిర్వహించిన జాతీయస్థాయి ప్రతిభ పరీక్ష సెమ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో జిల్లాస్థాయిలో ప్రథమస్థాయి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సత్కరించి నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు, షీల్డులు మండల విద్యాశాఖాధికారి ఎస్.అపల్పరాజు, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, సెమ్స్ సంస్థ వ్యవస్థాపకుడు రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. అవార్డులు గెలుచుకున్న విద్యార్థులు కోటబొమ్మాళి బ్లూమింగ్ బర్డ్స్ ప్రైవేట్ పాఠశాలతో పాటు జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులున్నారు. అలాగే ఉపాధ్యాయులకు గురుబ్రహ్మ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సెమ్స్ ఒలింపియాడ్ ప్రతినిధులు సనపల రమేష్, బైపల్లి భీమారావు, విశ్వేశ్వరరావు, కొర్లయ్య, తదితరులు ఉన్నారు.

## సర్వర్లు పనిచేయకపోవడంతో డిఎస్‌ఓకు ఫిర్యాదు చేసిన ఎండిఓలు



రాజాం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటింటికి రేషన్ బియ్యం ఇప%డు సర్వర్ లోపంతో నిలిచిపోతున్నాయి. గత వారం రోజులుగా సర్వర్లు పని చేయకపోవడంతో ఎండిఓలు, రేషన్‌దారులు చాలా అవస్థలు పడుతూ వస్తున్నారు. ఈ నెల 15తో గడువు ముగించడంతో ఎండిఓలు విజయనగరం వెళ్లి డిఎస్‌ఓకు తమ గోడును వినిపించుకున్నారు. డిఎస్‌ఓ సానుకూలంగా స్పందిస్తూ జిల్లాల విభజన జరిగాయి కాబట్టి కొంత మేరకు సమస్య ఏర్పడిందని, రేపటి నుంచి యధావిధిగా సర్వర్లు పని చేస్తాయని ఎండిఓలకు చెప్పారు. రేషన్‌దారులు ఎవరు ఇబ్బంది పడకుండా ఈ నెలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని అందిస్తామని తెలిపారు. విజయనగరం జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో సర్వర్లు మొరాయించడంతో ఆఫ్ లైన్‌లో సరుకులు అందిస్తున్నామని, ఇప్పుడు సర ్వర్లు పూర్తిగా వినియోగంలోకి రావడంతో ఆన్‌లైన్‌లో మాత్రమే రేషన్ సరుకులు పంపిణీ జరుగుతుందని తెలియజేశారు. ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు మండలాలకు సంబంధించిన ఎండిఓలు సలాది బాలకృష్ణ, జీనగం కోటేశ్వరరావు, విష్ణుపాత్రుని దుర్గాప్రసాద్, కొల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జోగులు



రాజాం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

రాజాం మండల పరిధిలో ఉన్న పొగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కంబాల జోగులు పాల్గొన్నారు. జోగులు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు ఒక వరం లాంటిదని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలు ఏవైనా ఉంటే జగనన్న సురక్ష శిబిరాలు వద్దకు వచ్చి తనిఖీ చేసుకుని ఏవైనా దీర్ఘకాలిక వ్యాధులు ఉంటే వైద్యులు తనిఖీ చేసి ఉచిత ఆపరేషన్లతో పాటు మందులు కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పేద ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాసూరి శంకరరావు, ఎమ్మార్వో రాజు, పలు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచినీటి పథకం పైపులైన్‌కు ఎక్కడికక్కడే లీకులు... కలుషితమవుతున్న జలం



వంగర, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండలంలో మెట్ట మగ్గూరు కొండ మీద నిర్మించిన మంచినీటి పథకం పైపులైన్ పొడై ఎక్కడకక్కడే లీకులు ఏర్పడి చాలా వరకు నీరు బయటకు పోతుంది. ఈ లీకులు వల్ల మంచినీరు కలుషితమవుతుందని సర్వత్రా ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. పైపులైన్లు పగిలిపోయి నీరు వృధాగా పోవడమే కాకుండా ఆ నీరు బయటకు వస్తూ మరలా ఆ లీకుల ద్వారా లోపలకు వెళ్లి గ్రామాలకు వెళ్లే నీటితో కలిసి పూర్తిగా కలుషితమై ఆ కలుషిత నీరు పైపులైను ద్వారా గ్రామాలకు సరఫరా అవుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి నీరు గ్రామాలకు సరఫరి అయినప్పటికీ సంబంధిత అధికారులు పూర్తిగా పట్టించుకోవడం లేదని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. గురువారం ప్రధాన పైపులైన్ ద్వారా లీకులు ఏర్పడి నీరు బయటకు పోతుంది. అదే విధంగా మద్దువలస గ్రామంలో మూడు చోట్ల పైపుకు ఏర్పడ్డ లీకులు వల్ల వృధాగా నీరు పోతుంది. దీంతో గ్రామాలకు అనుకున్నంత మేరకు మంచినీరు సరఫరా కావడం లేదన్న ఆరోపణలున్నాయి. వంగర, రేగిడి మండలాల్లో సుమారు 29 గ్రామ పంచాయతీల్లో గల గ్రామాలకు మంచినీరు సరఫరా చేయాల్సి ఉంది. మంచినీటి పథకం నిర్మాణ సమయంలో సంబంధిత అధికారులు పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ నాణ్యత లేని పైపులు, తదితర వాటిని వేయడం వల్ల నేడు ఈ మంచినీటి పథకానికి ఇలాంటి పదరిస్థితి దాపురించిందని సర్వత్రా ఆరోపణలున్నాయి. నిర్మాణ సమయంలో నాణ్యతతో కూడిన పైపులు తదితర వాటిని అమరిస్తే ఈ రోజు ఇలాంటి పరిస్థితి ఉండదని నాడు నాశిరకం సామాగ్రిని వేయడం వల్ల నేడు నిత్యం ఈ మంచినీటి పథకానికి లీకులు వల్ల నిత్య మరమ్మతులకు గురై ఎప్పుడు ఏ గ్రామానికి నీరు సరఫరా అవుతుందో లేదో తెలియని పరిస్థితి ఉంది. ప్రధాన పైపులైన్‌కు మధ్య మధ్య ఏర్పాటు చేసిన చిన్న చిన్న కుండీలు పాడవ్వడం వల్ల నీరుతో కుండి నిండి బయటకు వచ్చిన నీరు పూర్తిగా కలుషితమై ఆ నీరు గ్రామాలకు సరఫరా అవుతున్నట్లు కనిపిస్తుంది. ఇలాంటి నీరు సరఫరా కావడం వల్ల గ్రామాల్లో మంచినీటి పథకం నుంచి సరఫరా చేసిన నీటిని తాగునీరుగా ఉపయోగించకుండా ఒక్క వాడుక నీరుగా ఉపయోగిస్తున్నట్లు పలు గ్రామాల ప్రజలు తెలియజేస్తున్నారు.

## లింగాలవలసలో జగనన్న గృహోత్సవాలు



జలుమూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని లింగాలవలస గ్రామం చల్లవానిపేట జగనన్న కాలనీ సామూహిక గృహ ప్రవేశాలను మాజీ డిప్యూటీ సిఎం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్, శ్రీకాకుళం నియోజకవర్గం యువ నాయకులు ధర్మాన రామ్ మనోహర్‌నాయుడు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షలు గృహాలు నిర్మాణం పూర్తి చేసిన సందర్భంగా గృహ ప్రవేశాలు ఘనంగా జరిపారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్లలో 2.40 లక్షల కోట్ల రూపాయలతో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారన్నారు. అందువల్లే మళ్లీ ఈ రాష్ట్రానికి సిఎంగా జగనే కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల్ని అనేక విధాలుగా మోసగించిన టీడీపీని 2019లోనే తిరస్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, మండల వైసీపీ అధ్యక్షులు కనుసు సీతారాం, పిఎసిఎస్ అధ్యక్షులు రాజప్పలనాయుడు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు బుక్కా లక్ష్మణరావు, ఎంపీటీసీ విజయ భారతి, సర్పంచ్‌లు దామ మన్మధరావు, జుత్తు నేతాజీ, తాడేల త్రినాధరావు, బుద్దాల శ్రీనివాసరావు, ధర్మాన వెంకటరమణ, డైరెక్టర్ బసవ రమణమూర్తి, అధికారులు ఎంపీడీఓ ఎల్.వి.అప్పాదరావు, ఎమ్మార్వో బి.సత్యం, మండల ఇంజనీర్ శ్రీధర్, గృహనిర్మాణ శాఖ పీడీ నక్క గణపతిరావు, ఇఇ అప్పారావు, డిఇ జి.రామమూర్తి, ఎఇ బి.గోపికృష్ణ, అగ్రికల్చర్ ఎఇ సురేష్, ఎలక్ట్రికల్ ఎఇ వారణాశి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.